కవిరాజ శ్రీ మహాకవి

మండపాక చిన జోగిరాజు విరచిత

# శ్రీమదాంధ్ర మహాభారతము

## భీష్మ : ద్రోణ పర్వములు



చతుర్థ సంపుటము

కవిరాజ శ్రీ మహాకవి మండపాక చిన జోగిరాజు

విరచిత

# శ్రీమదాంధ్ర మహాభారతము

## భీష్మ । ద్రోణ పర్వములు



చతుర్ధ సంపుటము

# శ్రీమదాంధ్ర మహాభారతము
## భీష్మ । ద్రోణ పర్వములు


| | | |
|---|---|---|
| చతుర్థ సంపుటము | : | సెప్టెంబర్ 2024 |
| ప్రతులు | : | 100 |
| మూల్యం | : | రూ. 300 |



ISBN :

డి.టి.పి : యం. అచ్యుతాంబ, 86885 53902



**ప్రతులకు : మండపాక చిన జోగిరాజు**
డోర్‌నెం. 3–33, గోపాలకృష్ణ అపార్ట్‌మెంట్స్,
కుకట్‌పల్లి, హైదరాబాద్ – 500072
సెల్ : 83746 31142 ,
మెయిల్ : mcjraju@gmail.com



ముద్రణ :

# విషయసూచిక

## భీష్మ పర్వము – ప్రథమాశ్వాసము



## భీష్మ పర్వము – ద్వితీయాశ్వాసము

## భీష్మ పర్వము – తృతీయాశ్వాసము



## ద్రోణ పర్వము – ప్రథమాశ్వాసము



## ద్రోణ పర్వము – ద్వితీయాశ్వాసము

## ద్రోణ పర్వము – తృతీయాశ్వాసము



## ద్రోణ పర్వము – చతుర్థాశ్వాసము

**ద్రోణ పర్వ – పంచమాశ్వాసము**



------

# శ్రీమదాంధ్ర మహాభారతము

## భీష్మ పర్వ – ప్రథమాశ్వాసము

**శ్రీ** విలసిత మధురామృత
సేవా భాగ్యమ్ము లొందు శిష్టాచారా
దేవా దీన దయాళా
నీ వారము మమ్ము గావు నీరజ నేత్రా!

వ. జనమేజయు డా మునివరుతో నిట్లను, మా తాతలు కౌరవ పాండవులు–

క. కరుణామయ గురుదేవా
కరుణాళురు యిరుగడలను కార్పణ్యులరై
తరుగని యుద్ధోన్మత్తత
తిరమగు విజయోద్రణధుల తీరది చెపుమా!

వ. అని అడుగుటయును. వైశంపాయనుడు–

క. అట కూడిన యిరు సేనతొ
కిటకిటయై క్షేత్రమెంతొ గింగురు శబ్దా
ల్పటుతర యుక్తుల నెలవయి
కటువౌచును భీషణాగ్ని కాకర మయ్యెన్

### ధృతరాష్ట్రుని కడకు కృష్ణద్వైపాయను డరుగు దెంచుట

వ. అని ధృతరాష్ట్రుడు సంజయునితో విచారించు సమయంబున త్రికాలజ్ఞుండైన కృష్ణ ద్వైపాయను డరుగుదెంచి పూజితుండై ధృతరాష్ట్రునితో నిట్లను.

క. కాలము దరిరా నృపులకు
ఆలము సమకూరనాయె అలజడి లేకన్
ఆలోచింపుము మదిలో
కాలోచిత కదన రీతి కనుగొన దలతో

క. ఇచ్చెద వీక్షణ శక్తన
సచ్చరితా వలదు వలదు సమరము లోనన్
కచ్చరు కావేషిలతొ
పుచ్చెలు రాలంగ జూడ బోవను తండ్రీ!

క. మంచిని చెడ్డను నెరుగుచు
సంచితమౌ కర్మ ఫలము సముచిత రీతిన్
వంచన యెంతన మదిలో
అంచించుచు ధర్మ పక్ష మవధన జేతున్

క. అనుచును పల్కగ నప్పుడు
కనుగొని సంజయుని తోడ కదనపు రీతుల్
కనువిను శక్తుల నిచ్చితి
వినుకలి చేయుదువు వీన్కి విశదము కావన్

వ. వారివారి రహస్య భాషణ భావన మనో వృత్తమ్ములు సకలంబు నెరుగం దగుదు. శీఘ్ర గమనుండవును కరుక్షేత్ర రణరంగమున అగోచరుండ వగుచు సంచరించునపుడు యెవ్విధ మైన శస్త్రాస్త్ర ఆయుధములును నిన్నుం దాకవు. వీనికినై ఆ దివ్యశక్తులు నీకు ప్రసాదించు చున్నాడను. ఇది ప్రాప్తకాల రణరంగము. వగవం బని లేదు. కాలగతుల నెవ్వరాపగలరు? అదియునుం గాక–

క. అనుచిత రీతుల కాలము
కనుగవకుం కానవచ్చె కడు దుర్భరమౌ
పనులకు దిగజారి జనులు
వినుతింపరు దైవ సముల విక్రము లౌచున్

క. క్షయ కాలము రానాయెను
పయనించెను తోక చుక్క పాపపు గతులన్
దయ నీయత కరవాయెను
నియతము లేదాయె జగతి నిందిత బుద్ధిన్

వ. అనవిని ఆంబికేయుడు రణమున జయవిధి యేదెస వరియింతునన, పరాశరాత్మజుండు–

తే. జయము గూరును ధర్మమ్ము జరుగు నెడను
భయము గూరు నధర్మాన పాప గతుల
నిజము దెలియవె రారాజ నీతి పరత
తోయజాక్షుని వెన్నంటి దోగు జయము

వ. అని పల్కి పోయివచ్చెదనని అంతర్ధానుండగుటయును, ధృతరాష్ట్రుడు సంజయునితో–

క. శ్రీకిని అవనీ పాలన
చేకొన కురు పాండవులరు చెలగెడు రణ మి
య్యాకట దీర్పంగ నవునె
సాకల్యం బెరుగ జెపుమ శాంతత గూరన్

వ. అనిన వానికి సంజయుండు–

చ. అవనికి గాక దేనికిక అందరు జత్తురు ధర్మ మేర్పడన్
అవనియె సర్వ సంపదలకు ఆకర మెంతయు సృష్టి యందునన్
అవనియె పాప పుణ్యములకు ఆస్పద మయ్యెడు సద్గతుల్గొనన్
అవనియె పట్టుకొమ్మ మరి అన్నిటి కన్నిటి కెక్కు డయ్యెడున్

వ. కావుననే–

## సంజయుడు ధృతరాష్ట్రునకు అవనీ విషయములు దెల్పుట

క. వినుమీ అవనీ వివరము
కనుగవకుం గట్టినట్టు కమ్మగ వినుచున్
తనియగ మనమున యెంతయు
జనితోద్ధతి చెలగి నృపులు జగతిని గొనగాన్

తే. భూత పంచక సృజన ప్రభూత మిదియ
సర్వ గుణ ధర్మ సంకీర్ణ సంచయంబు
ఇందు కానది దేదియు యెందు లేదు
భరత వర్షోర్వి ప్రఖ్యాతి బరగు టెల్ల

వ. ఇయ్యది చరాచర జీవకోటి కాధారంబై సప్త సాగర సంవృత ద్వీప ద్వీపాంతర కులపర్వత సోపాన హిమవన్నగ పుణ్యనదీనదారణ్య నవఖండ మహామహీతలంబులతో విరాజిల్లుచుండు. జంబూ ద్వీపంబున భరతవర్షము ప్రఖ్యాతము. ఇందుల విహరించుటకునై దివిజ గణములు వచ్చుచుంద్రు. ఇంతటి పుణ్యభూమి యీ భరతవర్షము.

క. ఆయా పర్వత వరుసల
ఆయతమై రత్న గనులు అద్భుత బంగార్
తీయని ఖనిజపు సంపద
నా యను నృప వరుల కెల్ల నవనిధు లనగాన్

వ. మరియును ఇందలి మహారణ్య ప్రాంతముల లో వృక్ష పక్షి జంతు మృగ ఫల విభూతులు

కొండ కొన శిఖరముల నుండి జలజల జాలువారు జలపాతములు, పద్మరాగ పూ పరిమళ సరోవర కాసార సోయగాలు పూ పొదల తీయ తేటి ఝుంకారములు, పక్షుల కిలకిలా రావములు, మరి ఎందును కనలేము. అదియునుం గాక అనాదిగా వచ్చు ఆస్తిక నాస్తిక తత్త్వ విజ్ఞాన శాస్త్ర సమన్వయ సూక్త ఇహ పర సాధనానుకూల, ఋషి సాంప్రదాయక వేద విద్యా ప్రభాసమాన బుద్ధి జ్ఞాన వైరాగ్య యోగవిద్యా సంపదలు పరమ పురుషులు మరే వర్షము నందునం జూడ జాలము. ఇంతటి మహదైశ్వర్య సంపన్నిలయము కావుననే దీనికింతటి దివ్య భవ్య ప్రఖ్యాతి.

తే. ఇట్టి ధరణిని యేలంగ నెట్టి ఘనతొ
అనుచు కాదొకో మహనీయు లెల్ల తొల్లి
దేవ దానవ ఘనులెల్ల దీప్తి చెలగ
పోర జొచ్చిరి తమ లోన భూరి బలులు

తే. అట్టి తెరగున కాదొకో యిట్టు లిపుడ
నీదు, తమ్ముల బిడ్డలు నిలిచినారు
ఇరు కెలంకుల నిర్భీతి నిచ్చ దనరి
యేది యెటులైన గాంచుటే ఒప్పిదము

క. అనవుడు అంబిక తనయుడు
అని నేలకు వెడలి వచ్చి అక్కడి తెరగుల్
వినుపా భీష్మాచార్యుడు
అనిబోరెడు విధము దెల్పు మభయంకరుడై

వ. అని వీడుకొల్వ సంజయుండట బోయి కొన్ని ప్రొద్దులైన తరువాత తిరిగి వచ్చి-

క. మన్నింపుము రారాజా!
తన్నమ్మిన తాత భీష్మ ధరణికి యొరిగెన్
యెన్నడు తలపని తీరని
కన్నీర్నించుచు పొగిలెను కడవల కేడ్చిన్

సీ. గంగ శంతను మైత్రి గర్వోన్నతంబౌగ
ధరణి బుట్టిన మహా ధార్మికుండు
తండ్రి యిష్టత కంచు తానుగా భీష్మించి
ధరణీ తలం బెల్ల దాయ కొసగె

కురు రాజ్య సింహుడై కొడుకుల బిడ్డల
తన యంత వారుగా ధరణి వెలుగ
శస్త్రాస్త్ర విద్యలం సందీప్తులై వెల్గ
గురు ముఖమ్మున విద్య గొనగ జేసె

తే. పరశురాముని గెల్చిన ప్రాభవుండు
భక్తి తత్పర మదుడైన బ్రహ్మచారి
సర్వ శస్త్రాస్త్ర సంవిద చాప హస్తు
డెట్టు లొరగెను అవనిపై యిట్టు లకట?

క. దిన మొక వేవురు చొప్పున
అని మొన యెదురైన యట్టి ఆయుధ హస్తున్
మునుకొని లక్షల సేనల
తనుగా జెండాడి నిలిచి తడయక ధీర్తన్

క. పదియౌ దినముల వరుసన
కుదురేమియు లేక పాండు కొమరులు యేడ్వన్
కదియక శిఖండి కతమున
విదళెను గాంగేయ ధనువు వింతగ నవనిన్

## భీష్మ డొరుగుట విని ధృతరాష్ట్రుడు విలపించుట

వ. అని సంజయుడు విలపించుచు పలికిన పల్కు లాకర్ణించుచు, ధృతరాష్ట్రుండు నేలకొరిగి మూర్ఛిల్లి శీతలోపచారముల తెలివొంది గద్గద కంఠుండై కన్నీరు మున్నీరుగా యేడ్చుచు–

చ. సుర వరు లెత్తి వచ్చినను స్రుక్కని కార్ముక దివ్య హస్తుడున్
తరుగని కీర్తి చంద్రికల ధన్యత కెక్కియు నీ శిఖండిచే
కురుకుల భీష్మ తేజ మిటు కూలు టనర్ధము కౌరవేంద్రుకున్
మరుగున యుద్ధ భూమి నల మారణ హెూమము నంపశయ్యుడై

క. చక్కని చిక్కని కండల
మిక్కుటమౌ ధీరతత్వ మీసపు బలిమిన్
స్రుక్కం జేయడె నల్దిస
యెక్కటిమై రాజసాన యేకడ నున్నన్

క. ధర్మా ధర్మ విచారుడు
నిర్మలుడౌ నీతి శాలి నిశ్చల బుద్ధిన్
కర్మా చరణుడు భక్తిని
దుర్మతులకు దూరు డెన్న దుస్సహ శక్తిన్

వ. అని అనేక ప్రకారంబుల పలవించి అటు నిటు జూచి సంజయునితో–

తే. ద్రోణ కృపులును శల్యుండు ద్రోణ సుతుడు
అందరుండియు యీ గతి అగుటదేమి
తోడు వచ్చెడు వారెల్ల కూడి రారొ
ఆతడు నొచ్చెడి సమయాన అంది రారె?

తే. జెట్టి రణధీర యోధుండు యిట్టు లాయె
మూడు భాగాల సైన్యమ్ము మోడువారె
యిరుకునం బడె కురు తేరు యిరుసు విరిగె
యెవరి నందును నా భాగ్య మిట్టు లుండ

క. చుక్కాని లేని నావయు
రెక్కలు లేనట్టి పక్షి రీతిది తెలియన్
యెక్కుడు బలగము లున్నను
చక్కని నాధుండు లేని చిక్కుల బడుటే

వ. అని లేని ధైర్యము కూడగట్టు కొనుచు–

తే. ఇన్ని నాళ్ళకు రాకున్న యేమననుచు
సమర మేగతి పది నాళ్ళు సాగె ననుచు
ఊహ జేయుచు మది భీతి నుత్సహిస్తి
భీతి చెందిన దంతాయె భీష్ము డకట

వ. ఇక మీదట యెటు లగునో? కాకున్నది కాక మానదు కదా? ఐన దానిని సవిస్తరముగా మొదలంట దెలుపుమన, సంజయుండు అట్లే యని–

## ధృతరాష్ట్రునకు సంజయుడు మహాభారత యుద్ధమును మొదలంట దెల్పుట

క. నిగమాగమ సంసేవ్యుని
నగు మోముని వేదవేద్యు నారాయణునిన్
తగ యోగ్యత నాదు కొనెడు

పగ వారలు లేని ఋషిని పావన పురుషున్

వ. మది స్మరించి సంస్తుతించి భారత కధా యుద్ధ విధి నెరింగింప మొదలిడి–

క. తా విన్నది కన్నదియును
ధీ విభవోజ్వలన కలను తీరుల నెల్లన్
ఆ వ్యాసోత్తము కృపతో
పావనమౌ దివ్య దృష్టి పలికెద వినుమా

క. పది ప్రొద్దుల నాడు వెనుక
మది దలచుచు నాటి రాత్రి మన విడుదులకున్
అదిగో నేగితి నప్పుడు
విదితము మనవార లంత విజయోత్సాహుల్

వ. నీ కొడుకు నగరున సముచిత స్థానంబుల గాంగేయాది కౌరవవీరులు పరివేష్ఠించియుండ నేనును పొడజూపి ఆదరంబు వడసియుంటి. అప్పుడా కురుసార్వభౌముడు దుశ్శాసనాదులతో నిట్లనె.

క. కురువుల పాండుల నడుమన
తరుగని విద్వేషాగ్ని దరికొని రగిలెన్
భరమౌ భారత రణమిది
మరువం రాదెప్పటికిని మనకౌ తాతన్

క. పరిరక్షించుకు దీటుగ
పరివేష్ఠించియు బలగము పాటవ యుక్తిన్
అరి వీరుకు యెడమీయక
తరిగొని కాపాడు కొనుట ధర్మో జయమున్

క. ముల్లోకంబుల కలనున
తల్లడ మొందించు తాత తనకౌ శక్తిన్
అల్లన నాతని కాచుట
యెల్లెడలను జయము గూరు యీ రణమందున్

క. మున్నీతడు సెలవిచ్చెను
అన్నువ కన్నియ సములతొ అని జేయ ననిన్

తన్నటు గాచుకు తిరుగమి
యెన్నటికిం జయము గాదు యేర్పడ వినుడీ

క. ఏమరు పాటది లేకను
దీమోద్ధతి సేన నడుపు ధీరుడు మనకున్
దామోదరు సఖుని నరుని
సామర్ధ్యత దీటు గొల్పు సాహసు డెంతన్

వ. శిఖండి తొల్లి యీ భీష్మాచార్యుని ప్రత్యర్ధి కావున–

క. వానిని పొదువుచు నని భీ
ష్ముని కాపాడుటదియ మనకు సమరము లోనన్
వానిని వీనికి దారస
గొనకుండం జూచు నెడల కూరదొ జయమున్

వ. అని యైయ్యై ప్రకారంబుల సమస్తరణధుల సమాయత్తపరచుడు. ప్రభాతంబగుడుపూర్వ సంధ్యాకృత్యములు నిర్వర్తింప రేడేగుటయును, రధ గజ తురగ స సైనిక నివహమ్ములు శంఖ దుందుభిస్వన మంగళ తూర్యారావములు చెలగ సమకట్ట రధాయత్తమ్ముల కరి తురగ గంభీర బృంహిత హేషణ స్వనంబులు దిక్కులు పిక్కటిల్ల నొరులంబిల్చికొని రారండను పదాతి బంటు దొరల కోలాహల పౌరుష నిస్వనముల తోడ శిబిరమ్ము పూర్ణచంద్రోదయోద్ధృత మహార్ణవము పగిది ఉరకలెత్త భానోదయంబగుడు సైన్యములు వెడలు నప్పుడు–

క. నడ కొండల మాదిరిగా
నడయాడెడు గజ రధాలు నయవిధి పొంగన్
కడు వేడుక పుట్టించుచు
వడివడిగా తురగ రధులు పరుగులు తీయన్

క. వేనకు వేలుగ కాల్బల
సేనా వాహినులు సమర సేనల నొప్పిన్
ప్రాణాలకు లెక్క గొనక
మానుష సింగముల మాడ్కి మార్కొని చెలగిన్

క. ఆర్జవ శక్తుల యుక్తుల
తర్జన భర్జనలు లేక తరుమగ ననిలో

గర్జించుచు మీది కురికి
నిర్జింపను దిగ్గజముల నిహతుల జేయన్

వ. అట్టి యెడ–

శా. కాషాయాంబర భూషణావళులతో కంఠీర రథ్యుండు తా
భూషింపందగు కేశ పాశ ముడితో పుంభావ తేజశ్వి చిద్
రోషావేశత భీకరాకృతుడునై రూపొందె భీష్ముండు నా
పాషాణుండయు యుద్ధ భూమ్కి కదలెం పాపాగ్ని మండింపగాన్

తే. కదలిరా వెన్క నుద్దండ కౌరవేంద్రు
సర్వ సైన్యాలు పాండుల గర్వ మడచ
ఉర్వి పాలింప మేమంచు ఉరకలెత్తి
రాజసం బెసగ రారాజు రాణువంత

తే. ద్రోణ గురుడును కృపుడును ద్రోణ సుతుడు
మద్ర భూపతి శల్యుండు మరియు శకుని
సోమదత్తుండు బాహ్లిక శూరసేన
దండు లన్నియు కదలాడె రండటంచు

వ. మరియును–

క. ముమ్మిడి కౌరవ మిత్రులు
సమ్మతి కాంభోజ భూప సమరోత్సాహుల్
యిమ్ముగ త్రిగధా ధీశుడు
కమ్మగ కూడుకొని వచ్చి కదిసియు బోరన్

క. వివిధోర్వీ నాయకులరు
అవిరళ గతి సాయ పడగ నా కౌరవుకున్
దివి నాయకు వెరగందగ
భూవి యీనిన గతిగ దోచె పోతరికంబై

క. గద ఖడ్క శూల పరిగా
గుది తోమర ముసల కుంత్ల చురికా పరశుల్
పదునగు ఆయుధ బలగము
గుదిగా ఆ క్షేత్ర మందు కూడిరి కదియన్

వ. ఇట్లు కూడి వచ్చిన అనేకానేక ఆత్మీయ చతురంగ బల సందోహంద్రై పదునొకండౌ అక్షౌహిణీ సైన్యంబులం గూడి కురు క్షోణీ వల్లభుండు విస్ఫురిత భూషణ భూషితంబైన గంధ సింధుర భుజంగ కేతన రథంబధిరోహించి యిరు గడల దుర్మర్షణ దుశ్శాసనాది సోదర రథప రివృత విభవంబు దీపింప–

తే. మణి గణోజ్వల తొడవుల మహిత దీప్తి
అమర అంచల పిండుగా నలర సేన
మోహనా భీల తామర మొగ్ర మనగ
ఉజ్వలోజ్వల తేజాన ఉత్సహింప

**భీష్ముడు రణరంగ వీరుల నుత్సాహము పరచుచు వ్యూహము పన్నుట**

వ. అప్పాటన భూ వల్లభుల నెల్లర రావించి భీష్ముం డిట్లను.

క. రణమున ధీరత పోరుట
రణవిధి నోహో యనంగ రాజుల కగుగాన్
రణమున మడియుట గూడను
గణుతింపరొ వీర సర్గ గాములు తొదిన్

క. అన విని వీరాగ్రేసరు
అని ద్రుంచుటొ ద్రుంప బడుటొ అగుగా కెపుడున్
తనియంగా క్షాత్రవులకు
అన నేటికి భీష్మ రాజ ఆదిని నేడున్

క. ఇదె గొను మాయుధ బాసట
ఇదె వినుమీ ఆన చొప్పు ఇందర మొకటై
కదియుచు విజయము కొరకై
ఇదె యీ కౌరవ్య దెసను ఇంతయు నెంతన్

వ. అని అందరు ఒకటై పల్కిన అవసరంబున గంగా నందనుడు గాంధారీ సుతుతొ–

క. కర్ణుని రాకడ యొప్పదు
నిర్ణయముగ పల్కుచుంటి నియతుడ ధృతిమై
ఆర్ణవ సేనల నడుపుచు
ఘూర్ణిల్లగ జేతు పగతు ఘోషింపంగన్

వ. ఇట్లు పితామహుని యెత్తికోలు సామర్థ్యంబునకు చిత్తంబు పల్లవింప అనుజులును

తాతను పరివేష్ఠించి–

క. అభినవ చారణ గతుడవు
నభ సీమల నున్న సురలు నాయను రీతిన్
అభిమత మేర్పడ పన్నుము
విభవమ్మొ వ్యూహ మొకటి విజయోత్సాహా

వ. అనిన ఆలోచించి పడమరమొగంబై తానును గురుండును క్రమగతి తాళవేదికాకేతనంబులు వెలుంగ రథాధిరోహణులై ముందునుండ వలపట దాపట కృపాశ్వద్ధామ కృతవర్మలును వెనుక బాహ్లిక సోమదత్త భూరిశ్రవులును నడుమననుజసహిత అమ్మహీనాధునిం బరివేష్ఠించి చంపుటో జచ్చుటోయని అర్జునుని సైన్యముల కెదురు నిలచి శఫధంబులు చేసిన సంసప్తక సుశర్మలాది పదివేవురు రథికులు తమతమ బలగంబుల తోడన నిల్చు నట్లుగా నియమించి చతురంగ గణమ్ముల సమకట్టి –

క. పన్నెన్వ్యూహంబు మనుజ
మున్నెవ్వరు యెరుగ నట్టి మొహనకరమౌ
యెన్నగ దివిజులు గూడను
తిన్నగ జొరకుండ నవని దీప్తిత మౌగాన్

వ. అని బృందారక దేవ యోనులును భారత రణముం దిలకింప విమానారూఢులై దిగి వచ్చుటయును.

## పాండవ యోధులు యుద్ధమ్మునకు వెడలుట

సీ. ధర్మజు రణభేరి ధనతకు వెరగొంది
కురువీర సేనలు కృద్ధు లగుట
వాయు నందను ముష్టి భారము మది నెంచి
కౌరవేంద్రుడు చాల కలత జెంద
గాండీవ చాలన ఘనదర్ప నినదాన
దండులౌ కురు వీర గుండె లదర
మగువ మాద్రేయుల మహనీయ జృంభణన్
శాత్రవు మదిలోని చెలువ ముడుగ

తే. రథ గజాధిప తురగదుల్ రాణు లెగయ
దండు వెడలిరి పాండు లుద్దండు లగుచు

బంధు మిత్రాదు లేకమై బహుళ సేన
కౌరవేంద్రుని బలగాల కలన ద్రుంప
సీ. అని నగళుల లోన ఆహ్లాద మొదువంగ
మణిమయ కేతనాల్ మరులు గొల్ప
రణగణ ధ్వనులతో రాజిల్ల రణ భూమి
రణవీర సల్లాప రహి వెలుంగ
గజ్యశ్వ తండాల ఘీంకార సకిళింత
శౌర్య ప్రతాపాగ్ని చాల పర్వ
చారు తోమర ఖడ్గ చాపాది ఆయుధ
వీర విహారాలు వేగిరింప
తే. భేరికా మృదంగ స్వనాల్ భీతి గొల్ప
పగర సేనల హృదయాలు పగిలి పొక్క
వంది మాగధు గీతాలు విందు సేయ
దిశలు వెలుగంగ వెడలె యుధిష్ఠిరుండు
తే. చండ మండిత క్రౌర్యుండు శౌర్య మెసగ
కండ కావర కౌరవ్యు గుండె లదర
దండి మగటిమి భీము దుద్దండ్త వెడలి
గుండె దిటవుదు ఉద్దండ భండనుండు
తే. రోష లోచన తీష్ణాగ్ని తేజరింప
అదయనుండయి దుర్యోధ్ను నణతు ననుచు
సురలు నసురారి దివ్యులు చోద్యమంద
గదను ద్రిప్పుచు కదలాడె కాలు దనగ
సీ. ఖాండవం బేర్చిన గాండీవ ధన్వుండు
అగ్ని భట్టారకు ఆప్త మిత్ర
దేవేంద్ర తనయుండు దివ్యాస్త్ర శోభిత
దేదీప్య మానుండు దీప్తి వెలుగ
శ్వేతాశ్వ రథ రూఢ సిద్ధుండు పార్ధుండు

శత్రు వర్గము నణచ చలముమిగుల
పేడియై రాజిల్లె పుంబావ రణ ధీర
అస్త్ర విద్యాధిపుం డర్జునుండు
తే. ద్రోణ శిష్యుండు ద్రౌపదీ ప్రాణ నాథు
భరత కులజుండు దీప్తుండు ఫల్గుణుండు
పరమ భక్తుండు శ్రీ కృష్ణ బావ మరిది
నిర్మలుండౌచు వెడలె తా నీతి శాలి
మ. అసమానోజ్వల చారు చాప ధరులై ఆ మాద్రి గర్భోద్భవుల్
పసదుల్ క్షాత్రవు సైన్యముం దునుమనై బాహా భుజోద్ధాంతతన్
కసి దీరం శత వర్షముల్ గురియనా కార్యో ధృతుల్ యెంతయున్
మసి మాడ్చన్ తరి జూచు వార లదిగో మార్కొన్గ కౌరవ్యులన్
మ. కనుమా ద్రోవది నందనుల్ సహితమా గాండీవి సౌభద్రుడున్
అనికిం జొచ్చిరి అంద రేకమగుచుం ఆసక్త తెంతేనియున్
జనితోద్ధారులు భీషణాయుధులునై జంకేమి లేకుండగన్
పనిగొంచుం కురు సూనులం దునుమగా భాసింప యుద్ధావ్నకిన్
వ. సమకట్టి ప్రతివింధ్య శ్రుత సోమ శ్రుతకీర్తి శతానీక శ్రుతసేన సౌభద్రుండును చనుదేర కౌంతేయుల బలగమ్ములు సంతసంబున బొలసె.
తే. దుర్దమోద్దండ సేనుడా ద్రుపద విభుడు
మహిత గర్వోన్నతుండైన మత్స్య విభుడు
శౌర్య ధైర్య ప్రతాపుండు సాత్యకియును
ముష్టి ఘనతర యోధులా వృష్ణి కులులు
వ. మరియును సహదేవ చేకితాన దృష్టకేతుం శిఖండియు ఘటోత్కచుండును శైభ్యుండును మొదలుగా అనేకానేక హిత బంధు బంధురం బౌచు, కయ్యం బాయత్తంబగుడు తమతమ సామర్థ్యంబులు మెరయ రథ గజ తురగ పదాతి సేనా వాహినుల తోడ కేతనంబులుమెరయ నిగుడు కొని సప్తాక్షోణీ సైన్యంబుల చేర్చుకొని పాండవసేనా వాహినుల కధినాథుండై–
సీ. భద్ర దంతావళ దుర్దమ తేరుపై
చక్కనై మెరయు నా టెక్కె మమర
అంగాంగ శోభల నలరార నెంతయు

రంగౌచు వెలుగొందు రాజసాన
అసుర సంహారుడా అమరేంద్ర తుల్యుడై
అస్త్రాది ఆయుధా లమర దిగిచి
చండ ప్రచండుడై చెండాడ కురుసేన
విల్లు నమ్ము పొదయు వీపు నునిచి

తే. దండి యూధమ్ము నడుప నుద్దండు డగుచు
ముందు వెనుకల దూగాడ్చు మోద మెసగ
సప్త అక్షౌహిణి బలగాల సాచ నగుచు
రక్ష రక్షిత పాండుల పక్ష మందు

వ. తొల్లి దేవ సేనా నాయకుండగు కుమార స్వామి నా శోభితుండై కదలి వచ్చి దృష్టద్యు మ్నుండు కురు క్షేత్ర భూ వలయమున శమంత పంచక క్షేత్రమున చేరు సరికి–

తే. బల పరాక్రమ నిర్ణీత బల్లిదుండు
యక్ష రాక్షస వీరుల శిక్షకుండు
విజయ విక్రమ గదుడేగె విజయ సింధు
అండ దండగ నుండ నాఖండు సుతుకు

వ. అయ్యెడ ప్రమ్ముదితుండై యుధిష్టిరుండు ప్రీత చేతస్కులౌ తమ్ములును సర్వ రాజన్య ప్రముఖులును పరివేష్ఠింప తూర్పు దింగ్ముఖుండై కౌరవ సైన్యముల కెదురు నిలిచి అందరు దొరల కలయం గనుంగొని–

క. రణమున రాజ్యము గొనుటౌ మ
రణము ప్రాప్తింప జొరుటౌ రణధీరులమై
గణుతిం బొందుచు మనుటో
రణమున యెటులైన గాని రాజస వృత్తిన్

క. నిశ్చయ బుద్ధిని కుదురుగ
సశ్శీలుర మగుచు బోరి సాగుట కతనన్
నిశ్చయముగ గూర్జయ మ
త్యాశ్చరితము లగు టదేల తలకొను రీతిన్

వ. అని పలుకగ వారలు నట్లు కాకయని ప్రతినలు జేయ పాండు నందనులు వారికి శుభోత్కర ద్రవ్య పూ ఫలకస్తూరికాదులు పంచె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయునితో–

క. అలతది పాండవ పక్షము
తుల తూగగ గలదె మనతొ తూలగ జేయన్
చలమది గలదో మనలో
అలవారల తెంపదేమొ అగుటయు నతడున్

క. చూడగ నట్లే తోచెడు
ఆడాడను అనుట వినమె ఆ పాండవులే
ఓడింతురు కౌరవులను
మూఢుడు దుర్యోధనుండు మూర్ఖుడు అనగాన్

క. మును తా విన్నది కూడను
మునివరుడా నారదుండు ముందే పలికెన్
అని అర్జును డనుటయు నది
తనియంగా ధర్మరాజ్కె తప్పదు జయమున్

వ. అని పెక్కు గతుల నుత్సాహ పరచుచు పాండవ మధ్యముడు, అన్నా! నీశక్తి నీవుతెలియవు. నీ వలిగిన యోర్చు వారెవ్వరు. మన పక్షమున అరివీర భయంకరుడైన భీముండును అజేయ విక్రమ పరాక్రమ దురంధరులు ద్రుపద దృష్టద్యుమ్న విరాట్ సాత్యకీ శిఖండీ ప్రభృతులును చేకితానాది యాదవప్రముఖులును విజయసింహులైన కవలును హైడింబ అభిమన్యాదిద్రౌపదే యులును నీ కటాక్షంబును బావ శ్రీకృష్ణ సంరక్షణయు కల్గియుండ నాగాండీవమునకు రెక్క లు వచ్చి శత్రుసేనా నివహంబుల మధ్య విహరించుటకాదె యనిన యంతన తెలివొంది దృష్ట ద్యుమ్నుడు పన్నిన అచల వ్యూహమ్మునందు చారు భీషణ గతుల నున్న యైయై వారలం దిల కించుచు సమర విజృంభణము పసిగట్ట ఉభయ సైన్యంబులను జూచుడు.

క. కరి అరద తురంగ గతుల
శరదాగమ మేఘ వీచ్క చారణ గతులన్
నరనాయక రణ రథులతొ
విరబూచిన అడవి రీతి వింతగ దోపన్

క. జతలుగ నెదురై యిరుగడ
అతులితమౌ సైన్య తతులు ఆ రణ భూమిన్
ధృతి దూలుచు మీది కురుక

కుతకుత లాడంగ జొొచ్చి కువకువ మిగులన్

క. ముదుసలి ఆడలు బాలుర
వదలియు మిగిలున్న పురుష భావను లెల్లర్
గుదిగా గూడుకు వచ్చిరి
కదియం ఆ భరత వీర కదనము లోనన్

వ. అన యెవరి యందు ఉబ్బు కలిగి యున్నదని ఆంబికేయుం డడుగ–

క. ఉబ్బది కానం బడియెడు
నిబ్బిడమౌ ధర్మ పక్ష నియతిని దెలియన్
అబ్బబ్బా నీదు తనయు
నిబ్బర మేమందు వినగ నిజమూహింపన్

వ. అట్టి యెడ కృష్ణార్జునులు పాంచజన్య దేవ దత్తంబుల బూరించుటయు–

క. విన నా స్వనములు రెండును
తనియం ఆ పాండ్వ సేన తరలగ నెంతో
వినన‌యె కురు సేన లడర
అనిమొన నున్నట్టి తెరగు అవధన సేయన్

వ. అట్టి యెడ–

క. కురువరు ఉద్యుక్తు లగుచు
అరిదగు తూర్యా ల్వినుచును ఆహవ యుక్తిన్
విరి తూపుల వాన గురియ
అరి సేనల కెదురు నిలచి అద్దిద్దనుచున్

వ. తదవసరంబున ఉభయ సేనల వారును–

చ. తగులపు భూమి నుండియును తార్కొన కుండియు మాటలాడుచున్
పొగులుచు భీత వృత్తి మెయి పోరికి దూరుడు నవుచు నిల్చినన్
నిగుడుచు మీది కుర్కుచును నీతియ నెంచక వమ్ము సేయగా
తగదని బాస జేసికొని తాముగ నుండిరి యిర్గెలంకులన్

## ధర్మరాజు భీష్మ గురు వృద్ధుల కడకు పాదచారియై వెడలుట

వ. అట్టి యెడ వియచ్చరులు దిగి వచ్చి విమానముల నుండి చూచుచుండ–

క. పెద్దల అనుమతి గొనగను

సద్ధర్ముడు ధర్మరాజు సమయోచితుడై
బుద్ధి దలిర్ప న్వినయత
యుద్ధానికి సన్నద్ధు డయ్యు ఉధృతు నెరిగిన్

వ. రథ ముడిగి పాదచారుడై భీష్మ దెసకుం జనుచున్న నాతని వైఖరికి వెరగందుచు యిరు గడల సైన్యంబుల వారును తమ్ములును బంధుగులు గూడను–

క. తగు నిది తగదని తమలో
బిగువుం గల యోధ వరులు బిత్తర జూడన్
నగు మోమున కృష్ణుం డనె
తగుగా యోచింప నవదె ధర్మజు బుద్ధిన్

వ. అని అందరి భావనలకు నడ్డుకట్ట వేయ మెల్లని నడకల కురుపితామహు కడకుం జని నమస్కరించుటయు, ఆతడా ధర్మజుని నయ వినయ భక్తి యుక్తులకు సంతసిల్లి ఆతండడి గినట్లు దీవించిపంపుటయును, అటులనే గురు ద్రోణ కృప శల్యుల వద్దకుంనేగి సెలవొంది రా నడుమ సమయంబున కృష్ణుండు–

క. కురు రణ మొన యిరుగడలన్
పరికించెడు కర్ణు కడకు పనిగా వచ్చిన్
గురు భీష్ముడు కూలు దనుక
సరి పాండవు తోడ గూడి సమరము జేతో

క. అనినం ఆతం డప్పుడు
విను కురుసభ నేనాడినట్లు వివరము దెలియన్
వినిపింతును మరల వినుము
తనువెల్లను ధారవోతు దడయకు మిత్రా!

క. అనినాడను అలనాడే
పని గట్టుకు అంగరాజ్య పట్టము గొనుచున్
వినిపించుచు శత్రు నైతి
చను దేరను పాండ్వ పక్ష చతురుడ వినవో

వ. అత్తరి యుధిష్ఠిరుండు యిరుగడ వ్యూహంబుల మధ్య నిలువం బడి–

క. ఇదిగో యెలుగున పలుకుదు
విదితము నా దెసను వచ్చు వీరులు అనిలో

మది జూతును సోదరుగను
కుదురుగ భీతేమి లేక కురువుల వలనన్

క. అనవిని అందరు జూడగ
తనియుచు నీ సుతుల నొకడు తడయక వడిగా
చనుదేరి యుయుత్సేనుడు
తను రా ధర్మజుని కడకు ధర్మజు డనియెన్

క. వినుమిదె నా వాడ విపుడు
అని జేయగ వలదు నీకు ఆయుధ మూనిన్
తనియంగా జూడ నవుత
అని బోరెడు విధము లెరుగ అయ్యెయ్యెడలన్

వ. అట్టి యెడ యిరుగడ వ్యూహంబుల దొరలును యుద్ధాయుధ సన్నద్ధులై తమలో పాండవులు తొల్లి పడిన పాట్లును సంధికై జేసిన విధంబులును గురు జనంబుల యెడ పాటించిన ధర్మంబును మెచ్చుచు నుండిరని పల్కుచున్నప్పుడు–

## భారతాంతర్గత గీత

వ. ధృతరాష్ట్రుడు–

క. ధర ధర్మ క్షేత్రము నా
కురు సుక్షేత్రమ్ము నందు కూడిన వారై
కురు పాండవ యూధమ్ములు
శర చాపను లేమి జేస్త్రు సంజయ చెపుమా!

వ. అనిన వానికి సంజయు డిట్లను, విను, దుర్యోధనుండు–

క. కనుగొని పాండ్వ వ్యూహము
మనమున చింతించి చాల మరి మరి దలచిన్
వినుమా గురువర్య యనుచు
తనుగా దెలుపంగ దొడగె ధన్యత గురుతోన్

తే. నీదు శిష్యుండు ద్రుప సూన్డు నెనరు దోప
పన్ని నట్టిదీ వ్యూహమ్ము పాండు సేన
అందు యున్నట్టి యోధులం విందు, చెపుదు

భీము నర్జునాదుల బోలు బిరుదు మగలు

తే. ద్రుపద సాత్యకి విరటుండు దృష్టకేతు
చేకితానుండు పురిజిత్తు చేది సైభ్యు
కుంతి భోజుండు అభిమన్యు కోసలేంద్ర
ద్రౌపదేయులు యెల్లరుం రధిక తేజ్జు

వ. పరిమిత మైనదీ పాండ్వ సేన భీమాభి రక్షితమ్ము. మన పక్ష బలగమ్ము లపరిమితము ల గుచు. భీష్మాభి రక్షితములు అందు.

తే. వినుము మీరును భీష్ముండు బిరుదు మగలు
కృపుడు కర్ణు డశ్వద్ధామ కూడ మరియు
సోమదత్తుండు యోధులా శూర వరులు
యెందరెందరొ మనకునై యిందరుండ

తే. పెద్ద యసమర్ధ మగునుగా పేర్కొనంగ
దలతు నా మది భీష్మునిం దండి మగని
కాచి రక్షింపగా వలె కదన భూమి
సర్వ సామర్ధ్య మహనీయ శస్త్ర ధరులు

వ. అనిన వినిన యంత నమ్మహీపతికి ప్రియము పుట్టంగ శాంత నవుడు సింహ నాదంబు చేసి శంఖ మూద.

తే. తక్కు దొరలును తమతమ ఉక్కు గదుర
నిక్కి యూదిరి కొమ్ములు నెక్కొనంగ
మిక్కుటంబగు యోద్ధత మెరయ సేన
దిక్కు లెల్ల త ధ్వని ప్రతిధ్వనింప

వ. అప్పుడు కృష్ణార్జునులు పాంచజన్య దేవదత్తంబులును యుధిష్ఠిర భీములు అనంత విజయ పౌండ్రంబులునునకుల సహదేవులు సుఘోష మణిపుష్పకములను విరట ద్రుపద సాత్యకీ దృష్టద్యుమ్నులు తమతమ శంఖమ్ముల నూదిన ధ్వనులచే–

క. ఇటు నటు కురు పాండవ రణ
తటులం కడు భీత హర్ష తతులం గూర్చెన్
పటుతరమౌచు వెలుంగగ
దిటువై మానసముల కెంతొ దీటుగ నధిపా

వ. అట్లు శస్త్రాస్త్రాయుధ సంపాతనంబులకు సమయం బగుటయు, కపిధ్వజుండు తన గాండీవము నెక్కుబెట్టి గొనంబు సారించి యెదుట నున్న నీ కొడుకుల సైన్యంబులం జూచి కృష్ణునితో–

క. నడుపు మరదమ్ము సేనల
నడుమన తెలియంగ నవుదు నా యను బుద్ధిన్
కడువడి యెవ్వరి తోడన
తడయక యుద్ధంబు సేయ దలపగ వలదో

వ. అనిన నా గుడాకేశునకు హృషీకేశుడు కౌరవానీకముల కెదుర తా రథమును పోనిచ్చి–

క. నిలిపితి నర్జున రథమును
తలపుము నీ వార జూచి తడయక మదిలో
తలపకు అభిమానమ్ములు
తలపుమ ధర్మార్థ నీతి ధన్యత వెలయన్

వ. అనిన విని ఆ కురుపితా మహాద్యనేకానేక గురు కౌరవానీక బంధు మిత్రామాత్య పవర జనానీక పరివారంబుల నెల్లర కనుల జూచుచు నా పాండవ మధ్యము డర్జునుండు.

క. దుర్యోధను నప బుద్ధిం
క్రౌర్యం బొడగూర్చు కొనుచు కఠినాత్ములునై
శౌర్యుల నేలం గలుపుట
మర్యాదే యెంత యైన మామక చెపుమా

వ. అని అభిమానధనుండైన అర్జునుండు వెండియు, కేశవా!

క. మనసది నిల్చుట లేదది
తనువున పులకలు ఒడమెడు దయయును గదురన్
అని నే గొను మేలెయ్యది
జనసుత వేరొండు దోవ జనగను లేదో

వ. అదియునుం గాక యెవరి వలన యిష్టులమై జీవించు చున్నారమో వార్లనే చంపుటకై వచ్చుటయా. అట్టి–

క. హితుల బంధుల నందర
అతి నిర్దయతం రణాన ఆద్యుల నెల్లన్
హితవౌనే ద్రుంచు టదియ

వెతయే మిగులంగ నౌనొ? వెఱ్ఱిని కానో

వ. అనుచు పొక్కుచు పొగులుచు నెంతయు–

క. కర చరణమ్ములు ముడుచుకు
వెఱగొందను నేల గూలి వెడ జూపొగమై
శరములు వీడియు జారగ
కరవాలము దూల దన్ని గమ్మగ నున్నన్

వ. ఇవ్విధమున శోక సంవిదగ్ధ మానసుండును విషాద వదనుండును ఆర్ద్ర హృదయుండునుయైన విష్వత్సుం గాంచి జనార్ధనుండు–

తే. ఆడ తనమేల గొంద్విష్ణ పేడి గావు
ధైర్య మూనుము లెమ్ము యీ దైన్య మేల
క్షాత్ర తేజమ్ము జూపుమా క్షత్రియుండ
కాదు విధమది భీతిలం పాడిగాదు

తే. భీత చిత్తుడ కాకు నిర్భీత హృదయ
ధర్మ మేర్చుచు నడుపుమా ధార్మికుండ
అన్న దమ్ముల నందర నవని ద్రోతొ
బాద లోర్చిన వాడవో భరత వీర

వ. అని మాధవుండు వెండియు–

తే. వగవ బనిలేని వారికై వగచు టేల
వీడ్డు జయమని క్షాత్రమ్ము వీడు టేల
వింత వింతగ పల్కుదో విజయ నేడు
ఓడ వస్తిమ యుద్ధాన్ని యోజ చేయ

వ. అనుచు దేహాభిమానము తగదని చావు పుట్టుకలు దేహమునకేగాని దేహియైన ఆత్మకు లేవనియు దేహాంత్ర జన్మ పరంపరలు పాత వస్త్రము విసర్జించి కొత్త వస్త్రము ధరించు నటు వంటి దనియు, కామ్య కర్మ సిద్ధం బని దెల్పుచు మరియు –

## శ్రీకృష్ణుడు అర్జునునకు తత్త్వ జ్ఞానోప దేశము చేయుట

తే. ఆత్మ నిత్యము సత్యంబు అనుట వినవె
అన్ని రూపాల తా గూడి నలరు నాత్మ
పంచ భూతాలచే నెప్డు పట్టు వడదు

అనుభవైక్యంబు వేద్యంబు నదియె ఆత్మ

వ. అట్టి ఆత్మైక్య బ్రహ్మ జ్ఞానమునకు మూలము జ్ఞాన మనియు, జ్ఞానికి దేహాభిమానము తగ దనియు, కులక్షయాది పాప అధర్మ ప్రాపంచిక విషయ స్వభావములు కామక్రోధాదు లు దేహ గుణము లనియు జీవ భావ ధర్మములును భూత పంచక లక్ష్య లక్షణములును అభావ నిర్మల నిర్గుణ ఆత్మ కతీతం బనియు నిర్గుణాత్మయే పరమ పదంబునందు యేకీకృ తంబగు ననియును యోగ మనియు యెరింగించుచు నిట్లనియె.

తే. కర్మచేం పుట్టు గిట్టువు కల్గుచుండు
కర్మ వీడను కాదుగా కర్మ జీవ్కి
కర్మె మూలమ్ము సృష్ఠికిం కడమ లయకు
కాన కర్మ యోగివి కమ్ము ఖడ్గమూని

వ. విషయ వాంఛా పరిత్యాగమే కర్మ సన్యాస మంద్రు. దేహాభి మానము వీడి జీవించుటే ఆత్మ సంయమన మనియు, పరమాత్ముని యందు తదాత్మ్యముగానుండుటయే జ్ఞానవిజ్ఞాన మనియును, యోగశాస్త్రమున కర్మ క్రియలు అనుసంధాన మనియు–

తే. జ్ఞాన కర్మచె జీవుండు జ్ఞాని యగును
కర్మ ఫల దృష్టి లేకుండ కర్మ చేయ
జ్ఞానివౌదువు మద్భక్తి జ్ఞాన యోగ
తొల్లి జెప్పెను సూర్యుకు తోయజాక్షు

వ. అంతియేకాక జగద్భాసిత పరమాత్మను అంతటం దర్శించ గల్గుటే విభూతి యనియు, సగుణ నిర్గుణ స్వభావకార్య కారణములు దెలియుటే రాజవిద్యా రాజయోగ మనియు, కర్మ అకర్మ వికర్మ ల నెరుంగుచు కర్మాకర్మల రెంటిని అనుసంధించుటే యోగమనియును, యోగ శాస్త్రము అతి నిగూఢ మనియు అధ్యాత్మ తత్త్వమ్ము నెరుంగుటయే అక్షర బ్రహ్మ మనిన్, పుట్టుగిట్టువుల మూలమైన అజ్ఞానమును వైరాగ్యాస్త్రమున నిర్మూలనము గావించు కొనుటయే పురుషోత్తమ ప్రాప్తి యనియు–

తే. పురుషకారము మది వీడు పురుషకార
చెడడు పురుషుండు యెన్నడుం చెరుప డెవని
నన్నె పురుషుగా దెలియనౌ నరుడ పార్థ
విడువు మవివేకము గను నన్ వెత్తివాడ

వ. మోక్షకర్మ వివర్జిత మనస్కు డగుటయే మోక్షసన్యాస మనియు, ఇత్యాది సమస్తఅధ్యాత్మ

తత్త్వమును యెరింగించి అహంకార మమకార దూరునిం జేయ సర్వము నేనే. నీవు నిమిత్త మాత్రుండవు సుమ్మ, అనువిశ్వరూప దర్శన యోగప్రాప్తమును ప్రసాదింప కనులుమిరుమిట్లుగొల్ప చేతులు మోడ్చి పార్థివుండు.

## అర్జునుడు శ్రీ కృష్ణుని విశ్వరూప దర్శనుండై స్తుతించుట

పరమాత్మా! మహానుభావా! పరాత్పరా!

తే. ఆది మధ్యాంత రాహిత్య ఆది దేవ
నీవ తేజంబ వహ్నియు నీవ జగతి
సర్వ భూతాల దేహాల సాక్షి గావ
అవ్యయానంద గోవింద హరి ముకుంద

సీ. అజ్ఞాన మది బాసె అవని జన్మల మున్న
నిన్ను జూచిన యంతన నిర్మలాంగ
కామ క్రోధాదులు కడ తేరె మది లోన
కారుణ్య వాత్సల్య కమల నయన
ధన్య జన్ముండ నీ ధరణీ తలంబున
యెన్ని జన్మల పుణ్య మిదియ కాదొ
పంచ భూతాత్మ నీ ప్రభ వెల్గు రూపంబు
ముక్కోటి దేవతా మూర్తి సమము

తే. నిన్ను జూచిన యంతన నిజము యిదియ
పాప సంపుట మెల్ల పాయె వీడి
సర్వ శుభ సూచకా మనో శాంతి వొడమె
నిత్య సత్యుడ సర్వేశ నిఖిల పాల

వ. సహస్ర సూర్య ప్రభా భాసితంబగు నీ దివ్య రూపము సహస్ర హస్త శస్త్రా స్త్రాయుధ జ్వాలా పతనములు దుర్నిరీక్ష్య తేజోమయ మప్రమేయము. చంద్రార్కులు నీ నేత్రములు. నీ బహుముఖ దంష్ట్రా కరాళాగ్నులు రుద్రాదిత్యతేజో విరాజ మానంబులై విభ్రాంతి వొడము చున్నయది. ప్రసన్నుండ వగు మని ప్రార్థింప, నారాయణుండు ప్రసన్నుండై యిట్లను.

ఉ. అర్జున జూపితిం గనగ నాదగు రూపము నీకు నొక్కికిన్
నిర్జరులైన గూడ గన నేరరు దీనిని యిజ్జగంబు నన్
నిర్జితు జేయగా దనదు నేనుగ యిప్పుడు వీరలందరిన్

దుర్జయ నీవయే అగుదు ద్రుంపగ నెల్లర ధార్తరాష్ట్రులన్

తే. అనుచు బ్రహ్మ విద్యా సందిగ్ధమ్ము దొలగ
ఉపనిషార్ధ తాత్పర్యముల్ ఉద్ఘటించి
తననె తప్ప నితర మెద్ది తలప కుండ
శాంత చిత్తను గావించె సాగ ననికి

తే. మరులు కొను రీతి గావించి మగుడ ననియె
యోగ గీతోపదేశమ్ము యోగ్యతెంచి
నీతి నియమాత్మ తపసుల నిర్ధరించి
అభ్యసింపగ జేయనౌ అన్య్య గాదు

వ. అని వక్కాణింప, ధర్మజానుజుండు ఆ పురుషోత్తము గురునితో కృష్ణ పరమాత్మ నీ కృప–

తే. క్రోధ మోహన భీతాద్ల కూకటంట
భాసె నీదు శిష్యుండ నా నిలచినాడ
ఆయుధమ్ములు ధరియించి అనికి దూకు
పారమార్ధత నడుపు దీ పార్ధు రథము

వ. అని పలికి సభక్తి సాష్టాంగ దండ ప్రణామమ్ము జేసెనని సంజయుండు కురుకులేశ్వరునితో యేను ఆ పరాశరాత్మజుని అనుగ్రహమున అనన్య సామాన్యమైన మహా యోగేంద్ర హృదయానంద కరమగు శ్రీకృష్ణ పార్ధ సంవాదార్ధ గీతామృతమును కర్ణరుచిరంబుగావిన గంటి. ఆ విశ్వరూప స్వరూపమును మది దలంచి అద్భుతాశ్చర్య విభ్రమము లందుచుంటి.

క. వినుమా కృష్ణార్జున యో
గను లున్నట్టి దెస యే యుగము నందైనన్
అనుమానము లేక జయము
జనితోద్ధతి మించి చెలగు జననుత మవుచున్

## భీష్ముని యుద్ధము మొదటి రోజు

క. అను నా సంజయు తోడన
అనె నా అంబిక సుతుండు అమితోత్సాహ్తున్
మునుగా అనికిం గడగిన
మొనగా డెవడంచదెట్లు ముగిసెం జెపుమా

క. అనినం సంజయు డాతని

కనియెం భవదగ్రసూను డాగ్రహ వృత్తిన్
చననేటికి వెనుకాడుచు
వినిపింపవె తాత కనుచు వేగిర పరుపన్

వ. ప్రకట దోర్గర్వ దుర్దములగు దుశ్శాసన దుర్మర్షణాదులు పురిగొల్ప కురు సైన్యంబులు భేరీ మృదంగాది భాంకార శంఖ నినదమ్ములు పిక్కటిల్లి చెలంగ గాంగేయుండు తొలుత గదలన్, ఆతని వెంట సకల కురు సైన్యములు ఉద్దామగతిం భీకరోద్దండులై మీదికురికి గదిసినంకనుం గొని–

ఉ. పాండు నృపాల నందనులు పార్థుడు పావని ఆయుదోద్ధతుల్
రండని భీష్మ చాద్పునను రాజస తేజులు ఉద్యమించియున్
మెండగు భీతితో మరియు మీరిన భక్తిన భీకరోద్ధతుల్
చెండగ ధార్త రాష్ట్రులను చెచ్చెర గూడిరి అందరొక్కటన్

చ. కురువరు సేనలుం గదిసి బొబ్బున పాండవ సేన్ల చెండనై
చొరుచుకు రాక నుండగను శూరత ముందుగ అడ్డగించుచుం
గురుతర కార్ముకోద్ధతిని ఘోషణ భీషణ అస్త్ర చాల్నతం
తరుగని సాహసోద్ధతులు తార్కొని మూకలు యిర్గెలంకులన్

చ. ఉరవడి సింహ నాదమున ఊర్జిత శక్తులు పార్థ భీములర్
పరుగిడి భీష్మపై కురుక పాండుల నడ్డుచు ధార్త రాష్ట్రులున్
గురుతుగ నేసి రస్త్రముల ఘూర్ణిల జేయగ పార్థ భీములన్
విరుగగ జేసె పార్థు డల వేసరి వారల అస్త్ర సంగతిన్

క. కమ్ముకు కుమ్ముకు తమలో
అమ్మనుజాధీశు సేన లాహవ యుక్తిన్
లెమ్మని యుద్ధోన్మాదులు
ముమ్మురులై పోర దొడరి మోదిత హృదులై

క. ఘనులా పాండవ కౌరవ
ఘన సేనలు ఆయుధాళి ఘటనా ఘటులై
మునుకొని తా మొకరి కొకరు
వెను దీయక యుద్ధ గతుల వీరత బోరన్

క. ఘన గర్జన పద ఘటనల

అను నాయక నాయకులతొ ఆయుధ పాణుల్
కనివిని యెరుగని వీరత
పెను మూకలు బోరిబోరి పెల్లుగ జావన్

వ. మరియు ననేకానేక ప్రతి భట యోధానయోద్ధత తురంగ మాతంగ తండంబుల గుండె లవియ యేర్చి పేర్చిన సైనిక నికరంబుల నెదుర్చుచు దుశ్శాసన దుష్ప్రహ దుర్ముఖ దుర్ధమ దుర్మర్షణ వృషసేన చిత్రసేన వివ్వింశత వికర్ణ సుశర్మ మిత్రానుజులు దుర్యోధనునకు మనోల్లా సంబుగా దాకుచు పామడవ సేనల కెడ మీయక సంగరోద్ధతులగుచు భీష్మోద్ధతులై నిలచిన–

క. కవ లుద్యుతులై గడగుచు
అవలీల నెదిర్చి వార్ని ఆయుధ యుక్తిన్
పవనుని మించిన ఉధృత
సవసవగా చిత్తు జేయ సాగిరి వరుసన్

వ. ఇట్లిరు దెగల వారును జంటల వరుసన నొకరినొకరు దాకుచు దుర్యోధను బలగమ్ము లతో వృకోదరు బలగమ్ములు భీష్మార్జున శర పరంపరలు రధోత్కట గజ తురగాది రోహణ వజ్ర నికాయ యూధమ్ములు అనర్గళ ప్రసాదిత బాణపరంపరాశరాసారంబుల నక్కటికమ్మగు ఉక్కు మిగిలి నానాయుధ వాల ఖడ్గ శూల పరశు చురికాదుల మడియ నేయం జొరకొను అప్పొండు శరచాపనులపై–

క. శర వర్షము గురిపించెను
కురు సోముడు భీష్మ తాత కుదురుగ నిలచిన్
సురవరులాది విచారులు
వెరగొందుచు జూడనైరి వీరుడు అనుచున్

వ. అట్టి సమయమ్మునా రణసీమ చెవులకు కనులకు యింపు గూర్ప–

సీ. చెలువార చీకట్లు చెలరేగు పద ధూళి
కమలాప్తు బింబమ్ము కప్పు కొనగ
రణగొణ ధ్వనులతో రణసీమ పెన్ఘోష
వినువీధి కెగయుచుం విస్తరిల్ల
ఖడ్గ చాలన గదా ఖణఖణ ధ్వనిన్
భీతమొచును యెంతొ లేతి గొల్ప
హయ హేష్ణ గజ జృంభ్ణ

అలరారు శబ్దాల ప్రత్యర్ధి గుండెలు బ్రద్దలౌగ

తే. అస్త్ర శస్త్రాది ఆయుధాల్ అంది చేత
పెద్ద పెట్టున చెలరేగి భీతి యొడమ
కురుల పాండుల యోధమ్ము గ్రుద్దులాడ
అడరి దిగ్భ్రాంత మొచును అలరె నెంతొ

వ. అట్టి యెడ కాలాగ్ని రుద్రుండునుం బోలి అరిసేనా భయంకరుండునై–

క. ఉద్యోగించుచు భీష్ముడు
మధ్యందిన సూర్య భాతి మహితోధృతుడై
ఆద్యంతము శర వృష్టుల
రధ్యరధ గజాశ్వ గమితో రణదుల నెగచిన్

వ. అటుల నుద్యోగించి దీప్తిమై చెలగు తాత భీష్ముని జూచుచు అర్జునుండు–

ఉ. భీతిల కెంతయుం పటుత పెద్దగ నెత్తుచు గాండివంబునన్
ఆతరి యెత్తి వచ్చు ఘన ఆయుధ శస్త్రుల అందరందరిన్
ఖాతరు జేయ కుద్ధతుడు ఖండన జేసెను హస్త చాల్నతన్
యేతరులై తదేక బిగి నెత్తురు లోడగ కౌర్వ సేనలన్

తే. సాత్యకీ కృత వర్మలు చాల సేపు
గదల ఆయుధ అస్త్రాల గదిసి కినుక
తీసి పోకను యిరువురు తెంపు లేక
భీషణోద్ధతి బోర్రి నిర్భీత వృత్తి

తే. కోసలేంద్రుండు అభిమన్యు గొనుచు గదలు
ముందు వెన్కల జూడకం మోదిమోది
యెందరెందరొ యోధులం యెదురు లేక
చీల్చి చెండాడి రెంతొ నృసింహు లగుచు

తే. దొడరి దోర్వీర్యు సహదేవు తోడ నెదిరి
దుర్ధముండైన కౌరవ్య దుర్ధముండు
ఖడ్గ చాలన గదుడవుచు కదిసి యెంతొ
విఫలు డాయెను బాహు బల వీరసత్వు

తే. వీర్య వంతులు ఘనతర విశద బలులు

నకుల దుశ్శాసన్ను రణ విధి నలిగి నలిగి
చెటుల రీతుల సైన్యాలు చెదరి భీతి
అధికముగ గూలె హయ గజాల్ అవని ద్రెళ్ళి

తే. ద్రుపద సూనుడు ద్రోణునిం దొలుత దాకి
నిశిత బాణాలు సంధించి నిలువరింప
ద్రోణ సూనుడు ద్రుపదుపై దొడరి అలిగి
అడ్డగించియు ద్రుంచె నా అలుగు లన్ని

తే. శల్యుడని యుధిష్ఠిరునిపై చాప మెత్తి
ఘనతరంబగు ములుకుల గడగి విసుర
అడ్డగించియు అభిమన్యు డంత వాని
ద్రుంచె నడుమన నన్నింటి తునియ లవుగ

వ. అటుల నా రీతి శస్త్రాస్త్ర చారణ విదులు చేయు రణమున కరకు దేరిన కాల్బలములు తమ చేతి కందిన–

తే. గదలు కత్తులు ఖడ్గాలు క్రర యీటె
మొదలుగా గల్గు వివిధంపు మోటు ధాటి
హద్దు లెరుగని వారలై యుద్ధ భటులు
గ్రుద్దులాడిరి గుండియల్ బ్రద్ద లౌగ

తే. ఉత్తరుం డ్శిఖండి విరటు లురుక లెత్తి
దుర్ముఖా దుష్ప్రహ దుర్మర్ష దురిత కురుతొ
ఘన శస్త్రాస్త్ర ఆయుధాల్ గడగి వరుస
పోరి రెంతయు యిర్గెడ భూరి బలులు

తే. సింధు సౌవీర సేనలు చెలగి మిగుల
కురుల పక్షాన బోరనా కోర్కె మీర
మగధు ఉత్తమౌజు, సుకేతు మహితు లంత
పర హితార్థులు బోరిరా పాండు కలన

తే. ఘను డలంబాసురుండు నా కౌర్వ సేన్దు
కాక దేరిన ఘన ఘటోత్కచుని రాక
భండనోద్ధతి కుల గిరుల్ బ్రద్ద లౌగ

దనుజ దానవ వర్గంబు తగుల మనగ

సీ. గర్వ శిఖండి తా ఘన వీర శౌర్య యు
ద్ధ విశారదుం డశ్వద్ధాము దాకి
ఉరుమాడి గుండెపై ఉద్ధతుం డౌట నా
అరి వీర భీకరుం డట్టె దిరిగి
భీషణాయుధ అస్త్రు భీతునిం జేయుచు
కురు వీర సైన్యాల కూలదన్న
దుర్దాంత ఘటికుడా ద్రుపదేంద్రు సూనుపై
శర పరంపర డించి చారు శక్తి

తే. అరద తురగాల తూటాడి అంప వాన
విరథునుం డగుచు శిఖండి విహ్వలింప
దునిమి టెక్కెంబు గొడుగునుం ద్రోణ సుతుడు
ఉక్కు గొంచును కౌరవుల్ ఉరవడింప

తే. మత్స్య యాదవ సాత్వత మగధ వీర
అశ్వ రథ యూధ కాల్బల మంతు దేల్తు
మనుచు యెత్తిరా పాండవుల్ మాన్పడంగ
కేకయాధీశు కురు సేన ఘీంకరింప

తే. ఆర్తి రేకెత్తి భీతిల్లి అంతు లేక
ఆయుధస్తులు విడనాడి యదుల సేన
యవన శకులర కృతవర్మ అధిపు ధాట్కి
వింత గొల్పను వెనుకాడి రెంత వింతొ

తే. వేన వేలుగ గుమి గూడి భీము కెదుర
కృపుడు కేకయాధిపు పతుల్ క్రమ్ము కొనుచు
విక్రమోద్ధతి పోరాడి వీతులైరి
యోజ చేయ నదెంతొ దుర్యోధనుండు

ఉ. మన్యు సముజ్వలుండు నభిమానియు నైన వికర్ణు డాయుధా
మన్యుని దాక యోద్ధతిన మారణ హెూములు సంగరోద్ధతుల్
అన్య మెరుగంగ కెంతయును ఆధ్యత జూపుచు అస్త్ర శస్త్రులై

ధన్యత గూర్పనా జనిరి ధర్మజు కౌరవు పార్శ్వ లిర్గడన్

తే. చేకితానుండును సుశర్మ చేరి వైరి
నిశిత శర పరంపరు లౌచు నిలచి బోరి
రగ్ని శిఖలు విరజిమ్మగా నలమటించ్రి
యిరు గెలంకుల వారునుం యిభ పురేశ

తే. భీమ దుర్యోధనా సుతుల్ భీమ బలులు
శ్రుతయ సోము లక్షణు లాజి శూర వరులు
మల్ల యుద్ధాన్కి గడగియుం మసల నైన
పిల్ల గజముల తగులమ్ము అల్ల ననగ

తే. చండ ప్రచండ ఉద్దండ శౌర్యులైన
నాగ జనితు డిరావంతు నరుని సుతుతౌ
కౌర్వ వీర్యవంతు శ్రుతాయ్వు గదిసి బోరి
రస్త్ర యుద్ధమ్ము జేయనా శస్త్ర ధాట్కి

తే. విరిగె చాపమ్ము లరదముల్ వెరగు దోప
మల్ల యుద్ధాన్కి మలగిరా మనుజ విభులు
దండి కండలు విరుగంగ రండటంచు
గదలు పట్టియు గుద్దాడ్రి ఘనత కెక్క

తే. ఉరుతరుం డయ్యులూకుండు ఉరక యెత్తి
నకులు సూను శతానీకు నట్టె దాక
దీర్ఘ బాహుండు ఉత్తరుం దీర్చ నొడ్డి
పోరడించుచు నెంతయుం పొక్కి యెంతొ

వ. ఇట్లిరు వంకలరథ గజాశ్వ కాల్బలంబుల వారును, సమ ఉజ్జీలుగా ఒండొరులందాకుచు హెచ్చు మీరిన పెక్కు బలగమ్ములు వేనకు వేలు సేనానివహంబులు అయ్యెయ్యెడం గూడుకొని క్రందునం గదియ, బాణ కృపాణమ్ములు కరి దంతి దంత రథముల నొదలు విరుగ నయ్యతి భయంకర సంకులమున ఉత్తుంగ మాతంగ స్యందనసందోహములపై దూకు ఆశ్విక రౌతు దళంబుల వారును, సామాజ వాజు రథమ్ముల తాకుడులు నోర్వక నోసరిల్లు కాల్బలముల వారును, రథ రథిక సారథుల నికటించి విఘటించు రథికులును సకల సంకుల బలగమ్ముల

చిందర వందర జేయు గజ సైన్యంబుల వారునుకరవాల ఖడ్గ యీటెలం బట్టి ఒండొరులం దాకి సింహనాదంబులు చేయువారును, వాడి విశిఖమ్ములు దాకి చిర్రునం దిరుగు శుండాల తండమ్ములు మహేంద్రు కరు వలిచే దిద్దిరం దిరుగు కుల నగ శ్రేణి దోప వివిధాయుధ ప్రత్య తిఘాతమ్ముల నొరలు హరి నర నాగమ్ముల నితాతంత రావమ్ములును, డాపలిచేయి దునిసిన వలపటి కేలం ఆయుధముల్ ధరించి పోరు వారును, కాల్దునుగ ఒంటికాలిపై యెదిరిపై లం ఘించు వారును, వాహనమ్ములు ద్రుళ్ళిన ప్రక్కనగల అరదమ్ముల నధిరోహించి పగతుర జెం డాడు వారును, చావో రేవో యని ప్రాణములకు తెగిమచి పోరు వారునై అతి ఘోర భయం కర సంకులం బెగయ–

## భీష్ముడు విజృంభించి పాండవుల నొప్పించుట

సీ. దుర్యోధనానుజుల్ దుర్దమ దుష్ప్రహ
దుర్ముఖ దుశ్శాస్న దురిత యశులు
అరి వీర భట చయా లాక్రందనల్ జేయ
పంచాగ్ని తేజాన ప్రజ్వలింప
తాళకేతన మూర్తి దంతావళ రధాన
సింహ గర్జన చేసి చెలగి మిగుల
చీల్చి చెండాడుచుం చెలరేగి రణ కేళి
విశీఖాస్త్ర జాలాల విస్తరించి
తే. చేది పాంచాల కేకయ చేకితాన
అస్త్ర శస్త్రాది ఘనులెల్ల అప్పళింప
రంగ రణరంగ తేజుడై రహివెలుంగ
బాణ వర్షంబు గురిపించె పాండు లడర
సీ. శంతను తొలి బిడ్డ శౌర్యోద్ధతుండౌచు
ఉగ్ర రూపుండౌచు ఉత్సహించి
మత్స్య యాదవ సాత్వ మాగధ దృష్ట కేతు
భీతులౌచును యెంతొ చేతు లెత్త
ద్రుపద సూనులు అర్జు న ద్రౌపదేయుల నెల్ల
విశిఖాస్త్ర తూపుల విహ్వాలింప
భీకర ద్యుతుడౌచు పెనగినా పాండుల

వీర ప్రతాపాలు వీడ నౌగ

తే. చెండనోద్దండ నుండౌచు చెలగి చెటుల
ఖడ్గ చాలన విదుడౌచు కఠిన వృత్తి
మండు వేసగి సూర్యుడై మంట గలిపె
దండు దండులు భీతులై ధరణి కొరుగ

సీ. గద గొని భీముండు కౌరవ వ్రాతమ్ము
నందరిం జెండుచుం క్రిందు చేయ
చూచిన గాంగేయ జోదుడా భీకరు
కుంతి సుతా మధ్యు కోర్వ కెంతొ
శర వర్ష ధారల చెలగి ఉద్దండతన్
అసురారి తేజుడై అలర నెంతొ
యెదురు నిల్వగ లేరు యే యొక్కరుండన
పార దొడంగినం పాండ్వ బలము

తే. దేవ దానవు లెల్ల రిదేమొ యంచు
చూడ దొడరిరి వెరగంది చోద్యమంచు
అర్జునాఖ్యుడు తక్కనౌ అవని యెవడు
భీష్మ కెదురొడ్డి నిల్చునా భీకరుండు

క. రధ రధిక సారధి గదుల
అధమాదమ మొక్క వేయి ఆయుధ భటులన్
వధియించుచు చెలరేగెడు
రధిక శ్రేష్ఠుండు భీష్మ రాజస వృత్తిన్

వ. మరియును భీష్ముండు అనేక ప్రకారంబుల తనయోధత్వముం జూపుచు బోరం పాండ్వ విరాట్ ద్రుపదవీరులెల్లరు ఆతనిం కన్నెత్తి జూడనైనం జూడనేరకుండునంతటి తేజోమయుం డయి రణోత్సాహంబు తోడ యినర్జితుండై వెలుంగ, సాయం సమయ మగుడు.

క. చంద్ర కులాన్వయ సోముడు
ఇంద్రుని దలపించు భీష్మ డిద్ధర వెలుగన్
యెందుకు నా తేజ మనుచు

కుందుచు మనసందు యెంతొ క్రుంగెను యినుడున్

వ. అట్టి యెడ-

క. అసమాన తేజ రాశులు
ముసుగేసుకు రాత్రి కన్నె ముంగట ముడుగన్
దిశ వెల్గులు మారు కొనగ
వసుధాస్థలి జీవ కోటి బడలిక దీర్పన్

వ. తమతమ పట్టుల కరుగుడు, అప్పట్టున-

క. కురు పాండవ యూధమ్ములు
యిరుగడ చాలించి రణము యెంతటి వాడో
కురుకుల సోముడు భీష్ముడు
అరిది గదా యిట్టి యోధు డవనిని అనుచున్

వ. అనియెడి వారల పల్కులు సంజయుండు ధృతరాష్ట్రునకు వినిపింప, నా భీష్మాటోపమ్ము విని సంతసిల్లి మరునాటి విధమ్ము దెల్పుమని అటుగుటయును. ఇది.

**శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయు విరచిత**
**-: శ్రీమదాంధ్ర మహాభారత భీష్మ పర్వ ప్రధమాశ్వాసము :-**

# శ్రీమదాంధ్ర మహాభారతము

## భీష్మ పర్వ – ద్వితీయాశ్వాసము

**శ్రీ** విద్యా సాధన పర
పావన కరుణాలవాల భవభయ హరణా
భావాతీత పరాత్పర
యావద్బుధ కీర్తనీయ హరిహర నాధా!

వ. దేవా! వైశంపాయనుడు జనమేజయున కిట్లనియె. అట్లు తొలినాటి యుద్ధమ్మున భీష్మునిపెంపు మీర అందరును ప్రశంసించిన వారగుట, కుంతీ తనయు లందరు కించితులై యుండ, ఆ రాత్రి ధర్మతనయుండు తమ్ములంగూర్చుకొని గోపాల దేవు శిబిరమునకుం జని ఆతనితో యిట్లను.

**ధర్మరాజు తమ్ములతో గోపాల దేవుని శిబిరమునకుం జనుట**

చ. ఎరుగక భీష్మ నుద్ధతిని యింతని యెంతని అర్జునోద్ధతిన్
గురుతర శక్తి యుక్తులను గూర్చిన యివ్విధమాయె జూడగన్
తరుగని యోధనోద్ధితుడు తానుగ ఒక్కడు మన్ల నందరం
తరిగొని జావ జేసె గద దండిగ సేనల ఒక్క రోజునన్

చ. ఎదురుగ నిల్వ జాలుదురె యెన్మిది దిక్కుల పాలకోద్ధతుల్
గుదికొని యెత్తి వచ్చినను కూలగ జేయుట కాదొకో యనిన్
విదితము యెంచనౌ మదిని వీడియు యుద్ధము పోవనౌ నొకో
ముదమది గూర్పనై చెపుమ మోసము కాదుగా మోహ మెంతనన్

వ. అనుచు వాపోవ, పాండవ మధ్యముం డపుడు మాధవునితో బావా!

క. అన్నిటి కెన్నటి కీవయె
నమ్మియు నుంట్మి మది నిన్ను ఔనో కాదో
పన్నుగ దెలుపగ లేవా
అన్నీ నీ లీలలె గద అద్భుత తేజా

చ. అనవిని దేవకీ సుతుడు అందరి వంకల జూచు డిట్లనున్
అనిగొని వచ్చి యుద్ధతిన ఆదట భీతిని మాటలాడుటల్
వినుడిది మీర లందరును వీరులు సంగర రంగధీరులున్
తునియుదు రెంద రెందరినొ దుర్జయు వేలుగ రోజు చొప్పునన్

తే. సాత్యకీ ద్రుపద విరటు సాత్వ దళులు
రణధు భీష్ముని కౌరవ రౌద్ర తతుల
ద్రుపద సూనుడు ఆ దృష్టద్యుమ్ను తేజస
క్రూర శరముల ద్రుంచనా గురుని సేన

తే. ఇంద రిందరు ఘనులుండ ఉర్వి గెల్వ
జగము నెల్లను యేలంగ జాల్దు వీవు
మాట మాత్రన వెనుకాడ మనకదేల
ధర్మ విజయము గొందువో ధర్మరాజ

వ. అనవుడు ధర్మ తనయుండు యిట్లను ఆ దృష్టద్యుమ్ను తోడ.

తే. గురుని తండ్రిని మించిన కొమరు గాదె
అంద రందరు కొనియాడ హర్షువంచు
సర్వ సైన్యాధి పట్టంబు సమయ జేస్తి మ
తగదు గెల్చిన యప్పుడ బడయు టెల్ల

వ. అనిన బొంగి యా పృష ఫౌత్రుండు పాండవాగ్రజున కిట్లనియె.

తే. గురుడు ద్రోణుండు నా చేత కూలు నంచు
అజుడు పుట్టించె నన్నంద్రు అవని సురులు
అంత వాడగు గాంగేయు డనుట వినమె
యెట్టు లణతునొ జూడుమా యెల్ల కురుల

తే. పృషత ఫౌత్రుండు పల్కనా పృధ తనూజ్లు
హర్ష మొదువంగ నెంతయు హృదయ మందు
సంగరోద్ధతు లెంతయుం సంభ్రమంబు
సిద్ధు లవ నేగ్రి రేపటి యుద్ధ మాడ

వ. ప్రభాతమ్మగుటయు.

తే. ఉదయ భానుని రాకతో ఉర్వి వెలుగ
కమల వికసన కాంతితో కదలి వేగ
ఆయుధమ్ములు ధరియించి అధిపు లెల్ల
సర్వ సన్నద్ధు లైరి యా సమర భూమి

## భీష్ముని రెండవ రోజు యుద్ధము

వ. ధర్మ రాజానుమతంబున పాండవ సర్వ సేనాధిపతి దృష్టద్యుమ్నుడు పన్నిన క్రౌంచవ్యూహము నందు చెంచుత్వ ముఖమ్మున గాండీవ ధన్వుండర్జునుండును, కుంతి భోజ శైభ్యులుచక్షుస్థానంబు ల, ద్రుపదుండు పింఛ స్థానంబున, శూరసేన దశార్ణ దేశాధిపతులు కంఠక్షేత్రమున,భీమ దృష్టద్యుమ్నులు వామ దక్షిణ పక్షమ్ముల, సౌభద్ర సాత్యకీ ద్రౌపదేయులు పుష్ఠ తలంబున నుండ, విరాట్ ద్రుపద సేనానులుగొల్వ వెన్నంటి వెన్నుభాగంబున యుధిష్ఠిరుం డొప్పియుండ–

తే. పద్మ రాగ పుష్ఠ ప్రభా భాసితముగ
భీస్మ ద్రోణుల ప్రేరిత భీషణోజ్వ
లనులు లేయెండ ఛాయలన్ లహరు లగుచు
కౌరవానీక బలగాలు కదలె ననికి

వ. అత్తరి దుర్యోధనుండు తన వారలైన భీష్మ ద్రోణ కృపాస్వద్థామాది కురు వీరులందరి తోడన ఆదరంబున యిట్లను.

తే. మీర లందరు దగి యుంద్రు మీరి గెలువ
పాండవానీక బలగాల చెండ గలరు
ఒక్కరొక్కరునై గూడ యుక్కు మిగిలి
ఒక్కటై గూడి నిల్చిన ఓప దరమె

వ. ఐనను వారు పన్నిన క్రౌంచ వ్యూహమును తగు యెత్తున చిత్తు చేయ అయ్యె తెరంగుల మన బలగాల పన్ను టెంతయు అవసరంబని దుశ్శాసనాది తమ్ముల నందరిని ఒక దెసను, శూరసేన యవన త్రిగర్తర కుకుర దేశంబుల వారల లొకదెసను, ద్రోణాచార్యుండును కుంతల విదర్భ గాంధార సింధు సౌవీరపతులు మరియొక దెసగను, భీష్ముండు తనసేనతో ముందునను కృతవర్మ శల్యుండును మానవేంద్రుండును మధ్య భాగముననను నిలచిరి. యిత్తెరంగున యిరు మొగంబుల సేనలును సమరాయత్తంబై తమతమ భేరీమృదంగాది స్వనంబులుసెలంగకయ్యంబునకుం కదుల–

తే. కాల్బలగ రధాశ్వ భటులా గజ చయంబు
ఒక్క పెట్టుగ రేకెత్తి పిక్క టిల్ల
వెనుక జంకది లేకుండ వేగరించ్కు
ముందు కెంతయు మార్కొనం మోసు లెత్తి

తే. తాత భీష్ముడు యోద్ధతిం తరలి ధీర్త
తనదు బలగాలు వెంట రా ధాత్రి వెలుగ

గురుని కృప సూను కురు యోధ కొమరు సేన
పార్థ కృష్ణులు భీతిల్ల భయత గూర్ప

తే. అన్ని తావుల తానౌచు అలర నెంతొ
ముక్కు రెక్కల బలగాలు నొక్క బిగిని
ముందు వెన్కల మధ్యస్థ మూక జీల్చి
శర పరంపర గురిపించె చాప మెత్తి

తే. దండి మగటిమి దారుణోద్దండు రగుచు
నాల్గు విధముల సేనలం నీల్గ జేయుచు
ఫల్గుణాఖ్యుని రథ సేన పర్గు లెత్త
క్రౌంచ వ్యూహమ్ము నెల్ల చీకాకు పరచె

వ. అట్టి యెడ అర్జునుండు–

తే. తోలు మరదమ్ము మాధవా వాలు నేర్చి
తాత కెదురేగి అడ్డ నా చేత వెలుగ
అంప వానలు గురిపించి అడ్డగించి
కురుల సేనల మడియింతు గురుతరంబ

వ. అనిన నా ఫల్గుణుని కుత్సాహ పరత గూర్చుచు మాధవుండు–

తే. చూడ నా సార్థ్య మెంతనా చూప్డు పార్థ
యెందు చూచిన నీవౌగ యెల్ల యెడల
విష్ణు చక్రుడు వీడన్గ వెరగు దోప
రథము నడిపింతు నల్గడం రణధురీణ

తే. నీదు ధైర్యమ్ము శౌర్యమ్ము నేర్పు మెరయ
తాత భీష్ముడు కౌరవ్య తక్కు దొరలు
భీత వృత్తులు నౌచు నద్భుతము నొంద
భూరి విక్రమ తేజుండ పోరు సల్పు

తే. అనిన వానికి రెట్టించి అక్కజముగ
అంప వానలు గురిపించి అర్జునుండు
యెందు చుచిన తానౌగ నేక ధాటి
కురుల సేనల కడతేర్చె గురుడు హడల

వ. అప్పుడు గాంగేయుండు అవ్విధ్వత్సు తూపుల ధాటి కెదురొడ్డి–

సీ. హెచ్చైన కోపాగ్ని అచ్చంబు తానౌచు
చెలరేగి రౌద్రాన చెండి చెండ
మున్నూరు తూపుల మూకగా పరతెంచు
భీమ సేనుని దొల్త పీచ మడచి
దుర్నిరీక్షణుడౌచు దుర్దమ విశిఖాగ్ని
అర్జునాఖ్యుని సేన్ల నణచి యెంతొ
యిన్నూరు శరముల యిరకటించను చాల
పాండు సేనల నెల్ల భండనాన

తే. చండనోద్దండ భీష్మ ప్రచండు డౌచు
అన్ని దిక్కుల తానౌచు వహ్ని శిఖల
మండు వేసగి సూర్యునా మంట రేపి
ఆర్తి రేకెత్త గురిపించె అంప వాన

వ. మరియును ద్రుపద సూనుని రథముల ద్రుంచియు టెక్కెంబులరాల్చియు గజాశ్వ విజృంభణ మునణచియు అనేకవిధమ్ముల పాండవానీకమ్ముల మధ్య ఆర్తి హాహారవంబులుచెలంగ భీకరుండై విజృంభించిన అగ్గాంగేయుని ధాటికోర్వని వారలగుటయు, నప్పాండవ మధ్యముండు వెండియు–

తే. తాత కెదురేగి నిల్చియు త్వరిత గతిని
వాడి తూపుల గురిపించి వాట మేర్చి
రథము విరుగంగ జేసి సారధిని గూడ
తల్లడిల జేసె కురుసేన లెల్ల హడల

వ. మద్యాహ్నం బగుటయు అరుణ తేజో భాసితుండగుచు–

## దృష్టద్యుమ్న ద్రోణుల యుద్ధము

తే. ద్రుపద సూనుడు దాకెనా ద్రోణ గురుని
క్రిందు మీదుగ జేయుచుం క్రందు గొల్ప
బాహు తేజంబు జూపనా బాణ రుచుల
శోభనుండాయెనా ద్రోణ శూరు డపుడు

తే. శిష్యు నస్త్రాల విదళించి శీఘ్రు గతిని
ఖండ ఖండాలుగా జేసె కార్ముకమున

తల్లడిల్లిన ద్యుమ్నుండు త్వరిత గతిని
అరద సారథుల్ విరుగంగ అమ్ము గురిసె

తే. ఇటుల రెట్టించు యిరుగడల్ యేకరీతి
యెదిరి సైన్యాల ద్రుంచనా యేపు మీర
భీకరోద్ధతి బోరాడ బీరు వోక
యెంద రెందరొ హతులైరి యేర్పరింప

తే. విరిగె రథములు ఆయుధాల్ వివిధ సేన
కూలె నేలను ఆశ్విక ఘోష లెగయ
భీమసేనుండు గద సాచి భీషణుండు
వేన వేలుగ సైన్యాల వీతు జేయ

వ. దానిం గని దుర్యోధనుండు కళింగాధిపతి సేనల హెచ్చరింప, నాతండును తన సేనావాహినుల తోడ భీమున కెదురేగి పాండ్వ సైన్యంబులం దాక, కుంభ సంభవుండును విజృంభించుచు విరాట్ ద్రుపద సేనల దునుమాడ దృష్టద్యుమ్నుండు విశిఖ చాలంబుల నమ్మత్స్య ద్రుపద సేనల కండ గూర్చుచు నిల్వ–

క. ఆహవ వీర కళింగులు
బాహు బలోద్దండ శూర బల కేతులు నా
సాహస వంతులు ధీరణ
సింహులు పవన సుత భీమ శేఖరు నొంపన్

క. అని జేయుచు గర్వించుచు
కని విని మున్నెరుగ నట్టి ఘను లుద్ధురతన్
మునుకొని ముందుకు దూకుచు
జనితోద్ధతి మించి చెలగి జగతిని వీడన్

వ. ఇవ్విధమ్మున మహారణరంగ భూమిం పెద్దపెట్టున ఉద్దండులైన కళింగాధిపతి సైన్యంబులును, శూర బలకేతులు మున్నగు వారెందరో మడియుటయును, శ్రుతాయు వనువాడు కినిసి భీమసేనుపై కాళీయు విష కోరలం బోలు వాడి ములుకుల బాణంబులు వైచిన, వాని నన్నింటిని అభిమన్యు డడ్డుకొని ద్రుంచె నోహోయనగాన్. దానిం కనుగొని–

## భీమునితో యుద్ధము చేసి భానుమంతుడు జచ్చుట

క. కదిసె కళింగుని అనుజుడు
ఉదితుండా భానుమంతు ఉజ్వలు డగుచున్
పదునగు బాణాగ్ని శిఖలు
వదలుచు మున్నూర్లు వరుస వాతా సుతుపై

క. నొప్పించియు భీమ బలుని
తప్పింపను వాని దృష్టి తక్కుల కురుపై
ముప్పిరి గొను బాణ తతుల
గుప్పించెను విశిఖ చాప కోవిదు డౌచున్

క. అంతట నొచ్చియు భీముడు
ఇంతింతన రాని కినుక యేతరు డగుచున్
వింతగ డ్రుళ్ళించి గదతొ
పంతమ్మున ద్రుంచె వాని పటుతర ముష్టిన్

వ. మరియును అనేకానేక కౌరవ వీర భట సందోహమ్ముల పార ద్రోలి నిహతులం జేయుట యును–

తే. అనుజ హతుడౌట జూచి శ్రుతాయు డల్ల
తనదు సేనల ధాటిమై తరలి వేగ
పాండ్వ బలగాలు అన్నియుం భయత పర్వ
అస్త్ర శస్త్రాది ఆయుధా లెన్నొ గుప్పె

వ. అట్లు భీమాటోపమ్మును వారించి నిల్వరించుటయును, కురు సైన్యంబులు ఆతని చుట్టు కొని నిస్సహాయుని గావించుటయును, వాయు నందనుడు తనదగు నిజ దర్పంబుమెరయ బెళిదంపు కరవాలంబును గొని కరి నికరంబులపై కురుకు కొదమ సింగము వలె ఆ కౌరవ సైన్యములపైకి దూకి రథ గజాశ్వ బలగంబుల చెండాడుచు ఘీంకరించి దుర్యోధను అరదంబుదెస కురికి పార్శ్వ రక్షకుల ఆయుధమ్ములు ఆకశంబున కెగురదన్ని భీత భయాత ఖడ్గ హతులం జేయుచు వీర విహా రంబు సల్పుటయును, భీష్మాచార్యుడు తన మద గజ అరదమ్మును అటుగా మళ్ళింప నియమించి తానును నిశిత కరవాలమ్ము నొకటి సంధించి భీమార్జున నకుల సహదేవులతో కొంత వడి ఖడ్గ చాలన రణక్రీడితుం డగుటయును, అందనేక సైనిక నివహంబులు హతులగుటయును, మిగిలిన వారు పలాయనక్రీడ కుపక్రమించుటయును, అంతపడమటి సంధ్యా సమయంబగుటయును,

ప్రాణికోటి యెల్లయును శ్రమదీర విశ్రమింప గూండ్లకు నేగ సమకట్టుటయును–

క. గురుతర రాగోజ్వలనుడు
కర కిరణుడు పశ్చిమాద్రి కనుమల క్రుంగన్
కురు పాండవ వర వీరులు
తరియని యుద్ధమ్ము నాపి తద్దయు వేడ్కన్

క. మిగిలిన సేనలు తమతమ
మగటిమి జూపంగ రేపు మార్కొని పోరన్
అగునని దలచుచు వడిగా
తగు విడుదుల కేగి రంత ధరణీ పతులన్

## భీష్ముని మూడవ రోజు యుద్ధము

క. గరుడ వ్యూహము పన్నెను
గురుతర భీష్ముండు తాత గురువుల గుడిన్
తిరముగ నిల్చియు అని మొన
దరియుచు తా నెల్ల సేన్ల తగతగ పేర్చిన్

క. ద్రోణ కృపులు చక్షులుగా
మానధనుండు కృతవర్మ మాగదు సైన్యాల్
బాణాయుధ పాణు లగుచు
సేనా నివహమ్ము నెల్ల చేరిచి వరుసన్

వ. భూరిశ్రవ అశ్వద్ధామ శల్య భగదత్తులు సౌవీర జయద్రధులు త్రిగర్తులతో కురుపతి అనుజ సహితుండై కంఠ పూర్వోత్తర పార్శ్వ సీమల విందానువింద కాంభోజ వీర శూర సేనలు పృష్ఠ భాగమున, మిగిలిన సైన్యములు అరిగాపు శిరోభాగముల నమర్చినంత, పాండవ బలగమ్ములను ధర్మజ భీమార్జునులు అనుమతంబున పృషత్పౌత్రుండు భీష్ముని గరుడ వ్యూహమున కెనగాఢీకొన–

క. బిగువుగ నిల్పియు వరుసల
తగునన బహు చెండ వీర్య ధరణీ పతులన్
మగటిమి చంద్రా వలయము
సగమాకృతి గొనగ పన్నె సమయోద్ధతిమై

క. ఇదిగో చూడుం డనుచును
గుదిగా తమ యోధ వళులు గూర్చును సరిగా

గద కార్ముక రణ ధీరుల
పద గజ తురగాది అరద పాండవ సేనల్

క. సరి నడకల కౌరవ తతి
నిరుగడలం ముట్టడించ యెక్కుడు గతులన్
తరిగొని చెండాడు ఘనత
నరు డెంతయు ముందు నిలచె నా యను శక్తిన్

వ. ద్రుపద సాత్యకీ యాదవా నీకంబు లొకవంకను, విరాట్ భీమ సేనా వాహినులును ద్రౌపదే యాభిమన్యులు మరియొక వంకను, నీలుండును కాశ కరూశ మాగధ పాండ్య సేనా సమేతుండై దుష్ట కేతుండను, శిఖండీ సహితుండై దృష్టద్యుమ్ను మున్నిడుకొని యుధిష్ఠిరుండుశుండాల మాలి కా పరివేష్ఠితుండై మధ్యప్రదేశాభి రక్షితముగాకేకయ ఘటోత్కచుండును తక్కుంగల రాజ లోకం బెల్లను ఆయుధాస్త్ర పాణులై గుఱ్ఱములపై రథములపై గజములపై అయ్యై తావులం బుట్టి పరి వేష్ఠించి వైరుల మట్టు బెట్ట మోహరించుచు సంకుల సంగరోద్ధతులునై చెలరేగుటయును–

క. గురువుల పాండుల తగులము
తిరిగియు ఆరంభమాయె తెలివొంద దిశల్
కరి చాలన అశ్వ తతులు
అరి యూధము ద్రుంచ నైరి అటు నిటు రేగిన్

క. దూయుచు కత్తులు మొదలగు
ఆయుధముల నంటి వారు అమితోగ్రులునై
కూయుచు గర్వోన్నతులై
చేయు రణమ్మిదియ చూడ చేరిరి మింటన్

క. అరదములు విరిగె డొల్లగ
సరిసరి వేల్వేల సేన సమసిరి గీలిన్
శర వానల చిత్తు లగుచు
సురవరులా దివిజు లెల్ల చోద్యం బనగాన్

క. కత్తుల వేటుకు గురి యయి
నెత్తురు లోడిన తనువులు నేలకు దుళ్ళిన్
తుత్తునియల పాలై మద
మత్తత శక్తులిల గూలి మృతులై చావన్

క. తానుగ తాతతొ పార్థుడు
మానుగ ద్రుప సూన్డు గురుని మహితోద్ధతి పై
తానులు యెదురై పోరికి
ధీనిధి ధర్మజుని తోడ తేజిలు నగుచున్

క. అని దూకిరి పసి కూనలు
విను ఆ లక్ష్మణ కుమార్డు విజయుని సుతుతోన్
పనిగట్టుకు ఒకరి కొకరు
జనితోద్ధతి బోరి రెంతొ జననుతు లగుచున్

వ. అట్టి యెడ వైరి వర్గమ్ముల దునుమాడుచు యిరుకెలంకుల వారును మహాఘోరరణమును జరుపుచు నుండ–

క. చలమెంతన శల్యు డపుడు
అలనా ధర్మజుని దాక అడ్డియు భీమో
జ్వలనుడు దుర్యోధనునిం
నిలదీసెను గదను దిప్పి నిశ్చలు డగుచున్

క. గద ఆయుధ బల దర్పులు
గదిసిరి తమ శక్తి జూప కడు భీకరులై
మద మత్సర కావేషులు
యద నూహల కినుక బోరి రెంతయు పటుతన్

## దుర్యోధనుడు మూర్ఛ నొందుట

క. గద ఘటనా శబ్ద తతికి
వదరుచు నిలువంగ లేక వందలు వేల్గా
మది భీతితొ పార దొడరి
రెదిరించన లేక భీము నే ఒక్కరుడున్

వ. అట్టి సమయంబున భీమసేనుండు ఒంటిమై యున్న నీ యగ్రసూను తన గద ఘాతమ్మున నొయ్యం జేయ రథమున చతికిల బడ్డం జూచి సారథి అరదమ్మును ప్రక్కకు నడుపుటయును కనుంగొని దృష్టద్యుమ్నుడు పెలుచం రేగిన –

క. గురుడును భీష్ముండును వా
రిరువుర వారించి నడ్డ రేగిన సైన్యం

బరి వీరులు పాండు లదర
తరిగొని జావంగ జేయ ధర్మానుజులర్

క. శకునిం దాకుచు కౌరవ
శక నాయక సేన నంటి సామద బలమున్
చకచక లాడించి పరచి
అకలా వికలంబు సేయ ఆహవ భూమిన్

క. తెప్పిరి గొని దుర్యోధను
డప్పాటన రణము జొచ్చి అరి పాండులపై
నొప్పించుచు భీకర గతి
గుప్పించెను విశిఖ తతుల కురుకుల నాధా!

వ. ఇటుల సంకుల సమరంబు సాగ–

క. చక్రము లూడియు అరదము
విక్రములౌ అశ్వ సేన వీతులు అగుచున్
సక్రమ గతి లేక రిపుల
పక్రమ గతులౌచు ద్రుళ్ళ బారిన జూచిన్

వ. నీ సుతుండు భీష్మ ద్రోణుల కడ కేగి–

క. పెద్దలు అరి భీకరులరు
ఇద్దిద్దని జూడ దొడర నేమన వచ్చున్
ఇద్దరి కిద్దరు ఒకటవ
యెద్దానన నిల్వ గలరు యే యొక్కరుడున్

క. తగునే మీకిటు అలసత
తెగువం జూపక నిలచుట తేర్పర జూడన్
అగునే యెదిరిచి నిల్వను
సగ జచ్చిన పాండు సేన సమరము లోనన్

వ. అనిన వానికి భీష్ముండు అలిగి అనియె నిట్లు.

క. తగునే నీకిటు ఆడను
తగుదురె దిక్పాలు రొకట తార్కొని నరుతో

పగ గొని యెదిరిచి బోరను
బిగి సడలిన వారమైన భీకర నరుతో

క. వెనుదీయక పోరు కురికి
అని జేయుచు శత్రు సేన యమ పురి కంపన్
మనమున నిశ్చిత బుద్ధిని
మునుకొని చెండాడు చుంటి మూడ్నాళ్ళుంచిన్

క. వికలము నయ్యె నరదములు
అకలంకము గాగ గూలె అరిభట చయముల్
సకలము పాండవ యూధము
యెక సక్కెము పాల బడియె యేమని దలతో

క. పీనుగు పెంటగ గూలిరి
తానుగ రణ భూమి జొచ్చి ధర్మజు సేనల్
మానుగ పోరియు పోరియు
యేనాడును గెలువ రైరి యేర్పడ దెలియన్

వ. ఇవ్విధముగ చిచ్చర పిడుగులై భీష్మ ఆచార్యు లిర్వురును రణభూమిం చిందర వందర గాగ గూల్చుచుండ పాండవ యోధులెల్లరుం దరిజేరలేక జూచుతెరంగున వియచ్చర కోటియు జూచు చుండ దిక్కులు పిక్కటిల్లం జేయుచు కొదవి దిప్పిన చందమ్మున అరదమ్మును ద్రిప్పుచు యెల్లెడ తానై శర పరంపర వృష్టి గురియుచు తడుము కొనం యెడ మీయక బాణాగ్ని జ్వాలల గురియిం చుచు చతురంగ బలమ్ముల ముట్టిచెండాడుటయును, కౌంతేయ బలగమ్ములు నేల కొరయించుచు కార్చిచ్చు పగిది చుట్టి ముట్టి ఆహారవంబులు పిక్కటిల్ల జేయుచు వీర శూర ప్రతాపమ్ము మెరయ విజృంభించుటయును, పాండవులు చేయునది లేకబయభ్రాంతులై దీనానను లగుటయును, అప్పు డు యాదవ ప్రముఖుండు పాండవ మధ్యమునితో యిట్లను.

క. భారత యుద్ధము నందున
కౌరవ సేనలను యెల్ల కడ తేర్తు ననిన్
ధీరణ శూరుడ నంచును
బీరము పల్కితివి పార్థ భీముని తోడన్

క. ఇపుడీ లాగున భీష్ముడు
రిపు భీకరు డౌచు రేగ రిత్తగ నుండన్

అపవాదగు పాండవులకు
చెపుమా చేకొందు విల్లు చెచ్చెర గతితోన్

**కృష్ణ ప్రేరేపితుడై అర్జునుడు భీష్మునిపై కెగయుట**

క. అనుటయు తడవుగ పార్థుడు
జనితోద్ధతి మించి చెలగె చయ్యన ఆ శం
తను సుతుపై తూపుల గురియగ
దునిమెడు నన్నింటి తాత దుర్దమ శక్తిన్

వ. మరియును తన విశిఖ పరంపరా జాలమ్ముల–

క. నర నారాయణు లిరువుర
అరకొరగా నొప్పించి యెంతొ అబ్బుర పాడగా
సుర నాయక గణ మెల్లరు
వెరగొందగ నెల్ల నృపులు భేష్ అని పొగడన్

క. సత్తువ గాండీవమ్ముల
తుత్తునియలు జేసి తాత తూణీరమ్మున్
యెత్తిన శరముల నెల్లను
ఉత్తుత్తిగ ద్రుళ్ళ జేసె ఉమిసిన రీతిన్

వ. విజృంభించి పోర గంగా సుతుండును యిసుమంతయుం లెక్క గొనక–

క. శర జాల్వర్షము గురియుచు
తరుముచు నా పాండ్వ సేన దద్దరిలంగా
హరియును నరుడును నొవ్వం
పరమేశుడె దిక్కనంగ పారగ దోలన్

క. యాదవ పాంచాల్పాండవ
సాదర చతురంగ బలము సాహస ముడుగన్
యే దారియొ కాన రయిరి
సోదరులా పాండు సుతులు శూరత తక్కిన్

వ. అట్టి సమయంబున మురారి, యిప్పట్టున నే నూరకున్న ధర్మహాని చేకూరం గలదని నిశ్చయించి దేవవ్రతుం దెగటార్చు తలంపున దుర్దాంత దుర్మదాంధ దుర్యోధనాది కౌరవసేనా నివహంబుల నెల్ల నురుమాడ ఆలోచనామానసుండై ఉండుటయును, మందాకినీ నందనుండు–

ఉ. వాడి మయూఖము ల్బరపి వాసవు సూనుని గాండివోద్ధతుం
మూడగు తూపు లేయుచును ముమ్మడి జల్లుగ వమ్ము జేయుటన్
కూడిన వారలా కృపుడు ఘోర శరాసను డశ్వ ధామయున్
తోడుగ సైంధవాది ఘన తోరపు సేనలు చుట్టు ముట్టియున్

ఉ. పీచ మడంచుచుం చెలగ భీముని ధర్మజు సేన నెల్లరం
చూచిన సాత్యకీ సహిత సోదర యాదవ వీర సేనలం
ఆచియు నడ్డగింప నల నాహవ యూధము కౌరవోద్ధతిన్
వాచెడి చెప్పుకో నగునె వాసవ సూనుని దీన దైన్యతన్

వ. సమయము మించుచున్నదని జాగది చేయగ రాదనిన్, మనమున దలంప నా శౌరి తన సుదర్శన చక్రముధర్మ దేవతా మూర్తిగ ప్రత్యక్షంబగు దానిం కేలధరించి మాధవుండు రధంబును డిగ్గ నురక, వానిం జూచుచు కురు పితామహుండు భీష్ముండు తన మనంబున–

సీ. కుప్పించి దూకిన కుండలమ్ముల కాంతి
గగన తలంబెల్ల క్రమ్మి వెలుగ
ఉరికిన నోర్వక ఉదరంబు కదులాడ
జగతి జీవన తతుల్ సంచలింప
పాదాల జీరాడు పట్టు ధోవతి కూర్పు
రంగైన బంగారు రంగులీన
చక్రమ్ము చేపట్టి చెలగి ముందుకు రావె
నన్ను బ్రోచెడు వాడ నారసింహ

తే. కరికి లంఘించు సింహమ్ము కరణి మెరసి
నేడు భీష్ముని జంపుదు నిన్ను గాతు
విడువు మర్జునా యంచును విశ్వసిస్తు
దేవదేవుడ కృష్ణయో దీన రక్ష

సీ. వసు రౌద్ర తేజంబు వర్ధిల్ల పుడమిపై
భరత కులావనిం ప్రభవ మొంది
గంగా తరంగిణీ గారాబు పట్టివై
శంతను బిడ్డనై చాల వెలిగి
భీష్మించి త్యాగినై భీష్మాభి దానాన

కురురాజ్య పట్టంబు కోర్కె లేక
భ్రాతృ వంశము పృధ్వి ప్రబలంగనై
ధర్మ శాస్త్రం బేర్చి ధన్య తొప్ప

తే. భరత వంశంబదియ ధాత్రి భద్రమౌగ
ఇష్ట కాలంబు జీవించి పుష్టి గూర్చి
నీదు చేతిలొ మరణించి నిన్ను జేరు
కంటె భాగ్యమ్ము వేరొండు కలదె చెపుమ

వ. అనుచు చేమోడ్చి ధ్యానించుచుండ, నపు డర్జునుండు త్వరిత గతిన రధమ్ము డిగ్గ నురికి దామోదరు దెసం పరికించుచు పరువిడి చెంత జేరి చేయి పట్టి ఆగు మాగు మని–

ఉ. ఆలము జేయ నంట్వి గద ఆయుధ మంటియు యిప్పుడీ విధిన్
నేలము జేయముం జనుట మీకును మాకును కీర్తి యందువా
కేలను గొంట చక్రమును గీడ్పడ జేయగ తాత భీష్మునిన్
జాలము జేయ నింకెపుడు జాగృతి గొందును గాండివోద్ధతిన్

వ. అనిన వాని సత్య ధురీణతకును సమయ పాలనకును సంతసించిన జగన్నాధుండు రోషం బుడిపికొని ఆతనికి ప్రియంబుగ–

ఉ. పగ్గము లంటి వేగ గతి ఫల్గుణ రమ్మని కోల ద్రిప్పుచున్
బుగ్గను వేళ్ళు మీటుచును బుజ్జిల జేయుచు గాండివోద్ధతున్
అగ్గివి కమ్మిపుం డనుచు ఆలము జేయుమ సవ్య సాచివై
బుగ్గిల జేయుమీ కురుల బూడిద పాలుగ యుద్ధ భూమిలోన్

వ. అను మాటల కెంతయు సంతసించుచు సవ్యసాచి ధనుష్టంకారము చేయుచు కౌరవసేనా వాహినులపై కురుకుచు యిరుకేలం యేకధాటిగా వరదముంచెత్తినటుల శతసహస్రానీక శరపరం పరావృష్టులు గురియ, భీష్మ ద్రోణ శల్య భూరిశ్రవ దుర్యోధనాదులెల్లరుం హడలి కృష్ణార్జునరధ మును చుట్టుముట్టి ఒక్కుమ్మడి శక్తి తోమర గదాద్యనేక దశవిధఆయుధపాతమును కురిపించ,వాటి నన్నింటిని ఫల్గుణుండు ఏక ద్వి చతుర్ పంచ సప్త దశ పరంపరా విశిఖమ్ముల క్రమగతి దెంపుచు ఇంద్రాస్త్ర ప్రయోగమున ఖండించుటయును, మందాకినీ నందనుండు అలిగి పంచ˘శతవిశిఖాస్త్ర ములు ప్రయోగించిన, అవి ఆ ఫల్గుణాక్యు చీకాకుపరచుటయును, దానింగని ధార్తరాష్ట్రానీకంబు ధైర్య శౌర్యోద్రేకంబులు చూపుచు మాకేశు నందను అరదంబునుపొదివి సంకుల సమరము గావిం చుటయును, ఇంద్ర తనయుండువాతాస్త్ర ప్రయోగమ్మున మన దిక్కున నున్న సమస్త –

క. హయ గజ రథ యూథమ్ముల
భయ విహ్వలు గాగ జేసి దూలగ జేసిన్
పయనించుచు చక్రి గతుల
దయనీయులు గాగ జేసె ధరణీ పతులన్

వ. ఆ సంధ్యా సమయమ్మున–

క. నిభమని వాలగ పడమర
ఉభయ సైన్యంబు లంత ఊరట బలికిన్
విభవోజ్వల సందీప్తులు
రభసమ్మది వీడి చనిరి రాత్రియు కావన్

వ. విడుదులకు వచ్చిన కురుపతి సైనిక నివహంబులు ఆ మూడవనాటి యుద్ధమున ఇంద్రతన యుండు చూపిన పరాక్రమోద్ధతిని తమదెసంగల యోధవరుల పెంపును ప్రశంసించి చెప్పుకొను చు మరునాటి సంగరా సంరంభసంగతుల నిద్ర కొరుగుటయును, ప్రభాతం బగుడు.

## భీష్ముని నాలవ నాటి యుద్ధము

ఉ. వేకువ లేచి భీష్మ కురు వీరులు కౌరవ సంగరోద్ధతుల్
యేకము గాగ నిల్చిరల యే దెస జూచిన లెక్క మిక్కిలై
నాకము నేలయుం గలప నాగ రథాశ్వ రణోద్ధతుల్ వడిన్
వీకక పాండ్వ సైన్యముల వీగగ జేయను సిద్ధులై తగన్

ఉ. వారల నెల్లరం నొకట వాసవి చూచియు యుమ్మినట్టుగా
తారును పాండవోద్ధతులు దార్కొని నిల్చియు యుద్ధ భూమిలో
జేరిచి సర్వ సైన్యములు చెండను కౌరవ యూథ సంగతిన్
మరణ హోమముం జరుప మార్కొని ధీరత జూప నెంతయున్

ఉ. కత్తులు యీటెలుం మరియు కార్ముక హస్తులు వేన వేలునై
సత్తువ జూపుచుం చెలగి చాలగ బోరిరి అస్త్ర లాఘవుల్
నెత్తురు నేలయై అవని నీల్గిన సేనలు పీన్గు పెంటలై
యెత్తరి జూచినం భయత యేర్పడ కింతయు రాక్షసోద్ధతిన్

ఉ. కత్తిన పీకలం దరిగి ఖండన జేసియు కాలు జేతులన్
మిత్తియ దేహముల్ యనుచు మేకొని యెంతయు సాహసంబునన్

అత్తరి రెండు సేనలును అడ్డము వచ్చిన వైరి వీరులన్
తుత్తుని జేయు వారునై దుస్తరు లెంతయు సంగరంబునన్

క. ఇరుగడలం సరి బోర నె
దురెదురుగ ఒకరి కొకరుగ దుగదుగ జనముల్
చరమాంకము చూచు దనుక
నెరి బోరుచు చావ నైరి నిల్చియు నెంతన్

మ. గదలం ద్రిప్పుచు ఖడ్గ చాలన గతిం కౌరవ్య లెంతేనియుం
ముదముం గూర్చుకు ముందు కెంతయును రా ముంచెత్త భీమార్జునుల్
గుదిగా గూడియు అన్న దమ్ములరతో కోపాన భీమోద్ధతిన్
యెదురై భీష్మకు కౌరవోత్తములతో యెంతేని రెట్టించియున్

మ. ఒకచో పెక్కగు చోటులం మరియు వారొక్కండు ఒక్కొక్కతోన్
ఒకచో నొక్కడు పెక్కుతో గదియుచుం ఒప్పంగ నల్వంకలన్
ఒకచో ముప్వర నల్వురం దలపడిం యొప్పార నిర్జించుచున్
ఒకచో ఐదుర నార్వురం ఒకడునై యోధాగ్ర్య లెంతేనియున్

మ. తిరమై శాస్త్రవ క్రూర వీర తతులం దీపించు అస్త్రాలతో
విరుపం జొచ్చిరి గాండివుండు ఘనుడా భీముండు ధైర్యమ్ముతో
కురియం కౌరవు లస్త్ర శస్త్ర తతులం కుంతీ సుతుల్ నొవ్వగా
మురియం యెల్లరు ఆకశాన సురులుం ముల్లోక రాజాధిపుల్

వ. అట్టి సమయంబున భీష్ముండుగ్రుడై గాండీవ ధన్వుని సౌభద్ర దృష్ట ద్యుమ్నుల నందరం మరియు నా పాండవానీక–

మ. వసుధా ధీశులు తల్లడిల్ల మదిలో ప్రజ్ఞా ధురీణుండునై
వసు రుద్రాదిగ దేవలోక గణముల్ వహ్వా యనంగం మదిన్
పస జూపంగను అస్త్ర చాలన గతిం బాణాగ్ని సంధించుటల్
అసమానుండయి రాజిలెం జగతిలో ఆశ్చర్య మెంతేనియున్

ఉ. వారును భీష్మునిం బొదివి వహ్ని శిఖావళి రౌద్ర రూపులై
కౌరవ సేనలం దరిమి కర్కశు లౌచును శల్యు లాదిగా
సారస చాపకోద్ధతులు సందడి నార్చుచు దుమ్ము ధూళిగా
తీరుగ నిల్చి బోరి రొక తీరున యెల్లరు సంస్తుతింపగాన్

వ. ఇట్లు నా అస్త్ర కోవిదు లిరు సైన్యంబుల సేనలం బరిమార్చుచు క్రిందుమీదుగా ఉద్దండతం, భూరిశ్రవాశ్వద్దామ శల్య సుత చిత్రసేనులు కొదమ సింగములవలె పాండవమత్తమాతంగ యూథ ములతో తలపడి అనేకగతులం చీకాకు పరచుటయును, భీముండు తన గద దండమ్మునను అభి మన్యుం డస్త్ర చాలన క్రియా సంరంభు డగుచుం ఉలూక దీర్ఘబాహు గాంధారేయుల తనయుల తోడం దలపడి సింగపుగొదమలు లేళ్ళ తండంబులపై పడి చిందరవందర గావించు గతిని చూచి దుర్యోధనుండు సహింపలేక గురు శల్య సైన్యంబుల పురిగొల్పుచుతానును స్వయముగా భీమసేను నితో తలపడి గదా యుద్ధమునకు గడంగుటయును.

చ. ఉరువడి సింహనాదముల ఉద్భవ శక్తులు హుంకరించుచున్
గరగుర కోప తాపముల కౌరవ నాథుడు భీమసేనుడున్
సరిసమ గాగ బోరి రల సందడి గాగను ఊర్ధ్వ లోకులున్
తరతమ బేధము ల్గనగ తద్దయు వేడుక జూడ నెల్లరున్

వ. శల్య నందనుడు ద్రుపదు సేనల నురుమాడ దృష్టద్యుమ్నుండు దురితుండై–

క. కదియుచు విశిఖాస్త్రమ్ముల
నెదిరించియు శల్య సుతుని నెక్కొను కినుకన్
పది శరముల రథ సారథి
విదళించియు విగతు జేసె వేగపు గతితోన్

వ. అప్పుడు శల్యుండు తనయుని గతికిం చింతించుచు కోపానలంబున భగ్గున యెగయుచు ద్రుపద నందనునిపై కురికి –

క. పది అస్త్రమ్ముల ధనువును
విదళించుచు చేతి నుండి వీడగ శరముల్
పది పది తూపుల గురియుచు
కదలించెడు అశ్వ సరులు కళ్ళెము లూడన్

వ. మరియును–

క. నల సహదేవుల వరుసన
అల నా అభిమన్యు గూడ అస్త్రోద్ధతిమై
విలవిల లాడగ జేయుచు
వల నొప్పుగ చెండి చెండె వసుధకు క్రుంగన్

వ. దానిం గని భీమార్జును లిర్వురును –

క. కురకుర లాడుచు మదిలో
పరిపరిగా మెచ్చి శల్యు ఖండన రీతిన్
కురు సేనల దునుమాడిరి
అర కొరగా వేయి నూర్లు అవధులు లేమిన్

వ. అప్పుడు దుర్యోధను సేనా నివహంబు లడ్డు దగులుటయును-

మ. కురునాథా నివహంబు నెల్ల నవనిం కూల్పంగ చెండాడు వా
డురు సేనా నివహంబు తోడ నెదురై యోధాన యోధుండు నా
నరు నడ్డం, బక సంహరుం డపుడు తా నా రాజు దుర్యోధనుం
విరుపం దల్పడె ముష్టి యుద్ధ గతులం భీమోద్ధతుం డెంతయున్

**దుర్యోధన భీముల ముష్టి యుద్ధము. భీముడు మూర్ఛిలుట**

క. ఢీకొని రప్పుడు యిర్వురు
లోకోత్తర బాహు బలులు లోగొను శక్తుల్
వీకక బోరను ముష్టిని
చేకూరగ విజయ మంచు సింహద్వయమై

చ. మద గజ యుద్ధతిం తెగువ మార్కొని భీమ సుయోధనుండ్లలా
కదలిరి భీకరోద్ధతులు కండలు గుండెలు దద్దరిల్లగన్
యద లవి విచ్చునా యనగ యెల్లరు భీతిలి వెచ్చనూర్చగన్
పద మద ఘట్టనం ధ్వనులు పర్వత పంక్తులు మారు మ్రోగగన్

క. గద ఘాతన మించి చెలగి
యద నొవ్వగ గ్రుద్దు లాడి యెంతని బోరన్
వదరుచు గుండెలు తొడలును
చెదరగ సమ ఉగ్రులౌచు చేసిరి రణమున్

క. మెడ బట్టుచు వంచి శిరము
తొడ చరచుచు మీది కురికి దొ్రిల జేసిన్
కుడి యెడమల మెలి వెట్టుచు
అడుగడుగున నొక్కి పట్టి అట్టిటు లూపిన్

క. ఒండొరు లెంతయు నమ్మిక
నిండారెడు మనసు తోడ నియతోద్ధతిమై

రండని పిలుచుకు ముందుకు
గుండెలు కండలు అవియగ ఘోరపు రణమున్

క. జేసిరి యిర్వురు వదలక
వేసరిలిం నిలువరించ్కు భీకర గతులన్
వాసవుడే వెరగందను
యీా సరి లేరెవ్వ రనగ యిద్దరి కిద్దర్

క. కరికరి బోరెడు కరణిన్
నరసింహులు జోడు గూడి నాయను వారల్
కురురాజును భీముండును
తరతమ భేదమ్ము లేక తరగొని బోరన్

క. బల దర్పిత భీము నణచి
అల నా కురు సార్వ భౌము డాహవ భూమిన్
చలముడుగగ జేసె నతని
నలనాడీ పట్టు నదిమి ఆపస్మృతుగాన్

క. దానిం గని పాండు సుతులు
దీనత నొందియును కొంత ధీరణ యుక్తుల్
కానల నుండు ఘటోత్కచు
ధీనుతులై దలప మది నిదేయని వచ్చిన్

క. జూచియు జనకుని చేకొని
కాచి కనుంగొని సరణిని కాలాంతకుడై
నీచులు ఆ కురు సేనల
పీచ మడంతు నని వారి పీడది వదలన్

వ. దుర్వార రాక్షసేంద్రుడు నా నొప్పి రాక్షస సమూహంబులు వెంట రా దుందుభి నాదభయం కర భేరీ మృదంగాది శబ్ద చాలములం గురియుచు నడయాడెడు కైలాస శిఖరంబనా మదమత్త మాతంగ రథాధి రూఢుండునై పరతెంచి కురుపతి సైన్యంబులపై కురుక అడ్డుపడి నావచ్చు భూరి శ్రవ భగదత్తుల దంతి యూధములతో తోడుత చతురంగ సేనలు–

క. దిమ్మిరి పోవను విరివిగ
నమ్ముల కురియుచును భీక రాసురు డెంతన్

కుమ్మియు కురు రాజన్యుల
వమ్మొనరించుచును చాల వసుధకు ద్రెళ్ళన్

వ. ఇటు లనా లోచితముగ వచ్చి పడిన ఘటోత్కచుని సంరంభమునకు భీష్మ ద్రోణులు వెర గందుచు తమలో తామిట్లు-

క. ఇపుడీతని వారింపమి
యెపుడో రానైన ముప్పు యిపుడే యెదురై
రిపు సంహారము అటుగా
అపురూపపు సేన యంత ఆవిరి కాదో

క. దనుజానీకపు మాయలు
మును విన్నది కన్నుగవకు మూర్తిల జేసెన్
మన నందర దునుమాడడె
తన మాయల జిక్క బట్టి ధరణికి రాలన్

క. ఒక తృటి లోననె సేనల
అకలా వికలమ్ము జేసె అమితోద్ధతుడై
ఇక నీ దివసము లోనన
సకలము మన సేన నెల్ల చావగ జేయున్

వ. అని అందరు ఒకటై దుర్యోధను సార్వభౌముని పైకెత్తి వచ్చు నా ఘటోత్కచు నాటోపంబున కడ్డు దవులుచు గురుడును గంగా సుతుడును గురు సుతు డశ్వద్ధామయు తమతమసేనల తోడ ముందు కురుక.

క. ఘనుడు ఘటోత్కచు డంతట
తన వారల నెల్ల బిలిచి తామును యేగిన్
వినుడా కౌరవ సేనల
అని గూల్చుడు మాయ జేసి అవనికి దోసిన్

వ. అని తానుగా కురురాజేంద్రుని పైకినురుక, కౌరవ పాండవానీకంబుల నడుమ మహాఘోర రణం బుప్పతిల్లుటయును, లక్షల సేనలు నేల కొరుగుటయును, పాండు కుమారులు భీమ సుతునకు అండ కూర్చుచు వెనిదీయక భీష్మ ద్రోణాశ్వద్ధామ శల్య భూరిశ్రవ భగదత్తు సైన్యంబుల కెడ మీయక బోరుటయును, కురు సేనలుఘటోత్కచుని ధాటికోర్వని వారగుటయును, ఘటోత్కచుండు అసుర సింహనాదము చేసి ప్రతిఘటించుటయును తద్ధ్వనికి కురుగజ తండమ్ములు భీతిల్లి చెలరేగి

కురుసేనా మధ్యమున గల అనేకుల తమ తుండమ్ముల విదళించుచు పద ఘట్టనల మడియించు టయును, ఇంతలో–

క. అరుణుం డస్తాద్రికి చే
రొరిగెం పడమటి కనుమల కోపక రణమున్
కురు పాండవు లిరువురకుం
తరుణము యుద్ధమ్ము నాప ధరణీ పతులర్

వ. అంత భీష్మాదులు సాయంసంధ్యా కాలోచిత శంఖ నినాదంబులు వెల్వరించుటయును, కురు సేనలు ఆనాటిసమరమ్మున భీతులై రణముచాలించుటయును, పాండవపక్షము కొంత సంతోష చిత్తు లగుటయును దెల్ప వినిసంజయుని మొగంబై ధృతరాష్ట్రుండు–

క. ఎప్పుడు పాండుల పక్షమె
ఒప్పిదముగ పల్కుచుందు ఓపదె నీకున్
తప్పిదులా నా తనయులు
చెప్పుమ మనసిచ్చి జయము చేకొను వారిన్

క. నిజమిది రాజా! పల్కుదు
విజయమ్మది ధర్మ మేర్చు వీగదు యెపుడున్
విజయుడు విజయుం డనుటది
నిజమౌ ఆ కృష్ణు తట్టు నిర్ణిద్ధంబై

వ. అని పల్కుటయును, ఆ మరునాడు–

## భీష్ముని ఐదవ నాటి యుద్ధము

వ. ఇరు సైన్యంబుల వారు సమాయత్తంబగు తలంపున ఇండ్లకేగి విశ్రాంతి శయనులగుట యును.

క. మకర వ్యూహము పన్నెను
అకలంకుడు భీష్ము డపుడు ఆహవ భూమిన్
యెక సక్కెము లేకేమియు
ఒక యోధుని చుట్టి బట్ట పృధవీశుల తోన్

వ. కుంతీసుత మధ్యముండును తగువిధ శుశ్రూషా విశేషమ్ముల యధావిధి బలదర్పితుండగుచు

తానును సోదరుల తోడంగూడి ద్రుపదతనయుండు పన్నిన శ్యేనవ్యూహ సన్నద్ధుండై ముఖస్థలం

బున తానుగానిలచియు నయనమ్ముల దృష్టద్యుమ్న శిఖండులును, శిఖరంబున సాత్యకియు, కంఠ మున కిరీటియు, పార్శ్వ పక్షముల కేకయ విరాట్ ద్రుపదులును, వీపునఅభిమన్యు ద్రౌపదేయులు ను, పృచ్ఛంబున నకులసహదేవులును యుండయిరుగడ వ్యూహసైన్యంబులును మేరు దీరోద్ధతులై సర్వాయుధ సన్నద్ధులై జరిపిన నినద తుర్యానాదములు నభము దాకి ప్రతిధ్వనించుటయును–

క. వివిధాయుధ హస్తు లగుచు
అవిరళగతి భీము పైకి అందరు ఒకటై
కవయం జొచ్చిరి కౌరవ
అవనీపతి ఆజ్ఞ మేర అత్తరి గూడిన్

క. రధ గజ తురగా రూఢులు
అదినాయక నాయకులతొ ఆయుధ హస్తుల్
వధియింపను చెలరేగుచు
అధమము ఒక లక్ష సేన అనుదిన వరుసన్

క. కూడియు జచ్చిరి యిరుగడ
యేడక్షౌణీల సేన యేకీ కృతులై
వీడక కరవాలమ్ములు
పాడుచు రణ వీర సర్గ భావను లగుచున్

వ. పాండవ సైన్యంబులును గురు భీష్మ కురు సేనలపై కురుకుచు–

క. రధికులు రధికుల తోడను
అధిపతు లధిపతుల తోడ ఆ రణ భూమిన్
విధి రాతని తల యొగ్గిరి
అధిపులు మానాభిమాన మహనీయులునై

వ. భీముండును విరాట్ ద్రుపద సుతుండును సాత్యకీ సేనలం బురి గొల్పుచు–

క. పట్టుడు చుట్టుడు భీష్ముని
అట్టిట్టుల కదలనీకు డా గురు సుతునిన్
దిట్టత అమ్ములు గురియుచు
కట్టడి చేయుండు నృపుని కౌరవ సేనన్

వ. అని పరివేష్ఠింప, భీషణ భీష్ముండు యెంతయుంకినిసి నల్దిక్కుల నొక్కమ్మడి యెత్తి వచ్చిన పాండవానీకమ్ముల నొక పరి పరికించి తనదౌ వసుసంపాదిత నిశితాస్త్ర వర్షధారలు గురియుచు

ద్రుపద సాత్యకీ సేనల నురుమాడుచు భీమార్జునాదుల యిన్నూరు శర పరంపరలనలయింప, సుభద్రా నందనుండును, నకుల సహదేవులును భీమార్జునులకు తోడు రావ–

క. కురు సైన్యంబులు చెదరుచు
తరమా యీ యింద్ర సుతుని తలపడి బోరన్
శర చాపమ్ములు దునిమెడు
కర చాపను డర్జునుండు కడ కేమగునో?

క. అనుచును బోరుచు నుండిరి
జనితోద్ధతి చెలగి మిగుల జనవరు లెల్లర్
మునుకొని గురు భీష్మ నివహ
మనుజాధిపు మాట చొప్పు మార్గణు లౌచున్

వ. విరాట్ ద్రుపద సేనా వాహినుల వెన్నంటి తురగాది అరద దళుల–

క. తునియలుగా జేసి రథము
పనిగొని ఆ కౌర్వ సేన పాండుల సేనన్
కను సన్నల బాణ తతుల
కను జూపు లెగయ దరిమిరి కార్ముక హస్తుల్

వ. ఇట్లు కురుసేన బలిమిమై మొన దిరిగి ముందుకు దూకుటంగని సుయోధనుండు పరవశం బునం బురి గొల్పుచుండ నా కాంభోజ సింధు గాంధార సౌవీర త్రిగర్త ప్రముఖులు, శకునిదుశ్శా సనుల పురస్కరించుకొని ఉరవడించి భీమార్జున సైన్యంబుల జుట్టి పొదివిన ధర్మరాజు వెన్ను దన్ని యెదర్చినం జేది కాశ కరూశ పాంచాల సైన్యంబులు దృష్టద్యుమ్న పురోగములగు రధిక ముఖ్యులు కదిసి రపుడు. విందాను విందుల కాశికాపురాధీశుల తోను,సైంధవుండు భీమునితోడను, వికర్ణుం డు సహదేవుని తోడను, చిత్రసేనుడు శిఖండిని, దుర్యోధనుడు విరటుని, త్రిగర్తులు నకులసహదే వులతోను, ద్రోణుండు చేకితానసాత్యకులను, కృపాశ్వద్ధామలుదృష్టద్యుమ్నుని, సౌభద్రుండు సాళ్వ కేకయుల తోడను, శిశుపాల సుతుడు దుష్టకేతు ఘటోత్కచులు, నీ సుత సంపత్తి తోడను యుధి ష్ఠిరుండు మద్రాధిపుని తోడను ముఖాముఖిం దలపడిమాహార్ణవము ఘోషించిన పగిది ప్రజ్వరిల్లి దిక్కులు ప్రతిధ్వనింప,శస్త్రాస్త్ర గదా ఘట్టన బహు విధ శబ్దంబులు వీరవిహారంబులై చెలగ, పీను గు పెంటలైన సైన్యంబులును, విరిగి ఒరిగిన రథములును, తురగ విహీతంబులైన రథములును, అవయవ విశ్ఛేదనులైన సైనిక నికరమ్ములతో హాహారవమ్ములు చెలగిన–

తే. కౌరవేంద్రుండు యెంతేని కంది కుంది
గురుని భీష్ముని గురుసుతుం కోపగించి
ఘనులు తేజులు ముప్వురుం ఘనత జూప
రణము జాలించి బోవరో రక్ష యనుచు

తే. కుంతి తనయుల బలగాలు కూలనౌచు
బ్రతికి యుండిన తిననౌగ బలుసు నైన
అనుచు వీడరె రణభూమి అహము వీడి
పక్ష పాతమ్ము జూపు మా పక్ష మనగ

తే. పక్ష పాతము అందువా పాప చిత్త
అనుచు గురు భీష్మ గురుసుతుల్ ఆత్మ కుంది
రోష కలుషిత లోచనాలోచ మగ్న
ఉగ్ర భీకర రూపులై యుద్ధ భూమి

తే. పాండవానీక బలగాలు పారునట్లు
అస్త్ర శస్త్రాగ్ని బాణాలు విస్తరింప
ద్రుపద ద్రౌపదే యభిమన్యు దూలి పడగ
అడ్డు దగులుచు తా వచ్చె నర్జునుండు

క. సుడిగొని గాండీవ ధనువు
వడి గురియుచు వేన వేలు వాటపు అలుగుల్
పడి జావను కౌరవ తతి
కెడమీయక అస్త్ర చాల్న కేళీ లోల్తన్

వ. శర పరంపరా వృష్టులు గురియుటయును జూచిన వారలు దివినుండి ఓహో! ఆహా!

తే. ఇంత వాడె పో సాహసం బెంతొ జేసె
అస్త్ర చాలన ఘన విద్య అభవు తోడ
పోరి కురికియు గెలుపొందె పోతు బిడ్డ
అనుచు కీర్తించి రెంతయు ఆక్ష వాస్లు

క. పురు మిత్ర చిత్ర సేనులు
నరుసుతు నొడ్డియును ధాటి నా యను రీతిన్

కురిసిరి బాణాగ్ని శిఖలు
శరచాలన చిత్ర గతుల సంగర భూమిన్

వ. పురు మిత్ర చిత్ర సేనుల ధాటికి నిలువలేక ద్రుపదానీకంబులు వెరగొంద–

క. అర్జున తనయుం డంతట
గర్జించుచు మీది కురికి కౌరవు లిరుపై
ఆద్యవ శక్తుల యుక్తుల
నిర్జించెను వారి సేన్ల నేలకు ద్రెళ్ళన్

వ. ఇట్లు యేర్చి కురు బలంబుల చెండాడు అభిమన్యుం జూచి లక్ష్మణ కుమారుం డప్పుడు, కౌరవ కుమార వీర బలగమ్ముల గూర్చుకొని –

## కురు పాండవ కుమారుల యుద్ధము

క. తలపడి నాతని కెదురయి
చలమెంతన దూకి పైకి సమరోద్ధతిమై
అల గురిసిరి శరధారలు
తలపించుచు తాత భీష్మ ధరణీ పతులన్

వ. అంతట అతనికి తోడుగ శ్రుతాయువు కాంభోజ తనయుడు సుదక్షిణుడు కర్ణుని కొడుకు వికర్ణుడు భోజాంధక సింధు సౌవీరకూమారులు పదుగురును అభిమన్యునకు తోడుగా వచ్చిన ద్రౌపదేయుల తోడను కుంతిభోజుని తనయుడు పురిజిత్తు జరాసంధుని సుతులు సహదేవ జయత్సేనులకు యెదురై–

క. తోడం గూడియు తండ్రుల
కీడుగ తామౌచు యెంతొ యిరు పక్షములన్
పాండవ కౌరవ తనయులు
దండి మగటిమిని జూపి తార్కొని బోరన్

క. వేనకు వేలుగ జచ్చిరి
సేనలు నేలకు యొరిగి రశేషులు అనిలో
ప్రాణాలకు వెనుదీయక
మానితులౌ పిల్ల యోధ మహితులు యెంతోన్

క. కత్తులు బల్లెము లీటెలు
నెత్తురు లోడంగ బోరి నిహతులు ధీరుల్

సత్తువ జూపుచు కదలక
తుత్తునియలు గాగ చెలగి దుర్దమ శక్తిన్

క. కంటిని జూచిన దెల్లను
వింటికి యెడ మీయకుండ విరచుచు త్రుటిలో
మింటులు భేషణ ఒకటిగ
తొంటికి సరిసాటనంగ దోర్బల యుక్తుల్

వ. అట్టి సమయంబున–

క. దినకరు డస్త్రాద్రికి చే
రిన యిరుగడ సైన్యము లలరింపుచు నెంతో
చనినారలు అని వీరులు
తనుత్రాణలు ఊడ బెరికి తలకొక తట్టున్

క. అని యెరిగించెను సంజయు
డను నాయక యువక వీరు లని బొగడెంతో
తను జూచిన కురు నాయక
జనితోద్ధతి యుద్ధ గతుల చాతురి మెరయన్

## భీష్ముని ఆరవ రోజు యుద్ధము

వ. అట్లా ఏనవ నాటి రాత్రి గడిచిన పిమ్మట, ఆరవ దినము తూర్పుతెలవారు సమయము నకే భీమార్జున నకులసహదేవులు అన్నగారి అనుమతమ్మున దుష్టద్యుమ్నునితో సంభాషించి మకర వ్యూహమున యేర్పరపుడన, తదనుకూలముగా పాండవానీకముల కానంద దాయక ముగా ముఖస్థలంబున భీమార్జునులును, నేత్రభాగంబుల నకులసహదేవులును,నుదుటిస్థలం బున ద్రుపద దృష్టద్యుమ్నులును, దంష్ట్ర పార్శ్వముల యాదవ సాత్యకీ సేనలును, వెన్ను భాగమున ఉన్నత స్థల భాగమున ద్రౌపదీ తనయులు యేవురు మధ్యమ్మున యుధిష్ఠిరుండు ను, వాల కాలి పాద భాగమ్ముల పాంచాల మత్స్య దేశాధీశులును, వామ దక్షిణ పార్శ్వము ల

కేకయ కుంతిభోజ నృపాలురునుఉండునట్లు పన్నిన దానికి ప్రతి వ్యూహముగా భీష్మాచార్యు డుద్రోణ కృపాశ్వద్ధామ ప్రభృతులు ముఖస్థులుగను, కృతవర్మ కాంభోజ బాహ్లిక భోజాంధకకుక ంరులతో కుడియెడమ దిగ్భాగ రక్షితులుగను, హృదయస్థలంబున కురు రాజు దుర్యోధనుడు ఎ

ోదర మధ్యస్థలముననను, పుచ్ఛభాగమ్మున అవంతీ పురాధిపులు విందానువింద సోదరులునుఉండు నట్లుగా నియమించి వారివెనుక భూరిశ్రవ శ్రుతాయు కిరాతకులను నిలిపిరట్లుఉభయ సైన్యములును యుద్ధ సన్నద్ధులై అరుణోదయ కాంతి రేఖలు ప్రజ్వరిల్లగనే తమతమ శంఖభే రీనినద తూర్యా రవములు దిక్కులు ప్రతిధ్వనింప ముందుకు చొచ్చుకొనుచు గద ఖడ్గ దండ కుంత క్షురిక ముసల ముద్గర పరశు తోమర శూల పాణులగుచు బహుబలపదాతి అక్షౌణీల సేనలును అశ్వ సైనిక నివహములును గజ రథాధి రోహణులై విజృంభించి శస్త్రాస్త్ర జ్వాలలుగ ురియుచు బోరుచుండ–

క. కురుపతి పట్టెద ననుచును
గురు సుతు నస్త్రాల ద్రుంతు ఘోటక గజమున్
విరిచెద గురు సైన్యంబుల
తిరముగ నా అస్త్ర ధాటి తీరది తెలియన్

వ. అని వివ్వత్సుండు–

క. కురు బలముల ద్రుంతు నిదియ
ఉరుతర నా గదను త్రిప్పి యుద్ధము లోనన్

కురుపతి నణచెద నొవ్వగ
వెరగొందుచు పార సేన వీడియు రణమున్

వ. అని భీమసేనుండును–

క. మఱ చూపుచు అస్త్ర కలన
విజయము చేకూర జేతు విజయము మాదే
విజయుడు విజయుం డగునని
నిజమంచును మాద్రి సుతులు నిశ్చయ బుద్ధిన్

వ. పలుకుచు ఒక్కుమ్మడి పై కెగసి–

క. గురు భీష్మ ద్రోణ సుతులను
ఉరుతర శస్త్రాల నంటి ఉధృతు లగుచున్
కురిపించిరి శర వర్షము
కురు సేనలు భీతి ఒడమి కూలగ నేలన్

వ. అంత భీష్మాచార్యుడు కినిసి కోపోద్రిక్తుండై శత సహస్రానీక బాణ వర్షములు గురి

యుచు కృప గురు సుతులగూడి–

క. తిరముగ నిల్చియు యెదురుగ
కురు సేనల నిలువరించి క్రుమ్మర జేసిన్
పరువిడ జేసెను పాండుల
విరి తూపుల నెల్ల విరిచి వినువీధులనే

క. నాలుగు విధముల సేనల
వీలుగ సరి దాకి నర్జున వివిధాస్త్ర తతిన్
నేలకు యొరుగగ జేయుచు
చాలగ వెంటాడి భీము సాహస ముడుగన్

క. గురుడు సుతుండును తలపడి
తర మెరుగక మీది కురుకు ధర్మజు బట్టన్
విరజిమ్ముచు బాణాగ్నులు
వెరపొందగ పాండు సుతుడు వివ్వత్సుండున్

వ. అప్పటికే–

క. అరకొరగా సగ సేనలు
తరుగంగా జేసినారు దడగొన పాండుల్
మరియును పరిపరి చింతిల
తరిమిరి పాంచాల మత్స్య ధర్మజు సుతులన్

క. అనుజులు నూర్వురు ఒకటై
పెను వాయువు వీచినట్లు పెల్లుగ రేగిన్
కని విని యెరుగని రీతిగ
అని బోరిరి అస్త్ర విదులు ఆహా యనగాన్

వ. అట్టి సంకుల సంగర మహార్ణవమున–

క. పెరుగుచు జయ కాంక్షాదులు
యిరుగడ సైన్యాల మధ్య యీప్సిత గతులన్
అర భాగము అటు నిటుగా
తరుగుచు రానాయె సేన తగులము లోనన్

వ. అని వచియింప సంజయుండు, ధృతరాష్ట్రుం డాతనితో–

క. విధి వశ మెవ్వరి కైనను
అధి గమనము చేయ నౌనె అధికపు బుద్ధిన్
పథమును దప్పియు నేగుట
విధి వంచను లౌట గాదె వింతలొ వింతౌ

క. ఉడుగుము సంగర మనుచును
కడు బుద్ధులు పెద్ద పలుక కాదని వారిన్
కడు బలగము కల దనుచును
దుడుకున అని బోవ నగునె దుర్నయ బుద్ధిన్

వ. అనుచు పలుమరు చింతింప సంజయుండు వెండియు నాతనితో రాజా!

క. నీ సుతు ననవేర వినుము
నాసించియు కాదె వార్ని అడవుల బంపన్
తీసుకు వచ్చిరి జూదము
యీసది నీవలన బుట్టె యిద్దరి మధ్యన్

వ. పశ్చాత్తాపము మాని ధీరుండవై రణ విధి దేల్చెద వినుమని అట్టి యెడ భీమసేనుండు విజృంభించి భవత్సేనా సాగరంబున పాయవడం జొచ్చి మహా తరంగముల రీతి పెల్లురుకు దుశ్శాసన దుర్విష దుర్దమ దుర్మద దుస్సహ ముష్కర సేనా నివహమ్ములం జూచి తన గదా దండమును త్రిప్పుచు అరివీర భయంకరుండై దాకిన–

తే. ఒంటి గాంచుచు రయమున ఒనర గాచి
అందరొక్కట గూడియుం అభిమతాన
జుట్టు ముట్టియు భీముని రట్టు జేయ
పట్టి బంధింప నెంతేని పంతగించి

తే. భీమసేనుండు తానును భీతి వీడి
కాల రుద్రుని కైవడి కంట జూచి
భీషణాగ్నులు గురియుచు భీకరుండు
గదను దిప్పుచు సేనలం ఘడియ లోన

తే. నీదు తనయుల సేనల నెల్ల నొకడు
గజ రథాయుధ చతురంగ గర్వ మడచి

తునియ తునియలుగా జేసి దుస్సహాన
నేల కొరుగంగ జేసె తా నేమి చెప్ప

క. పాండవ మధ్యము డంతట
రండని తన చాప మెత్తి రాక్షస వృత్తిన్
మెండుగ గురియుచు శరముల
మండించెను యుద్ధ భూమి మారణ కరుడై

వ.
దానిం గని ద్రోణ తనయుండును తాళకేతనుండును తమతమ రధముల కురుపతి సేనా వాహినుల కడ్డముగా పోవ నిమ్మని అర్జునుని అడ్డగించి గజ ఘీంకార బీషణ ఘోషలు చెల గుచు శస్త్రాస్త్ర జ్వాలా పటలంబు గురియింప, ధర్మజానుజుల కైదండగా వచ్చిన దశార్ణ శూ
ర
సేన కిరాత శబర వత్స కాశీ యాదవ సైన్యంబుల–

తే. చీల్చి చెండాడి వెన్నంటి చిక్క జేసి
కాలు సేతులు ఖండించి కర్కశాన
శిరము ఉరములు తునియలై ఛిద్రమౌగ
చావ జేసిరి యెంతయుం చాల దవ్వ

క. అది గని దృష్టద్యుమ్నుడు
కదియుచు ఆ అస్త్ర గురుని కడ్డము దగిలిన్
పదులును వేలుగ సేనల
విదళించుచు అస్త్ర చాల్న విశదము గాగన్

క. రధికుల నేనుగు బలముల
వధియించెను ఒక్క పాట వాయిడి వరుసన్
అధినాయక సేనానులు
అధమాధమ మైదు వేలు ఆ యొక ఘడియన్

వ. ఇవ్విధమున కుంభ సంభవు తోడ ద్రుపద పుత్రుండు పెనుగు లాడుచుండ కుంతీ మధ్య ముండు–

క. తలపడి దుర్యోధనుతో

చలముడుగగ జేసె గదతొ చతురత మెరయన్
విలవిల లాడగ మోదియు
తలపించెను కాల యముని తత్పర మదుడై

వ. నీ తనయుండును–

క. ఉత్తల పాటున నెగసియు
అత్తరి తనవారి గూర్చి అదుముచు భీమున్
సత్తువ జూపుచు పైబడి
నెత్తిని గద తొడ గొట్టె నెత్తురు చిమ్మన్

క. కవలది జూచుచు వడిగా
అవలోకించుచును వేగ అమితోగ్రులునై
పవన సుతు కండ గొలుపుచు
జవ సత్వము పెంపు గదుర జాగృతు లౌచున్

క. కురుపతి కండగ వచ్చిన
నరపతి సేనలను అడ్డి నాయను రీతిన్
కురియుచు బాణాగ్ని శిఖలు
పరిపరిగా నొవ్వ జేస్రి భండన వీరుల్

వ. అది గని వేగపు గతులై–

క. ఆతుర పరులై నీ సుతు
లంతట నొకటిగ నవుచు అస్త్రమ్ము లంటిన్
పోతరు లౌచును చెలగుచు
లేతిగ జేసిరి కవలను లెక్కకు గొనకన్

వ. అదియుం గని నీ–

క. తనయుల తనయులు గూడను
వెను దన్నుగ నిల్చి పోరి వీరత కెక్కన్
అనినా పాండవ సేనల
వెనుకాడగ తరిమినారు వింతగ నెంతోన్

వ. అట్టి యెడ–

క. ద్రౌపది తనయులు యేవురు

యేపున చెలరేగి శరము లేయుచు వడిగా
ఆపద్బంధుల రీతిగ
కాపాడగ వచ్చి జేరి కార్ముక హస్తుల్

వ. ఇట్టి సంకుల కురు పాండవ సంగ్రామము బహు ప్రకార చటుల గతుల మత్త మాతంగ తురంగ స్యందన బలసందోహముగా విస్తరించు కాలగతిని సాయంసంధ్యా గతుండగుచుఅరుణ కిరణుండు పశ్చిమాచల శృంగమ్ముల క్రుంగుటయును, గాంగేయాదులు విరామ శృంగకములు పూరించుటయును, కురు పాండవ సైన్యములు యుద్ధ మోహరమ్ములు మరల్చికొని తమతమ నివాస శిబిరమ్ముల కేగిరని సంజయుండు భీష్ము నారవదివస సమరమ్ము తెరగు వినిపించుట యును. ఇది.

**శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ విరచిత –: శ్రీమదాంధ్ర మహాభారత భీష్మ పర్వ ద్వితీయాశ్వాసము :–**

# శ్రీమదాంధ్ర మహాభారతము

## భీష్మ పర్వము – తృతీయాశ్వాసము

**శ్రీ** పాద సరోజములను
ఏపారెడు భక్తి గొల్చు ఏతత్పరులన్
కాపాడగ దీక్ష గొనుచు
దీపించుచు నున్న దేవ దీన శరణ్యా

వ. వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె.

### భీష్మ దుర్యోధనుల సంవాదము

తే. ఇందరుండియు సమజయా ఇట్టి తెరగు
గండు దేరిన ఉద్దండు లుండి గూడ
భీష్మ ద్రోణాది ఘను లెల్ల వీతు లగుట
యేమనందువు దైవమ్ము నెరుగ గలమె

వ. అని అడుగుటయును, నాటి రేయి గంగా నందనునితో గాంధారీ నందనుండు–

తే. తాత యిన్నాళ్ళు యిది యేమొ దలప మదిని
భంగ పడితిని నీవుండ రంగమందు
వాయు నందను గద ధాట్కి బాధ లొంది
సమసె సగపాలు మన సేన సమరమందు

తే. పాండవేయులు గెల్చుటా భండనాన
తెరలి ధనువెత్తి రుద్రువై తేలి చూడ
సురలు అసురులు యేకమై సుంతగారొ
దండ గట్టుకు నిలుచుంద్రు ధరణి పతులు

తే. నీవు గురు సుత కర్ణుడుం నిలువ ననిన
వేయి యింద్రుల సూనులం వీతు జేసి
యెల్ల రాజ్యాలు నెనుగా యేలు నంతు
ఊహ జేసితి తెలియుమా సాహసాన

క. అనవిని నగి యనె భీష్ముడు
విననైతివి నాడు పెద్ద వినిచిన మాటల్

అని లో పాండవు గెలుచుట
తనుగా ఆ యింద్రు కైన తలపగ వశమే

క. ఐనను పోరుచు నీకై
తనువెల్లయు తూంట్లు పడ్డ తలగక నిలచిన్
అని లో ద్రుంచుచు శాత్రవు
జనితోద్ధతి దిన దినంబు జయవిధి గూర్పన్

## భీష్ముని ఏడవ రోజు యుద్ధము

క. ఊరట జెందుము మదిలో
ధీరత తెగడం గనుచును దీప్తి చెలంగన్
భారత రణ విధి నెఱపెద
కారణ జన్మంబు లివియ కాదన గలమే

వ. అని శాంతనవుండు తన యేడవ నాటి యుద్ధ సంసిద్ధముగా కురు బలంబుల నెల్ల యేర్చి కూర్చి మండల వ్యూహముగా పన్నుటయును.

చ. కురుపతి కౌరవానుజులు కూడుచు మధ్యను ముందు వెన్కలన్
తరుగని పెక్కు సైన్యములు తార్కొని బోరను ద్రోణ భీష్ములున్
గురుసుత చిత్ర సేన నృప కోల్తల కెత్తిన యుద్ధ వీరులున్
పురికొని చుట్టి ముట్టగను పూనిక పట్టను పాండవేయులన్

వ. మరియు భండనమ్మున ద్రోణుడు విరటుని, ద్రౌణి శిఖండిని, దుర్యోధనుడు దృష్టద్యుమ్నుని, మద్రపతి కవలును, విందానువిందులు యుధామన్యుని తోడను వివిధ దేశాధీశులు భీభత్సుని తోడను భీముడు కృతవర్మను, సౌభద్రుడు దుశ్శాసనాదుల తోడను ఘటోత్కచుడు భగదత్తుని తోను సాత్యకి అలంబాసుని తోడను వృషకేతు బూరిశ్రవుని చేకితానుడా కృపాచార్యునిధర్మరాజు శ్రుతాయువు తోడను అనేకానేక కృపులు భీష్ముని కెదురై తలపడిబోరం,అర్జునుండు కృష్ణునితో–

తే. తాత పన్నిన వ్యూహమ్ము దాకు టదియ
చూడ బెడగౌచు కన్పట్టు జుట్టి ముట్ట
కురుల సేనలు పెంపెక్కి ఘోషలీను
చిక్కు పరచెద చూడు నా యుక్కు మిగుల

వ. అని పల్కుచు విల్లెక్కుపెట్టి నారి సారించి భీభత్సుండు వాతాగ్ను లెగయంగ–

క.	వరుణాస్త్రపు విరి జల్లుగ
	తరుగని శరజాల వృష్టి తద్దయు గురియన్
	కురు యూధము లన్ని విరిగి
	పెడ దోవల పట్టి బారె పెక్కగు భీతిన్

క.	గజ ఘోటక రథ యూధము
	గజ గజ లాడంగ జేసె ఘన శర వృష్టిన్
	విజయుని దలచుచు పరిపరి
	నిజమా కురు యూధ మంత నిలకడ లేమిన్

క.	నాలుగు దిక్కుల చెదరగ
	వీలుగ దరి గూర్చి భీష్మ విజృంభించిన్
	లీలగ శర వృష్టి గురియ
	నేలకు ఆ పాండ్వ సేన నీల్గగ నెంతోన్

క.	దానిం గని యింద్ర సుతుడు
	తానుం యింద్రాస్త్ర మేసె తత్శర ధాటిన్
	వేనకు వేలుగ రథ గజ
	సేనలు నేలకును రాలె ఛిద్రము లగుచున్

క.	కవలును శల్యున కెదురుగ
	జవ సత్వము జూపి చాల జరిపియు రణమున్
	సవ సవగా చిత్తు లగుచు
	అవమానము తోడ తిరిగి రంతట వారిన్

క.	చూచిన భీముడు విరటుడు
	వేచియు ఆ శల్యు బట్టి వీతుని జేయన్
	తోచను వాహిను లెల్లర
	పీచ మడంచుచును ద్రుంచి వేగపు గతులై

వ.	అది గని భగదత్త అలంబసులు తమతమ ఆయుధ సంపత్తుల తోడన ధర్మజ సౌభద్రుల మడియింపనై బహువిధ అస్త్ర ప్రయోగంబులు గావించి చిక్కు పరుప, హిడింబా నందనుండుతన రాక్షస మాయా జాలంబున పాండవాగ్రజాభి మన్యులకు తోడ్పడుటయును, సౌభద్రుండుచిత్రసేన

దుశ్శాసన వికర్ణులతో తలపడి విశిఖాస్త్ర ప్రయోగమ్ముల కురు సేనావాహిను నెల్లరచిందర వందర గావించె నంత, దుర్యోధన ప్రేరితులై భీష్మ ద్రోణాది మహా వీరులు యెదిర్చి నిలువ.

చ. ఇరుగడ సేనలుం గదిసి యింతన యెంతన భీతి గొల్పగా
కురియుచు అస్త్ర శస్త్రముల కుంతల కార్ముక హస్త ధారులై
పరిగయు డాలు కత్తియ కృపాణులు ధీరత పోరు సల్పనా
కరి హయ తేరు వాహినులు ఖండిత ఖండలు నేల గూలుటల్

వ. మరియును–

ఉ. కత్తులు దూయుచుం యెదిరి కార్ముక హస్తుల నేల రాల్చుచున్
నెత్తురు లోడగా భువిని నీల్గడ జేయుచు చీల్చి చెండుచున్
సత్తువ సేనలం దునిమి శాత్రవ తండము వెంట నంటుచున్
మిత్తియ దేహముల్ అనుచు మీదికి దూకుచు రాక్షసోద్ధతిన్

వ. పోరు సల్పి రణరంగంబున శిఖండి గురు పుత్రుం దాకుచు–

క. పటుతర అస్త్రాలు గురియ
ఝటిలత బోరుచును చాల చమరుచు నతడున్
కటువౌ బాణ పరంపర
మటు మాయగ నడుమ ద్రుంచె మహిమోద్ధతుడై

క. పుష్టిగ సేనల గూర్చుకు
నిష్ట మెయిం అంప వృష్ఠి నెక్కొని కురిసిన్
దృష్టద్యుమ్నుని దాకియు
నష్టిం బొందెను కురుపతి నరదము విరిగిన్

వ. అత్తరి–

క. ఇను దస్త్రాద్రిని క్రుంగగ
కను చీకటి కమ్మె వెలుగు కాటుక వొడమెన్
అని జాలించుచు సేనలు
వినుకొనుచును నాటి రణము వేసట దీర్పన్

## భీష్ముని యెనిమిదవ రోజు యుద్ధము

వ. విడుదులకుం జనియె నంతట కౌరవాగ్రజుండు నాటి రాత్రి కురు పితామహు వీటికింజని, తాతా! నీ వుండగ మా కేమని గాదె ధైర్యము. సాక్షాత్ విష్ణు సన్నిభు డైన ఆ పరశురామునే

యెదిరించి నిల్చిన మహనీయ రణధీరుండవు. ఇంద్రాది దిక్పాల గణము లన్నియు నీ ముందు యెంత.

క. వారము ఐనది నేటికి
ధీరుడ నీ కెదిరి నిల్వ తీరదు యేర్కిన్
వీరుడ వసుమాన జనుడ
వారణ జేయంగ లేవ పాండవ మధ్యన్

క. భీముని కెదురై పోరున
యేమియు చేయంగ నైరి యే యొక్కరుడున్
ధీమత కొనుచుం పాండుల
సామాన్యత చెలగు చుంట సాహస ఫణితిన్

వ. అని హెచ్చరికగా విన్నవించిన యంత గాంగేయుండు మనమున చాలచింతించి సంతసించి సంశయించక సుయోధనా!

తే. ఇన దానికి వగవకీ అష్టు దినము
పూని చెండాడ్డు చూడు నా పూన్కి యెంతొ
అన్చు విల్లెత్తి దూకుచుం అమ్ము పొదిన
ఉన్న బాణాల సంధించి యుద్ధ గతుల

తే. దృష్ట ద్యుమ్నాది భీముల దురిత మడచి
పాండవాగ్రజు బలగాలు పరుగు లిడగ
దివ్య బాణాలు గురిపించి దీప్తి చెలగ
పార్ధ సారధులకు గూడ భయద గొల్ప

తే. దురిత దారుణ భీకర దుర్దమోద్ధ
వరుణ వాతోద్ధతా బాణ వహ్ని శిఖల
అర్జునాదుల కెడమీక అంప వృష్టి
వరుస వరుసలు కురిపింప వసుధ యంత

తే. భీష్మ ధాటికి తలయొగ్గి వీతు లగుచు
పాండ్వ సేనలు నల్గడ పరువు పెట్ట
భీమ ధర్మజ కవలును భీతు లగుట
పీన్గు పెంటగ ఐనంత పార్ధు డదర

వ. చూచిన పార్ధసారధి తన మనమ్మున యింక–

తే. సంశయించిన కార్యమ్ము చక్క బడదు
అనుచు కృష్ణుండు చక్రమ్ము అంది దూక
వలదు మాధవా నీ మాట వట్టి దగుట
మాదు శఫదాలు అన్నియు మట్టి గలియ

వ. అని అర్జునుండు వేడుకొనుటయును, దానిం గని దేవవ్రతుం డర్జునునితో–

తే. పార్ధ సారధి నడ్డకు పార్ధ నీవు
రమ్ము మాధవా! శ్రీధరా! రమ్ము రమ్ము
నీదు చేతిలొ జావనే నెంతగానొ
పూర్వ పుణ్యుడ గావవె పూర్ణ పురుష

వ. అనన్ గతాగతము లూహించి కృష్ణుండు తన చక్రమును ప్రయోగింపకుండ ఆగుటయును, అంత ద్రుపదాత్మజుండు యుద్ధమునకు గడంగుటయును, గురుపుత్ర భీష్మ దుర్యోధనాది కురువీరు లు శాంతనవునకు తోడుగా వచ్చి పాండవ సైన్యములపై అంప వానలు గురియుటయును, భీమా ర్జున నకుల సహదేవులు ఒక ప్రక్కను, ఘటోత్కచాభిమన్య ఇరావంత ద్రౌపదేయులు వేరొక ప్రక్క ను నిల్చి కురు సేనా వాహినులపై యెదురేగి గదాయుధ అస్త్రశస్త్రచురికాది మారణాయుధములు ప్రయోగించుకొనుచు ఉభయ పక్ష సేనలును లక్షోప లక్షలు నిహతు లగుటయును. అర్జున నాగ కన్యల గర్భోద్భవుండైన యిలావంతుడు అలంబసునితో పోరి యమసదనంబున కేగుటయును. భీమసేనుని ఘన శరాఘాతమ్ములకు సునాభుడాది కురుకుమారు లేడ్గురు నిహతు లగుటయును, శకుని సోదరు లార్వురుం పార్ధపుత్రు డభిమన్యుడు తన విశిఖ శరపరంపరల గూల నేయుటయు ను, అంతయు విని చింతించి భీష్ముండు సుయోధనునితో యిట్లను.

తే. మున్నుగా యేను ద్రోణుండు మొదలు గాగ
చింత జేసియుం చెప్పినం చెనటి వగుచు
కర్ణ శకునులు నీ యనుజు మమ్ కడకు ద్రోచి
అనికి సంసిద్ధువై యిప్పు డనుట కాదు

తే. ఉన్న వారల తోడుగా ఉత్సహించి
ముందు వెనుకల దూగాడ్క మోదమౌగ
విభవ మూహించి పోరుటే వీరతగును
నాకు మీకును కడదాక నవని నృపకు

తే. జాలి లేకను చెండాడ్డు జయ విధాన
చీల్చి చెండుదు నా చేత చిక్కి బతికి
బట్ట గట్టిన వాడేడి భండనాన
పార్థ సారధి తోడుగా పార్థు తక్క

## ఇరావంతుడు చచ్చుట విని అర్జునుడు దుఃఖించుట

వ. అని వినిపించుచున్నంత, భీష్మ గురు సైన్యముల నలయింప గాండీవుండు ధనుర్ధరుండై ధనుష్టంకారము గావించి నిలుచున్నంత-

తే. భీమసేనుడు దరి జేరి పేర్మి సుతుడు
నాగ కన్యక సూనుండు నవని గూలె
ననుచు వచియింప పార్థుండు నలిగి మదిని
శోక హృదయుండు తా నేగె చూడ తనుజు

వ. దనుజ ఖండితుండై పడియున్న ఇరావంతు శరీరంబు గనుంగొని-

తే. కరము దాకుచు మది నేడ్చి కనులు మూస్కు
కౌరవానీక సుతు ద్రుంతు కఠిన వృత్తి
పిన్న పెద్దయు అనకుండ పెక్కు గతుల
ననుచు లేచియు ధనువెత్తి అనిం దూకి

తే. రండు కర్కశ రక్కశ పిండు లార
ఖండ ఖండాలుగా జేతు కరము శిరము
యెందు బోదురు చావక యెట్టులైన
కాచి రక్షించు నెవ్వడీ కదన భూమి

త. అనుచు యిరు కేల బాణాలు అవధి లేక
చూపు కెడమీక సంధించి చోద్యమంద
వృష్టి గురిపించె కురుసేన నష్ట పడగ
భీష్మ ద్రోణులు సహితము పెల్లగిల్ల

తే. చీల్చి చెండాడె రణభూమి ఛిద్రమౌగ
కౌర్వ సేనల నెత్తురుల్ కాల్వ గట్టి
పుడమి పారంగ ధైర్యమ్ము సడలి రాజు
భీ త చేతస్కనుండైన చేతనుండు

తే. దిక్కు మొక్కున గానక దిశలు జూడ
చండ భానుండు తన వేడ్మి చాల తగ్గి
కొండ కోనల మరుగౌచు క్రుంగుటయును
పాండవానీక బలగాలు పరవశింప

క. అని సేనలు తమ నెలవుకు
జన నేగిరి యుద్ధముడిపి చర్విత చరణుల్
జనితోద్ధతి వీరవరులు
విన పల్కుచు ఒకరి కొకరు విజయుని దోవల్

వ. సుయోధనుండు తన వెంట వచ్చు అరి వీర భయంకర పరివారంబుల వీడుకొల్ప విడిది సదనంబులకుం జని తమ్ముల రావించుకొని సునాభాది అనుజ వీరవరు లైదుగురును వృషార్భట గజ గవాక్ష శుక వర్మాది మాతుల దండధరు లేడ్గురును నిహతు లగుటకు చింతించుచు తల్లి దండ్రుల కడకుం జని నృప తండ పరివృతుండైఊరట గా వెచ్చ నూర్చుచున్న భీష్మరణాగార సద నంబుకుం జని–

క. ఇంతింతగ జేతు ననుచు
అంతంతగ పల్కు పల్కి అష్టమ దినమున్
యెంతెంతో చేసి రణము
సుంతయు సఫలంబు గాక శొకమె మిగిలెన్

క. అష్టమి నష్టమె యనునది
నిష్ట మెయిం ప్రాజ్ఞు లనుట నిజమది కాదే
ఇష్ట మెయిం ధనువంటిన
అష్ట దిశాధీశ్లు గూడ అవనతు లవరే

వ. రేపటి కెనిమిది ప్రొద్దులై తొమ్మిదవ యుద్ధ దినము కానున్నది.

క. ఇది యే వింతగు అర్జును
నెదిరించియు ద్రుంప లేమి నిన్నేమందున్
కదియుచు మీదికి దూకిన
మది లేకనొ? మత్సరానొ? మాయావహమో?

క. ఇద్దర మొకటే కాదా
అద్దిద్దని పల్క నేమి ఆ పాండులనే

వద్దని నిల్చితి వీ తటు
ఇద్దియ నా పక్ష ముంట యేర్పడ చెపుమా!

తే. అనిన మాటలు ములుకులై ఆత్మ దాక
మౌన ముద్రది వహియించి మాట లేక
కొంత తడవుండి మేల్కాంచి కోప మణచి
ధర్మ చింతన తత్పర ధార్మికుండు

తే. ఆత్మ సాక్షిగ కురువంశ మవని మనగ
భీషణోద్ధతి భీష్మించి బీష్మ నైతి
ధర్మ మార్గమ్ము దప్పుదే దుర్మదాంధ
పక్ష పాతమ్ము అననీకు పాడి యగునె

తే. తనువు ప్రాణము లన్నియు ధారబోసి
సర్వ శక్తులు యొడ్డియు సమరమందు
నిలిచి యున్నాను నీకునై నిశ్చయంబు
వైరి వీరుల జెండాడి వసుధ గూల్ప

తే. పార్థ సారథ్య ద్రుంప నా వశము అగునె
నరుడు నారాయణుల్ యిలం నయము గూర్ప
ధర్మ సంస్థాపనోద్ధర్ణ దాయి లగుచు
జనన మొందిరి వారికే జయము జయము

క. తగదీ తగులము అని ముం
జగమంతయు వినగ పల్కె జననృపు సభలో
పగ గొంటివి పాండులతో
వగవక లే లెమ్ము అనికి పార్థుని కెదురై

క. నీకై జావగ నైనను
వీకక ఆ పాండు పుత్ర వీరుల కెదురై
తేకువ బోరాడ్డు అనిన
నాకోద్భవు లెల్ల మెచ్చ నాయను రీతిన్

## భీష్ముని తొమ్మిదవ నాటి యుద్ధము

వ. దుర్యోధనుండు సర్వ సైన్య సన్నద్ధుండై సూర్యోదయా ద్పూర్వమే తన సేనావాహినులతో

యుద్ధభూమిని చేరుకొనుటయును, ఆచార్య కృప ద్రోణాశ్వద్ధామలు గూడను తమతమ బలగంబులతో వచ్చి చేరిన, కురు సేనాపతి భీష్మాచార్యుండు చతురంగబల సమేతమ్ముగా యుద్ధ భూమిం జేరి మొగ్గరముం బేర్చి భద్రగజ రధారూఢుండై దివ్యబాణ తూణీరములు ధరియించిశత్రుసేనా భయంకరముగా రణభేరీ భాంకార సింహనాదములు ప్రవర్తింపజేసి యుద్ధ సన్నద్ధుండగుటయును. పాండవ మొగ్గరమున ద్రుపదాత్మజ విరట ద్రుపద యాదవ ప్రభృతుల తోడనపంచ పాండవానీక పుత్రబలగమ్ములు యెదురొడ్డి నిల్వ ధనంజయ రధమునకు కృష్ణుడుసారధ్యము వహించి యుద్ధ సిద్ధం బగుటయును, పార్ధుండు యెదిరి జూచుచు మనంబున–

క. ఎన్నడు యెరుగని రీతిగ
పన్ని న కురు మొగ్గరంబు భయమది గూర్పన్
వెన్నుని యానతి పార్ధుడు
పన్నిరు దివ్యాస్త్రు లేసి పాయలు జేయన్

క. జీల్చగ నచ్చెరు వొందుచు
వాల్చెవు లేసుకొని సేన వాసవు సుతునిన్
తల్చుకు భీతిలి దునియ
నిల్చున్నా ర్యుద్ధ భూమి నెరవై విరుగన్

వ. అంతట కోపించుచు కురు వంశ పితామహ–

క. దుర్జయ భీష్మాచార్యుడు
అర్జున దివ్యాస్త్ర శక్తి ఆర్జవ యుక్తిన్
గర్జించుచు వార్ణాస్త్రుల
నిర్జించెను ఘడియ లోన నియతోద్ధతుడై

వ. ఇట్లు భీష్మార్జున సేనానుల మధ్య బహు భంగుల శస్త్రాస్త్ర మారణ రణ ముప్పతిల్లుటయును, లక్షోప లక్షల సేనా వాహినులు–

క. నాలుగు మొగముల జీలిన
కాలోచిత సేన లెల్ల కామిత మొప్పన్
లీలగ సేనల పైబడి
వాలాయుధ హస్తు లగుచు పదపడి రనికిన్

క. వేనకు వేలుగ యిరుగడ
సేనలు ప్రాణాలు విడిచి జేరిరి దివికిన్

తానుగ ద్రుంచెను భీష్ముడు
పూనిక తన కెదుర వచ్చు బూపాల్ నృపులన్

వ. గురుసుత అశ్వద్ధాముడు దృష్టద్యుమ్నులు ఒక దెస, యాదవ విరాట్ ద్రుపదుల సేనతో ద్రోణుం డొకవంకను కవలును భీముడు దుర్యోధను సేన తోడను తలపడి వైరి వీరుల కర చాప గదాయుధ వాలము లెగయ వీరోచితముగా పోరి చీల్చి చెండాడుటయును–

క. ద్రోణుడు ద్రుంచెను ద్రుపదుని
బాణాయుధ సేన నదిమి పాండవ బలదుల్
పాణిన బట్టిన అలుగుల
తూణీరమ్ముల సైతము తుత్తునియలుగాన్

వ. అప్పట్టున ధనురాచార్యుని ధాటికి–

క. ఎదురై పాండవ సేనలు
కుదురుగ నిలువంగ నేర్క కూలుచు ధరణిన్
పదులును వందలు వేలుగ
గుది గుప్పలు గాగ యొరుగ కుపితుం డగుచున్

క. అర్జున తనయుడు ద్రోణుని
నిర్జింపను అడ్డు దవిలి నిమిషము లోనన్
గర్జించుచు రణ వీధుల
ఊర్జితుడై పోరె చాల ఉధృతు డగుచున్

వ. అప్పుడు వానిం జూచి ఆచార్య ద్రోణుడు–

శా. ఔరా! యెంతటి వాడవంచు మదిలో అవ్యాజ సౌజన్యతన్
కౌరవ్యం ద్రుటిలోన ద్రుంప నగు నీ గర్వోన్నతిం మెచ్చునా
నీరాజ్నంబులు పొందగా తగుదురా నిక్కంబు భాషింపనౌ
నేరారోపణ గాదు గాని భువిలో నిర్భాగ్య ఆయుష్కువా

మ. అనుచుం చింతించి కొంత సేపు అటుల నా ఆచార్య ద్రోణుం దృదిం
తనువుల్ శాశ్వతమా భువిం జనితులై దౌర్భాగ్యులై జచ్చుటా
అనిలో శాత్రవు మూకలం దునుముచుం ఆమరణ దీక్షా విశిష్ఠులై
వినుతిం బొందుచు వీర సర్గ గములై విఖ్యాతులై కీర్తిలన్

వ. అటుల నాపాండవకౌరవ క్షాత్ర తేజోమయంబుగా యిరువాగుల సేనాసైన్యంబుల వారును–

శా. ధీరోదాత్తత యెంతనా జనపదుల్ తేజోమయం బొప్పగా
ఆ రాజన్యులు ప్రాణముల్ పణముగా రక్తాక్షు లేపారగా
కారుణ్యాళురు కౌరవేంద్రు పనిగా గర్వోన్నతిం బొందగా
ధారాపాతత రక్త సిక్త మవుచున్ ధాత్రీ తలం బొప్పెడున్

వ. ఇటుల పెల్లుబుకు సౌభద్రు అరివీర భయంకరోద్దండ శరచాప విజృంభణము మదినొల్లక సుయోధన ప్రేరితుం డగుచు అలంబసుడు–

శా. మాయాజాలుర జీకటుల్ బరుపగా మంత్రోత్క టస్త్రాలచే
పాయం జేసియు వెల్గు రేఖ లొదువ పాపాత్మ లంబాసురా
కాయం బంతయు తూట్లు తూట్లు వడగా ఖండించి నేల్గూల్చగా
డాయం బోవరు భీత చిత్తు లగుచుం డగ్గత్తి రోదించుచున్

వ. ఇట్లు కురు పాండవ మహా వీరుల మధ్య తొమ్మిదవ రోజున జరిగిన యుద్ధమ్మున యెంద రెందరో రణ శూర శిఖామణులు వేనకువేలు మత్తమాతంగ రధాశ్వానీక కాల్బలములు ప్రాణమ్ము లకు తెగించి బోరి జచ్చుటయును.

ఉ. కౌరవ నాధ సేన తన కావర మెంతన కుంతి మధ్యుపై
మారణ హోమమై చెలగ మత్సర మేర్పడ రాజ్య కాంక్షులై
ధీరణ యుక్తి పాండవులు దిక్తట యోధుల నేల రాల్చుచున్
భారము యొల్పరే ధరణి పాలుర కౌరవ దుర్వినీతులన్

చ. కవలును వాయు నందనుడు కౌరవ సేనల జీల్చి చెండుచున్
అవధులు లేని యుద్ధగతి ఆ భూమది దుమ్ము రేగుటన్
జవమది గూర్చుకొంచు వడి జాగృత మౌచును భీష్మ యోధుడున్
బవరము చేయడే దిటవు పాండవ సేనలు ద్రుళ్ళి పారగాన్

క. రధమున సారధి రధికులు
మణిమా స్యందన ఘనతర మత్తేభమ్ముల్
గణితిం జెందిన రౌతు ల
గణితములౌ సూర సేన ఘనమై పోవన్

క. భీతిం జెందుచు రణవిధ
రీతిం దెగడుచు మనముల రిత్తగు జనముల్

ఖ్యాతిం బొందెద కాకను
నీతిం బోరియును చాల నిశ్చయ బుద్ధిన్

క. ప్రాణాలను లెక్కింపక
పాణిం ఖడ్గంబు లూని పావన మతులై
పాణాయుధ బహు సేనలు
కాణాచిగ పోరు సల్పె కౌరవ పతికై

వ. సుయోధను ఆజ్ఞాను సరణి కృప ద్రోణాశ్వద్ధామాది శస్త్రాస్త్ర సాయుధ సమస్త కౌరవ బలగమ్ములును భీష్మాచార్యుని వెన్నంటి కాపాడుకొనుచు రాగా యీనవమ దివాంత యుద్ధమ్మున పాండవ బలగంబులు గూడను సరి సమానులుగా సగము పైగా నేలం గూలిన వారగుటయు, శత్రు బలగమ్ములు క్షీణించుటకు కౌరవ సేనలు సంతసింపుచురాగా, శంతనకుమారుండును తనువును లెక్కింపక ఖ్యాతిమై కౌరవ సేనాపతిగా–

క. తను నమ్మిన తనయు తనయు
మనముల నున్నట్టి విసుగు మాయంబగులా
విను వీధుల జనులు పొగడ
మునుకొని చెండాడె భీష్మ మూకల నెల్లన్

వ. అప్పటి ఆతని రణవిధి సంగ్రామముం జూచిన భీమ ధర్మజ అర్జునులు సహితము మనముల వెరగొందినిల్వ విరాట్ ద్రుపదాది యాదవానీకంబెల్ల నేటితో రణమది చాలించుకొని శంతన గంగాసుతుని శరణుజొరుట కార్యంబని దలంప, కౌరవపతి సేనా నివహములు–

క. మెచ్చుకు తమలో తాముగ
పెచ్చుకు కీర్తించి భీష్మ పేర్కొని యెంతో
హెచ్చుగ ఆచార్య, సుతుల
మచ్చటలం గూర్చికొనుచు మురిసిరి యనుచున్

వ. విన్నవించిన సంజయునితో ధృతరాష్ట్రుండు అమందానంద పారవశ్యుండై కొంత తడవుండి యెట్టెటు నా కురుకుల జనకు గాంగేయు పరాక్రమము వినుపు మన్న–

సీ. వసు నంశ సంజాత అసురారి తేజుండు
　　　　పరశురాముని గెల్చి ప్రబలువాడు
దేదీప్యమానమౌ దివ్యాస్త్ర జాలుండు
　　　　గాంగేయ నాముండు గంగ సుతుడు

భరత సింహాసనా భద్రుడై తా నిల్చి
అనుజాత సుత దీప్తు లవని నిల్వ
భారతావని కీర్తి ప్రభ వెల్గు లెగయంగ
కురు పాండ్వ యుద్ధాన కూడి కురుల

తే. భీమ పార్థులు మదిలోన భీతు లవగ
శత్రు సంహారుడై చాల చెలగి మిగుల
వీర విక్రమ రణధుండు విదిత యశుడు
ధర్మ రక్షాభి నిరతుండు ధార్మికుండు

తే. పట్టి ముట్టుచు జగజెట్టి బాణ తతుల
రథుల సారథి అరదాల రాయిడించి
అంగ వికలత గావించి అవని గూలి
రక్తసిక్తమౌ సేనలు రణము వీడ

తే. పాండవేయుల నెదిరించి పార్థు డలుగ
అన్ని దిక్కుల తానౌచు ఆర్తి రేగ
అంప వానలు గురియించె హరియు మురియ
రూపరించుచు చెలరేగ రౌద్రు డగుచు

క. అవనీ సురతట రాక్షస
భవనాధ్యులు భీష్మ భళిరా యనుచున్
భువనము లన్నియు పొగడన్
అవమానము చేత క్రుంగె అర్జునుడంతన్

క. అరుణుడు క్రుంగం పటమట
మరుగాయెను వెల్గు లెల్ల మరు నిముసము లోన్
భరమై మానసమందున
వెరగొందుచు పాండు సుతులు వేసట లగుటన్

క. పరిపరిగా చింతిల్లుచు
భరమై చెలగిన రణవిధి బడలిక దీర్పన్
నరనాయక నృప వీరులు
కురు పాండవు లుభయ సేన గూటికి చేరన్

క. పాండవ శిబిరమ్ములలో
దండిగ వాపోయి జనులు తల్లడ పడుచున్
నిండా ఆతుర పరులై
ఉండగ అరుదెంచె బావ ఉత్సుకు డగుచున్

క. దీనానన పాండవులరు
యేనాడును యెరుగనంత యీడిగు లగుటన్
మానస మిత్రుడు కృష్ణుడు
తానుగ దరి జేరి వార్ని ధర్మజు తోడన్

క. నిన్నటి యుద్ధము లోనన
కన్నారుగ భీష్మ చెలము కార్ముక శక్తిన్
మున్నెన్నడు కన రానటు
దున్నెను రణభూమి గెల్వ దుస్సహు డెంతన్

క. రేపటి కలనున యేమో
మాపటికే తెలియ వలయు మహనీయుండా
సాపేక్షని అడుగ వలయు
దాపరికము లేక దెల్ప దయగొను రీతిన్

క. ఇది కాదని మీరన్నచొ
పదిలముగా నేన గొందు పదపడి యెగసిన్
పదనగు చక్రము చేతిన
ముదుసలి అని జూడ దదియ ముల్లోకములన్

క. అన విని ధర్మజ పార్థులు
వినయోద్ధతి బావ చేయి విడువక బట్టిన్
అని జేయను అని అంటివి
జననౌదే చక్రమంటి చాతురి మెరయన్

క. ఆడిన మాటకు జనములు
రూఢిగ తలయొగ్గ వలయు రోషము పోకన్
కూడియు వచ్చెడి దోవది
వేడుదు దెలుపంగ నౌగ విజయము గూర్పన్

వ. అనిన ఆ మాటలకు ధర్మ తత్పరులైన తమ్ములును వంత పలుకుచు బావను ప్రార్థింప, కృష్ణుం డప్పుడు వారలతో –

క. ధర్మము తప్పనివాడను
కర్మకు తలయొగ్గి నడచు కారణ జన్మున్
నిర్మల మానస చిత్తుని
మర్మజ్ఞత నీతిమంతు మహిమోపేతున్

క. ఎదిరిచి గెలుచుట కాదది
మది నూహల చేయరాదు మరిమరి వినుడీ
విదితుడు పూర్వా పరముల
గుదియగు మార్గమును దెల్పు కోవిదు డగుటన్

క. అనురాగము పొడ జూపెడు
వినుడీ మీ జనకు నాత్మ విజయుని యందున్
జనియించెడు కుల దీపకు
డని యేలెడు భరత వంశ అవనీ పతియై

క. అని పల్కెను ముసు పెన్నడొ
చని మీరందరును కోర చక్కని రీతిన్
తనుభావము వీడి దెలుపు
అని జేయుచు అవని గొనగ అనుపమ రణమున్

క. అని దెల్పగ విని వారలు
మునుకొని యా రాత్రి వేళ మురహరి తోడన్
జని, తాతకు మ్రొక్కు లిడుచు
వినిపించిరి తెరవు జూప విజయులు కావన్

వ. అనిన వారల నందర ప్రీతి పాత్రమున పలుకరించి కూర్చుండ నియమించి వసుదేవ నందనుని ఆసనాద్యర్ఘ్య పాద్యాధి విధుల పూజించి కొనియాడుచు–

క. పరమాత్ముని ఆశ్రితులై
అరివీరు లంద రొకట ఆదట పరులై
దరి జేరగ నిశి రాతిరి
తెరవడుగగ వచ్చినారు తేకువ పరతన్

క. వరదుని జూచియు నైనా
చరమాంకపు వేళ యగుట చెప్పగ వలదే
తెరవేదో యిది యిది యని
సరిసరి నా ముందు నిలువ సమరము లోనన్

క. వినుడిది అందరు కుదురుగ
ధనువది నా చేత నుండ తరమే యేర్కిన్
కనువిచ్చి నా దెస
ధనదాధిప యింద్రు కైన దరిజేర్వశమే

వ. ఐనను తొల్లి మా తల్లి కిచ్చిన మాట ప్రకారము–

క. నియమిత శాసన వర్తన
నయవిధి జీవించు వాడ నా యను బుద్ధిన్
దయనీయుల స్త్రీ జనముల
నయనాంగ విహీను తోడ నవయుల తోడన్

క. అని జేయను ధనువెత్తను
కను లెత్తియు జూడ బోను కాంతా జనముల్
ధనువెత్తియు పై కొన్నను
తనువే చాలింతు నిజము ధన్యత వెలయన్

వ. కావున తొల్లి విధాత వరమున నాకుగా యీ పుడమిని ద్రుపద రాజ నందనిగా జన్మించి మరల పురుషాకృతి వడసిన శిఖండిని పురస్కరించు కొనునది యని తెల్ప, మనంబుల సంతసించుచు నమఃక్రియలుఘుటించి నిజసదనంబులకుం జనునప్పుడు అన్నదమ్ములతో పార్థుండప్పుడు–

తే. తాత తనువది చాలింప దారి దెలుప
వక్ర మార్గణ గతుల నిర్విక్రమాన
పడతి నడ్డంబు పెట్టుకు పాప గతిని
తాత ద్రుంచుట అకట నా తరము అగునె

వ. అని వెక్కి వెక్కి వాపోవ, తక్కిన వారును–

తే. తండ్రి చచ్చిన వేళనా తల్లి మమ్ము
ఇంత వారిగ జేసె. మమ్మెంతొ ప్రీతి

విద్య గరపించి పోషించి పెద్ద చేసి
గారవించుచు కొనియాడు గంగ సుతును

వ. అనెడు నంత, సర్వరక్షణ దక్షుండు జనార్ధనుండు పార్ధుని మొగంబై వారలం జూచుచు, మున్ను–

తే. ధర్మ రక్షణ పరతగా ధరణి పతులు
సమర భూముల నిల్వరే సమత గూర్ప
పాప పుణ్యాలు మదిలోన పరిగణించ్క
దుష్ట శక్తుల దునుమాడి పుష్ఠ లవరె

తే. నిన్న మొన్నటి పార్ధుండ నీవ కావ
క్షాత ధర్మమ్ము పాలించు క్షత్రియుండ
భీకరోద్ధతి జూపుమా భీష్మ దునుమ
ధర్మ రక్షకు నిలువుమా ధార్మికుండ

తే. సర్వ రక్షణ దక్షుండ నిర్వికార
నిష్ట పరతంత్ర నేనుండ నీకు నండ
సృష్ఠి కార్యాలు దీర్పంగ పుష్ఠి గూర్ప
కష్ఠ మనకుండ కావుమా కడమ జనుల

వ. నీవు నిమిత్తమాత్రుండవే యని మున్న యెరిగి యుంటివి. అటులనే ఆ శిఖండియు.

తే. కార్య కారణ సమయజ్ఞ కార్యు లగుట
ముందు వెన్కల యోజింప్క మోదమలర
ఆప్తి దీర్పుమ గాంగేయు నాత్మ దెలిసి
ధనువు చేపట్టి ద్రుంచుటే ధర్మ మగును

క. అనవిని అర్జును డటులే
యన నందరు మనము లందు అనునయు లగుచున్
జనినా ర్తమ తమ వీటికి
తను బడలిక దీర్చి రేపు తలపడ ననిలోన్

వ. అని సంజయుండు పల్కిన దెల్లను విని ఆంబికేయుండు ఆతనితో మరునాడు భీష్ముని పదియవనాటి యుద్ధ మేగతి సల్పిరని అడుగుటయును, ఆతండిట్లను.

## భీష్ముని పదియవ నాటి యుద్ధగతి

క. కరిపుర నాయక భీష్ముడు
మరునా ట్యుదయమున లేచి మాధవు దలచిన్
పరిపరి ప్రార్ధన చేసెను
కరివరదా దేహయాత్ర కడతేర్తు ననిన్

క. అనుభవ మాయెను మానవ
జననేశ్చయు దీరె నాత్మ జాగృత మయ్యెన్
కనుగానని తమకమ్మున
కననేరరు మనుజ, లోని కారణ కార్యున్

క. కంటిని శాశ్వతు నిన్నున్
కంటికి కనరాని దీప్తు కంటిని కనులన్
కంటిని ముల్లోకాధ్యుని
కంటిని నీ లీల లెన్నొ కారణ జగతిన్

క. అంటెద మానస మందున
అంటెదు ఆ సర్వ చక్షు ఆత్మానందున్
అంటక నుందును భూమిని
అంటియు వెంటాడి పోదు అఖిలాండేశున్

వ. అని మనః ప్రీతిగా నిశ్చితాభిప్రాయుండై–

సీ. దైతేయు గెల్వనౌ దైవాంశ సంభూత
విజయ విక్రమ తేజ విజయు నగుచు
శస్త్రాస్త్ర కోవిద సామర్థ్యు నేనంచు
ధర్మ యుద్ధము నందు ధరను గొనగ
దయగల నా తాత దయ బ్రోవడే అంచు
ఆత్మ విశ్వాసుడై అనికి దూకె
కురుకుల పెద్దగా గురుసేన పట్టంబు
గౌరవ భావాల కట్ట బెట్టె

తే. అట్టి కురురాజు కండగా దిట్టనౌచు
శత్రు సేనల దురుమాడి సమర భూమి

సార్వ భౌమత్వ పట్టమ్ము చక్క బరుప
తనువు ప్రాణమ్ము గోసిస్తు ధన్య మవగ

వ. భుజబలోద్దండ ఖడ్గ చాపర బాణ తూణీర వివిధ పరశు పాశుర తోమర పటహాముద్గర కుంతల గదాధ్యాయుధ యుద్ధవీర చతురంగ సేనా నివహంబుల తోడ దుర్నిరీక్ష తేజో విరాజమా నుడగుచు–

తే. గంధ సింధుర గజసేన గర్వు డగుచు
తెంపు మీరగ సైన్యాల తీర్చి ననికి
సమర సంసిద్ధుడై వచ్చె సాహసాన
అంతు దొరకొన తనదైన ఆత్మ బలము

వ. అప్పటికే పాండు సూనులు తమతమ సేనా వాహినులం గూర్చుకొని సర్వ సంరంభ సంసి ద్ధులై మోహరించుకు ముంగల పార్ధ సారథియు, యిరు కెలంకుల భీమాభిమన్యులును, వెనుక దృష్టద్యుమ్న పాంచాల సేనలును, వారి కిరుకెలంకుల విరాట్ యాదవ సైన్యముల వారును, మధ్యగతుండై ఉన్నత గజ రధాధిరూఢుండై ధర్మరాజును వాని కనుసంధానులై మాద్రీ సుతులును, తత్పార్శ్వంబుల యాదవ చేకితాన కేకయ మత్స్య సేనా నివహంబులతోడను గట్టి మొగ్గరముం నిగుడ్చు కొనుటయును., మనవారును భీష్ము నగ్రభాగమునను నుచుకొని పరివేష్టింప దక్షిణోత్తర పార్శ్వంబుల కుంభ సంభవ వత్స దేశాధిపు సేనలును, కాంభోజవీర నృపవరులును, వారికిరుగ కృపాశ్వద్ధామ భగదత్తులును కురుసార్వభౌముండు మధ్యగాబృహద్బల కృతవర్మలును వారిజుట్టును త్రిగర్తరసుశర్మాదులును తమతమ సైన్యములతోకూడి నడచుచు వివిధ తూర్యారవ ఘోషలు నింగి ముట్ట ప్రతిధ్వనులీన రెండు సైన్యంబుల వారును జయాభిరతులై ఢీ కొనుటయు–

క. దేవాసుర సంగ్రామం
బేవేళనొ జరిగె నను టదేమో కానీ
కావేషులు కురు పాండవు
లీ వేళీ రణము జొరుట యీప్సిత గతికిన్

క. కారణ భూతులు తొల్లిటి
ధీర సురాసురులు నొట తీరని కర్మన్
భారత భూమిని బుట్టిరి
తారాపధ కీర్తు లెగయ ధరణీ పతులై

క. కురు పాండవ సంగ్రాములు
శరచాపము లంటి హస్త చాలన నెరపిన్
కరవాలము లంటి మరియు
బిరబిర లాడుచును దూస్కు పెనగిరి విరుగన్

క. కర చరణమ్ములు విరిగియు
శరచాలిత చీకుపడ్డ సాహస శౌరుల్
శిరములు క్షిద్రము కాగా
తురగాధిప వీరసేన తునియలు గావన్

వ. దానిం గని-

క. ఆర్జవ సత్వుడు భీష్ముడు
పర్జన్యుడు ఉరుము తోడ పాటిలు పిడుగై
గర్జించుచు మీది కురికి
నిర్జించెను పార్థు నడ్డి నిశ్చల దీప్తిన్

క. శంతను నందను కండగ
దంతి రథీ తురంగ సేన దరిగొని రాగా
సుంతయు భీతిల కెంతయు
శాంతుండా సవ్యసాచి సాహస ఫణితిన్

క. ఇరు కర శరజాల రణధు
డరుదగు తన అస్త్ర విద్య నభిమంత్రించిన్
కురుసేనా పతి వాహిను
లిరువంకల జీల్చి పరచె యెందరొ మడియన్

క. కనిరది నభ శర గణములు
విని కన లేదిట్టి విద్య వింతగు రణమా
ఇనకుల సోముని కైనను
పనిపడద లేదెట్టు లబ్బె పార్థుకు పుడమిన్

వ. అని అనేక విధముల ప్రశంసించు కొనుచు బోవ-

క. అది గని అస్త్రాచార్యుడు
మది నెంతో విభ్రమాన మహితుం డగుచున్

పది రెండస్త్రము లేసియు
గుది గుప్పగ శత్రు సేన గూలగ జేసెన్

వ. అదియును గాక–

క. విశ్వాసముతో కౌరవు
నాశ్వాసించుచును తనువు నర్పితు డగుటన్
అశ్వద్ధామయు రణవిధి
అశ్వ గదాధిపుల తోడ అయ్యకు తోడై

క. పదపడి దృష్టద్యుమ్నుని
అదనుగ గురిజూసి శరము ఔదల దాకన్
వదలక అస్త్రాలు గురియ
గదియించుచు పార్ధ సుతుడు కార్ముక మెత్తిన్

క. మునుకొని దూకుచు ముందుకు
దునియడె శర మార్గ మధ్య తత్తునియలుగాన్
కనుగొని అబ్బుర పడుచున్
వినుతింపను భీష్మ వృద్ధ విభుదులు మెచ్చున్

క. తాకె నలంబుడు హైడిబు
తాకెం కురురాజు భీము ధర్మజు ద్రోణున్
తాకిరి కవలది శల్యుని
తాకిరి సరిసాటి నృపుల తక్కిన యోధుల్

క. గద ఆయుధము ల్విరుగగ
పదనౌ ఖడ్గము లొలయగ పరశుల బట్టిన్
వదలని పురుషాధిక్యత
మది రేపగ మత్సరాగ్ని మంటలు రేగన్

క. అక్షయ సత్వులు పాండులు
నిక్షిప్తములైన మంత్ర నిశితాస్త్రములన్
రూక్షింపుచు కురుసేనల
భక్షింపుచు క్రుంగదీయ భండన భూమిన్

క. దేహ భ్రాంతులు వదలియు
సాహసు దుర్యోధ్నాద్లు సాయుధ భటులున్
హాహా కారము లెగయగ
బాహాబాహీ తలపడి ప్రాణము లొడ్డిన్

క. తేకువ అరి యూధమ్ముల
బాకుల యీటెల బరిసెతొ పాండవ సేనన్
తాకుచు శతానీకుని
చీకియు చంపిరి విరటుని జేజే అనుజున్

క. కినిసియు విరటుం డంతట
తన సేనల నుత్సహించ్కు దయ లేకుండన్
అని దూకెను భీకరుడై
చని పొరగ కౌరవేంద్రు సాహస ముడుగన్

క. మత్స్యుని ద్రుపదుని సేనలు
అత్యుత్సాహత చెలగుట అవలోకనుడై
ఉత్సుక మెరయగ భీష్ముడు
మత్స్యాధిపు సేన గూల్చె మహితోధృతుడై

క. ఆ క్షణ భీష్ముని తీక్ష్ణత
వీక్షించిన అర్జునుండు వెఱ్ఱెత్తి మదిన్
అక్షయ తూణీరాస్త్రుల
శిక్షింపగ దలచె కురుల శిరములు వంచన్

క. అక్షయ తూణీరాస్త్రుల
శిక్షితులా కురుల సేన శేముషి దరుగన్
రక్షింపవె రా రమ్మన
వీక్షించినవాడు భీష్మ వివిధాస్త్రుండై

క. అర్జుని సూతుని రధమును
దుర్జయ దానవ తతులను దూల్చిన రీతిన్
నిర్జరు లందరు పొగడగ
ఆర్జవ భుజ శక్తి పటుత అవలీ ల్డునిమెన్

వ. అదియునుం గాక కురురాజు దుర్యోధను నాజ్ఞ కురు సింహబలగములన్నియు శిఖండి దృష్ట ద్యుమ్నులచుట్టు ముట్టుచు గంగానందనున కెదురుపడకుండ కృప ద్రోణ అశ్వద్ధామాది మహారధా ధిరోహకులు కాపుకాయుచుండ, జయద్రధ భూరిశ్రవ బాహ్లిక సోమదత్తులు భీమద్రుపద సాత్యకీ విరాట్ ద్రుపదులతోడ తలపడుటయును, సాళ్వ సౌవీర యవనశూరసేనాదికురు సహాయులెల్లరు పాండవ యాదవ పాంచాల సేనావాహినులతో తలపడి పోరుచుండ, అరివీర బయంకరుడగు భీష్ముడు అర్జునుని సహితము లెక్కింపక–

క. భగ్గున మండుచు దనపై
అగ్గలముగ మీది కురుకు అర్జున సేనల్
స్రగ్గక విజృంభించెను
అగ్నికి దూకెడు మిడుతగ ఆహుతు లగుటన్

క. ముందుకు ఉరుకుచు గురుసుతు
డెందరు యెదురైన గాని యేపున చెలగన్
సందియ మందక రణమున
మందాకిని సుతుకు సాయ మగుటకు రావన్

వ. సహింపనివాడై పాండవ మధ్యముండు–

క. తన సారథి పరమాత్మను
కనుసన్నల సైగ జేయ కనుగొని మదిలో
అనుకొన్నటు శరవేగము
అని అండగ జోడు గూర్ప అద్భుత సరణిన్

క. అదనెడ జూచుచు కృష్ణుడు
గదియించెం అరదవాజి గమనపు దోవన్
పది బారలు కుడి యెడమల
ముదమార శిఖండి రధము ముందుకు జేరన్

క. కండలు జీల్చుకు కత్తుల
భండనమున వీరసేన బారులు తీరిన్
రండను ముందుకు ఆ ఆ
ఖండలు సూను కెదురొడ్డి కౌరవ మూకల్

క. అండగ రావం జూచుచు
ఖండించుచు నా శిఖండి కౌరవ సేనన్
అండది గూర్చుచు అర్జున
భండన భీమునకు తోడు భండన భూమిన్

వ. ఘోర వీర సంకుల సంగ్రామమ్ము జరుగుచుండ, శత్రు బయంకరుండై–

క. పాండవ మధ్యము దేపున
గుండెల కానించి తూప్లు గుప్పుచు రావన్
శుండాల రధము మీది శి
ఖండియ ముంద్కురుక భీష్మ కనుగవ ముడిచిన్

క. గతము స్ఫురణకు రావన్
అతి మాన్యుడు భీష్ముడంత అస్త్రాల్విడచిన్
చతికిల బడియెను తేరున
ధృతిమంతులు అందరపుడు దుఃఖితు లగుచున్

క. అందరి నాశ్వాసించుచు
విందురె నా మాట యంచు వివశుండగుచున్
పొందుగ నుండుట మీ మీ
అందరికీ మంచి దిదియ అభిమత మనుచున్

వ. పల్కిన పల్కులు వినుచుం కుంభ సంభవుండు–

క. సుర సన్నిభ  వర జనితులు
చరమాంకము వేళ నవని జారగ వలదో
శరతల్పము దీర్పు డనగ
కురు రాజన్యులును చూడ కూర్చెను నరుడున్

క. ఊతగ గొంచును పార్థుని
ఆతపకరు సూర్య తేజు అస్తం గతుగాన్
యేతరులై సుర సన్నిభు
లాతురతం దక్షిణాయ్న మని భీతిల్లన్

వ. ఆత్మగతంబున వారల నెరింగిన గంగానందనుండు తన తల్లిని దలంచుచు సత్యవతీదేవి వివాహ కాలమందు సంతోషించి తనతండ్రి శంతను డిచ్చిన అవద్య స్వేచ్ఛా మరణ వరములు

ఫలింప జేసుకొనివేళ యిదియని దలంచుకొని అక్కడి తన వారినందర పురస్కరించుకొని ఉత్తరాయణ పుణ్యకాలమొచ్చు వరకు యిట్లేయుందునని యీ దేహరక్షణకు గాను తగుయేర్పాట్లుచేయు దని ఆనతిచ్చుటయును.

చ. అని విని ఆంబికేయు డదె ఆయువు గాలికి లేచి పోవనా
ముదితుని దల్చు కెంతయును మూర్ఛిలి దేరుప నిస్సహాయతన్
పదిలము గాగ జేరె నల భారత సింహుడు భీష్మ సన్నిధిన్
కుదురది లేక మానసము క్రుంగగ భీతిలి వెచ్చ నూర్చుచున్

చ. మనసది లేక పాండవులు మ్రాన్పడి యుండిరి భీష్మ తాతకై
తనయులు తండ్రి యూరడిల తామును యేడ్చుచు కౌరవాదులుం
జనములు యెల్ల రీ భరత జాతికి మూలము గంగ సూన్డనిం
అనియని దల్ప రెవ్వరును ఆహవ కేళులు మాట మాత్రమున్

వ. ఇట్లు విషాద చిత్తులయి అందరు అప్రమత్తులై ఆ పుణ్య మూర్తి రక్షణ క్రియలంజూచుచుండ, కురుపితామహుండు వారల నందర బంపుచు –

క. కురుపతి జూచుచు రమ్మని
చరితార్థా దాహమంచు సౌజ్ఞగ దెలుపన్
పరివారుల దే బంపగ
ఝరివారము దెచ్చియీయ జాహ్నవి సుతుడున్

వ. సర్వసంగ పరిత్యాగుడనగు నేను యీ ధరణీపాత నీరమ్ములు గ్రోల తగదు. పాపనాశనమగు పాతాళ నీరములు ద్రావ గోరెదనని గాండీవిం జూచుచు, నీవసమర్థుండ. నా యడిగిన పాతాళ జలముల సంధించి నా త్రాణ బాపుదు వన, అయ్యింద్ర నందనుండు ధరణి మాతకు నమస్కరించి గాండీవమ్మునాటి వారుణాస్త్రమును సంధించి పాతాళమ్ము వరకుచిల్లుపడ భేదించిన చివ్వున పై కెగసిన పాతాళ గంగ, గంగానందను నోట గురియుచు తను త్రాణ బాపిన వాడని సంజయుండు పల్క విని ధృతరాష్ట్రుండు–

క. ఇంతయు నగుటయు జూడన్
యెంతది వికలంబు గాదొ యద రాయేనా
వింత గదా దైవ ఘటన
సుంతయు దరి గానరాదు స్రుక్కగ నేలా

వ. అని గాంధారేశ్వరుండు పలుక, నా సూత నందనుం డపుడు శంతననందనుడా పాండవ

మధ్యముం జూచుచు–

క. పార్థా! నీవును కృష్ణులు
తీర్థంకర ముని వరేణ్య తీర్థులుగా దీ
నార్థి శరణ్యు లగుట నే
ప్రార్థింతును లోక పాల పారీణులుగాన్

వ. యశోదా నందనుం జూచుచు–

క. ఎరుగరు మిమ్ముల నన్యులు
ఎరుగరు దుర్యోధనాద్లు ఏతరు లగుచున్
ఎరిగిన వారలు విడువరు
కారుణాళా! దీన రక్ష కామిత వరదా!

క. సురులరు నసురులు నైనను
వెరతురు నా ముందు నిల్వ వేరొకరేరీ
నరనారాయణు దక్కన్
నర జన్మలు యెత్తి యున్న నా యను వారల్

వ. అని ప్రశంసించుటయును, ధర్మరాజును జీరి–

క. ధర్మా ధర్మ విచక్షణ
ధర్మజువై బుట్టినట్టి ధర్మోద్ధరణా
నిర్మల చిత్తుడ యీ భువి
దుర్మద మడగించు వాడ దురితాపహరా!

వ. అన వినవేరక పాండు పుత్రులు వగచుచు తాతా!

క. ఇంతింతగ పొగడ దగునె
యింతలమై యుండి గూడ యీ విధి జేసిన్
యెంతగ బాధిలు చుంటిమొ
శాంతియ లేకుండ జేస్కు చవటలు గామే

వ. అనుచు పరితపింప, దుర్యోధనాది కురుకుమారు లెల్లరు గూడ కలుషితాంధ మానసులై పొక్కి పొగులుచువాపోవ మారు పలుక నేరక నమస్కరించి నిజనివాసములకుం జనుటయు. తరువాత–

## అంపశయ్యపై నున్న గంగాసుతుని కడకు కర్ణుడు వచ్చుట

క. శయ్యాగతుడై యున్నా
అయ్య కడకు బోయి కర్ణు డభివాద్యుండై
అయ్యో అంచును వగచుచు
ఇయ్యోటమి నాది కాని యెటు నీదెంచన్

ఆ. కాల వశత కాదె కౌరవు ప్రాపైతి
స్నేహ భావ మెంచి చేయి కల్పితి
దేవ భావ జనుడ దేదీప్య శౌర్యుండ
కరుణ జూచి పల్కు కర్ణు తోడ

ఆ. అనిన బిల్చి వాని అన్యోన్య భాషణ
కరము ముడిచి కర్ణు కౌగలించ్కు
ప్రక్క నున్న జనుల పక్కకు పొమ్మని
ఆత్మ సాక్షి బలికె అభిమతాన

క. కోపించుట మది దలపకు
ఆపంగా జేయ నెంచి అనుజుల మధ్యన్
దీపించెడు అని భావన
దోపదె నీ మిత్ర భావ్న దోసం బగుటన్

క. కుల బేధము అని పలుకుట
కల నైనను యెంచ తగదు కాంతల కొలదిన్
అల నాడనుటది పెద్దల
తలమానిక తీరదంచు తలపుమ బుద్ధిన్

వ. అంతియే కాని వేరొండు కాదు. అజేయ పరాక్రమ అప్రమేయుండగు పరమాత్ముండు విధేయులైన పాండు రాజ నందనులతో విరోధంబు తగదు కావున –

క. దినకరు కరుణం బుట్టిన
అనుపమ తేజోధనుండ వాద్యుడ కుంతీ
తనయుడ వౌటది తెలియుదు
ముసు సాత్యవతేయు వలన మోదిత గుణుడా!

వ. నీ యందు వాత్సల్యమెకాని మాత్సర్యము లేదని పల్కిన శంతను కుమారునితో రాధేయుం

డిట్లను.

క. కౌంతేయుడ నని వింటిని
యెంతయు విడువంగ లేను యీ కౌరవ్యున్
అంతంబౌ గాదె తనువు
లెంతెంతలు వీడి జనరె యెంతయు ప్రీతిన్

ఆ. మానధనుడ నౌచు మర్యాద పాటించి
కౌర వేంద్రు తట్టు ఘనత మీర
యుద్ధమందు నిలువ సిద్ధుండనై యుంటి
వేరు మాట లేదు విబుధ వర్య

క. యుద్ధ మనివార్యము సం
సిద్ధుడ రే పాజి లోన సిద్ధత బోరన్
యిద్ధర జయాప జయములు
నిద్ధారణ జేసి పల్క నేరరు జనముల్

తే. అనిన వానికి భీష్ముండు ననియె నిట్లు
యెంతకుం దగుదీవని యెరుగు దేను
నీదు భుజ దర్ప మె సుయోధు నింత జేసె
ప్రియుడ కావగ కౌరవ్య ప్రీతి పాత్ర

తే. అనుమతింతును బోయిరా అవని నాధ్కు
తనువు దార్పోయ జయవిధిం తరలుమయ్య
శూర శేఖర శౌర్యుడ శుద్ధ సత్వ
శాంతి దాంతుడ ధైర్యుండ సమరభూమి

వ. అని పలికిన దేవవ్రతు బంధు భావమునకు సంతసిల్లుచు రాధేయుండు నిజ నివాసము నకు బోయెనని సంజయుండు పల్కి నట్లిదియ–

క. జనమేజయ వైశంపా
యన బుధజన కవి నిపాత అనుపమ కథనం
వినినను చదివిన వ్రాసిన
తనువది పాపంబు తొలగి ధన్యత గూరున్

ఇది.

**శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ విరచిత**

**–: శ్రీమదాంధ్ర మహాభారత భీష్మ పర్వ తృతీయాశ్వాసము :–**

# శ్రీమదాంధ్ర మహాభారతము
## ద్రోణ పర్వము – ప్రథమాశ్వాసము

**శ్రీ** పాద పద్మ పూజిత
దీపారాధన విధాన దీప్తితు వౌచున్
యేపారెదు భవ జన్ముల
ఆపద్భంధుడవు కావ హరి హర నాధా!

వ. దేవా! జనమేజయునకు వైశంపాయన ముని యిట్లనియె.

క. తమతమ విడుదుల కేగిన
సమరానీకము లెల్లగ శాంతత గూరన్
కమలిన మానస కౌరవ
సమ ఉజ్జిగ పాండవులును సమరోద్గతులై

క. కర్ణుని రాకడ పోకడ
నిర్ణీతిగ తెలియగానె నిజమా అనుజుల్
దుర్ణయ మెరుగని వారలు
కర్ణుని యెంచుచును చాల గర్వోన్నతులై

క. రాధా తనయుం డుండిన
సాధ్యం బౌనే నరునకు సామదు దెగుడన్
సాధితమగువ శిఖండియ
నాధారము అడ్డు పెట్కు అవనికి నెట్టెన్

క. బాధా హృదుడౌ కురుపతి
ఆధారుడు కర్ణ సఖుని ననికిం బిలువం
దీధితమౌ బుద్ధి తలప
సాధింపను పాండు తనయు సమరము లోనన్

చ. అదియును గాక భీష్మ నృపు డాజిన యుండగ తాను రాననిన్
విదితము గాగ బల్కె మును పెట్టిద యైనను యిప్డు రా నగున్
వదలను కౌరవేంద్రు నని వాదన చేసిన వాడు కావునన్
సదయుడ కర్ణు రమ్మనుము సాదర మొప్పగ బిల్వ నంపుమీ

వ. అని అందరు బల్కుటయును, భీష్మ పితామహు సన్నిధి కేగి వచ్చిన రాధేయుండును–

చ. మనమున చింత చేసియును మామక పల్కిన పల్కు లెల్లరుం
తన యవివేకతం చనుచు ధన్యత కాదని వీడి యుండుటల్
జనవరుడా సుయోధనుని చయ్యన జూడగ నేగు దెంచుటల్
కనులను జూచుచుం జనము కాంచిరి మోదము సంగరోద్ధతుల్

వ. కురుపతి కడ కేతెంచి తాత గతికి చింతించుచు నా నృప కురుపతి తండమ్ముల కనున యింపుగా పల్కన సుయోధనుండు వానిం జూచి–

క. వీరుడు శూరు డుదారుడు
ధిరత పోరియును భీష్మ దీనత నొందెన్
వారణ జేయుచు నీ, నరు
ధీరత నని బోర నిల్చి దీప్తి చెలంగన్

వ. పాండవ సేనావారాసికి చెలియల కట్టలైనిల్చు నా మహామనీషి అంపశయ్యను పడియుండ, మన సేనలు దారముతెగిన గాలిపటము భంగి యిల్లాలులేని యిల్లుగను, కళ్ళెము లేని గుఱ్ఱము విధముగను, శిరమువాడిన చెట్టులుంబోలి కాపరిలేని పశువ్రాతమై చుక్కానిలేని నావగతి అగమ్య గోచరులై దిక్కు తోచక యున్నవారలు కావున–

క. అనువగు వారల నెరుగుచు
మనసున చింతించి చాల మరి మరి దలచిన్
వినుతాస్త్రుని గురు తుల్యుని
వినుతింపగ సర్వ జగతి విజ్ఞత పురుషున్

క. మనలో నొకరిని దెల్పుమ
అనవినయా కర్ణు డనియె అవనీ నాథా!
అనుకొనగా నేమున్నది
మనసైనా ద్రోణ గురుడు మాన్యుండనగాన్

వ. సుయోధనుండు తగు దొరలను తమ్ములం గూర్చుకొని ద్రోణ గురుడున్న యెడకుం జని సవినయముగా యిట్లనియె.

తే. తాత కంటెను మహనీయ తాత్మ విదుడ
అస్త్ర శస్త్రాది గురుడవౌ అధిప వీవు
యుద్ధ తంత్రంబు నడపనౌ సిద్ధహస్త
ఆధిపత్యము గైకొమ్ము అనుచు పల్క

వ. తోడ వచ్చిన దుర్యోధనానుజులతో పాటు రాక కుల నృపవరు లెల్లను–

తే. ఇట్టి తరుణాన కురు సేన దిట్టవౌచు
సర్వ సమ్మద పరుడ నీసాటి యెవరు
సర్వ సైన్యాధిపత్యంబు నిర్వహింప
ముందు వెన్కల దూగాడ్క ముదము గూర్ప

వ. అని యేక కంఠమున పలుక, అందరు విన ఆచార్యం డిట్లనియె.

క. కాదన తగునా కౌరవ
నాధుని యిత్తరి కదనున నాయను వారిన్
యేదో నా శక్తి కొలది
సాధింపగ పాండవులను సమయోద్ధరణన్

క. వగ పుడుగుడుమీ రెల్లరు
తగుదని పట్టంబు గట్ట తలకిందైనన్
పగతుర దునుమాడి బలిమి
నగనా శిష్య కోటి నౌననిపింతున్

క. నిగమాగమ విలువిద్యల
తగుగా ప్రావీణ్య నౌచు దశ దిశ లందున్
దిగ దీపుగా ఆ అర్జున
మగటిమి దెలియంగ జూప్త మనుజాధిపుకున్

వ. అని పల్కిన ప్రీతచేతస్కుండయి నీ తనయుండు విధి విహితమ్ముగ అప్పటి కప్పుడు సమస్త నదీ నద జలంబులం దెప్పించి పుణ్యాహవచన మంత్రోదక బ్రాహ్మణ ఆశీర్వాదములతో వందిమా గద గీత వాద్య గంటా నినాద తూర్యారవములు దిక్కులు పిక్కటిల్ల ప్రభూత భూపతుల తోడం గూడి ద్రోణాచార్యునకు సేనానాయక పట్టాభిషేకము గావించిన, ప్రముఖవరులు తమతమ శంఖ ములు పూరించ అఖిలజన సైన్యములును యుద్ధ భేరీ నినదమ్ములు నింగిని ముట్టి ప్రతిధ్వనింప, సకల చమూపతిత్వ భాసితుండై భరద్వాజుండు–

సీ. వేద మంత్రణ ధనుర్ వేదాంత వేద్యుండు
పోరు చేయగ నిల్వ భూసురుండు
కౌరవ రాజేంద్ర కర్ణాది నృప వరుల్
తమ సేనలని గూర్చు క తరలిరావ

కాశియ బిగియించి కనకాంబరుండౌచు
ఘనచాప హస్తుడై గర్వు డౌచు
ధగధగల్ మెరయనౌ ధవళాత పత్రమ్ము
ధరియించి రధముపై తగు విధాన

తే. భీకరోద్ధతి పోరాడ వీరవరుడు
సర్వ సన్నద్ధుడై వచ్చె చతుర గతుల
పాండు సేనల పరిమార్చ పార్ధు నణచి
సత్వ దాంతుడు ద్రోణుండు సమర భూమ్కి

క. కురుసేనా నివహమ్ములు
యిరుగడలం వెంట రాగ యీప్సిత గతుడై
దరియున్నా పాండు సుతులు
వెరగందుచు చూడ దొడరి పేరిన భక్తిన్

క. కర దండలు ముడుచుకొనిన్
శిరసొంచియు నమస్కరించి సేనాసమితిన్
కురుసేనల పై దూకగ
శరములు పట్టం డనుచును సౌజ్ఞలు యీయన్

క. ఇరు సేనలు తలపడగా
పరుగిడుచును మీది కురికి పాదపు సేనల్
కరి తురగాధిపు సేనలు
సరి సరిగా తాకి రనిన సాహసు లగుచున్

క. ఇరు మొగ్గర రభసమ్మది
శరచాపము తుత్తునియగ సమరము సాగెన్
విరుగుచు దునియలు దూలగ
వెరగొందుచు సుర నివహము విహ్వాలు రగుటన్

క. దెలుపగ సంజయ అటుపై
వెలుగొందెడు యుద్ధ గతుల వివరింపు మనన్
దెలిపెను సంజయు డిట్టుల
తెలివొంద ధృతయ భూప తిరముగ వినగన్

## ద్రోణ పాండవ యుద్ధము

క. ప్రాణాలను లెక్కింపక
పాణిని ధనువంటి గురుడు పార్థుని కెదురై
బాణాస్త్రా ల్సంధింపుచు
పాణిని ధను వంటనీక పాండవ సేనన్

క. వేలకు వేలుగ రణమున
నేలకు ఒరుగంగ నేసి నీల్గడ జేయ్చున్
ఆలము నా పండ్వ బలము
చాలా వ్రయమైన, పార్థ చాలా దలచిన్

క. అడ్డము వచ్చిన వారల
నడ్డియు విరుగంగ జేయ్చు నానాస్త్రములన్
గ్రుడ్డిగ దునుమాడి కురుల
నొడ్డుచు గురువరులు మెచ్చ నోహో యనగాన్

వ. అత్తరి నావల ఒక వంక జూచినవాడై పాండవ మధ్యముండు–

క. దుర్మద దుర్యోధన పతి
ధర్మజు బట్టంగ జూచి దాకియు వారిన్
ధర్మా ధర్మము లెంచక
నిర్మూలించంగ వచ్చె నిర్దయు డౌచున్

వ. అట్టి సంకుల సంగ్రామ సమయమ్మున విప్వత్సుం దిలకించిన దుర్యోధనుండు శకుని మామ తో మంత్రాంగములు నెఱపి ద్రోణుల వద్దకుం జని ఆచార్య వర్యా! తమరు నాకో వరము ప్రసా దింప వలయుననన, అది యేమని ఆచార్యుం డడుగ, మరేమియులేదు కాని ధర్మరాజును ఉపాయ మ్మున బట్టితెచ్చి యీయవలయు నన, ఆచార్యుండు ఆతనితో–

క. ఇదియే మిట్టుల అందువు
పదిలముగా అర్ధరాజ్య మధిపుగ జేతో
మది గల నీ బుద్ధి గనుచు
అది జేయం నీదు మాట కనువగు రీతిన్

వ. అనినవానికి దుర్యోధను డిట్టులనియెనని ఆ తండ్రితో సంజయుండు దెల్పుటదియును–

క. అతి వీరులు పాండు సుతులు
మతి మంతుడ నీ వెరుగుదు మార్కొని చెలగిన్
ధృతి మీరుచు నీ వనిలో
మృతు జేసిన ధర్మ సుతుని మమ్ముల నంద్రన్

క. కమనీయోజ్వలు డనిలో
సమయించును అర్జునుండు సత్యము కాదా
సమసిన ఆ పాండవులరు
సమయింపడె కృష్ణ మమ్ము చక్రము నంటిన్

వ. కావున మీరలా ధర్మరాజులం బట్టి తెచ్చిన –

క. జూదం బాడించి మరల
యేదో విధమౌ నెపాన యేర్పడ వనికిన్
సాదరతం బంపు టదియ
మాదు తాత్పర్య మనియె మాతుల బుద్ధిన్

వ. అనవిని కుటిలత మదుడౌ జనవరు దుర్బుద్ధి కెంతొ దుస్పహు డగుచుం ఆడిన మాటకు కాదన కుండగ అవనీ పతితో–

చ. నరు నెడ చూచితేని నను నమ్ముడు ధర్మజు బట్టి తెత్తనిన్
చిరు నగ వొల్కగా పలికి చెప్పిన మీదట కౌరవేంద్రుడా
అరి బలగమ్ములం తనుగ అడ్డెద నంచని మాట పల్కగా
మరువక కూడి రా గురుని మాటకు కౌరవు పార్థు నండగాన్

వ. తమలో తా మనుకొనిన కౌరవ సోదరు లంద రొక్కటన్.

ఉ. కూడగ బల్కుకో న్వినిన కూరిమి బంధుడు తెల్ప ధర్మజుం
డాడెను అర్జునిం బిల్చి ఆహవ భూమిని వీడి యుండుటా
పాడియె దుర్జయోద్ధతులు పాండవు లనియెడి మాట పోవదే
ఓడుట కాదొకో దెలియ ఓసరి యుండుట ధర్మరాజ్కున్

ఆ. గురుని మాట వినుము గురుతర మయ్యుంట
పరువు జెడక నుండ పాలు మాల్క
ముందు వెన్క దెంచ్మ మోదము గూర్పగా
బొంకు చేయ వలదె జంకు గూర్ప

ఆ. నన్ను వీడ కెపుడు నా వెంట దవులుచున్
కంట కనుచు నుండు కర్ణు దెసగ
అప్రమత్తు వౌచు అవనీశు కౌరవ్యు
పీచ మడచ వలదె భీతి లేక

వ. అని పల్కుటయు నప్పుడు అన్నగారితో అర్జునుండు–

క. నిను బట్టగ నేనుండగ
వినుమా దనుజేంద్రు కైన వీలగు నదియే
అనుమానము వీడు మదిని
అని తోడుగ భీము మరియు అనుజులు కవలున్

క. కంటికి రెప్పగ కాచుకు
వెంటాడుచు కురుల సేన వీగగ జేసిన్
మింటికి జిమ్ముచు శిరముల
కంటిని కనకుండ జేసి కాకుల కిడమే

వ. అనుచు పాండవాగ్రజుండు సంతసిల్ల సంగర మధ్యమ్మున అనుజ సహితుండయి గురు సైన్యంబుల కెదురు నిల్చి పోరు సల్పు నెడ –

క. వివిధాయుధ అస్త్రాదుల
అవధానులు శస్త్ర గురుడు ఆ పాండులపై
అవిరళ గతి శర తతులన్
జవ సత్వత జూప నెంతొ జాగృతి తోడన్

క. భీముడు అర్జున కవలును
యేమరకం అన్నగార్ని యెలమది గూర్పన్
ధీమంతత యెదురొడ్డుచు
యే మాత్రము వీగ కుండ యేకోన్ముఖులై

క. దృష్టద్యుమ్నుని తోడన
శిష్టంబౌ సేన గూర్చు క చేతోద్ధురుతన్
పుష్టిం దనరగ అనిలో
నష్టం బిసుమంత లేక నమ్మిక పూనిన్

వ. మరియును సౌభద్ర పాంచాలీ తనయుల తోడను మత్స్య యాదవ బంధు మిత్ర

ప్రముఖుల తోడను ఉదాత్త బలుండు శిశుపాల తనయుండగు ధ్రుష్ట కేతు, భీష్మ పాతన హేతుశిఖండుల తోడను దానవ తేజశ్వి ఘటోత్కచుని తోడను కూడి వచ్చిన అనేకానేక నృప సేనానుల తోడను కూడికొని యుద్ధంబు సేయు నెడ–

క. కపి కేతన రధ సారధి
అపురూప పరాత్పరుండు అని సారధియై
అపగతి కాకుండ నరయ
తపియింపనగు శత్రు సేన దయనీయంబై

క. ఎందరు ద్రోణాచార్యులు
ఎందరునై ద్రోణ సుతులు ఎవ్వరు గానీ
ఎందరు కౌరవ్యానుజు
లెందరి రాధా తనయులు యెదురై రావన్

క. సందియ మందగ నేటికి
అందలముపై యెక్క నవును అభిమత మొప్పన్
కొందల మందక మదిలో
పందెము వేయుడు జయమగు పద్మాక్షు దెసన్

వ. అని సగౌరవ గర్వంబుగా పల్కె నన విని ధృతరాష్ట్రుండు సంజయునితో తన తనయుని దెస నున్నవార లెవ్వరని అడుగ–

క. మన వారలు రణ కోవిద
ఘన సేనా నివహా కోటి కార్ముక హస్తుల్
జనితోద్ధతి గజ సేనలు
చని రొక్కట శస్త్ర ధరులు చతురంగ గణుల్

సీ. ప్రణవ మంత్రాన్విత పటుతర అస్త్రుండు
కుంభ సంభవు రణ కోవిదుండు
అంగ జనపద తురంగ సేనాధిప
సముదీర్ణ కర్ణుండు సాహసుండు
చెటుల వీర్య బహుళ సారధ రధికుండు
సాహసోద్దండుడా సౌబలుండు
సాహస గజ సేన సైంధవ సైన్యుండు

అనివార్య ధుర్యులౌ అవని పతులు

తే. చిత్ర సేనా సమేతుడా చిత్ర రధుడు
దురిత దుర్దమ బలదుండు దుస్ససేన్డు
మద్ర దేశాధిప శూరుడా మాగదుండు
అండ దండలు గూర్చనా అధిపు లెన్న

తే. శూర వీరులు కాంభోజ సోదరులును
సుతులు సోదరు లందరుం సూతు వెంట
శత్రు సంహార కృతవర్మ శస్త్ర ధరుడు
ముందు వెన్కల ఆలోచ్న మనకదేల

వ. అనుచు వినిపించిన సంజయునితో సమర మెట్టు సాగె దెలుపుదు వన–

క. గురు రాధేయుల తోడన
శర చాపన హస్తు పార్ధ సమరోద్ధతుడై
కురిపించెను గుహ్యా స్త్ర తి
మిరము నలు దిశలను బర్వ మిహిరుని గప్పిన్

క. అది గని వారల యిర్వురు
మది దలచుచు సూర్య దేవు మహిమాన్వితులై
వదలగ ఆదిత్యా స్త్రము
పది దిక్కుల వెలుగు జిమ్మె భండన భూమిన్

వ. దానింగని ద్రోణాధ్వర చతురంగ కురుసేనా బలగమ్ములన్నియు మనంబుల ఉత్సాహము పెచ్చురిల్ల పాండవానీకములపై కురుకుచు–

క. కురుపతి బలగము లన్నియు
పరివృతులై పార్థు నడ్డి పక్కకు పెడగా
దరి దాపుల రానీయక
తరుముచు వెన్నంటి వరుస ధర్మజు సేనన్

క. గురునకు యెదురుగ నడుపన్
వెరగందుచు ధర్మరాజు విరియుచు శరముల్

సరి దాకుచు ద్రోణ గురుని
మురిపించెను యుద్ధ గతుల మోసము లేకన్

క. గురుడది గనుచును మదిలో
కురు రాజుకు పల్కు మాట గురుతుకు రావన్
దరియుచు సేనల నన్నిటి
శర వర్షపు ధార లందు సమయగ జేసిన్

క. ఒంటిగ ధర్మజు బట్టను
కంటం జూచినది భీమ కార్ముక మంటిన్
మింటికి యెగపుచు సేనల
నంటుచు బరిమార్చ దొడరె అద్భుత రీతిన్

వ. ఆ ఒక్కట పది వేవురు కురు సేనలు హతు లగుటయును–

క. రాధా తనయుడు గురుడును
ఆ ధాటిగ భీము నెరుగ కచ్చెరు లగుచున్
సాధారణు డన తగునే
సాధింపను పాండవులను సాధ్యం బగునే

క. గురుతర రాధా తనయుల
శరజాలము లన్ని మింట సమయగ జేసిన్
విర జిమ్ముచు తనదు శరము
కురు సేనల వేనవేలు కూలగ నేయన్

వ. మరియు ద్రుపద తనయాది పాండవ సేన లన్నియు–

క. అరి భీకరమై చెలగుచు
దరి జేరగ నీక కురుల తరుముచు నంటిన్
శరములు గుప్పుచు వేలుగ
కరి తురగ పదాతి సేన్ల కడతేర్చి రనిన్

వ. దానిం గని అశ్వద్ధామ తండ్రికి తోడుగా వచ్చిన–

క. ద్రోణుం దశ్వద్ధామయు
బాణాయుధ హస్తు లగుచు పార్థుని కెదురై

కాణాచిగ పోరి రొకట
తూణీర మ్మంటనీక దుర్దమ యుక్తిన్

క. గురు సుత శరముల ఢీ కొని
తరుగని దివ్యాస్త్ర తతుల తగులుచు సేనన్
దురుసున ధర్మజ కవలరు
కురు వీరుల వెంట నంటి కుమ్ముచు చెలగన్

క. రథములు సారథి గజములు
అధిరోహణ సేన లన్ని నవయుచు ఒరిగిన్
పదకుల సేనలు యిరుగడ
వధియింపం బడియె పెక్కు వసుధాధీశా!

వ. అని పల్కి సంజయుండు మరలను–

క. నెత్తురు లోడిన నేలయి
తుత్తునియలుగ కాలు సేత్లు తునియలు గావన్
సత్తువ జూపుచు చెలగుచు
మిత్తియ యీ తనువు లంచు మేదిని కొరుగన్

క. టెక్కెము లూడియు విరిగియు
ముక్కలు చెక్కలును గావ మోదుకు గదలన్
స్రుక్కిరి సేనలు పెల్లుగ
దిక్కుల నల్గడల దూలి తిమిరోద్ధతులై

క. పెను ఘోషలు చెలరేపుచు
చనిపోయిరి పెక్కు గతుల చతురులు సేనల్
అననేటికి యిరు గడలను
అని బోరుచు స్వర్గ గాము లాహవ వీరుల్

వ. అట్టి వీర భారత రణ రంగమ్మున అసమాన శౌర్యుండైన ఆచార్యుండు ఉద్దండ మండిత మగు దివ్యాస్త్రములు ప్రయోగించుటయును, కౌంతేయ సైన్యంబులు–

క. చిన్నా భిన్నము లౌచును
విన్నాణము గోలుపోయి వివిధోర్వీశుల్

యెన్నడు యెరుగని రీతిగ
అన్నన్నా యేమనంచు ఆర్తులు కాగా

## భీమ శల్యుల గదా యుద్ధము

క. మదమతి మర్త్యుత శల్యుడు
గదలం గొని బాహు బలులు గర్వితు లగుచున్
వదలని భీకర పోరున
కదియుచు పెక్కంద్ర గూల్చి కడు దుస్తరతన్

క. మరియును దుస్తర శరములు
గురియుచు చాలంగ సేపు కోపన శక్తుల్
తరుముచు అటునిటు సేనల
విరుగంగా జేసి రెన్నొ వీడని పటుతన్

వ. ఇటుల నా యిరుగడ సైన్యంబుల వారును ఒకరినొకరు అటకాయించు కొనుచు కర్ణుడర్జు నునితోడను, ద్రోణుడు ధర్మజునితోడను, ద్రుపదు డశ్వద్ధామతోడను, భీమ సోదరులు దుశ్శాసన సోదరుల తోడను, దుర్యోధనుడు భీముని తోడను, ద్యుమ్నుండు ద్రోణ గురుని తోడను–

క. నేర్పరు లస్త్రా ల్గురియుచు
కార్పణ్యము జూపు చెంతొ కార్ముక హస్తుల్
అర్పితమతి తమ తనువు స
మర్పణులై యెదిరి తోడ మారణ కరులై

క. అక్షౌణీలగు వీరులు
నిక్షేపులు కర్మ వశత నిశ్చయ బుద్ధిన్
రక్షక రక్షితులౌ చిరు
పక్షంబులం గూలి రకట భారత రణమున్

వ. అట్టి భారత యుద్ధ మహా రణరంగము నందు అందరు తిలకించు చుండ–

క. భుజ బల కండలు పొక్కగ
గజగజ లాడించె శల్య గండడు భీమున్
భజియించుచు వాయు సుతుడు
నిజ బలమును జూపి శల్యు నేలకు నెట్టెన్

క. గద ఘాత శబ్ద తతికిన్
చద లన్నియు మారు మ్రోగె జగతులు వణకన్
యద లందున భీతి యొడమి
మది లేకను యెల్ల సేన మ్రాన్పడి యుండన్

క. సరి సరి ఆ యిరువు రపుడు
సరి దాకుచు భీమ శల్య సాహస బలదుల్
సుర లోకము గొనియాడగ
వెరగొందుచు జూడ దొడరె ఓసరి జనముల్

క. ఎండయు కొండయు గానక
ఒండొరులా యుద్ధ భూమి యోడక బోరన్
దండిగ జీకట్లు విరిసె
పొందని యీ నాటి పోరు పోడిమి కెక్కన్

వ. నాటి యుద్ధమ్మున కౌరవపతి సేనా బలగమ్ములు పార్థుని యెంత వారింప జూచినను ధర్మజుని అంటి పెట్టుకొని కురు సేనల నన్నింటిని చిన్నాభిన్నము చేయుచు పార్థుండును భీముండును ద్రోణ శల్య సేనావాహినుల క్రిందుజేయుటయు, నా రాత్రి కురురాజు దుర్యోధనునితో విన్ననౌ మోమున ద్రోణ గురుండు రాజా!

క. వెన్నుని సారథ్యంబున
అన్నను విడువకనె పార్థు డడ్డుచు మనలన్
యెన్నడు యెరుగని రీతిగ
పన్నుచు శరజాల మగ్న బాహుడు అగుటన్

క. అనిలో ధర్మజు నంటగ
ధను ధరుడై పార్థు డుండ తరమే యేర్కిన్
జనుటం జూడుడు అన్నకు
తనుగా యెడమైన యంత తథ్యము బట్టన్

వ. అనుటయు, సుశర్మ దుర్యోధనునతో యిట్లను. మమ్ము ఆ పాండవులు–

క. తొలి నుం డభిమానించక
అల నా గో గ్రహణ వేళ అలతులు మీరా

ఆలను గొనిపో వచ్చుట
తులువ తనం బనుచు మదిని తోపదె అనుచున్

వ. ఎక సక్కెముగా పలుకుట నా మదిని వీడని ములుకులై బాధించు చున్నయది. ఇప్పు డిప్పట్టు న త్రిగర్తులుగూడను మాకు అండదండగా యుండుట అందరముంగూడి ఆ అర్జుననిగొనిపోయి న, ధర్మరాజుని బంధించుట గురువర్యులకు సుగమ మగునన విని త్రిగర్తులు పది వేవురును సం దడించుకు తమలో తా ముబ్బుచును పొంగి పొలరి కృతస్నానులై యగ్నులం బూజించి అందరా కర్ణింప–

క. తమ్ములు కనబడ కుండిన
వమ్మయి ఆ ధర్మజుండు వడవడ వణకున్
నమ్ముడు పరుగిడి పోవును
కమ్ముడు మీ సేన లొడ్డి కవ్వడి నొకటన్

ఆ. నరుడు లేనిచోట నా యని బట్టనా
ధర్మ రాజు నొకట తథ్య మిదియ
పట్టి దెచ్చు టదియ పార్థుండు యెడమౌగ
యెట్టు లైన గాని యెలమి గూర్ప

వ. ననుచు కురురాజున కుల్లాసంబు ఘటియింప, జనుటయు. మరునాడు–

## ద్రోణుని రెండవ నాటి యుద్ధము

క. గరుడ వ్యూహము బన్నుచు
ఉరవడియా కర్ణ గురులు ఉత్సుకు లగుచున్
తురగాధిప గజ సేనల
నరనాదోత్తముల గూడి నర్జున కెదురై

క. ధర్మజు కెడమది గూర్చుచు
దుర్మదుడా దుశ్శ సేన్డు దుర్యోధనుతో
ధర్మము దప్పుచు దలపడి
నర్మిలి రా రమ్మటనుచు నరునిం దాకన్

క. వారల కెదురై బోరను
చేరగ నా అర్జునుండు చేయుచు రణమున్

వేరొక తట్టున భీముడు
దూరమునై ధర్మరాజు దుఃఖితు డగుచున్

క. గురుడా ద్రోణుల తోడను
సరి సాటిగ అలుగు లేసి సాహసు డగుచున్
శర చాపన హస్తు డగుచు
గురు సేనల కుప్ప గూల్చ కుపితత గురుడున్

క. కర చాపన శరజాలుడు
తర మెచ్చుగ శత్రు సేన్ల తరుముచు రాగా
కురు సేనా వాహినులవి
వరపుత్రుల కవల దరుమ భయమది దోపన్

క. గురు చేతం బడి చిక్కక
పరుగిడుటా అనుచు దలప భరమై యుండన్
పరువది నిల్పంగ వలదె
నరునకు నాకును జగతికి నలుగురు లోనన్

క. అనిలో ఆలోచించుకు మది
తనుగా ధైర్యంబు గొంచు దరియుచు సేనన్
మునుకొని వేలగు శరములు
కినియంగా ద్రోణ గురుని గీటడగించన్

క. గురు సారధి టెక్కెమ్ముల
నురు మాడుచు విశిఖ తతు లనూహ్యత సురలున్
పరిపరిగా యమ సూనుని
వరియింపదె రాజ్య లక్ష్మి వహ్వా యనగాన్

క. అది గని కుంభజు డప్పుడు
మది గక్కుచు కోప శిఖలు మహితోద్ధృతుడై
వదలుచు శరజాల తతుల
పది దిక్కుల తానె అవుచు పాండవు సేనన్

క. విరుచుచు ద్రుంచగ నొంచుచు
తరమెంచన బాణ వృష్టి దరిగొని గురియన్

పరుగిడి పారన్ పాండవు
పరసేనలు వన్నె తరిగి పార్థా యనుచున్

క. విని యది పాండవ మధ్యుడు
తన రథమును ద్రిప్ప మనగ తరుణం బిదియే
అని సంశప్తక రణధులు
పనిగట్టుకు మూగి రొకట పార్థుని జుట్టిన్

వ. పది వేవురు త్రిగర్తులు ఒక్కటై మూకుమ్మడిగ ఒక్క పెట్టున దండెత్తి–

క. ఎట్టైనను పార్థు నణచి
అట్టిట్టు గదలాడకుండ అవరోధింపన్
చుట్టును జూచుచు నర్జును
డట్టె సహస్రాస్త్ర శరము అనుసంధింపన్

క. చుట్టును గల సంశప్తకు
లట్టిట్టె దిశల బారి లస్త్రాల్ దాకిన్
పట్టది వీడియు ధనువుల
దిట్టత జూపంగ లేక దిమ్మెరు లగుచున్

వ. మరియును అనేకానేక–

క. తురగాధిప రణసేనల
శర జాలత జీల్చి చెండె శస్త్రాస్త్రులచే
దరిమెడు సంశప్తకులను
మరణాంతక యమ తనయు డమరులు పొగడన్

క. గురుడును దుర్యోధనుడును
తరుగని తమ సేన గొనుచు ధర్మజు సేనన్
దురితములౌ విశిఖ తతుల
దుస్సహులై దూలనేస్రి దదుర్దమ యుక్తిన్

క. కురు వీరుల ధాటిం గని
సరి వీరుడు సత్యజిత్తు సమరోన్ముఖుడై
తరియని ధర్మజు కండగ
గురుడా ద్రోణుని కెదురై గుప్పుచు శరముల్

క. పద రథ సేనల దరుముచు
పదులును వందలును వేలు పరువిడ జేయ్చున్
అదయత దునుమాడ దొడరె
పదనౌ తుములాస్త్ర తతుల పరశువు తోడన్

వ. అట్టి మహనీయ మహత్తర ద్రుపదాన్వయోత్తమ సత్యజిత్ తోడి సమరమ్మున తమతమనెలవు పట్టులు వీడి రథ రథాంగ వారువ దంతి అధిరోహక పద సేనా నివహంబులు నిహతమ్ము లగు టయు రుధిర మాంస ఖండములు దునియలై పారు రక్తపుటేరులును కాలు సేతులు దురుమాడ బడి రుధిరమ్ముగారు శిధిలావయవ శరీరములును చిన్నాభిన్నములైన శిరః ఖండముల తోడను జూడ నేరక అసహ్యాకర రణరంగము మహావిషాదమును క్రోధమునుం గొల్ప–

క. కురు యూథమ్ముల తోడన
కరినాధుం బొదువ జూచు ఘన సత్జితున్
దరియుచు విశిఖాస్త్ర తతుల
విరిచెను ఆ ద్రోణ గురుడు విరుపుచు రథమున్

క. సత్ జితు గూలుట జూచిన
ఊర్ జితుడను సూర్య దత్తు ఉధృతుడగుచున్
ఆర్ జిత బలముల తోడన
నిర్ జింపను గురుల సేన నిర్దయు డగుచున్

క. వచ్చెన్ మత్స్య కులీనుడు
విచ్చల విడి గురుని బాణ వీరుని కెదురై
అచ్చెరు వందగను గురుడు
ముచ్చెమటలు బారు నట్లు ముంచెను శరముల్

వ. మరియును తన బ్రాహ్మణమును జూపుచు–

క. ఎదురై ఒడ్డిన సేనల
కదలగ వెంటాడినట్టి వసుధకు గూల్పన్
పదునౌ విశిఖాస్త్ర శిఖల
అదయుండై పాండ్వ సేన లన్నిటి నొంపన్

వ. ఇవ్విధమ్మున సర్వ సైన్యముల నొంచుచు పాండవాగ్రజుం పట్టుకొననెంచుచు తమ్మెల్లర

లెక్క గొనక తరుమవచ్చు అమ్మహావీర బ్రాహ్మణోద్ధతికి వెరసి సత్యజిత్ సూర్యజిత్తులు గూలుటతో డ శిఖండియు వసుధాన సుదాభిన్యులును తమతమ శక్తి కొలందియు–

క. బాణాయుధ ఖడ్గ తతుల
ప్రాణము లొడ్డుచును బోరి భండన వీరున్
అణచగ లేరైరి శుభట
కాణాచులు యుద్ధ భూమి కౌరవ గురునిన్

వ. పాండవాగ్రజుని రక్షించుకొని వెన్నంటి వచ్చు నా పాండవ సేనాపతి అగ్ని సంభవుడు దృష్టద్యుమ్నుండా కుంభసంభవుని దాకుచు–

క. రణ కోవిదు డస్త్ర గురుని
రణధుండా దృష్టద్యుమ్న రాజస మెసగన్
మణిమయ శరచాపుం బ్ర
హ్మణ్యుని రథసూను నొంచి హయముల నొంచెన్

క. అష్టాశత శూలాస్త్రుల
శిష్టుండై ద్రోణు నొడ్డి శ్రేష్ఠుల గురియై
దృష్టిం నిల్పుచు కౌరవు
ముష్టిం దిగనార్చి గూర్చె ముప్పది శతమున్

వ. అట్టి యెడ కుపితుండై కోపించిన ఆ –

క. గురు ద్రోణుం డుజ్వలడై
అరువది దివ్యాస్త్రు లేసి ఆ ద్రుప సుతుపై
అరి పామడవ సేన లడర
విరి తూపుల నేల గూల్చె విజృంబణుడై

క. వేవేలగు ఆశ్వికులను
ఆవేశత నృప వీరు లవనికి గూలన్
ధీ విభవుడు అస్త్ర గురుడు
పావని యా భీము నొడ్డి పాండవు లడరన్

క. వివిధాయుధ సంపన్నుల
అవిరళ గతి ద్రుంచి నడుమ నాహవ భూమిన్

వివిధోర్వీ సేనానుల
నవరోధించుచును చెలగె నా గురు డంతన్

వ. దుస్సహంబులైన పాండవ బలమ్ములు దెరలి, విజృంభించిన అస్త్ర గురు ద్రోణాచార్యు నెదుర్కొని దృష్టద్యుమ్నుండును చేకితాన శిఖండులును చిత్రసేన సాత్యకీ ప్రభృతులు సాయక జాలమ్ములు నిగిడించి యెదిరి నిల్చి–

క. పదులును వందలు వేలుగ
పదనౌ తమ ఆయుదాగ్ని పాటవ యుక్తిన్
అదయత గురియుచు గురుపై
కదియుచు కూలంగ నేసి కౌరవు సేనన్

క. ఇవ్విధి నందరు నొక్కటై
నివ్వెర బో తనదు సేన నేలకు గూల్పన్
చివ్వన తన మనసు మిగుల
కవ్వించిన శూరవరుల ఘనరణ విదుడై

క. ఒక్కర కొక్కొక రూపై
స్రుక్కం జేయుచును అస్త్ర చాలన విదుడై
ధిక్కారత నెదిరింపుచు
ముక్కంటిగ రూపరించె మోహన లీలన్

వ. అత్తరి పాండవ సేనావాహిను లన్నియు–

క. పెనుగాలిం దూలిన తరు
వన సంఘాత చయమౌచు వసుధకు గూలిన్
అనిలో మిగిలిన వారలు
వెనుకాడుచు పార జొచ్చి బెగ్గిలు రగుచున్

వ. అట్లు ఆనాటియుద్ధమున భీమ ద్యుమ్న పాంచాల సేనానాయకులతో కూడిన పాండవసేన లన్నియు ద్రోణుని ముందు నిలువలేక పారదొలంగుటయును, యాదవ మిత్రుండు సమిత్రుండు మడియుటయును, భగదత్తుడు తన భద్రగజము సుప్రతీకమును పవనసుతానీకంబుపైకి దోలించుటయును–

క. అగ్గజ వికటా పాదన
మగ్గలమై పాండు సేన మడియుట జూచిన్

భగ్గున మండుచు భీముడు
అగ్గలమగు కోప తాప మాపగ లేకన్

క. గదనుం ద్రిప్పుచు వడితన
కెదురౌ గురుసేన నెల్ల కినియుచు మదిలో
పదులును వందలు వేలుగ
తుదముట్టించుచును వచ్చె దుస్సహు డగుచున్

వ. భగదత్తుండును తన ప్రాగ్జ్యోతిషాపుర సేనతోడ బహువిధ శస్త్రా స్త్ర ఆయుధపాణుడగుచు–

క. శరజాల మహావాత
స్ఫురణంబున రథ గజాశ్వ శోభితు డగుచున్
విరియం ద్రుపదానీకము
కురురాజ ప్రముఖ సేన గూర్చుకు రావన్

క. నకుల సహదేవ సాత్యకు
లకలంకులు సేన గూర్చ్చ లక్షకు పైగా
మకరాయుధ హస్తు లగుచు
వికలత నొందింప దత్తు విజృంభించుటయున్

క. అక్కడ కుంతీ మధ్యము
డొక్కడు సంశప్తకులతొ యోద్ధత మెరయన్
తక్కక బోరుట దెగువగ
మిక్కుటమౌ యుద్ధ మొదవె మేదిని అదరన్

క. అటునిటు గనుచును మురహరి
యిటుగా అర్జున మనమిపు డిక్కురు గురులన్
దిటవున ఢీకొన కుండిన
పటుతరుడౌ ధర్మరాజు పట్టుం బడునో

క. అనుచును రథమును ద్రిప్పగ
వినుచును సురరాజ సుతుడు భీకరు డగుచున్
అనుమానించక మనమున
తన ధనువును యిటుగ ద్రిప్పి తాకుచు గురునిన్

క. కౌరవ సేనావాహిని
వెరవొందగ అంప వాన వింతగ గురుపన్
కరిరధ తురగాధిపయుత
కురు నాధుని గురుని సేనకూలుచు రావన్

క. గురు శిష్యుల రణ వీరత
మరి భీకరమౌచు దిశలు ఆక్రందింపన్
శర వృష్టుల ధగ ధగ లవి
సురలోకము దాటి పర్వె సురపతి వొగడన్

వ. భగదత్తుడు తన దంతి బలగమును అర్జునుని పైకి ఉసి గొలుపుటయును–

క. అయ్యది రధముల నటునిటు
సయ్యాటలు ఆడి నటుల సమరావనిలో
రుయ్యుచు పాండవుల సేనలు
కుయ్యో మొర్రో యనుచును కూల్చుచు రావన్

క. మరియు విక్రమ ఖలుడై
పరిగాయుధ అస్త్ర శిఖల పార్ధుకు గురిగా
విరజిమ్మగ వైష్ణవమును
సరిజేస్తన ఉరము నొడ్డి సమయోచితుడై

క. ఆ యస్త్రమ్ముల నెల్లం
తీయని మనసునను గొంచు దేర్చెను సఖునిన్
ఆ యది గని పార్ధు డనియె
నా యను సారధివి కావ నాకుం దేవా!

వ. నీయట్టి కరుణామూర్తి నా కభయుండై జీవన సారధిగనుండ నా భాగ్యమ్ము కాదె. అని ఆర్ద్ర నయనానంద మనస్కుండై పల్కుటయును, కృష్ణుం డాతనితో యిట్లను. తొల్లి భూదేవి యోగనిద్రామయుండైన విష్ణువును కామించి ప్రీతిగొల్పుటయు, ఆ దేవికిచ్చిన వరంబున అవ్వేలం దుద్భవించిన నరకునకు వైష్ణవాస్త్రంబు ఆయత్తంబగుటయు. తద్వాంశాక్రమ గతిని యా అస్త్రము భగదత్తాయత్తంబగుట. అయ్యది నాకుదక్క అన్యుల కోర్వ నసాధ్యంబగుట నెరింగించితగు మాట ననునయించి వీని తండ్రి నరకుని నేన దెగటార్చినయట్ల యిప్పుడీతని నీవు దెగటార్ప వలయు న నిన, విప్వత్సుండు ప్రీతమనస్కుండై గాండీవమ్మును సారించి–

## భగదత్తుడు తన సుప్రద గజముతో సహా నర్జునుని చేతిలో నిహతు డగుట

క. అద్దనుజాసుర వంశజు
నిద్దయతం దెగటార్ప నెంచి నిశ్చయ బుద్ధిన్
మద్దించియు దివ్యాస్త్రము
నద్దిం భగదత్తు ద్రుంచె నక్కజ పడగాన్

వ. ఇట్లా భగదత్తుని, వాని గజమును హతము గావించ దానిం కనుం గొని కురు రాజమాతులులు అచల వృషకులు అర్జునునిపై తమ చతురంగ బలమ్ముల నురికించిన పాండవమధ్యముడ వారల–

క. శస్త్రాస్త్ర చయముల
నస్త్రాదిక బాణ తతుల నన్నిటి తన ది
వ్యాస్త్ర మహితోద్ధ సంగతి
విస్త్రించియు ద్రుంచి వైచె వేలౌ సేనన్

క. తమ్ముల సేనలు పెల్లుగ
వమ్మయి మడియుటను జూచి వాపోయి మదిన్
ముమ్మరమున శకుని మామ
రమ్మని తా దాకె నరుని రధ విధ సేనన్

వ. అంత అర్జునుండును, శకును మామ మాయోపాయ సైనిక నికాయమ్ముల నెల్లను తన మాయాజాల మంత్రాస్త్రములచే యుక్తి యుక్తముగా మటుమాయము గావించి నవ్వుచు, మామా!

క. మాయలు పాచిక లాటల
ఆయువు లొడ్డంగ వలయు అనిలో దూకన్
మాయలు సాగవు ఇట నీ
ఆయువు అడుగంట నవును అవనిన అనుచున్

క. కురుసేనల పాయలుగా
విరివాగులు పారు నటుల వేగపు గతితో
విరజిమ్ముచు అస్త్ర తతుల
చరియించెను శకుని పైకి సమరాంగణిలో

క. అది గనుచుం అసురారులు
మది సంభ్రమ ఖేధ భయద మత్సరు లగుచున్
తుద కేమౌనో యనుచును
సదయత వాపోయి రంత సంశయ బుద్ధిన్

వ. అట్టి ఆ సంకులసమర మహా సంగ్రామమ్ము నందు అరదమ్ముల దాకున ద్రుళ్ళు కరు లును, కరిచారణ గతి దూలిన తురగాధిప పదసేనయు, బాణాయుధ గాదాది ఖడ్గ చాలన ఖండిత మండితమ్ములగు సైనిక నికాయమలును, రథ రథిక సారథి సహితముగా తుత్తునియలై పడియుండి ఆశ్విక సేనా కరికర తుండ రక్త ధారాయుతమై యెఱ్ఱ బారిన రణభూమియు, ఖండ ఖండములుగా పడియున్న విగళిత మొండెమ్ములును, క్షతగాత్ర సైనిక కంఠాభరణ ఖడ్గ కిరీట హాస్తాభరణముల నుండి ద్రుళ్లి పడిన మణిమయశోభనమునై విరాజిల్లు రణ క్షేత్రమును, హతాశులై పడియున్న రణవీర మస్తకముల నుండి వెడలు వీరసర్గ హాహారవంబులును మిన్ను ముట్టి రక్తపాత పిత ఖండముల దిన నభిలషించి ఆకశమున దిరుగాడుచున్న గ్రుద్ధాది రాబందు పక్షి జాతుల వీక్షణ వీక్షితంబునై-

క. కురు పాండవు లిరు సేనలు
సరిదాకుచు మడియు చుండ్రి శాత్రవు దునిమిన్
వరదై పారెడు రుధిరము
విరివాగుల పారు నీటి విధమై దలపన్

వ. అట్టి మహా వీర ఘోర రణరంగ మందు-

క. లీలుం డనియెడి క్షత్రియ
బాలుం డొకడా గురుసుతు బాధితు జేయన్
ఆలోచింపక ద్రోణుడు
కాలోచితు డగుచు తనదు కార్ముక శక్తిన్

వ. సంవిదగ్ధమ్ము లగు విశిఖమ్ముల నేయుచు-

క. కాలుం జేతుల దునిమియు
ఫాలంబున కోల లేసి బాధిల జేసిన్
నేలం బడగొట్టి కినిసి
కాలుని సదనంబ్ము కంపె గర్వము డించిన్

వ. అయ్యెడ సంశప్తకులు నారాయణ గోపాల గణమ్ములం గూర్చుకొని వచ్చి-

క. ఎయ్యెడ అర్జును డంచును
కయ్యమ్మకు ముందు కొచ్చి కార్ముక ధరులై
దుయ్యుడు దూకుడు పట్టుడు
చయ్యన గోపాలు తోడ సాహసు నంచున్

క. అది విని అర్జున భీములు
యెదురై సంశప్తకులకు యేకోన్ముఖులై
వదలుచు వేవేలాస్త్రులు
కదియం దుర్యోధనాద్లు కలియుట తోడన్

క. ఎదిరిచి నిలిచియు నర్జును
డెదిరించిన వారి కెల్ల యేర్పడ సముడై
పది దిక్కుల తానగుచును
తుద ముట్టగ ద్రుంచి వైచె దుర్దము డగుచున్

వ. పవన సుతుండును ఒక్కెడ నొక్కండును గురు కర్ణ అశ్వద్ధామ సేనల తోడం తలపడియున్న సమయంబున కౌంతేయాగ్రజుం డది గని నకుల సహదేవ సౌభద్రులం బురిగొల్ప, వారలా సమీర పుత్రునకు బాసటగా కూడికొని దుర్యోధనాదులపై దలపడుటయు, దృష్టద్యుమ్నుండు-

క. తన కిదె సమయంబని ద్రో
ణుని పై కురుకంగ నెంచె నుధృతు డగుచున్
తానుగ తన సేనలతో
ధీనిధి యా ద్రోణు డంత తేర్వార్జుచిన్

క. గురుతర శస్త్రాస్త్రంబుల
గురియుచు నా ద్యుమ్ను పైన గురుడా ద్రోణుల్
తరుమగ నా ద్రుపద సుతుడు
తరమెంచన పోరి పోరె తరముచు సేనన్

క. అత్తరి నివ్వెరు లగుచును
మత్తెక్కిన వారి పగిది మానిత నృపులర్
రిత్తగ మెదలక జూచుచు
సత్తువ తమకింప నేర్క సాహసు లెంతన్

వ. సంశప్తక సర్వ సేనానులును తమ శక్తి కొలది బోరుచు తమకంబున తమలో-

క. అరి భీకర రణ విజయమొ
సరి దాకుచు వీర సర్గ చారణ గతియో
వర వీరుల తోడి రణము
పరమాత్మా దిక్కటంచు పరిపరి దలపన్

వ. ఆ సమయ సమరంబున కురు సేనానివహముల నెల్ల జీల్చుచు వృకోదర దృష్టద్యుమ్ను లకు తోడుగా నిల్చిన పార్థుని శర పరంపరా వృష్టికి నిలువంగ లేక కురు సైన్యంబు లెల్లను-

క. ఆదట జూచుచు కర్ణుని
మా దెస కావంగ రావ మహనీయ గుణా!
కాదే మోసము చింతల
సాదరమున బ్రోవ నీవ సదయుడ కర్ణా!

క. ఓడిన వారల వినుచును
వీ డిదె యీ కర్ణు డుండ వెనుకంజేలా
ఓడను చేయమె, పాండులు
వీడను రణరంగ భూమి వేదన పరులై

క. అనుచుం దాకుచు వరదగ
ఘన శస్త్రాస్త్రము లొలయుచు ఘనుడా కర్ణుం
డన లాస్త్రము వడి నేసిన
జనితోద్ధతి గురిపె వాన వాసవ సుతుడున్

వ. అప్పుడు అనిలసుతుండును దృష్టద్యుమ్నుండును సాత్యకియు కర్ణునిపై వివిధాస్త్ర చయము లు ప్రయోగించిన, రాధేయుండును వారల బాణముల తన దివ్యాస్త్ర సంఘటనలచే తత్తునియలు జేయుచు దిగంతంబుల కెగుర నేసిన, కుంతీ తనయ మధ్యముండు తన బాణపరంపరలచే సూత తనయు అస్త్రముల నెల్ల మార్గ మధ్యముననే తునియలుగా ద్రుళ్ళించుచు వాసవదత్తాస్త్రముల నా తని సోదరుల ముప్పురం నేల రాల్చుటయును, అంత భీమసేనుడు గదాదండముం దిప్పుచు కర్ణా నుచర నృపవీరుల తండమును అంగ విహీనులుగా జేసి త్రుళ్ళించుటయును, అంగపతి ఆతనిని వారించుచు అడ్డదగులుటయు, వారును వీరును యిరుగడ చాలవరకు హతులగుటయు,పార్థుం డుతన గాండీవాస్త్రమ్ముల కర్ణు రథసారథి తురగమ్ముల విరుచుటయును, ఆ సమయమ్మున ద్రోణ జయద్రథులు కర్ణుని కండ దండలుగా వచ్చి నిల్చుటయును, పార్థుండు ఉక్కుమిగిలి అందర దరు ముటయును, అప్పుడు దుర్యోధను డాచార్యునితో యిట్లను.

క. ధర్మజు బట్టుదు ననుచున్
నిర్మలతం బల్కినాడ నీకుం దగునా
ధర్మాధర్మ విచారా
ధర్మ మసత్యంబు బల్క ధరణీసురకున్

క. ఆర్జవ సత్వత ఆ భీ
మార్జును లిర్వురు కురుబల మార్జవ మడచిన్
తర్జని జూపుచు బిరుదుగ
నిర్జించుచు యెగసి పడరె నిశ్చల చిత్తుల్

క. ఆలంబన మొక ఆటగ
లీలం పైకెగసి పడుచు లేతిగ జూచిన్
ఆలోచింపకె మన మరి
కాలాంతకు లగుచు నేడు కానగ రారే

క. అని ఆలోచన పరులయి
మనముల చింతించుచుండ మార్తాండుం డ
ద్రి నిభాత మానుం డగుటయు
అని జాలిచి పోయి రంత ఆయుధ పాణుల్

క. అని వినిపించెను సంజయ
తను దా దెల్పినది యంత తద్దయు కరుణన్
ముని యా వ్యాసుని కృపతో
తన కలిమికి పొంగు చెంతొ ధృతరాష్ట్రునితో

ఇది.

**శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయు విరచిత**
**–: శ్రీమదాంధ్ర మహాభారత ద్రోణ పర్వ ప్రధమాశ్వాసము :–**

# శ్రీమదాంధ్ర మహాభారతము
## ద్రోణ పర్వము– ద్వితీయాశ్వాసము

**శ్రీ** మహనీయ గుణాకర
సామజ ఆరూఢ గమన సాత్విక వచనా
సామాజిక సంస్కరణా
కామాంధుల కెరుక గరపు కరుణాల్వాలా!

### ద్రోణాచార్యుని మూడవ నాటి యుద్ధము

వ. దేవా! వైశంపాయనముని జనమేజయున కనినయట్లు సంజయుడా ధృతరాష్ట్రునితోయిట్లను.

క. మరునా డ్ద్రోణుడు పన్నిన
అరిదౌ వ్యూహమ్ము నందు అర్జున సుతుడా
కురు సైన్యమ్ముల మధ్యకు
తెరు వెరుగమి చొరుట దెట్లొ దెలిపెద ననుచున్

క. పద్మాకరమును బోలిన
పద్మ వ్యూహమ్ము నొకట భయదమ్మొగా
సద్మహిమోన్నతి గురుపద
పద్మమ్ముల భాతి చేర్చె భాసుర సేనన్

క. మొగ్గర మధ్యగ రాజుతొ
అగ్గలముగ వీర భటుల నటు నిటు గూర్చిన్
స్రగ్గించుచు వరుస వరుస
దిగ్గజ చతురంగ సేన్ల దివిజులు మెచ్చున్

వ. రణకౌశల విలువిద్యా విశారదుండగు గురుండు పన్నిన పద్మ వ్యూహ మొగ్గరమును అనన్య సామాన్య బేధా విధానమ్ముగ సమకూర్చుటయును, అర్జునుడానాడు సంశప్తకుల తోడవేరొకచోట యుద్ధ సన్నద్ధుం డగుటయు, నాటి రణసంగర సమయంబున గురుని చేతిలో యోటమిఅంగీకరిం చక తప్పదను మనమున కొట్టుమిట్టాడుచుధర్మ నందనుడు దళ పత్ర కేశర కర్ణికా నికర వలయం బులుగా నేర్పడ్డ అక్కురు సేనామొగ్గరమును చీల్చం గలవాడెవ్వండోయని దృష్టద్యుమ్న భీమసేనాది మహారణతంత్ర యోధానయోధులైన సాత్యకీ కుంతిభోజ చేకితాన నకులసహదేవ దృష్టకేతు ఉత్త మౌజ శిఖండీ ఘటోత్కచ యుధామన్యు విరాట్ ద్రుపద ద్రౌపదేయశ్రుంజయ సముదయంబులతో

అక్కుంభసంభవుం దలపడ, అమ్మహా విలువిద్యా కౌశలగురుండు వారలనెల్లర లెక్కింపక యెదురు నిల్చి తనవాడి మయూఖముల్బరపి భీతావహులంజేయ,పాండవ సైన్యంబులు నిలువ నేరమి వెక్క సపడి వెరగుపాటున వెల్లదనంబు గదుర కౌంతేయాగ్రజుండు చూచుచుండ ముందునకు వచ్చి –

సీ. ఆగర్భ సంచిత ఆ పద్మ వ్యూహాత్మ
అభిమన్యు నే నంచు అంజలించి
వ్యూహము ఛేదించి ఉధృతిం దెగటార్తు
చూచు చుండుడు మీరు చోద్య మలర
అనుచు ముందుకు వచ్చి ఆశీర్వదించ్దన
కుఱ్ఱ పాపని జూచి కూడ దనుచు
యెన్ని జెప్పిన గాని యేమైన గానీండి
చీల్చి చెండుదు కురుసేన నెల్ల

తే. అయ్యె అర్జున బిడ్డ నేనంచు బల్కి
కీర్తి వెలయంగ నా తండ్రి కీర్తి కొరకు
తనువు దార్పోసి యైనను తల్లడించి
జయము చేకొందు జగజెట్టి జగతి పర్వ

వ. అనవిని ధర్మ నందనుం డర్జున కుమారునితో నిట్లను.

తే. పాప చిన్నడ పాల్గారు పసిడి మొగ్గ
యెట్లు పంపుదు మొగ్గరం బెరుగు దనగ
సాహసం బౌనె మాకెల్ల సమ్మ తిలగ
విన్నచో నైన నేమండ్రు కన్న తండ్రి

వ. అనుచు ధర్మరాజు వెండియు–

తే. అర్జునుం డుండ మాకెల్ల నభయ మెల్ల
ఇట్టి వ్యూహాల లెన్నైన మట్టి గరుప
యెరుక లేనట్టి దీ వ్యూహ మెట్లు జొరుట
తప్పు దన్నట్లు తల యూప ధర్మరాజు

తే. భీము డనియె నభిమన్యు భీతి లేక
జొరగ జూడుమ మొన జీల్చి జోదు వొచు

నీదు వెన్నంటి జొరి జీల్తు నిక్క మనుచు
ఐన వారము నీకు మే మండ దండ

తే. భీము మాటల నాలించి భేషనంచు
నకుల సహదేవ సాత్యకుల్ నయము బల్క
తల్లి దండ్రుల మెప్పింప తనయు నొచు
జొరగ జూతును నా వెంట జొరుడు మీరు

వ. అనుచు తనదు సారథిం కనుగొని యరదమ్ము గరపు మంచు.

తే. గురుడు ద్రోణుండు మొదలైన వీరు లెన్న
యోధ యోధాన యోధ సుయోధనాది
కర్ణ శల్యుల కౌరవ్య గర్వ మడచ
శక్తి చూపుదు నాదైన చాప యుక్తి

చ. అన విని యా సుమిత్ర కులు డాతని జూచుచు నవ్వి యిట్లనున్
విను మిటు నాదు మాట తగ వీరులు వారలు సంగరోద్ధతుల్
అనగను వారి యుద్ధగతి అప్పుడ వింటిమి పూర్వ సంగతుల్
కనుగొను యుండుమా యిపుడు కార్ముక మంటిన నాదు శౌర్యమున్

చ. హరి హర వాసవుండు మరి యా సుర సేనలు యెత్తి వచ్చినన్
తరుముచు చీల్చి చెండెదను ధర్మజు యుద్ధము పెంపు మీరగా
యిరవుగ పార్థ కృష్ణ విభు లిద్దరు అడ్డము వచ్చి కాదనన్
వెరవది గొల్పుదుం వినుము వేగకు భీతిలి మానసంబునన్

వ. అని తన సారథి సుమిత్రు నాలాపంబుల ప్రీతుసేసి త్వరిత గతిని మొగ్గర రంగప్రవేశ ద్వారమును ఛేదించి అనూహ్య వేగమున ఘన శస్త్రాస్త్ర సంవిధాన విద్యా పాటవంబున కురు సేనా వాహినులు వెరగంద సుభద్రా తనయుండు రణోర్విం జొచ్చి తన రధము నుండి –

ఆ. ఉరుము ఉరిమి పిడుగు ఉధృతిం బడినట్లు
ఘనతరాస్త్ర పటిమ ఘనత జూపి
మెరపు మెరసి కనులు మిరుమిట్లు గొల్పనా
అంప వాన తళుకు లవని గురిసి

వ. ద్రోణోద్ధతిం ధిక్కరించి ఒక్కండును మొగ్గరంబు మధ్య కవలీలం దొరం జని కర్ణ శల్య కుంభ సంభవ దుర్యోధనాది కురు సేనా ప్రముఖ సేనా వాహినుల తోడం తలపడి సంకుల

సంగ్రామ భూమిం జయుడై రౌద్ర రసోల్లాసిత ప్రభాభాసురుండై మహార్ణవంబునం దిరుగాడు మహామర్త్యంబునం బోలియు గ్రీష్మాగ్ని వాతోధృతిం జెలగి దహించు కార్చిచ్చు కైవడి కాలావసాన కౌరవ సేనానీక కాల యముండై రణ సంహరణ క్రీడ సల్పుచు-

క. దాల్చియు రౌద్రాకారము
గూల్చి రథ గజాశ్వ తతుల ఘోరాస్త్రములన్
జీల్చుచు చెండుచు విరచుచు
కాల్చెను శస్త్రాస్త్ర శిఖల కౌరవ సేనన్

క. ఎదురై పోరిన వారల
విదళించుచు ఆకశాన్ని విశిఖాస్త్ర తతుల్
పదులును వందలు వేలుగ
కదియుచు నా కౌర్వ సేన్ల కడదేర్చె ననిన్

వ. అయ్యెడ –

క. సుర సిద్ధ సాధ్య విద్యా
ధర కింపురుషాదు లెల్ల తద్దయు వేడ్కం
ధరణీశులు సంతసమున
పరిపరిగా పొగడ నైరి పార్థుని తనయున్

క. జంకిరి నీ సుతు లాతని
ఉంకించన వ్యూహ మాని యోద్ధతి తక్కిన్
పంకజ నాభుని అల్లుని
వంకకు జన నేర రైరి వడవడ వణకిన్

వ. అట్టి సమయమ్మున దుర్వార యుద్ధవిశారదుడైన దుశ్శాసనుండు చతురంగ బలయుతుడై-

క. పోరుకు యెదురై నిల్చియు
నారిని సారించి వేగ నమితోద్ధతుడై
వారించుచు ఉక్కు మిగిలి
ధీరుం డభిమన్యు తోడ తెంపరి తనతన్

క. బలిదుడు బాణాలు గురిపె
అలతుండని దలచి మదిని అర్జును సుతుపై

నిలదీయుచు దిటవు సడల
పలు నారస కుంభ వృష్టి భాసురు డగుటన్

వ. సహింపని వాడై అప్పుడా పార్ధ సుతుండు –

క. వాయు వ్యాస్త్రము నేసిన్
మాయం బగునట్లు దూల్చె మహిమోద్ధతుడై
నా యనుచుం దుశ్శాసను
సాయుధ చతురంగ సేన్ల సమయగ జేయన్

వ. దుశ్శాసన రధికుండును దురహంకారుండై–

క. బాలునిపై పగ బట్టియు
వాలుగ బాణాలు గురిపి పార్థుని తనయున్
దూలగ జేయగ నాతడు
కాలూన్చుకు ముందు కెగసి కార్ముక మంటిన్

క. కురు సేనా వాహినిపై
కురుకుచు ఆ దుశ్శసేన్ను కోపము దీరన్
తరిమెను వెంటాడి మిగుల
కురిపించుచు బాణ వృష్టి గురువరు లడరన్

వ. ఆ సమయమ్మున దుశ్శసేను సేనా వాహినులు–

క. విడివడ కౌరవ నాధులు
తడబడుచుం పారిపోవ తలకొక తీరై
అడలుచు నా యుద్ధావని
కడు భీతిన దుశ్శ సేన్డు గడగెను పారన్

వ. దుశ్శాసనుం డటుల పారిపోవుటం జూచి –

క. కర్ణాది శల్య కౌరవ
దుర్ణయు లపుడు అడ్డు దవిలి దుస్సహు లగుచున్
ఘూర్ణిల్లుచు లోలోనన
నిర్ణయులై అంద రొకట నిర్దయు లగుచున్

వ. చేయునది లేక గత్యాంతరులై చుట్టు ముట్టి ఒక్కుమ్మడి–

క. బాలుం డనియును దెలిసియు
ఆలోచింపకనె అంద రన్యాయ విధిన్
కూలం జేయగ దలచిరి
కాల్జేతులు దునుమ నెంచ్రి కార్పణ్యమునన్

వ. అదే తడవుగా–

క. శర ధారల గురిపించుచు
శర గురుడా ద్రోణుడడ్డె చండ కిశోరున్
తురగాధిప గజ సేనల
దునుమాడు నభిమన్యు పైన దూకుచు అనిలోన్

క. ఎదురైన వారి నెల్లర
పదునౌ తన అస్త్ర శిఖల బరపుచు పెలుచన్
విదళించుచు అరి సేనల
అదయత నా వేళ గురుడు అవధులు గొనకన్

వ. అత్తరి నా అభిమన్యు వెంట నంటి వత్తుమన్న–

## సైంధవునిచే పాండవులు అడ్డగింప బడుట

క. అభిమానులు భీమాదులు
అభిమత మీడేరనౌగ నని మొన జొరనౌ
విభవోజ్వల బహు సేనల
కభిముఖుడై సైంధవుండు అడ్డుచు రావన్

క. జొర నీకుండగ జేసెం
తరమెచ్చుగ పూర్వ వైర తమకము గొనుచున్
హరు డిచ్చిన వర దర్పత
దరహాసనుడై వెలుగుచు దరిమెం దవులన్

క. అని సంజయు డన విని యా
జననాయక అంధ నృపుడు హర వరదుండా
తన యల్లుకు వర మిచ్చుట
న దెల్పుమ వాని కథను వివరము దెలియన్

వ. అనిన వానికి సంజయుండిట్లను. పాండుతనయు లరణ్యావాసంబున ఆహార పదార్థ

అన్వేషకు లడవికేగ నా అడవిని జని సింధు రాజు చిన్ననాటి నుండియు ద్రుపదపుత్రిం ప్రేమించి యున్నవాడు కావున ఒంటిమై ఆశ్రమమునున్న ఆమెను బలాత్కారమున రథముపై చేకొనిపోవుటం దెలిసిన భీముం డడ్డమైచని వానిం దరిమిపట్టి ప్రాణంబు హరియింప దొడరుటయును ద్రుపదరాజ నందన వానితో, మన ఇంటి ఆడబిడ్డ మొగంబు జూచియైననుఅధర్మపరుండైన వీరిం సైరింపుట ధర్మ సమ్మతమ్మన, ముండనక్రియ పరాభవించి విడిచిపుచ్చిన సంతప్త చిత్తుండయి ఓర్వ జాలక చిత్త జారాతి నారాధించిన భవుండుమెచ్చి యేమి కావలయు కోరుకొమ్మన, కౌంతేయుల వారింఎ గల్గునట్లు వరము ప్రసాదింపు మన, అర్ధనిమీలతప్రసన్న నేత్రుండైన ముక్కంటి అర్జునుందక్క అట్లనే ఒక్కదినమ్మునఅని అంతర్హితుం డగుటయుయెప్పుడ యెప్పుడ యనిజూడ యిప్పటి కనుకూలం బగుటయు పద్మ వ్యూహ మొగ్గరమున అర్జునకుమారుం డొక్కడై చిక్కువడుటయును, వాసవనందనుండు సంశప్తకగణములతో వేరొకచోట నుండుటయును, ఐనను అభిమన్యుండు గొప్ప ధైర్యముతో కురు సేనావాహినులం లెక్కగొనక తండ్రిని మించిన కుమారుడుగా నురుమాడుచు–

క. బహు బాహా బల దర్పిత
సహజంబగు వీర జనిత సాహస ఫణితిన్
మహనీయత నురుమాడన
సహనుం డ్వృషసేను డంత సమరోద్ధృతుడై

## వృషసేనుడు నేల కొరుగుట

క. కౌరవ పతికిం దోడయి
సారథు డభిమన్యు నొడ్డి సత్వర గతుడై
బోరియు శస్త్రాస్త్ర గతుల
నీరసుడై మూర్ఛ దొడరి నేలకు యొరిగిన్

క. కురు రాజన్యుల తనయుల
విరి సేనల మధ్య నలిగి విశిఖోజ్వలుడై
తరిగొని దూకుచు ముందుకు
వెరగొందగ నెల్ల సేన బెగ్గిలు రవగాన్

వ. హాహాకారములు మిన్నుముట్ట దిక్కులు పిక్కటిల్ల వ్యూహమందు–

క. దిగ్గజ ఘీంకార స్వన
మగ్గలమై చెవుల బర్వ మహితోద్ధృతిమై

వెగ్గలుడై భీముం డ
మొగ్గరముం జొరగ నేర్క మొక్కస పడుచున్

క. హ వ్వ! ఇదేమిటు మన మరి
నివ్వెరపో సైంధవుండు నిలదీయుటయా
జువ్వై దూకియు కుఱ్ఱడు
అవ్వారల మధ్య చిక్కె ఔరా ఒకడున్

వ. అని భయభీతులు మదిగొని ధర్మనందన, నకుల సహదేవాది రణరంగ వీరులతోడం గూడి వాపోవుచు మొగ్గర మధ్యకుం జొరనుంకించుచు బోరుచుండ గురువ్యూహముం జీల్చుకొని కర్ణ దుర్యోధన దుశ్శాసనాది గురు సేనా వాహిను లెల్లరుం తనను జుట్టి ముట్ట అభిమన్యుం డొక్కరుం డును –

క. గురు కౌరవ సేనాదులు
వెరవం శర ధారలొలికి భీకర వృష్టిన్
విరియం ఆ కురు సేనలు
చరమాంకము చూడ నౌగ చెచ్చెర పిడుగై

చ. నిలు నిలు దుశ్శ సేన యవినీతి విశారద కౌరవోత్తమా
చెలువము యెంచ కుండగను చెడ్డనె యెంచుచు మానసంబునన్
కులమును కూల జేసుకొన కూడదు బుద్ధికి మీదు బోంట్లకున్
తులువ తనంబునం చెనటి దుస్సహ సాహస మెంచ నీచమో

చ. ఇపుడిదె చూపెదం గనగ ఇందుల యోధుల వెంటనంటుచున్
విపినము గాల్చు అగ్ని శిఖ వీడని భీతిలి జావ నెంతయున్
కుపితత మానసంబు లల కుందగ జేసెద యెల్ల వారలన్
యెపుడును దల్చుచుండనయి యెంతయు నేడ్వను మీరలందరున్

ఉ. చీల్చియు చెండెదస్త్ర శిఖ చయ్యన జుట్టిన మీర లందరిన్
దాల్చుచు రౌద్ర తేజమును తద్దయు జూపుదు నాదు శౌర్యమున్
రాల్చెద శాత్రవోద్ధతిని రండని బిల్చిదె నాదు మాటగా
గూల్చెద ధార్తరాష్ట్ర చయ ఘోషము పెల్లుగ గొల్లు గొల్లనన్

క. వివిధాయుధ రణధీరుల
రవి సుతుడా కర్ణు శల్యు రా రండనుచున్

అవిరళగతి దివ్యాస్త్రుల
రవితేజము విరియ నౌగ రణధుం దంతన్

వ. దుర్యోధన ప్రేరేపితులై–

క. ఎడమీయక కురుసేనలు
వడిగొని బాణాగ్ని గురిపె పార్థుని సుతుపై
వడవడ లాడంగ నతడు
కడు భీతిలి మనము నందు గడగడ వణకన్

క. దుర్యోధను తనయుండల
సౌర్యోద్ధతి విల్లు నంటి శస్త్రాస్త్ర తతుల్
ధైర్యోద్ధతి గురిపించెను
పర్యాలోకన పరుడయి పార్థుని సుతుపై

వ. పార్థ తనయుండును –

క. లక్షింపక నా శరముల
వీక్షింపను రాజ లోక వీక్షణ పరతన్
లక్ష్మణు దెస పరికింపుచు
కక్ష్యాంతర గతికి దూల గడగుట నెంచిన్

క. దక్షత్వము దలచి మదిని
రక్షణ కవచంబు నెంచి రా రండననా
సుక్షత్రియ కురు బాలకు
రక్షకుగా యేగు దెంచ్రి రారాజ్తనయుల్

క. వచ్చిన వారల నందరి
కచ్చులు ఊడంగ సడలి కార్ముక మంటిన్
ముచ్చెమటలు మెయి బా ర్వి
వ్వచ్చు, సుతుం దస్త్రములను వడి గురియించెన్

వ. మరియును అనేకానేక మారణాస్త్రములం బరపి –

క. విరథుల జేసియు సారథు
లరి గాపుల వేనవేలు అవనీ పతులన్

తురగాధిప గజ సేనల
శరచాపన గతుల ద్రుంచె సాహస ఫణితిన్

క. నలు దిశలను తానె యగుచు
పలురీతుల కాననౌచు ప్రాణాంతకుడై
కలయం బారుచు పరిపరి
అలు పెరుగక ఆరు ఘడియ లరి భీకరుడై

క. రెండవ అర్జునుడో యన
చెండుచు ఆ దండు నెల్ల చిందర జేసిన్
రండని ఆ కురు సేన్ల
మండించెను అస్త్ర శిఖల మార్కొని కలనన్

వ. అప్పటి ఆ రణవిశారదు డభిమన్యుని శరలాఘవ శౌర్య ధైర్య విక్రమ పరాక్రమ విలు విద్యా పాటవమును కనుగొంచు ఆకశవీధుల–

క. సుర సిద్ధ సాధ్య విద్యా
ధర కిన్నెర గంధర్వ తరుణులు అంతన్
అరి భీకరు డభిమన్యుడు
కురు మేకల దునుము గండ్ర గొడ్డలి యనుచున్

క. వినుచును వారల నులివులు
కినియుచు దుర్యోధనాది కించిత బుద్ధుల్
పనిగొని అందరు నొక్కటై
దునియం మది దలచినారు దుష్టులు యెంతన్

క. పెల్లుగ జుట్టుచు వారలు
కల్లాకపటం బెరుగని ఘను నభిమన్యున్
బల్లిదు నొంచగ దలపడి
ఉల్లంబుల సంతసిలుచు నుధృతు లగుచున్

క. విరథుం జేసియు సారధి
తురగాధిప సేన ద్రుంచి తూలగ జేసిన్
శర వీరుని అలయించుచు
కురు నాయక వీర గణము గుణ హీనులునై

క. తలపడి యా కురు మూకలు
వలనొప్పుగ మీది కురికి వాసవు మనుమన్
అలయించం జుట్టు కొనుచు
అలసత జెందకనె యెంతొ అనివార్యుండై

క. గద ఖడ్గ చురిక పరిగా
యుధ వివిధమ్ములౌ రణవిధ యుద్ధాస్త్రములన్
విదళించుచు కురు సేనల
నదయుండై చీల్చి చెండె నభిమన్యు డలన్

క. ఆ కురు గురు రాధా సుతు
లేకంబై యెత్తి రావ లేవడి గొనకన్
ఢీ కొట్టి పిలిచి ముందుకు
చీకాకొనరించి చెండె సేనల నెల్లన్

వ. దానిం గని–

క. గురు సుతు డశ్వద్ధాముడు
నరసింహము గాగ నురికి నక్షయ శరముల్
కురిపించుచు పార్ధు సుతుని
పరిపరిగా చింతిలంగ బాధితు జేయన్

క. భూసుర విదళిత ఆయుధ
భాసుర విశిఖాగ్ను లెగసి బాధిల జేయన్
వాసవ పౌత్రుం డభినుతు
జేసెను వరుణాస్త్ర మొకటి యేరులు బారన్

క. ఇటులా గురు శిష్య సుతు
లటు నిటు కురు భూమి బోర అంబర దవులన్
పటుతర విశిఖాగ్ను లెగయ
యెటు లంచును చూచుచుండ యేతరు లంతన్

వ. విరథుం డయ్యును నిరాయుధుం డయ్యును అభిమన్యుండు ప్రజ్వరిల్లి కారడవిని

చుట్టి ముట్టి కాల్చు కార్చిచ్చుపగిది తానొక్కరుండును తేజోబల సంపన్నంబుల జూపుచు దాపుల యందూడి పడియున్న ఒక రథ చక్రమును చేత గొని గిరగిరం ద్రిప్పుచు అరి సేనల నేల రాల్చు చు దశ దిశల నుండి వచ్చు కురు సేనా జాలముల నలు మూలల దూలంగ జేసి–

క. గిర గిర ద్రిప్పుచు చక్రము
తిరముగ నా విష్ణు చక్ర తీరున నెగపిన్
వరవిడి వలె మెరయగనై
విరజిమ్మగ కురుల సేన వివిధాస్త్రములన్

క. ఒరుగం జేయుచు నేలకు
ఒరుగంగా కురుల సేన యుద్ధతి మిగులన్
ఒరిగెను అభిమన్యుండును
సుర లోకులు తన్ను బొగడ సురుచిర కీర్తిన్

క. అస్తరణుండై భానుడు
నిస్తరణాద్రులను క్రుంగ నిఖిలాధి పతుల్
దుస్తర అస్త్రాలు విడిచి
మస్తుగ విశ్రాంతి బొంద మనసిజు లగుటన్

వ. ఇటులా మూడవనాటి కురుగురు ద్రోణాచార్యుడు పన్నిన పద్మ వ్యూహ మొగ్గర సంగర రంగ మ్మున నయ్యభిమన్యుని కసిధార గద ఖడ్గ బాణ చురికాది వివిధాయుధ శస్త్రాస్త్ర విస్తరణ పాత ఘాతంబుల ప్రళయకాల వీచికాగ్ని జ్వాలా పటలమ్మున చిక్కువడ్డ శలభము వలె ఒక్కుమ్మడి గూడి యెత్తి వచ్చిన కురు సేనానీక తండమ్ములురథ గజ తురగాధి చయమ్ములు వేనకువేలుగా నేల రా లుటయును, అందు జొరజాలక సైంధవ కట్టచే ధర్మజ భీమ నకుల సహదేవ సహిత పాండవ సేనానీకంబు పెచ్చుగ పెల్ల గిలుటయును, దుశ్శసేనుకు అండగా వచ్చినవృషసేనుండు మూర్ఛిలి నేలకొరుగుటయును, దుశ్శాసనుడు నిలువనేరక పరుగిడుటయును,దుర్యోధను తనయుడు లక్ష్మ ణ కుమారుని కౌరవసూనులతో పాటు అర్జునకుమారుం డభిమన్యుడుగూడను హస్తం గతులగుట యును, వినవిని మనంబున విషాదహర్షమ్ములు పెనంగొనవిలపించుచు కురు కులాన్వయ వృద్ధ ధృతరాష్ట్రుండు తన మందిరమున–

క. వినగం జాలుదె సంజయ
అని మొన నా పౌత్రు లిట్లు అసువులు బాయన్

వినిపింపు మటంచు న్విన
ముని వ్యాసుడు దెల్పె మున్ను ముందగు ఘటనల్

ఉ. చొక్కొను కుర్ర పాపనని స్రుక్కగ జేసిర నమ్మజాలనే
నొక్కడు యెక్కుడై జనుచు నొవ్వగ జేయుట చూడ చోద్యమౌ
మిక్కుటమౌ బలాఢ్యు డిటు మిక్కిలి సేనల నాదు సంతతిన్
ఇక్కురురాజ సింహ సుతు లిందర నీ గతి నేల గూల్చుటన్

క. వింతల వింతగ దోచెడు
సుంతయు మీసమును పొడము సూచనయుం లే
దెంతటి ధైర్యము శౌర్యము
అంతయు మాయగను దోచె అద్భుత మగుటన్

క. జరిగినది జరిగెడు నదియు
జరుగుచు నున్నదియు గూడ చారణ విదుడై
సరిదాకను వృద్ధ నృపుకు
తరతమ మేర్పడగ దెల్పె తత్పర మతియై

వ. ఆది నుండియు వినుమని సంజయుండు ధృతరాష్ట్ర సార్వభౌమునితో–

తే. ద్రోణ కర్ణాదు లందరి దూలదన్ని
అంప వానలు గురియించి అలమటించె
అరద సారధి రధికుల అశ్వ తతుల
హస్తి ఆయుధ బలగాలు నంతరించె

వ. అడవి హరిణంబుల వెంటాడి దునుమాడు ఆకలి గొన్న కొదమ సింగము చందమ్మున ఆ అర్జున తనయుండు కురు సేనానీకముల నడుమ తన అరదమ్మును గిరగిరం ద్రిప్పుచు తుములాస్త్ర శస్త్ర విశిఖమ్ముల దూలదన్నిహత మొనరించె. మరియును జంఝామారుత వీచికా ప్రభంజనుండై దుర్యోధన దుశ్శాసన కర్ణ సౌబల భూరిశ్రవ సోమ దత్త సైన్యంబులనెల్ల దుళ్ళింప జేయుచు భీభత్సము సృష్టించి మించెనని దెల్పిన.

## అభిమన్యును మరణవార్త విని ధర్మరాజు దుఃఖించుట

ఉ. ఎంతటి పాపినో దెలియ యెంతటి వారలో ఆ దురాత్మకుల్
అంతయు దెల్సి నే నిటుల అర్జున సూనుడు పద్మ మొగ్గరం

బెంతయు జీల్తు నేననుచు పిల్లడు ముందుకు దూకులాడగన్
చింతిల కెంతయుం మదిని చెచ్చెర బంపితి హంతకుండనై

చ. వెనుకనె వత్తుంచనియు వెంబడి దూరుచు మొగ్గరంబునన్
అని మొన దూర నేరమియు ఆదినె సైంధవు డడ్డగించుటన్
చనుటయు అర్జునుం డపుడు సంశప్తకోద్ధతు వెంట నేగుటన్
మనమున చింత జేయగను మానునె దుఃఖము యెంత యేడ్చినన్

తే. తల్లి దండ్రులు మామయు తల్లడిలగ
యెల్ల వారలు నను జేరి యేమనంద్రు
మళ్ళి దేగల్న అభిమన్యు మహిత శక్తి
దేవ సన్నిభు నింద్రౌ త్రు దివ్యలోకు

తే. దుర్మదాంధుల దునుమాడ ధర్మ కలన
మర్మ మేమియు లేకుండ మనసు నందు
వీర స్వర్గమ్ము గొన్నట్టి వీరు డెన్న
అంద రొక్కట దునుమాడ నర్హ మగునె

తే. ఇంద రుండియు నా సుతు డిట్టు లాయె
ననుచు పార్థ సుభద్రయుం అడిగిరేని
యేమి చెప్పుదు నా బుద్ధి యేమి యయ్యో
అగును యిటులంచు ముందుగా నౌనె దలప

క. ధర్మజుడని నన్నందురు
మర్మోక్తుల నాడుకోను మహనీయంబే
ధర్మా ధర్మము లెంచక
నిర్మలగుణు బాలునంప నేరమికాదే

వ. అనుచు అనేక ప్రకారమ్ముల విలపించుచున్న సమయంబున కృష్ణద్వైపాయన మునీంద్రుం దరుగుదెంచిన, కౌంతేయాగ్రజుండు ప్రత్యుస్థానము ఘటియించి దండ ప్రణామంబులాచరించి ఆసనంబమర్చి అర్ఘ్యపాద్యాది వివిధోపచార విదులంబూజించి పరిపక్వ ఫలభక్ష్యభోజ్య క్షీరాన్న పానీయంబుల సంతృప్తుల గావించుటయును, అమ్మహాత్ముండు విచారవదనుండగుచు నా ధర్మ రాజుం జూచుచు–

క. ఏమిటు లుంటివి యనగా
పామరతం బంపినాడ పసివా డ్నభిమ
న్యుం మారణ హెూమాగ్ని న
సామాన్యుని దోసినాడ సద్గుణశీలున్

క. పాపిని కానా యనుచును
వాపోవుచు నున్న వాని పరితాప మదిన్
కాపాడగ మది నెంచుచు
వాపోవగ తగదటంచు వ్యాసుం డనియెన్

క. విధి వ్రాతకు తలయొగ్గక
అధికములై మెలగ నగునె ఆ సురులైనన్
వధియింపం బడనౌనే
విధి విహితము కానినాడు వెదురుం బొదయున్

వ. విధి విహిత గ్రహ చక్రగతి శని తన్నంటు దుర్దశ పాల్జేయునని దలంచియు –

క. విధి వ్రాతకు తల యొగ్గను
అధిపతి నే శివుడ నంచు ఆంతర్యమునన్
వధియించు నేమొ శని యని
పృధివీతల బురద గుంట పొర్లాడ్లేదే

క. విధి తోషుడు ప్రహ్లాదుడు
అధినాయక కశిపు చేత అంతం బైనే?
విధి వరదుండై గూడను
అధికుండై కూడ కశిపు డవనిని గూల్డే

వ. విధివ్రాతను తప్పింప యెవ్వరి తరమౌను. పుట్టినవారు గిట్టుట ప్రకృతి నియమము. కావున వగవం వలదనుచు సాత్యవతేయుండు కౌంతేయాగ్రజునితో నిట్లను.

క. కంపనుడను రాజిమ్మహి
కంపింపగ పుత్ర శోక కారణ చరుడై
తెంపరతన శాత్రవులను
చంపించియు శాంతి లేక సతమత బుద్ధిన్

క. పుత్రుం దలచుచు కుములుచు
ఆత్రమ్మున పొగులు వాని అనునయ పరుపన్
చిత్రమ్ముగ రా నారదు
డా త్రైలోక్య ముని నాథు డభిమత సిద్ధిన్

వ. అనుకంపనుండా ముని వరేణ్యుని అర్ఘ్య పాద్యాది విధులం బూజించి నమస్కరించి నిజ వృత్తాంత మ్మెరిగించి మృత్యువాతబడిన పుత్రుందలంచుచు శాంతిలేక కుములుచుంట నని పల్కుచు మృత్యువందురు మహనీయ దాని మహనీయత యెరిగింప వేడుటయును.

**నారదుడు అకంపనునకు మృత్యు మహిమము నెరింగించుట**

క. భువన త్రయ సంచారుడు
అవధానుడవై వినుమని అనుకంపనుతో
అవిరళమగు మృత్యు కథను
సవివరముగాగ దెల్పె సముచిత రీతిన్

క. మునుమును అబ్జజు డాదిని
మనమున చింతించి చాల మహిమోద్ధతిమై
మనునట్లుగ సృజియించెను
వన నిది భూతాది పంచ్క భౌతిక జగతిన్

క. అనుగుణ సంధాన క్రియ
వ నచర జన జంతు కోటి వసుధకు భరమై
తనుగా జని ఆ భూ దేవత
వనజజుతో మొరలు వెట్టి వలవల యేడ్వన్

వ. చింతాక్రాంతుండై తత్సంహారమునకు ఉపకరణంబు గానక కటకటంబడ ఆతని దేహేం ద్రియముల నుండి మహాజ్వలనం బుద్భవించి సకల భూత వ్రాతమ్ముల దహింప గల్గుటయు, భువన జన హితార్థముగా భవుండు కమలభవు పాలికిం జని మహాత్మా!

క. నీదగు సృష్టిని మాపుట
కాదగునే దెలియుమయ్య కార్యాచరణా!
కాదన కాలోచింపుమ
ఆదరమున బ్రోవ జనుల అంతర్దృష్టిన్

క. ఆపుము తాపాగ్ని శిఖల
కోపము నుపసంహరించు గురుతర బుద్ధిన్
పాపము తెగ గొను మార్గము
చూపింపుమ జీవ కోటి సుఖపడు తెరవుల్

క. హరు వేడిన అటు మీదట
కరుణాళువు పద్మ భవుడు కడు భరితుండై
అరమోడ్పు కన్ను గవతో
హరిహరులం దలచి "మృత్యు" వంచుం పలుకన్

క. మది నుండిన యూహ పెగలి
మృదువుగ రా నోటి నుండి మృత్యువు నేనీ
మది రూపిత నని బలుకుచు
యెదురుగ తా వచ్చి నిలచె యేమా యనుచున్

క. పది దంష్ట్రల ఘోరాకృతి
విదితంబగు రక్త నాల్క విరజుట్టులతో
యద నూహించిన కంటెను
పది రెట్లగు వికృతాంగి పదపడి మ్రొక్కెన్

క. అహహా యని విన పల్కుచు
ఇహ కాలము చెల్ల జీవ యీప్సిత పరతన్
మహి సంహారం బొనరింప
సహకారివి నీవ కావ సృజియించి తనన్

క. అనవిని దుఃఖిత యగుచును
వినుమా నను బ్రహ్మదేవా! విలయత పనిగా
చనుమంచును సెలవిస్తువ
జన జీవన జంతు కోటి చావగ జేయన్

వ. అని అనేక తెరంగుల పలుక–

క. భయపడకో మృత్యు వనగ
నియమితవై బుట్టినావు నే నీవాడన్

లయ జీవుల మంచి కొఱకె
నియమించితి నిన్ను నేడు నిక్కము సుమ్మా!

క. చావక యెవ్వడు కానీ
జీవించునె యెల్ల కాల జీవన గతులన్
కావించుకు భువి బాధల
కైవల్యము వీడి మది నగౌరవ వృత్తిన్

వ. నీవు నిమిత్త మాత్రుండవు. నీవు లేనినాడు జీవాత్మ పరమాత్మ సన్నిభుడు కానేరడు. జీవుల కర్మమ్ములే వారివారి మరణ కారణభూతమ్ము లగుచు నీకుం చేదోడగు. విధికృతంబ వగు. నీకు అన్యధాత్వంబేల? యన.

తే. ప్రీతియై మృత్యు దేవత లేతి గొనక
దేవ దేవుల కైమోడ్చి దీప్తి చనగ
దృష్టి సారించె ప్రీతిమై సృష్టి కర్త
చంద్రమౌళియు నభవుండు చనిరి ప్రీతి

వ. మృత్యు దేవత బ్రహ్మగారి చర్యల గొనియాడుచు నియతిమై వర్తింప తపో ధనంబులకై నంద కౌశికీ నదీ తీర బదరికా వనప్రాంత కాంతారంబుల కేగుటయును, జీవుల యధర్మవర్తనము లే అయ్యెవారల వ్యాధిపీడిత కారణములై మృత్యువాత బడయంజేయుటయును, మృత్యువున కధ ర్మ వర్తన దోషంబంటకుండు ననునదియును విధికృత జన్మజన్మ పరంపరాకాలనియమము సాయు జ్యమునకు మూలమనియు, కావున జీవుల మరణమునకుచింతింప రాదనుచునారదుడు మృత్యు మహిత ధర్మము నెరింగించి తపోమార్గమునం జనుటయువినిచి పరాశరాత్మజుండు–

క. ఇమ్మృ త్యితి హాసము విన
మ్మృతో ద్వాదన మటు ఆయు ర్వృర్ధిన్
సుస్మృ తి బుద్ధ్యాది వినుత
అమ్మృత మయ జీవనమ్ము అలవడ జేయున్

క. అని దెల్పుచు నభిమన్యుని
వినుతించియు కీర్తి ధనుని విఖ్యాత్శీలున్
జనితోధృత శౌర్యోద్ధతి
అనిలో జావంగనైన అద్భుత గాధన్

క. దలచుచు చింతిల వలదని
అలవారల నూరడింప అత్యాదరణనన్
దెల్పుచు పరిపరి మునివరు
డిల రాజుల గాథ లెన్నొ యిరవుగ దెలుపన్

## సువర్ణష్ఠీవి వృత్తాంతము

క. సృంజయుడను మనుజేంద్రుడు
కంజజుడా బ్రహ్మ గొల్చి కోరిక లెగయన్
వింజామర విద్యాధర
సంజాతులు తన్ను గొల్వ సద్గుణ శీల్తన్

క. పేరొందియు సంతానము
కోరిం యాగాదు లెన్నొ కోరిక జేయన్
వారిజ భవు డాతని కనె
కోరుము నీ కేది వలయొ కొంకక మదిలోన్

వ. అది ప్రసాదింతు నన సృంజయుండు తనకు పుత్ర సంతానము ప్రసాదింప మనియు అదియు నాతని, విసర్జితా మూత్ర లాలాశ్రు స్వేదంబు లన్నియు సువర్ణమయము అగునట్లు వరంబు కోర, అట్లేయని విరించి వరంబిచ్చిచనుటయు, ఆ పుట్టిన బాలునికి "సువర్ణష్ఠీవి" అనునామంబిడి ప్రేమమీర పెంచుకొనుచుండ, పుట్టిననాటినుండియు నావిసర్జితము లన్నియుస్వర్ణమయంబుగా వృద్ధిల్లుచుండ, తత్పట్టణ మంతయు స్వర్ణమయంబుగా తీర్చి దిద్దుకొనుచు నుండ సహింపనేరని దొంగలు కొందరు–

క. మృచ్చిలి యా సుతు గర్భము
ద్రచ్చియు పిశితాది రక్త ధారలు గురియన్
కచ్చితమౌ బంగారము
నిచ్చుమెయిం గానలేక నిశ్చలు రగుచున్

వ. ఆ దేహము నటు పారవైచి పాపాత్ములు తమలో తాము కలహించుకొని ఊర్ధ్వగతి వివర్జితులై జచ్చుటయును, సృంజయుడు కొమరుం గానక వెదకుకొని మృతదేహమునక పరలోక ప్రాప్తికై అంతి క్రియ లొనర్చి శోక మగ్నుడైయున్నెడకు నారద మహర్షి రా, జని, యేడ్చుచుండ నారదుండాతని విచార ముపశమించు నట్లు యిట్లను.

క. ఉడుగు విచారము సృంజయ
కడు దుఃఖము పొంద నవుత కాదుగ నీకున్
విడువగ లేదా తనువులు
కడిమిని రారాజు లెల్ల గడగిర భువిలోన్

క. పుట్టుట జచ్చుట కొరకే
పుట్టిన వారెల్ల పాట పుడమిని మనిరే
మట్టిన బుట్టిన దేహము
మట్టిన గలయంగ నవదె మాన్యుడ దెలియన్

క. వినమే షోడస రాజుల
ఘన చరితమ్ము లెన్ని కాలము లైనా
మనిరే కలకాల మిలను
జనలేదా స్వర్గలోక జనితులు అగుచున్

వ. అనిన దుఃఖమును మాని సృంజయుడా షోడస మహారాజుల చరితములు తెలుపుమని అడుగుటయును.

## షోడస మహారాజుల చరితము

సీ. ఆది యుగమ్ము లందంబరీష శిబులు
నల హరిశ్చంద్రులా నహుష సగర
పురుహూత పురుకుత్స పృధు భగీర రఘుల్
కార్తవీర్యార్జనుల్ ఘనులు మరియు
మాంధాత్రు భరతాది మహనీయ గుణగణ్య
దశరధాత్మజ రామ ధర్మ ప్రభులు
సద్ధర్మ సంస్థుత్య సత్య నిష్ఠాత్ములై
పృధివి యేలగ లేదె పుణ్య చరిత

తే. ఇహ పరమ్ముల రెండింట యీప్సితార్ధ
కామ మోక్షముల్ గణియించి కర్మ మేర్చి
సృష్టి మూలమ్ము మది నెంచి శిష్ఠ కెరగి
పారమార్ధిక చింతనం పాటు పడుచు

పుట్టు గిట్టువు రెండునుం వట్టి వనుచు
ప్రాణముల్ విడువ కైవల్య ప్రాప్తి కొరకు

వ. వీరు మహనీయ విశిష్ఠ గుణగరిష్ఠులును, నిస్వార్ధ సంస్థవనీయ దేశసేవా సత్కార్య సౌమనః సంపన్నులును, యోగి సేవా పరాయణులును వేద మంత్రాన్విత యజ్ఞయాగాది క్రతు విధులులెక్క కు మిక్కిలి పెక్కులాచరించి గో గజాశ్వ భూ హిరణ్య కన్యాదానంబు లొనర్చిన వారునై అసురా సుర భూసురానీక కోటి కెల్లరకును ఆహారాన్న పానీయ దాన ధర్మము లొసంగి తనిపి తరించిన వారు. సత్యమునకై ఆడి తప్పని వాడుగా ఆలు బిడ్డలనేకాక తానుగా కూడను అమ్ముడు పోయి సత్యవాక్సంపన్నత సత్య హరిశ్చంద్రుండుగా పేరు పొందినావాడొకండు, ఆడి తప్పని ధర్మ నిష్ఠా గరిష్ఠుడై స్వ శరీరమును ఖండ ఖండములుగా కోసి యిచ్చిన మహనీయ మణిమండితుండా శిబి యొకండు, యేడేడు తరముల నిష్టమై కావంగఆకాశగంగనే అవని బారగ జేసి పాడి పంటలు పెంచి పదునాల్గు భువనాల ప్రభవింప జేసె నా భగీరదుండు, పృధివి సాగరములని తన పేర శాశ్వతముగా పృధువు సగరులు నెలకొల్పలేదె. వీర్యవంతుడు కార్తవీర్యార్జునుడు తన వేయిచేతు నొడ్డి గంగాంబువులనెల్ల పొర్లింపలేదె. నలుదు,నహుష, రఘువులును పెక్కిదుములం బడియు ధర్మంబు దప్పకే ధరణి నేలి. భరతాభిదానమైభరతావనీ తలంబిల వెలుగొందు చున్నదియ ఆ భారత భూరమణు గర్వోన్నతంబగాదె. మహనీయ మాంధాత, పురుహూత, పురుకుత్స, దశరధా త్మజ రామ, విష్ణు పదారవింద భక్తి తత్పరుడా అంబరీషు డాదిగా గల్గువారలీ యుర్వి యున్నారె. వారల కీర్తి మాత్రము ఆచంద్రార్కముగా యిద్ధరిత్రిం యుండునది కావున విగతులైన నీ సుతునకు నై వగవవలదని నారదుండుపలికినట్లు ఆ పరాశరాత్మజుండు ధర్మజునకుందెల్పి అంతర్ధానుండై తపోవనంబుల కేగుటయును దెల్ప విని ధృతరాష్ట్రుండు అటు సంశప్తకులపై కేగిన గాండీవ ధన్వు ని సంగతు లెరింగింపమన సంజయుం డిట్లను.

క. సంశప్తక యాదవు లల
సంశయులా విజయు తోడ సమరము గూర్పన్
సంశప్తక మూకల ని
స్సంశయుడై చెండ విజయ సమరావనిలోన్

వ. తలపడి యా మూకల తోడన మీది కురికి –

మ. చనియా పార్థుడు ధన్వుడై యదువులా సంశప్త క వర్గమ్ములన్
జనితోత్సాహుడు చెండనై కదువడిం జాజ్వల్య తేజుండునై

తనతో నుండిన సారథుం డెపుడునుం దక్షుండుగా నుండగా
వెనుకంజేయక సాహసాన జనకం జెండాడి నల్వంకలన్

క. హరి సారథియౌ రథమున
మురహరియై ధనువు నెత్తి ముందుకు దూక్చున్
హరిహర శంభో యనగను
అరి సేనలు పరుగు లిడగ అర్జున శరముల్

క. కడువడి యెగయుచు మీదికి
సుడివడి సంశప్తక రథుల గ్రుక్కగ జేసిన్
వడవడ వణకగ గుండియ
లొడలెల్లెడ నీరు గార నోసరి పారన్

**అర్జునుడు దుర్నిమిత్తంబుల గని కలగుట**

వ. విజయుడు విజయుండై వచ్చుచు కృష్ణునితో యిట్లను.

చ. మనసున దోచనై కలక మత్తనువంతయు భీతమై చనున్
కనులవి కానగా జనదు కాంచగ చక్కగ ముందు వెన్కలన్
అనువుగ లేవు అంగకము లాదట నిల్వను దుఃఖ భావనన్
వినుకలి గూడ లేదు సరి వింతగ దోచెడు సర్వ సంగతుల్

చ. ముదమది గానరాదు మరి ముంగటి వాకిళు లెల్ల శూన్యమై
పదువురు గూడి యొక్కెడను పల్కగ నేరరు సంతసంబునన్
చెదురుచు చూచుచుందు రల బిత్తర బోవుచు అంగనామణుల్
అదిరెడు మానసంబు లవి ఆదట కోర్వని వెల్ల మోములున్

చ. అన్నలు దమ్ములుం మరియు అందరి కందరు ఒక్కరొక్కరై
మిన్నక ఊరుకుండ భయ మేదియొ నా మది కల్త పెట్టెడున్
అన్నుల మిన్న నా తనయు డాడెడి వారితొ రా డదేలనో
మిన్నది గూలెనా తనయు మీదను అందరు యిందరుండగన్

వ. ఇన్ని పలుకులకుం మారు పలుకని బావ కృష్ణునితో ఆందోళితా మానసుండై అర్జునుండు అన్న ధర్మరాజు విడిది కేతెంచి అట–

క. కుములుచు కుందుచు మనముల
గుములుగ నా ధర్మరాజు గూడియు నేడ్వన్

సముదాయించుచు నుండిరి
తము దామును పొక్కు చెంతొ దయనీయులునై

క. ఆందోళన పరుడౌచును
అందర వీక్షించి చాల అటు నిటు పనిగా
యెందును తన సూతు గనక
ముందుకు జొరి అన్న యొడిన ముద్దగ గూలిన్

వ. వెక్కుచు పొక్కుచు యేడ్చుచు–

క. వాడే వీడా అభిమ
న్యుండే యెడ నున్నవాడొ అందరి మధ్యన్
వీడిం ప్రాణము లన్నియు
లేడయ్యెనె మాన ధనుడు లేకను మాకున్

క. గురుడా ద్రోణుడు పన్నిన
అరిదౌ ఆ వ్యూహ మందు అణగారెనొకో
దరి లేకెవ్వడు ఒక్కరు
అరిగాపుల పాల బడెను హరిహరి యనుచున్

వ. ఆ అభిమన్యు మృతదేహము పై బడి యొడి జేర్చుకొని పెల్లుగ రోదించు వారిం బెగ్గిలచుం బిగియారం కౌగలించుకొని వెక్కుచు బెక్కుచు గద్గదులై నోట మాటరామి ధర్మ నందనుండును భీమాది సోదరులును అర్జును నూరడించుచు ఆతనితో నిట్లను.

## అభిమన్యుని చావును అర్జునున కెదిరించుట

మ. అనికిం బోవగ చిన్నవాడ వనుచుం ఆత్మాభిమానంబునన్
వెనుకాడం గని భీత మేల ననుచును విధ్వంసముం జేసెదన్
వెనుకంజేయను తండ్రికిం తనయుగా వీరుండ కూర్చుందునే
జెనుకం రమ్మనె వెంట నంటుచును వే, చేదోడు వాదోడులై

మ. అనుచుం ముందుకు దూకె సైన్యములతొ అస్త్రాయు దోర్దండుడై
వినకం మా దగు మాట లెవ్వియును తా వేరొక్క రీ వ్యూహమున్
కనుచుం జీల్చగ కాదు కాదని వినం గాండీవ ధన్వుండనన్
మును తా వింటిని పెద్ద లందరును ఆమోదించి దీవింపుడీ

క. అనుచుం జొచ్చెను మొగ్గర
మనివార్యం బయ్యె మాకు ఆ సైంధవుచే
అని దూకం లేమైతిమి
వెను దిరుగగ వచ్చె మాకు వీడుచు సుతునిన్

క. విధి వరమది కలుగు టదియ
వధియింపగ నేర్క సైంధ వవనీ పతినిన్
అధములమై అంద రతని
రధమైనను ద్రుంప నైత్మి రభసము జూపిన్

వ. అనుచు పొక్కుచు దెలుప వినిన ఫల్గుణుండు కొరకొర చూడ్కులు చూచుచు-

## సైంధవుని చంపుదునని అర్జునుడు శఫదము గావించుట

క. ఇదె నే జేసెడి శఫదము
అది యిది యేమైన యెల్లి ఆ సైంధవునిన్
కదియుచునే వధియింతును
అది సుతు డస్త్రాద్రి కొండ కరుగక ముందే

క. అందరి కందరు యుండిన్
తొందర పడి బాలు నంప దుర్నయ మగుటన్
కొందల మందిన నెంతయు
ఇందువదను సుందరాంగు నేగతి దెత్తున్

క. ఉత్తర మొగ మెటు జూతును
బిత్తరయై ఆ సుభద్ర బిడ్డని కొరకై
నెత్తిని మొత్తుకు యేడ్వను
యెత్తెరుగున ఊరడింతు యేవిధి చెపుదున్

క. అంతటి వాడింతటి వా
డెంతయు నీ సుతు డటంచు యేర్పడ పలుకన్
యెంతగ మురిసితినో మది
ఇంతగ గూరునని తెలియ నెటులోర్తు గదే

క. ఏనాడును తన్వీడినె
ఆనాడటు వారు బిల్వ ఆ హరి సేన్తో

కాణాచిగ నున్న కడకు
తా నేగుట తనదె తప్పొ తలపోయ మదిన్

క. అరిదగు శూరుడు బాలుడు
అరి భీకర కర్ణ గురులు అందరి తోడన్
శర వర్షంబుల గురిసియు
వెరగందక యుద్ధ భూమి పెల్గిల జేసిన్

క. కురు మూకల చెండాడుచు
పరువిడ జేసియును చాల భండన భూమిన్
గురు సుతు డశ్వద్ధాముని
శర జాలమ్ములకు జిక్క సాహసు డలసిన్

క. కురు రాజేంద్రుడు కర్ణుడు
తరిగొని యా శకుని గూడి తక్కుం గలయా
భూరిశ్రవ సాహసులతొ
పరిపంథులు అందరొగిన పడదోయ అనిన్

క. హరి యా రాముల అల్లుడు
సరి సాటులు లే రనగను సంగర మందున్
అరి గురు సేనల జీల్చుచు
సురలోకులు తన్ను బొగడ సుస్థిర కీర్తిన్

క. బాలకు నా సుతు నొక్కడ
నేలకు గూర్చుటకు నైన నేరస్థులనా
కోలకు యెర జేతు నిజము
ఆలమునుం వీడి జనిన యంతను గూడన్

**అర్జునుని ఆ శఫదమును విని సైందవుం డడలుట**

క. కాదే నటు నే నేగుదు
కాదన కుండంగ నాదు గాండీవముతో
వాదము లంటియు నా హరి
ఆ దహనుడు అగ్నిహొత్రు కాహుతి యగుదున్

క. అనుచుం రణ ద్యుతుండై
అనుకూలత గాండీవమ్ము నాయత పరచిన్
తనయుం దల్చుకు మనమున
వినిపించను దేవదత్త విజృంభణమున్

వ. అపుడా అర్జున ఉధృతు మహా శంఖారవమ్ముల –

క. పద్మ వ్యూహము నెఱపిన
విద్మహు హృదయాల భీతి పెల్లువ కాగా
పద్మజ నాభుడు చెలగగ
తద్మల పాంచజన్య సద్యోస్వనముల్

క. అన్నియు విని సైంధవు డనె
అన్నన్నా అర్జునుండు అనియెడు మాటల్
యెన్నక ఆ వ్యూహాత్ముల
నన్నె యని తోచుచుండె నాయను బుద్ధిన్

క. అందరి నడుగగ నేలా
తొందర పడి వగవ నాదు తొయ్యది అనుజుల్
వందలు వేలా కావను
పొందది చేకూర్ప నౌగ పూనిక తోడన్

వ. అనుచుం భయభ్రాంతుండై తన మనంబున–

క. ఎవ్వని బల మేమోయని
ఎవ్వడు నాకడ్డు పడుదు రిత్తరి దెలియన్
కవ్వడి మాటకు వెరచుచు
సవ్వడి లేకుండ యెటనొ సమయజ్ఞుడనై

వ. తలదాచు కొనుట తప్ప వేరొండు తెరంగు దోపకున్నదని జయద్రధుండు, ఐనను నాగురునకు సాటెవ్వరనుచు, తానును అర్జునుడును ద్రోణుని కడ విద్య నేర్చిన వారమగుట, మాలో అధికుండెవడో తెలియ నగుచు దుర్యోధనునితోనేగి అడిగించిన, ద్రోణుండు మీరిర్వురును విద్యాగ్రహణంబున సరి, యైనను అర్జునుండు రాత్రింబవళులు నిద్రాహారములు లెక్కించక మించి స్వయం కృషి పెంపు ప్రభావమున శిష్యులందరి కంటెను కడుంగడు మిన్నయంచుయేమని యడుగ, అప్పుడా జయద్రధుండు–

క. వింటిరిగా అర్జున నను
నొంటి మెయిం జంప జేసె నొక శపథమున్
కంటికి కనబడ కుండిన
వెంటాడియు ద్రుంతు నంచు పెద్దగ బలికిన్

వ. ఆ మాట కప్పుడు భీతిలితో మనమున నెంతయు–

క. ఖాతరు జేతువ నాతని
యేతరులై నోతోటి శిష్యు యెక్కుడు దలచిన్
భీతిల వలదని పలుకుచు
పోతరు నా అర్జునాఖ్యు పోతగ విడువన్

క. ఇందరు అందర ముండగ
కొందల మందంగ నేల కూడదు నీకున్
వందలు వేలును సేనలు
సందడి లేకుండ చుట్టి సహచర గణముల్

క. పొదువుచు నుండగ లేమా
అదుముచు నా పార్థు సేన్ల అటు నిటు దాకిన్
గుదుకొని కాచుకు నుండగ
మది భీతిల నేల నీకు మనుగొడ కొరకై

క. నేనుండగ నీకేటికి
తానంతన వాని గూర్చు తనియుచు రానీ
భీరుండవు గాకు మదిని
భానుండది క్రుంగకుండ భద్రత గావన్

వ. విప్వత్సుండు ప్రవేశింపరాని దురవగాహ బంధుర వ్యూహమ్ము పన్నించెద. కులధర్మమ్ము శిథిలము గాకుండ సమరము జేయుమని, మరియును మద్బాణముల మరుగున నిన్ను ఆ దేవతల కైనను చూడ తరము కాదు.

క. చేసితి యాగము లెన్నో
వాసిత ధర్మార్థ కామ భాసిత క్రతువుల్
నీ సరి లేరీ జగతిన
దోసం బిసుమంత కాని దోర్బలుడ వనిన్

క. వితరణ గుణ సత్శీలుడ
అతులిత దుర్వార శౌర్య అద్భుత వీరా
ఇతరుల వలె మృత్యుంజయ
సతమత మది భీతిలంగ సంభవ మగునే

క. దిట్టలు రాజ్యాధి పతులు
కట్టించుకు కోట లెన్నొ కడకేమైరో
మట్టిని గలయుట దెలియుమ
పుట్టిన వారెల్ల గతుల పోదురు గాకన్

వ. అని అనేక విధమ్ముల సృష్టి స్థితి లయ గతుల నెరిగించి చావుకు భీతిల్లుట సామాన్యులకే గాని నీ నా వంటివారికి తగదని యూరట బల్క–

క. ధృతి దూలగ శంఖధ్వను
లతులితమై మారు మ్రోవ అత్తరి నతడున్
మతిమంతత కురు సేనా
పతులందర తోడ గూడి పరుగిడ సాగెన్

వ. అని దెల్పుచు సంజయుడు ధృతరాష్ట్ర మహారాజుతో యిట్లు యిరుగడ సైన్యంబులును దైన్యంబు వీడి కయ్యానికి సన్నాహంబులు చేయుచు సింహ నాదమ్ములు చెలంగ కౌరవ సేనా శిబిరంబు లన్నియు ఉద్యుద్యుద్ధ సన్నద్ధులుకాగా., పాండవాగ్రజుండు పాంచాల మత్స్యయాదవ పాండ్య కేకయాది రాజలోకంబు లెల్లరం దగుమాటల నుత్సహించి విడుదులకుం జనజేసి అనిలస హితుడై ఉన్నెడ అచ్యుతుండు అర్జునునితో యిట్లను.

క. మును వెనుకల దలపోయక
అననౌనే ప్రతిన నాకు అనకుండంగా
మునుగా విని వారలు
తమ కనువుగ సరిజేసికోవ గడగుట మేలా

వ. మన వేగుల వారి వలన అంతయు గ్రహించితిని. వారు రేపటి యుద్ధమున జయద్రధుండు నీకుం జిక్కకుండ ఆచార్యుండు రాజు పనుపున వ్యూహమును పన్నగలడు. అందరొక్కటిగా జుట్టు కొని జయద్రధుం మనము జేరకుండ కాచి రక్షించ గలవారలు. కర్ణ దుశ్శాసనసౌబల ద్రోణకృపా శ్వద్ధామ భూరిశ్రవ శల్య సోమదత్త ప్రభృతు లెల్లరు ఒక్కొక్కరు గెలువరానిఘనులు. వార లందర ఒక్కటై యెత్తివచ్చిన అనుకొన్న కార్యమ్ము సాధ్యమ్మగు శక్తికి మించి శ్రమించిన గాని యీడేర్ప

దుస్సరంబు కాగలదన అర్జునుం డప్పుడు నవ్వుచు–

## అర్జునుడు తన ప్రతిజ్ఞా విషయములు దేవకీ నందనునితో దెల్పుట

క. వినుమా సైంధవు యీ నా
డిను డస్త్రాద్రికిని జేర నీయక ముందే
అనిలో జంపుదు నంటిని
అనుమానము లేక నాదు అనుభవ బుద్ధిన్

చ. ఎరుగుదు నెల్ల వారలను యేకము ఔచును యెత్తి వచ్చినన్
కురు గురు కర్ణ శల్య కృప కోటులు నందర జీల్చి చెండుదున్
విరియగ జిమ్ముచుం శరము వింతగ జూడను దేవ సన్నిభుల్
దరియుచు నా దురాత్ములను దార్కొని దూల్తును అంపవానచేన్

క. కావగ లేరా సైంధవు
ఆ వారలు యెందరైన ఆ కురు వీరుల్
నా విన పలుకులు దీర్చగ
నీ వుండగ నాకు దోడు నీరజ నయనా

క. సాధన మది గాండీవము
సాధించెడు వాడు పార్థ సారథి వౌదీ
సాధించెడు ధర్మావని
సాధన తంత్రజ్ఞ సిద్ధ సర్వోత్కృష్ణా!

క. నా ప్రతిన దీర్చకుండిన
నీ ప్రతిభయు బీటవారు నీకుం నాకున్
నిస్ పృహ వాటిల్లు నిజము
అప్రతిభులు పరిహసింత్రు ఆ కౌరవ్యుల్

క. అని సల్లాపము లాడుకు
తనియంగా నిదుర వోవ దక్షులు మరునా
డ్యనికిని సిద్ధంబు నవగ
చని రెంతయు ఉద్యమింప సమరోత్సాహుల్

క. ఈ లోనన భీమ ద్రుపద
కాలోచిత కార్య గతుల ఘన బలగముతో

ఆలోచనులై తమ పై
న్యాలను పురిగొల్పుకొంచు నరునకు తోడై

క. రథ గజ తురగాది చయపు
రథికులు పదియారు వేల రణ ధీరులతో
అధమము కురు ఒక్కొక్కని
వధియింపగ వలయు నంచు వసుధకు గూల్పన్

వ. ఇవ్విధమున అక్కురు సేనా వాహినులపై నిప్పుల చూపుల నెగడుచు ముప్పిరి గొను క్రోధ జ్వాల నెగయ జిమ్ముచు అంబర దవులన్ సంభ్రమింప బృందారకాది గణమ్ములు భయముగొని చింతాక్రాంతులవ వారిధులు సంక్షోభించె. వాయువు ప్రతిగమన వ్యాకులంబులయ్యె.కుల శైలము లు సంచరించె. మరియును అనేక ఉద్రేక ఉత్సాహములు పొడ జూపె. విశేషించికౌరవ వీర సైన్య ముల దారుణ వాత వీచికలు నలుగడలం విషమగతుల జరియించుటయు వినవిని ధృతరాష్ట్రుం డు సంజయునితో యిట్లను.

తే. మంతనము లాడి తమ మది మండి పడుచు
కోప రసవార్ధి మునుగుచు క్రుద్ధులౌచు
అచ్యుతుండును పార్థుండు అలమటించి
యెట్లు గడపిరి ఆ రాత్రి యిద్ధ చరిత

## శ్రీకృష్ణుడు పుత్ర శోకార్త యైన సుభద్రను ఊరడించుట

క. తనయుని మృతికై పొక్కుచు
అనునాయకి ఆ సుభద్ర అవనిన దొర్లిన్
మనమున పొగులుచు నెంతో
తన తనయుడు లేని బతుకు తనకేలనుచున్

క. సుడివడి యేడ్చుచు నుండగ
వడి యేతెంచియును పార్థ వసుదేవ సుతుల్
తడబడుచుం హత్తు కొనగ
ఒడి దూరియు నా చెలియలు ఓసరి యేడ్వన్

క. సమయానికి యేగి రటకు
కుములుచు నా కుంతి ద్రుపద కూతురు మొదలౌ

కమనీయులు శాంత పరుప
సముదాయించను సుభద్ర సత్వర గతుడై

క. ఉత్తర దలచుచు యేడ్చెను
అత్తరి నా కోడలంచు అయ్యో అనుచున్
బిత్తర బోవను యెల్లరు
అత్తా కోడంద్ర భాగ్య మడుగంటె ననిన్

క. పొక్కుచు బెక్కుచు నెంతయు
ఒక్కొక్కెడ యేడ్వలేక ఊర్పు దొరంగిన్
మిక్కుటమగు దుఃఖమ్మున
లెక్కింపరు అన్న పార్థు లిద్దరి నొకటన్

వ. అప్పుడు కృష్ణుండు చెల్లెలింజూచుచు జాలింగొని వేరు మాటాడనేరఁ బావ అర్జునుం జూపుచు–

క. చూడవె చెల్లీ బావను
ఆడెడు నీ సుతు డనికి నేగి అంతంబయ్యెన్
రాడని దెల్సియు గూడను
వాడికినిం యేడ్వనైన వచ్చునె చెపుమా!

వ. అని తానును దుఃఖమ్మును దిగమింగుకొనుచు–

క. విసవిస లాడుచు ననియెన్
కసుగాయను ద్రుంచు టదియ కౌరవ్యులకున్
విసమై కాటేయు ననుచు
అసదృశుడా పార్థ పాము అక్కస దీరన్

క. వీరత జూపుచు చంపియు
ధీరుండై శాత్రవులను దెప్పర పరచిన్
కారుణ్యాళుడు చనియెను
వీరుండా స్వర్గ సీమ వీధుల కెగసెన్

క. సుత సతి మాతా స్థితులను
అతులితవై రాజ్యమేలు అవనీశులు నీ

సుత పతి తండ్రులు అందరు
అతి మాన్యుడు నీదు బిడ్డ అందరి కంటెన్

క. కీరితి గొను బాలకునై
యీ రీతిని యేడ్వ దగదు యే వొక్కరికిన్
పారీణుడు నీ పుత్రకు
ధీరత కొనియాడుచుండు దీనత వోవన్

క. అసువులు గొని యా సైంధవు
వెస దునిమియు శిరసు దెచ్చి వెత దీర్ప నగున్
అసమానుండా తనయుని
మసి మాడ్చిన వాని జంప్క మానునె పనిగా

వ. అని అనేక విధముల నా అంగనామణుల సముదాయించిన పిదప మనసు చిక్కబట్టుకొని ధైర్యంబవలించి యుండునదిగాపల్కుచు ధర్మరాజాదులకుం బల్కి ధనంజయుం దోడ్కొని నిత్యము తా నొనర్చు త్ర్యంబకు నారాధనావిధిం నిర్వర్తింపం పూజామందిరము కడకుం గొనిపోవ, పార్థుం డు శుచిర్భూతుండై ఆచమించి ఆ పూజాద్రవ్యములతో సమస్తోపచార పూజనంబుల ఆజనార్ధను పూజించిన సంతసించి అర్జును నాడొక్క దర్భ శయ్యామధ్యమున నుండనియమించి నిద్ర గడంగు మని పల్కి వాసుదేవుండు దారుకుం వెంట రమ్మని ఆత్మ గేహమ్మునకుం జని నిదుర రామి అర్ధ రాత్రి దనుక ఆత్మ గతమ్మున విచారించుచు కొంత నిద్రించి లేచి దారుకునితో నిట్లను.

## అర్జునుని ప్రతిజ్ఞా విషయములు కొన్ని దారకునికిం జెప్పుట

క. మునుకొను కోపరసంబున
వినుకలిగా పల్కె నరుడు వీడుదె సింధున్
అని తానుగ ప్రజలు విన
విని వారలు యూరకుండ్రె వెరవున భీతిన్

క. సముచిత రీతుల వెదకుచు
తము దాముగ సింధురాజు తక్కుం గలయా
కమనీయులు తమకించుచు
సమరంబున వెనుక నుంప చాలగ ధలచిన్

క. నరు మాట నిలప నైతిన
సరి, నను నారాయణుడన సముచిత మౌనే

నర నారాయణు లొకటనలో

సరిచిర సురమునులు గార సంభవు లిలలో

వ. అను మాట నిజమగుటన మరియును హరిహర యేకత్వము స్ఫురించు నటుల అర్జునుని అలనిద్ర ఘటించుననదిగాదెల్పి వసుదేవ నందనుడు దారుకునితో ఆత్మ గేహమ్మునకుంజని మేను వాల్చుటయును.-

## కృష్ణార్జునులు స్వప్నములో కైలాసనాథుని దర్శించుట

వ. అట భీభత్సుండు తన ప్రతిజ్ఞాకార్యము దలంచుచు శోకమగ్న నిద్రావివశుండయి కలగనుట యు, నా కలలో కృష్ణుండు వచ్చుటయును, యిరువురును సైంధవ వధ గురించి ముచ్చటించు కొనుచు మున్ను పాశుపతమును గొన్న వాడవు గావున అర్జునా! దానిని పునః ప్రతిష్ఠాదానముగా వించుకొన ఆ కైలాసవాసు దర్శనార్థము ప్రమదగణ సంసేవ్య మానుండును పార్వతీ సహితుండు ను ప్రద్యోతన సహస్రప్రభా భాసమానుండును దివ్యోత్తమ గణసేవ్యమానుండును సురముని సంసే వ్యమానుండును అప్సరోగణ వృత్త గీతవాద్య శ్రవణానంద హృదయుండుగాశోభిల్లు ఫాలలోచనుం దర్శించి ప్రణవోశ్చారణ వేదవిద దండప్రణామములు ఆచరించిన ఇందుధరుండు ప్రసాద మంద స్మిత వదనారవిందుండయి యేమి కావలయు నన, పార్థుండు పాశుపతమును తనయందు పునః ప్రతిష్ఠతను (వరదానమును)గావింపుమని ప్రార్థించుటయును, దానిని శివుడు ప్రసాదింప, స్వీకరిం చి యిరువురును మహదానందమ్మున నిజసదనంబునకుంమరలి వచ్చుటయును, తెల తెలవారు సమయంబున ధనంజయుని స్వప్నాంతబయ్యెనని దెల్పవిని సంజయునితో ధృతరాష్ట్రుండు ఆ తరువాత యేమయ్యెనని వివరముగా దెల్పుమని అడుగుటయును. అనునిది.

**శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ విరచిత -: శ్రీమదాంధ్ర మహాభారత ద్రోణ పర్వ ద్వితీయాశ్వాసము :-**

# శ్రీమదాంధ్ర మహాభారతము
## ద్రోణ పర్వము – తృతీయాశ్వాసము

**శ్రీ** కమలాలయ సుదతీ
వాక్కమల పుష్ప పూజ వాగ్విభవుండా
చేకూర్పుమ ధీర మధు ర
సాకర మహనీయ యుక్తి సదమల కీర్తీ!

వ. దేవా! జనమేజయుడు వైశంపాయన ముని నడిగినట్లు సంజయునితో ధృతరాష్ట్రుండు పార్థ కృష్ణులు–

### అర్జునుడు స్వప్న వృత్తాంతమును ధర్మరాజుతో చెప్పుట

క. రాతిరి కలలో హరు గని
యే తీరున చేయ దలచిరి యిద్దరు అనుచున్
ఆతురుడా ధృతరాష్ట్రుడు
చేతో మోదంబు గూర చెప్పుమటంచున్

వ. అడుగుటయును అతండప్పుడట్ల, ప్రభాతంబగుటయు–

క. సందడి గొను పరిచారక
వందిమాగధ నృత్య గీత వాయిద్య తతుల్
మందర మధురముగా విన
సుందరుడా ధర్మరాజు సోదర యుతుడై

వ. మేలుకొని తగువిధముగా కాల్యందిన స్నానాదులు నిర్వర్తించి ధౌతవస్త్రములు ధరియించి దేవతా కార్యములు ఒనరించి అంగ రాగ పరిమళ గంధమ్ములు నలంది మాలికా భరణుండయి అగ్ని కార్యంబులు నిర్వర్తించి విప్రులకు దానాధికము లొసంగి వారల ఆశీర్వాదములు గొని యే నుంగు మొగశాల గడచి సభా మంటపము జొచ్చియుద్ధ సన్నద్ధుండై యుండి ఆలోచించుచుండ దౌవ్వారికుడు వచ్చి–

తే. వచ్చె దామోదరుండన నుత్సహించి
తోడి తేగను పలుకంగ తోడ గూడి
ప్రీతి పాత్రులు యెదురేగి ప్రీతి దేర
ఆసనంబిచ్చి కూర్చుండ నొగ జేసి

తే. ఆదరంబున ధర్మజుం డతని తోడ
సముచితాలాప సంభావ్య భాషలందు
బావ నిదురించి తే నిన్న భద్ర గతిని
అనగ గాకేమి సంతోష మనుచు బలికి
కలయ జూచుచు అటు నిటు కన్నుగవతొ
అనుజు లందరు రానైరె ననుచు బల్కె

వ. అట్టి యెడ అప్పుడే అడుగిడుచున్న భీమ నకుల సహదేవులును సాత్యకీ ద్రౌపదేయులును ఘటోత్కచుండును మరియును మత్స్య పాంచాల మాగధ కేకయులును కొలువు ప్రవేశించి ధర్మ రాజును జనార్ధనుంజూచుచు సౌహార్ధతం బల్కి వారల అనుమతంబున ఉచితాసనంబుల ఉప విష్ఠ లగుటయు కృష్ణుండు సాత్యకిని నిజాసనంబున కూర్చుండ జేసుకొనిన తరువాత వారలు వినుచుండ శ్రీకృష్ణ పరమాత్మతో ధర్మనందనుండిట్లను.

తే. అగుదు వన్నిట కీవయే అబ్జనాభ
చిన్ని ప్రాయాన పడినట్టి వెన్ని పాట్లొ
లక్క యింటను జూదమ్ము లాడినపుడు
యెట్లు గడుపుదొ యీ రోజు మిట్టి పడగ

వ. అర్జునుం డాడిన శఫదము నీది కాదు. మాట దక్కింప గలవాడ మర్మమేర్చి. చిన్నబావను కాపాడ చెల్లు నీకు. అత్త బిడ్డల మము దల్చు అభయ వరద. అనిన ఆ ధర్మజున కచ్యుతుం డిట్టు లనియె.

తే. అభయ మంచును అనబోకు ఆర్య కులుడ
ధర్మ సంస్థాపనార్థమై ధరను బుట్టి
చిన్ని బావను కాపాడి చెలగి మిగుల
భారతావని ధర్మమ్ము పాదుకొల్తు

వ. అను సమయంబున ధనంజయుడు వచ్చి అన్నకు నమస్కరించిన వానిం బిగియారం కౌగలించుకొని యుధిష్ఠిరుండు అర్జునునితో యిట్లను.

మ. విను మీ బావను విశ్వసించు మదిలో విశ్రాంతి చెన్నొందగా
అనిలో కౌరవ వీరులం దునిమియుం ఆ ద్రోణ సైన్యంబులన్
జనకిం సైంధవు నేల గూల్తు వనుచుం జేకొట్ట దేవాసురుల్
తనుగా దెల్పెను దేవకీ సుతుడు తా సంతోష మేపారగాన్

వ. అనుచు దీవించ నప్పుడు పార్థుండు–

మ. అనియెం అప్పుడు అందరుం వినగనుం అన్యోన్య సౌహార్ధతన్
వినిచెం నిన్నను రాత్రి నాదు కలలో విశ్వాత్ము దర్శించితిన్
తనతో బావయు వచ్చెనా దనుచునుం తథ్యంబు దీర్పాంగన్
మునుగా దెల్పియు దెల్పగా మరచితిం మూర్ఖుండ దీనాత్ముడన్

వ. తా గన్న కల సవిస్తరముగా నొక్కి వక్కాణింపుచు ఫాలలోచను కరుణ మున్ను బడసిన పాశు పతమును నాయందు పునః ప్రతిష్ఠితము గావించుకొంటి ననియు జయము తథ్యంబనియు తెల్పి న, కొలువున నున్న వారెల్లరు విస్మయ ప్రమోదాంతః కరణు లగుచు వృషభవాహను ననేకవిధము ల కీర్తించుచు చేయెత్తి మ్రొక్కుచు పొంగి సంగరరంగ సన్నాహులయి వెడలి–

క. వివిధాయుధ సంపత్తుల
రవితేజులు నగుచు మెరసి రణవిధి గతులై
కలియం పగర జనంబుల
కువ కువ లాడుచును దూక కురుసేనలపై

క. చతురంగాయుధ సేనలు
అతి ధీరత రథము నెక్కి అర్జున కృష్ణుల్
ధృతిమంతత రణ భూమికి
నుత కీర్తన చారు వినుత నుత్సాహులునై

క. ఆ సాత్యకి చెంత కరిగి
నీ సాహస మది తెలియగ నీయగ వలయున్
యీ సమరావని ధీరా
ఆసటగా ధర్మజునకు అండగ నుండన్

క. వినుమా సైంధవు వధయును
అని ధర్మజు రక్షణమ్ము అనునివి రెండున్
పనులివి దెలియంగ నౌగ
జనియెద నే సైంధవు దెస జాగృత మౌచున్

క. నీవీ మురహరి యిర్వురు
తావలురై మాకు నుండ తక్కుల కేర్కిన్

మా వలనం జూడ దరమె
దేవోత్తము కైన గాని తీరదు తెలియన్

వ. అస్త్ర విద్యా గురుండగు నా ద్రోణాచార్యుని విలువిద్యా పాటవ పరాక్రమములు లోక విదిత ములు. నీవయెరుంగుదు. ఆఆచార్యుండు కౌరవేంద్ర దర్యోధనున కిచ్చినమాట చొప్పున ధర్మజుని పట్టి యీయ, నిజ సైన్యంబుల నలంకరించి వ్యూహమును పన్నిన వాడు–

క. నే నా ప్రతినను దీర్పను
సేనా వాహినుల తోడ చేరుదు ముంద్గా
రానేరదు సైంధవు తా
నే నాడును ముందు కుర్కి యెంతయు భీతిన్

క. ఆతని వెనుకకు ఉంచుకు
చాతురతం వ్యూహ మేర్చి సమరము జేయన్
జూతురు ఆచార్య కులులు
ఆతురులై చూచు చంద్రు అరుణుని దెసగాన్

క. అని పల్కిన విని యుల్కియు
అనియెం ధృతరాష్ట్ర విభుడు ఆ సంజయునితో
మన యోధము గురు సేనుడు
పనిగొన రా ధర్మరాజు పట్టను అనిలోన్

వ. అనుటయు ఆ సూత నందను డంబికా తనయుతో యిట్లను.

క. ఇపుడీ విధముగ మదిలో
తపియించిన లాభమేమి తలపవు అపుడా
అపురూపపు పాండు సుతులు
విపినంబుల కేగునాడు వీనుల వినుచున్

వ. ఇప్పుడీ విధముగా బలుక నగు మర్మమేమో ఊహింప లేకుంటి ననుచు–

క. ధర్మజు పట్టియు నెటులో
మర్మోక్తుల జేర బిలచి మంచిగ పలికిన్
ధర్మం బెంచక మదిలో
నిర్మూలించంగ నేమొ నిచ్చగ దలుతో

వ. ఆది నుండియు నీ సుతులు పాండు పుత్రుల యెడ ద్వేష భావనులై –

క. అక్కస గక్కుచు మది
యెక్కించగ నైన నాడు మోసంబనవే
లక్కను గాల్పించ నవరె
దుఃఖితులుగ జేయ నెంతొ దుర్నయ బుద్ధిన్

వ. మీ రెన్నో మాయోపాయములు జేయ నైనను పాండవుల యెడ ధర్మమ్మును దైవమును యుండె కావున–

క. జయమొందె నెగడు వా రప
జయ మనునది యెరుగ రైరి చతురత మెరయన్
జయతుం డర్జున విజయుడు
జయ శబ్దము మారు మ్రోవ జగములు నిండిన్

వ. ఈనాడు గురుడు పన్నిన మొగ్గరమును జీల్చి చెండ నుద్యుక్తులై వచ్చు వారలలో ధర్మరాజు వెంట సాత్యకి భీమ నకుల సహదేవులతో పాటు విరటు పాంచాల కేకయ సేనా దళంబులును ద్రౌపదేయ దృష్టద్యుమ్న ఘటోత్కచులును కాననగుచున్నవారలు. కపిధ్వజారూఢుండై అరదమున పార్ధ సారధులు రానైరి. గాండీవ ధన్వుండు తా పల్కిన మాటమరచువాడా?పుత్రశోకాబ్ధిని ముని మైమరచి యున్నవాడా? కృష్ణుండును అల్లునికై వగచుచు చెల్లెలు సుభద్ర యెట్లున్నదో? ద్రోణుం డును శిష్యుండును వారలనిన మాటలు ప్రతినలు చెల్లించు కొనలేరా? ఆడిన మాటగా గురుండీ నాడు ధర్మజుని పట్టగలడా? ఏది యెట్టులకానున్నదో ఆ పరంధామునకేయెరుక. అనిసంజయుం డు మది నూహించి ధృతరాష్ట్రునితో పల్కుటయును.అప్పు డతండు–

క. మది దలపుదు మన వారలు
పదు రొకటై కూడి సేన పదిలము గాగన్
అదె నా ద్రోణుడు కర్ణుడు
కదియం యెటు గూడి రొక్కొ కౌరవ నాధుల్

క. అనివిన మురియగ సంజయు
డనెనా కురు వృద్ధు తోడ అక్కజ పడులా
అని దూకగ రా సైంధవు
పని గట్టుకు దాచ నౌచు పలికిరి అందర్

క. వెరువకు సైంధవ అనుచును
కురురాజ్ దుర్యోధనుండు కుంభజ సుతుడున్

కురు సేనా వ్యూహ కరులు
తరిమెడు ఆ పాండవులను తలగకు మదిలోన్

క. రావల దనికిం ముందుకు
యేవలనను మరువరాదు యేతరు నర్జున్
ఆవల కాచే యుండును
కావలుడై యుద్ధ భూమి తలగడు సుమ్మీ

వ. అని పల్కు సమయమ్మున కుంభ సంభవుం డేతెంచి నీవునూ నీ సైన్యంబులునూ–

క. ధీరుం డశ్వద్ధామయు
భూరి శ్రవ శల్య కర్ణ భోజాధిపు డా
చారి కృపోద్ధతు వృష సే
నా రణ రంగావ నీశు లందరి గూడిన్

క. ఉండుమ సాయుధ సేనా
దండులు నీ చుట్టు నుంద్రు దార్కొని చెండన్
మెండుగ నా అరి గుండెల
కండల రుధిరమ్ము గార కదనావనిలోన్

వ. మన బలగమ్ములలో మేలైన పది వేల మత్త గజంబులును ముప్పది వేల రధాయత్త సైంధ వాశ్వములును రధికసారధులును శస్త్రాస్త్ర చయంబును లక్ష మంది అరి వీర భయంకరోద్దండ గద ఖడ్గ చామర చాప బల్లిదులును గైకొనుండు. నా గూర్చు మోహర క్షేత్రమునకు యోజన త్రయ దూరమున కలయం బలిసి నిలువుండు. అట్లైన ఆ హరిహరాదులలైనం మీవంకరానేరరు. పాండవులని నెంతటి వారనిన ఆతండు వెసమాని ఆ రధికవరుల మధ్యకుందూరిన భారద్వాజుం డు చౌషష్ఠీ గౌవ్యూతీ చతరస్థలంబున అనన్య అతి సామాన్య శకట వ్యూహమ్మును నిశ్ఛేదముగా పన్ని, దాని కిరు ప్రక్కల గర్భ వ్యూహ పద్మ వ్యూహములను బన్ని లోని కేగుటయేగాని తిరిగి రాలే కుండునట్లు ముఖ సూచిక లేర్పరించి తద్వారముల కిరు ప్రక్కల కృతవర్మ కాంభోజ శూరసేన కురుసేనా సహస్రంబుల మధ్య తానును కురురాజును ఉండు నట్లొనర్చిన అద్దానింగని ఖేచరులు అద్భుతాశ్ఛర్య చకితుల రగుటయు అందరు చూచుచుండ–

## ద్రోణాచార్యుని నాలవ నాటి యుద్ధము

క. మునుకొని యా దుర్యోధను
అనుజుం డరుదెంచె నపుడు అర్జును దాకన్

పెను మూకతొ రణధీరుడు
తనుగా దుర్మర్షణుండు తమ్ముల తోడన్

క. వెంటం తోడుగ కౌరవు
లంటుచు వే వేల సేన లక్ష్యా స్త్ర విదుల్
వెంటాడగ భీమాదుల
వింటులు వివిధాస్త్రు లేసి వీరత జూపన్

క. వారల కందర కల్లంత దవుల
మారణ ఆయుధ ధనుధర మహితోద్ధతిమై
ధీరులు ద్రుపదుని సేనలు
చేరం జని అరి సేన నెల్ల జీల్చుచు చెలగన్

క. సాల్వుడు మేకొని రాగా
నల్వంకల గూడి ద్రుపదు నవయగ జేసిన్
విల్విరుపన నతడు సారధి
నల్వంకల జూచి బిలువ నకులుం డంతన్

క. తనదౌ సేనల తోడుత
చనియా దుర్మర్ష సాళ్వ సాయుధ తతులన్
కినియుచు నాపిన మూకల
వెనుకాడక చెలగి ద్రుంచె విశిఖోజ్వలుడై

క. అపుడా దుర్జయు కెదురై
కుపితత దుర్మర్షణుండు కౄరత పెలుచన్
విపులంబగు గర్వోన్నతి
కపి కేతను కెదురు నిల్వ కార్ముక మంటిన్

క. దరి జని యా దుర్మర్షణు
తర మెంచక వస్త్రి పొమ్ము తలపడ ననిలో
తెర దీయుచు ముందు కురికి
శర చాపము యెత్తి వేగ సమరోద్ధతువై

క. తొలగుము లెదా జత్తువు
నిలువం గలవే యెదురుగ నమిషము నైనన్

అలతిగ దలచితె మదిలో
తొలి ముద్దగ వింటి కెగరి దొరకొందు వనిన్

క. పెక్కురు గలరని బలగము
నిక్కుచు మీరెల్ల గూడి నిలువం గలరే
ధిక్కారత మిమ్మెల్లర
నొక్కడ విల్లెక్కు పెట్టి వొరుగగ జేతున్

క. అనవిని వారంద రొగిని
మునుకొని ఆ పార్థు జుట్టి మోదితు లగుచున్
అని గురియగ శర ధారలు
జనితోద్ధతి అర్జునుండు చయ్యన నారిన్

క. సంధించెను వాయు శరము
బంధించను జుట్టు ముట్టి భరమై ధూళుల్
అంధత్వము దోప కనుల
దుంధిలమై సైన్య మెల్ల దూలచు పడగాన్

క. ధూసర మయమై పర్వగ
వేసరిలుచు సర్వ సేన పేరిన భీతిన్
ఓసరిలగ దిశల కొనకు
ఈ సరి లేడస్త్ర విదుడు యెందును వీడ్కిన్

క. తరలిరి దుర్మర్షణుతో
కురుసేనలు అవల కవల కూడగ లేకన్
విరమించుకు సాళ్వుండును
తరి కాదని మనము లందు తమకము లుడిగిన్

క. సూతుని తనయుం డప్పుడు
యేతరుడై ముందు కురికి యెల్లరు జూడన్
పోతరుడై కురు రాజును
లేతి గొనక నొడ్డి నరుని లేవక కావన్

క. కూడియు నాచార్యు దెసగ
వేడిమి జూపించ మిగుల వివ్వత్సునిపై

పోడిమి కెక్కుచు దలపడి
వాడి మయూఖములు బరపి వదలక బోరన్

క. తెగి యోడు రుధిర ధారలు
మిగులంగా నేల బారి మేనులు వడకన్
వెగడొందుచు కూడ నవని
దిగులొందెడు యెంతగానొ దివిజులు గూడన్

క. ముక్కలు కాగా రధములు
మిక్కుటమగు అశ్వసేన మేదిని గూలన్
లెక్కకు మిక్కిలి గజములు
దిక్కుల దూలంగ సేన దీనాననుడై

క. ఇరుగడ సేనలు యెన్నో
తరిగెను ఆ నాడు గురుని దరియగ లేకన్
పోరి పోరి పోయిరి పాండవు
లరి సేనల ద్రుంచి మిగుల లయకారులునై

వ. అట్టి మహా సంకుల సమరము జరుగు నెడ దుశ్శాసనుండు తలపడి-

క. ధర్మజు అనుజుం భీముని
దుర్మద గర్వోన్నతుండు దుశ్శాసన దు
ష్కర్ముడు రా రమ్మని దిశ
మార్మోగగ బిల్చె ననికి మార్కొన పెలుచన్

వ. అంత-

క. ఆయుధ గదుడా భీముడు
సాయుధ సేనలను డించి సాహస మెసగిన్
నాయన నా దుశ్శాసను
నేయగ గద తోడ మోదె నిర్దయు డగుచున్

వ. దుశ్శాసనుండును తన గద తోడ నాతని ఢీకొన కొంత వడికి ఆ గదాసంకుల ఘాతముల దిశలు మార్మ్రోవచతురంగ వాహినులును నిశ్చలురై చూచుచుండ రణస్థలి నుగ్గునుగ్గుగా బండల న్నియు పిండియయి కండలు కదులిడి గుండెలు గుభిల్లుమన రెండైరావతములట్ల కర భుజ దండ లు తొండంబులుగా జుట్టు కొనుచు మల్ల యుద్ధము సల్పుటయును మరియు కరి తురగ నికరం

బులు వికలములుగా విజృంభించుటయును ఆతని సంరంభమ్ము సైరింప నేరని అప్పాండవ మధ్య ముండు తలకొని భీముని కండగా నిలచి శరపాతంబులచే నిలువరించి దుశ్శాసనుం పరికించి –

చ. నిలు నిలు దుర్మదాంధతను నిక్కుచు వస్తివి యుద్ధ భూమికిన్
తులువ తనంబునం మిగుల దుర్నయ బుద్ధిన దూలనాడియున్
కులసతి వల్వ లూడ్చు తరి కూర్చొని యున్నది చేత కాకనా
పలికన మాటగా అనుజు పల్కిన పల్కుల ధర్మ మేర్చుచున్

చ. ఇక నిపు డెట్టు బోయెదవు యెవ్వరు దిక్కని యోజ సేతువో
ముఖమది మాడ్చుకో నణచు మోసము పోతని మానసంబునన్
తిక మక లాడు దుఃఖమున దిక్కులు నల్గడ జూతు వెఱ్ఱివై
రికరిక గాదు గెల్చుటది రిత్తను బుద్ధిన యేడ్చుచుంటివో

వ. అని పల్కుచు–

క. పొమ్మిక జూడకు నా దెస
కిమ్మన కుండుటయ లెస్స కీడది దప్పున్
రమ్మని పలచిన కూడను
నమ్ముము జావగను వచ్చి నాశనమౌదో

క. బతికుండిన బలుసాకని
మతిమంతత బుద్ధి వొచు మా దెస రాకన్
సతి సుత పుత్రాదులతో
ధృతి దూలక మెలగు పొమ్ము దురితము పడకన్

వ. ఇదిగో యిటులే యగునని నీ కొడుకు పెడ తలయు వెన్నునం యిరువది తూపులు గ్రుచ్చిన ద్రొబ్బిన తిరిగిచూడక ఆ ఆచార్యుం జూచుచుబారె, నప్పుడు భీభత్సుండును సైంధవుడెటనున్నాడో యని మది పరికించుచు మొగ్గర మొనం జూచుడు అందగ్ర భాగమున నున్న అగ్గురు ద్రోణులంగ ని నమస్కరించినిలచి కృష్ణు ననుమతంబున చేతులు మొగిచి యిట్లనియె.

### ద్రోణునిచే అనుమతిం గొని మొగ్గరము జీల్చ జొనుట

చ. గురు నిను దైవమంచు మది కూరిమి గొల్చిన శిష్య శోభితున్
మరువక యుందు నిన్నెపుడు మామక జేరను మొగ్గరంబు వే
దురుముదు సైంధవుం అనిన దోవకు అడ్డము నిల్చి కాతువో
కురువుల దుర్నయంబులను కూకట వేళుల ద్రుంప నెంచితిన్

క. కరుణాళుడవై బ్రోవుమ
ధర నేలను దయను కొనుమ ధర్మోద్ధరణన్
శరణాగతి వలె జూడుమ
వరజనితా సత్య ధర్మ భరణా నన్నున్

క. నను నశ్వద్ధామను నొకట
తనియంగా బెంచినాడ ధన్యత గూర్పన్
వన జన నాథుని కైవడి
మనసిజ నిస్వార్థ పరుడ మహనీయ గుణా!

వ. అనవిని ఆ అస్త్రగురుడు అభిమాన ధనుండై అనేకవిధముల చింతించి చూచి యతని–

క. చిరు నగు మోమున జూచుచు
అరుదెంచితె నన్ను దాటి అరుగుదె అనుచున్
శర సంధానుం డగుచును
విరజిమ్మెను అంప వాన విప్వత్సునిపై

క. నరుడును నారాయణుడును
వెరగొందుచు తొట్రు పడగ వెడ జూడ్కులరై
తరిగొని జూపులు నిగుడుచు
కరుణేమియు లేక వారు కదనోన్ముఖులై

**అర్జునుడు మొగ్గరముం జొచ్చుకొని పోవుట**

క. శర వేగపు గతి మీరుచు
అరదము నడుపంగ నభవు దద్భుత రీతిన్
గురు శరముల ద్రుంచె నరుడు
చెరి సగ ఆకాశ మధ్య చేరగ మున్నే

క. పరిపరి దలచుచు గురుడును
వెరగొందక మరల మరల వివిధాస్త్ర తతిన్
విరజిమ్మెను దిశలు వెలుగ
వెరగొందుచు ఖేచరులును వింతగ జూడన్

క. గురు డివ్విధమున చెలగగ
నరు హరి మేనులు వణకగ నాయను రీతిన్

శర ధారలు గురిపించుచు
నరు డేసెను గురుని విల్లు నడిమిని దునియన్

క. ఆ లోననె గురు నస్త్రము
లీలగ నరు దాక వచ్చె లేశము దప్పిన్
మేలగుచును నింగి కెగసి
వాలాయన శిడము నంటి వసుధకు రాలెన్

వ. ఇవ్విధమున ద్రోణ గురు శిష్యుల మధ్య భయంకరాస్త్ర శస్త్ర సంపాతన భూ నభోంత రాళమ్ములు పిక్కటిల్ల-

క. కులిశము తాకున కొరిగిన
కుల పర్వత శ్రేణు లనగ కూలిన గజముల్
చెల ముడిగిన అశ్వ రథులు
విలవిల లాడుచును సేన వివశులు అగుటన్

క. నరు నడ్డను ద్రోణ గురుడు
గురు నడ్డను అర్జునుండు ఘూర్ణిలు రగుచున్
హరి హరులను దలపించుచు
కురిపించుచు నంప వాన కుపితులు అగుచున్

క. బంధించను ధర్మజు నని
సంధించగ సింధు భూపు శస్త్రా స్త్రములన్
రంధికి దిగి గురు శిష్యులు
బంధులతో యుద్ధ భూమి పరుగులు పెట్టన్

క. అరి మూకల సైంధవు గన
నరు కనులవి నిగిడు చూచు నల్గడ ననిలో
కురు సేనలు గురు వెంబడి
తరి గొని ధర్మజుని బట్ట తమకింప నొగిన్

వ. అనేకానెక ఆయుధములతో చతురంగ సేన ముప్పిరి గొని యిరుగడ వందలు వేనకువేలుగ అంగము లొలయగ ఛిద్రమ్ములౌ ఖండ మొండెము లడ నెడ రుధిర ధారలు కారం, ఇదె పనిగా దనుచు దలిచి అచ్యుతునిం పరికించుచు విష్వత్సుం డిట్లను.

క. పుత్తిన యిటులీ అనిలో
రిత్త గదా కాలయాప్న రెక్కలు అవియన్
యెత్తెరగున ఆ సైంధవు
నెత్తిన చెయి వేయనౌనొ నేర్పున జెపుమా!

క. అనవిని అర్జున రథమును
వినుమా నీ మాట చొప్పు వెడలగ జేతున్
చనుమా దూకుచు ముందుకు
కనుగొని సైంధవు దెగగొన కడువడి వేగన్

క. అని సైంధవ జవనాశ్వము
జనితోద్ధతి ముందు కురుక చతురత దోలన్
వనజాక్షుని జవ సత్వత
అని జొరెనా దివ్య రథము ఆకశ వీధిన్

వ. అటులా మొగ్గర మధ్యంబున కనూహ్యముగా యేగుదెంచిన ఆ రథాశ్వకుల సామర్థ్యంబుల కాశ్చర్యచకితులగుచు నా దుర్యోధన సైన్యంబులు సముద్దండ మండితమునై ఆ యర్జునరథ రథ్య సారథులం జుట్టి ముట్టి –

క. పట్టుడు చుట్టుడు నంచును
అట్టిటులం జూచు చుండ అరదము నంటిన్
యెట్టుల జొరబడి వచ్చిరొ
చుట్టుం ఆ పాండ్వ సేన చూపుల దవులన్

క. విరి తూపుల సరి దాకుచు
పరిగాయుధ ఖడ్గ ధరులు పదివేల్పైగా
కరి యూథమ్ముల తోడన
కురియను బహు అంపవాన గ్రుమ్మరి కురులున్

క. గురుతర యోద్ధతి మెరయగ
తర మెంచక శాత్రవులను తమకము తోడన్
విరచుచు బహువిధ ఆయుధ
కరచాలన చూపి రెంతొ ఖడ్గాస్త్రములన్

క. గురుడును అశ్వద్ధామయు
కరి కర పాండవుల నడ్డ కౌరవ తతియున్
తురగాధిప సేనానుల
దురితుండా ద్యుమ్ను డడ్డె దుస్సహు డగుచున్

వ. పార్ధ సారథుల రథచక్ర రక్షకులుగా పాంచాల కుమారులతో యుధామన్యుడును ఉత్త మౌజుండును రాగా కురుసేనా నికరు లగు కృతవర్మయు కాంభోజ శ్రుతాయువులు తమతమసాయుధ బలగమ్ముల వెంట నంటి రా కపికేతనుడా కవ్వడి తేరు వెనుక వేదికాధ్వజ రధారోహణుండై కలజభవుడు రాకయుం గని ఉత్సాహులై రెట్టించిన తమకమ్మున పాండవ వీరులం కేకయ నారాయణ గోపాల ప్రభృతులు పొదువ యెవ్వరెట్లు పొదివినం ప్రతిజ్ఞా తత్పరుండగుపాండవ మధ్యముండు–

క. సరసున జొరు సామజమై
గురు మొగ్గర మెల్ల కలచి కురు నృప సేనల్
వెరగొందగ దరిమి దరిమి
కరి తురగాధిపు నెల్ల గడచుచు నేగన్

క. ఎట కేగిన అట నెదురై
నిటలాక్షుని వరదు నంటి నేగుచు గురుడున్
పటుతర వారణ విదుడై
యెటు లైనను ధర్మ తనయు నేర్పున బట్టన్

క. నానా విధ అస్త్ర చయము
వానలుగా కురియ జెలగి వాసవు సుతుపై
యే నూరాస్త్రము లొక్కట
తా నేసెను బాధిలంగ ధర్మజు డడలన్

వ. దానింగని పాండవానీకములన్నియు భీతావహులై హెూరెత్త కౌరవవ్రాతములు జయధ్వని శంఖారావమ్ములూద వసుదేవ నందనుని సూచన కనుగవం పరికించిన గాండీవధన్వుండు ఆ –

క. అమ్ముల నన్నిటి కట్టగ
సమ్మిట పోటట్ల నేసె సమయోచితుడై
సమ్మోహన అస్త్ర కలన
ద్రిమ్మరి పో ఆకశాన దేరుచు నెటకోన్

వ. ఆ తరి ఆచార్యుని వెంట వచ్చిన కృతవర్మ శ్రుతాయు భోజ కాంభోజు లా పార్థుని నంటి లంకించుచు యుధామన్యుల ఉత్తమౌజులు దగుల్కొని–

క. కదియుచు సేనల తోడన
పది పదులుగ తేప తేప వదలుచు నమ్ముల్
వదలకనె వారు వీరును
గుదిగొని పోరాడి రెంతొ ఘూర్ణిలు రగుచున్

వ. కృతవర్మ చొచ్చుకొని వచ్చుటంగని గురుడు సేనాముఖ రక్షణమునకు వెడలుటయును–

క. పార్థుని నంటుచు వర్మయు
సార్థతకై పోరి పోరి సాహసు డగుచున్
దూర్థత చెలగుచు రణమున
వ్యర్థుండయి మూర్ఛ దోగి వసుధను బడియెన్

వ. కాంభోజ శ్రుతాయుధులు అర్జున రథమును అడ్డుచు యిన్నూరు శరంబుల చక్రములను నిన్నూరు సాయకమ్ముల రథాశ్వ టెక్కెంబుల గూల్చనేయ నన్నూరు బాణంబుల వింటిని గురి జూచి వదలు రథిక సారథుల నొంప నుంకించ, క్రీడి వారిరువురి తూపుల నెల్ల తన దశ దిశ విస్తరణా స్త్రంబున పదివేల తూపుల నొక్క పరి సంధించిదూల నేయుటయును. మరియు మారణాస్త్రము ప్రయోగించి నేలం గూల్చుటయును.

### శ్రుతాయుధ ప్రముఖులు అర్జుననితో బోరి నిహతు లగుట

క. జొచ్చి శ్రుతాయుధుడా వి
వ్వచ్చుని యెదురుగను నిల్చి వచ్చితి నిదె నా
పెచ్చిలు ఆయుధ గద విధి
నిచ్చలువై గూల్దు వవని నిశ్చయ మనుచున్

క. విరథుం జేయు తలంపున
అరువది యా రమ్ము లేసి అరదము పైనన్
దురితత చెలగుచు నెంతో
కురియుచు బాణాగ్ని శిఖలు గ్రుమ్మగ నరుపై

వ. తానును తనసేన ఐదువేలును ఒక్కుమ్మడిగా ఆ పాండునిపై కెగయ కినిసి పార్థుండు ఆ శ్రుతాయుధుని–

క. వింటిని గురి చూచి విరచి
కంటికి కననీయకుండ కార్ముక మంటిన్
దంటులు ఆ సేన లనిన
కుంటిగ కూర్చుండ నౌగ కూల్చెను నరుడున్

వ. అప్పుడు వేరొక చాపము నంటియు శ్రుతాయుధు డొంటిమెయిం ధనువునెత్త నిప్పులు గురియుచు కన్నుల నప్పాండవు నెదుట నిలిచి గుప్పించెను వేనవేలు నొప్పించుచు చతురంగ సేన్ల నాయను రీతిన్.

ఉ. సారధి నంటి అశ్వముల చాలగ దూలిచి దుర్నిరీక్షుడై
పారగ దోలియుం గజము పాయగ జీల్చుచు నల్గెలంకులన్
భూరి గదాభిరాముడయి పొంగగ కౌరవ రాజరాజులా
ధీర గుణోన్నతుం బొగడ దీప్తుడ అర్జును పారదోలగాన్

వ. ఆతడు వరుణ తనయుం డనియు ఆ గద వరుణ దత్తం బనియును దీని ధరించినవాడు ఆయుధ రిపుల కజేయుం డగుననియు నిరాయుధులపై నెత్తిన మరలి వచ్చి నాతనినే బరిమార్చు ననియు పెద్దల వలన వినినదియు నైన-

చ. మరచినవాడు గావలయు మార్కొని పోరున ఇంద్రసూనుతో
వెరవున యోజ సేయకనె వీరతకొద్దియు ధీర చిత్తతన్
తిరముగ గూల్చుచున్న నౌగ తేరున ఊరక యున్న కృష్ణుపై
చిరముగ నంటె నా గదయు చిత్రము యేమొకొ పూలమాలయై

వ. ఆ పార్ధ సారధిని కంఠమున వెలుగొంది తత్తక్షణంబ అశనిపాతమై వచ్చి ఆ శ్రుతాయుధుం దాక కొండ కూలి నట్లతండు నేల గూలుటయును తత్సేనలు భయభ్రాంతులై నలు దిక్కులం బడి పారిపోవుటయును-

క. కడు ధీరత కృతవర్మయు
వడి లేచుచు మూర్ఛ దేలి వచ్చితి నిదె క
వ్వడి యేడీ రా రమ్మని
తడబడకం బిలచి నిలచె తన సేనలతోన్

వ. అట్లు మరల వచ్చిన ఆ కృతవర్మను యెదుర్కొన తేరును మరలింపు మన వసుదేవ సుతుండు-

## అర్జునుడు కృతవర్మను గూలనేయుట

క. కృతవర్మాదుల కెదురుగ
అతి వేగమ్మున రథమును అనుకూలముగా
ధృతి దూలెడు వర్మాదుల
కతి చేరువ గాగ నుండ గడగుచు దెచ్చెన్

వ. కాంభోజ శ్రుతాయువు లిరువురును క్రీడి మారణాయుధములకు బలియైరని వినికృత వర్మ మండిపడుచు పార్థుని–

క. అరదము హయముల రెంటిని
విరిచెం ఘన శరము లేసి వివ్వత్సునిపై
కరి తురగాధిప సేనల
తరుముచు వెంటాడి జీల్చె దయహీనుండై

వ. అప్పుడు పర్జన్యుండై అర్జునుడు –

క. శరధారలు గురిపించుచు
తరమెచ్చుగ అస్త్ర గతులు ధగధగ మెరయన్
దరియుచు నా కృత వర్మను
వరుణాస్త్రుల వెంట దరిమి వసుధకు రాల్చెన్

వ. ఇవ్విధమున సైంధవునిం ద్రుంతునని శఫదమ్ము గొన్న గాండీవ ధన్వుండు శ్రీకృష్ణ పరంధాముని సారథ్యంబున ద్రోణాచార్యుడు పన్నిన మొగ్గర ద్వారంబుం జీల్చుకొని లోనికరిగి కాంభోజ శ్రుతాయు ప్రభృతులం గూల్చి మూర్ఛ దెప్పిరిగొని మగుడ యుద్ధమునకు వచ్చిన కృతవర్మం బరిమార్చి అనేకవేల సైన్యములం క్రిందు పరచి అడ నెడ అడ్డుదగులు నా అస్త్ర గురు నధిగమించుచు నరుగు ఫల్గుణిం కనుగొని నా కొడుకొక్కరుండును రథమును దోలుకొని పొమ్మని యేగి కటకటం బడుచు ఆతని కిట్లను.

## దుర్యోధనుడు ద్రోణుని దూలనాడుట

చ. గురుడవు పాడియే దలప కుంతి తనూజుడు ధర్మ నందనున్
తిరముగ బట్టి దెత్తు నని తీయగ పల్కితి వెంత చిత్రమో
కురుసుత భర్త సైంధవుని గోముగ నాతని భీతి వల్దనిన్
నరహరి యిర్వురుం ఒకట నాయని యెత్తిన జీల్చి చెండెదన్

చ. అనివిన బల్కినాడ వపు దందరి మధ్యను భూసురోత్తమా
తనియుదు నమ్మి యుంట్మి కద తక్కువ కాదని అస్త్ర చాల్నతన్
పనిగొని యిప్పుడీ విధము ఫల్గుణి ద్రుంపక దాటవేయుటల్
మనమున పక్షపాతమది మానుగ దోచెడు చూడ జూడనై

చ. తగదిది శుద్ధ బాపలకు తాముగ అన్నము దిన్న చోటునన్
వగచుచు మాట మాత్రముగ వాసవు నందను పెద్ద జేయనై
మగసిరి జూప కెంతయును మాన్పడి యుండుట కాదు కాదుగా
అగపడుచుండె నీ భయము అర్జున చేతిన ఓడు దంచనెన్

వ. అని పలికి కార్యావసర పతం తన రాజసం బడంచుకొని శాంత వచనంబుల మరల ఆచార్యునితో నిట్లను.

క. కావం జూడుమ సైంధవు
బావం భీతి నవమాన సతమత మయమౌ
రావము చెలగెడు నగరిన
నీవయ యీ సమయమందు నిలవగ దగదే

వ. అనిన యా గురుం డాతనితో పల్కి –

## ద్రోణుడు దుర్యోధనుని కవచ ధారణుని గావించుట

క. రాజువు అన్నం బిడుమా
రాజుని సేమం బరయుట రక్షించుటయున్
రాజసముగ నా వంటి గురుడు
నే జెప్పెడి మాట వినుము నీకగు జయమున్

క. ఆ దామోదరు సాయము
లేదందువ అర్జునునకు లేవడి గాకన్
సాదరతం నీకిత్తును
నాదౌ శక్తిం దనరెడు నవ కవచంబున్

వ. అని మరియును ఆ అర్జున వేగమ్ము నధిగమించి పట్టంగల వేగ లాఘవములు ఆ యింద్రున కైనా లేవు. నేనా వయస్సున వృద్ధుండను. మీరిరువురును తుల్య వయస్కులు.

క. అని మొన జీల్చుకు ఒడుపున
మునుకొని అర్జున రథమది ముందుకు బోవన్

తనుగా వదలిన అలుగులు
వెనుకం గూడను చెలగును వివిధమ్ములునై

వ. అని పలుకుచు నేనియ్యెడ మొగ్గర మొన సైన్యమ్ముల మధ్య నున్న ఆ ధర్మనందనుం బట్ట వేచి యుండగలవాడ. ఈ కనక కవచ ధారణమున నిర్భయుండవై యుందువని దీనిం తొల్లి దేవ సంరక్షణార్ధముగా అజుండు ఇంద్రునకు, నయ్యింద్రుడు అంగిరశునకు, నాతండు బృహస్పతి కిని, బృహస్పతి వైశ్వానరునకును, నయ్యగ్ని నాకును నొసంగినది అని పల్కుచు సమంత్రణముగా దానిం దొడిగి దీవించి అనుజ్ఞ యిచ్చిన సంతుష్టాంతరంగుడై దుర్యోధనుండు తనచతురంగ సేనా వాహినుల తోడం వివ్వత్సుం దాక నిక్కడ–

ఉ. కౌరవ పాండవోద్ధతులు ఘర్షణ లెంతయు సంగరోద్ధతిన్
జేరిరి యోద్ధతిం మెరయ జీరను జూరుచు ముందు వెన్కలన్
కారణ జన్మలీ భువిని గాఢత వైరులు దేవ దానవుల్
వారిల జాహ్నవీయమున వారి సమూద్భవ నీరజమ్ములై

క. సామదమౌ రాచ కులము
సామంతత భూసురాగ్ని సమతుల్య మనన్
భూమిని బుట్టిన రాజస
తామసుడా ద్రోణ గురుని కడదేర్ప ననిన్

వ. భాసురులా ద్రోణ దృష్టద్యుమ్నులు కారణ జన్మలు ఇరువురు కౌరవ పాండవ పక్షములం సరి సాటిగను నిలిచి పోర, అప్పాంచాల నృప నందనుడు కౌరవ గురుని శర వర్షమ్ములవారించు చు పైకొని కౌరవ వాహినులపై నెత్తురు నేలం దడుపుచు–

క. గురు కృప అశ్వద్ధామల
సరి సముడై ఒక్కరుండు సమరోజ్వలుడై
అరి భీకరు డగుచు వెలిగె
పరిపంథుల లెక్క గొనక పాండవు లెగయన్

## దృష్టద్యుమ్న ద్రోణుల యుద్ధము

వ. ద్రోణుండు కొంత యొదిగి స్వస్థత గొని మగుడ స్వ సైన్యంబుల బురికొల్పు కొని పాంచాల కేకయ సైన్యములతో దలపడి వీరోచితముగా నురవడించి సోదర సహిత ధర్మసూనుం యెదిరించి నిల్వ, బాహ్లికుండు ద్రౌపదేయులను దుశ్శాసనుండు సాత్యకిని శకునినకుల సహదేవులను సోమ దత్తుడు శిఖండిని అలంబసుండు ఘటోత్కచునివికర్ణ వింశతి చిత్రసేనులు భీమునితోను తలపడి

ఒకరి కొకరు తీసిపోక క్రిందు మీదులుగా తలపడుచు శౌర్య ధైర్య పరాక్రమములతో విజృంభించుచు చూచువారికి భీతి గొల్ప ఉరవడించుచు బోరిరి. శల్యుడు సింధురాజు కడ నుండియు అటునిటు జొరుచుం డగ్గరం డాయ వచ్చిన యుధిష్ఠిరుం దాకిరి.ఇవ్విధమున నానా ప్రకార ఆయుధ ప్రకరణమ్ముల దోగాడుచు పల్లవితాశోక విస్ఫురితలోచనగాత్ర కింశుక పిక కాక వనంబునుం బోలియున్న సేనా నివహమున దుశ్శాసనుండు శయనేయునిం మూర్ఛితుగా జేసిన కని కవలు గాంధార రాజుపై దెగపడ అతడు ద్రోణు దెసకుం బరువిడుటయు, ద్రోణుండు–

క. కురు మూకల నెగదోయుచు
ఉరుతరులా భీమ ధర్మజోద్ధతి నణచిన్
గురుడా దృష్టద్యుమ్నుని
శరజాలము తోడ ముంచె సాహస ఫణితిన్

వ. అయ్యెడ నయ్యా సంకుల సమరమ్మున–

క. ఉభయ బలమ్ములు ఢీకొన
యిభ తురగ స్యందనములు యింతో నెంతోన్
విభవంబది గోలు పడగ
రభసమ్మది పెల్లగిలుత రణ గుణ ధ్వనులన్

క. కరమరుదుగ యిరు వాగుల
చరమాంకము చూర గొనగ సాహసు లగుచున్
గురుడును దృష్టద్యుమ్నుడు
తరమెచ్చుగ యొకరి కొకరు తరతమ శక్తుల్

క. ధర బారగ శవవ్రాతము
అరిభీకరు లగుచు వారు ఆహవ కేళీ
శరచాపన యుక్తు లగుచు
కరచాలన బోరి రెంతొ ఘనభుజ శక్తిన్

క. విరిగెను అరదము లెన్నో
శరధారల గూలి జనము చావగ నౌచున్
కరులును ఆశ్విక గణములు
శరణాగతి లేక జచ్చె సమరము లోనన్

వ. అట్టి సంకులాహవము నందు దృష్టద్యుమ్నుకు మిక్కిలియై కుంభ సంభవుండు అప్పాం

డవ సైన్యంబును దైన్యంబుగా జీల్చి చెండాడుచుండ సహింపక కోపోద్దీపన శక్తి సామర్థ్యుండగుచు పాంచాల కులోద్భవుండు అరుణారుణద్యోతాయమాన వర్ణసంకలిత నిజ రథ్యంబులశుద్ధ శ్వేతవర్ణ ములగు రథాశ్వములు మెరయ అరదంబు నడిపించి అతిసాహసుండగుచు అగ్గురుతేరి నొగలెక్కి ఆచార్యుం దొరకొన ఆతండును రయమున విదళించు కొనునంత–

క. వడి యేతెంచియు శల్యుడు
కుడి యెడమల ద్యుమ్ను బట్టి గురు విడిపింపన్
పడి లేచియు గురు ద్రోణుడు
కడు నలిగియు ధనువు నంటి కర్కశు డగుచున్

క. శర వర్షము గురిపించెను
దరియెం నా ద్యుమ్ను డడరి తరలగ దవులన్
అరు దెంచిరి హరి నరు లిరు
దరి గానక ధర్మరాజు తడబడుచుండన్

వ. అని దెల్పను సంజయుండు హా విధి యనుచున్–

క. విని ఉలికియు ధృతరాష్ట్రుడు
తనియుచు నొక కొంత సేపు దడదడ వణకిన్
అనిలో జిక్కెన ధర్మజు?
విననేరను సంజయ యిది వింతల వింతౌ

క. అది గాదిటు విను మనుచును
అదుముచు నా అంధ నృపుని అది నీ మనసౌ
అది యెట్టుల వీలగు పని
యద నూహల జేయనౌనె యెవ్వరు గానీ

వ. అని పలికి స్థిమిత పరచుటయును మరియు నా నరుడును ధృష్టద్యుమ్నులు గురుశల్యుల లిరువురిపై కుపితులునై ధనువు నంట గురు డులుకుచు శల్యునంటి తొలగుము నీవనుచున్ రెక్క లుగల పెనుబాముగ బుస గొట్టుచుయెగిరి యెగిరి–

క. తన చాపము నంటి నిలచి
అని దూకుచు ద్యుమ్న నరుల నవయుట తోడన్
మునుకొని యా యిరు సేనలు
ఘన విజయము చూడ గొనగ గడగిరి తమలోన్

క. రాపాడుచు గద చాపను
రేపారెడు రాజసాన లెక్కకు గొనకన్
భూపాలక సేవకులని
చూపింపక హెచ్చు తగ్గు సోదర దృష్టిన్

క. ఒడలెల్లగ తూట్లు వడియు
పెడ దోవల యగ జూడ్క బెగ్గిలు రగుచున్
కడు వీరులు ధీరతములు
అడుగిడు నా వీర సర్గ అతిధులు కడకున్

వ. అనుకొనుచుం మనములందు కృష్ణార్జునులు జయద్రధుండున తావుకై వెదకుచు స్యంద
నము పై అడ్డము వచ్చిన వారి నెల్ల నురుమాడుచు–

క. బాటం జేయుచు శరముల
బాటం బడ రథము నడుప పార్థును సఖుడున్
వాటం బేర్చుకు జూచుచు
తాటంకమ్ముల ధగధగ తళ్కులు మెరయన్

## విందాను విందులు యుద్ధము చేసి మరణించుట

క. విందాను విందు లిరు ఆ
రిందము లుద్ధుర సమైక్య రేడులు సమర
స్యందన సామజ ఘన సం
క్రందన నందనుని సాటి కార్యాచరణుల్

వ. మరియు అసమాన తేజోబల సంపన్ను లవంతీపురాధిపులు–

క. ఇరువురు కౌరవ నృపుతో
అరమరికలు లేక మసలు అభిమాన ధనుల్
సరి వీరులు ఆరిందము
లరి భీకర సమరయోద్ధు లర్జున సాటుల్

క. ఘన చాపన హస్తు లగుచు
కనుచుం కృష్ణార్జునులను గాఢపు కినుకన్
అని దూకుచు తమ సేనల
కను సన్నల హెచ్చరింప ఘనతర చాపుల్

క. శరములు గురియించుచు వడి
కరి హరులను పద దళముల కర్కశు లగుచున్
తరుముకు రాగా ముందుకు
శరధారలు కురిసి పార్థ సముచిత రీతిన్

క. ఎదిరిచి నిల్చిన తోడన
పది యమ్ముల నేసి పార్థు పక్షము పైనన్
గుదిగా గుప్పిన యంతన
మధుసూదను పైన గూడ మర్యాద్లేకన్

క. కినిసియు పార్థుడు మనమున
వనజాక్షుని జూచి కఠిన వైఖరు డగుచున్
తునియలు చేసియు విందుని
అనువిందుని గూడ జీల్చె అచ్చెరు వందన్

వ. ఇట్లు యెంతో ఘనులౌ అవంతీ పురాధిపులు నిహతు లగుటయును వారల నంద నులు సుందోపసుందులను వీరులు శూరులు తేజో విభవ సంపన్నుల నాయకత్వంబున అవంతీపుర సేనానీకము లన్నియు మూకుమ్మడిగా కూడి –

క. వెరవక చెదరక నిలిచియు
తిరముగ నా పార్థు ముందు తెగపడి పెలుచన్
కరి అరదపు సేన నిగిడి
సరిసాటిగ అస్త్ర చాల్న చాతురు లగుచున్

క. ప్రభువుల కీర్తులు నిలుపగ
విభవోజ్వల పాటవంబు విస్తుత పరుపన్
రభసమ్మున మీది కురికి
అభయులు అవంతి సేన అర్జును నంటిన్

క. తురగాధిప గజ సేనలు
దరియుచు నా పాండ్వ సేన దద్దరిలంగా
విరజిమ్మియు శరపాతము
మురియం ధృతరాష్ట్ర సుతులు మోదుచు గదలన్

క. చేయికి చేయిగ దలపడి
ఆయుధులా యీటె గాండ్రు అసురులు అగుచున్
మాయోపాయము లెరుగక
ఆయువులం లెక్క గొనక అర్జును తోడన్

క. సాయుధులై పోరాడుచు
నేయుచు వడి యేటు కొకని యెంతయు శక్తిన్
దూయుచు ఆయుధ పాణుం
నాయని ప్రాణాల నొడ్డు నమ్మిన బంటుల్

మ. అటులా రోజున అర్జునుం డమితమౌ ఆవంతికా సేనాతో
దిటవై నిల్చిరి యోద్ధతిం నెగడుచుం దేదీప్య తేజోద్ధతున్
పటు ధీరోద్ధత బోరుచుం విసువులై ప్రావీణ్యులై యుండియున్
చటులోద్దండుల నెలరాల్చు పనిగా చాలంగ డస్సెం అనిన్

క. వేనలు సేనల ఢీకొని
యేనాడును యెరుగనట్లు యేర్పడ డప్పిన్
దీనత నా రధ్యమ్ములు
మానుగ నూర్పులు దొడరుట మది నూహించిన్

వ. మాధవుడు సేదదీర్చుట అవసరంబుగానెంచుచు తన సారధ్యంబుల జూపుచు పార్థా!

క. గుఱ్ఱము లుడువడి పారవు
అఱ్ఱులు సాచెదును నీరు అగుపడు దిశలన్
అఱ్ఱాకలి ఉదరము లవి
తొఱ్ఱులు పడి కాన నవదె తొందర యేలా

వ. నీవును చాల డస్సి యున్నాడవు. నీరు ద్రావక అని గడగుట కాదు వినుము.

క. మునిగెడు లోతది గలయా
వనలోదక దొరవు వలయు వాసవు నంద్నా
నిను గెలిపించుట నిజమది
తనియుచు నా వారువములు దప్పిక దీరన్

వ. అని పలుక–

క. వాసవ నందను డంతట
కాసిగ కట్టుచు ఘనతర కట్టది నొకటిన్
భాసిలు దివ్యాస్త్ర మహిమ
కాసారము నింపె నీరు కట్టలు బారన్

వ. మరియును–

క. ఘనులా సేనల వంతులు
వెనుకాడుచు నిల్వనౌగ వేసరు లౌచున్
అని చుట్టుగ అగ్ని శిఖలు
కననౌచును చెలగి మిగుల కౌరవు లడరన్

క. ఘర్షణ ఆగగ నాయెను
హర్షం బొందగను పార్థ అంబర దవులన్
శీర్షము నంటుచు కృష్ణుడు
వర్షింపను దివ్య జయము బావా యనుచున్

వ. హయములకు ఖాణఖాదనము బెట్టి–

క. ఆకలి దప్పులు దీరెను
ఆకట నున్నట్టి హయము అలసట దీరెన
నీకుం వేసట దీరెను
తేకువ నేగంగ వలయు తిరముగ అనికిన్

వ. అని పలికిన కననైనా అగ్ని శిఖలు గ్రక్కున ఆరన్.

క. అతులితమౌ పెను వాయువు
ధృతి నెగడుచు వీతనౌ తదనుగుణ శక్తిన్
మతి మంతుడు కుంతి తనయు
డతి రయమున విల్లు నంటి నస్త్రము విడుచన్

క. మంటలు ఆరిన తోడన
వింటులు సవరించి సేన వివిధోర్వీశుల్
అంటుచు కురు నరు లిరుగడ
మింటికిని యెగయుచును చాల మీరిన శక్తిన్

వ. వాసవ నందనుండనిం జొచ్చి, గురు శల్య దుర్యోధన కురు అవంతీమూకల కెదురై –

క. తనదౌ దివ్యాస్త్ర పటిమ
వెనుకాడక రథము దూక వేగపు గతితో
పనిగట్టుకు శరధారల
తునియలునై సేన నేల తోరము గట్టన్

క. గురు సేనలు పైకొన్నను
నరు డింతయు లెక్క గొనక నడయాడ్చునిలో
తురగము నడుపగ కేశవు
డరి మూకల చెండి చీల్చె నర్జును డెంతన్

క. ఏనాడును జూడ మిటుల
తా నేర్చిన అస్త్ర విద్య తమకత నెరపన్
యీ నాడీ నరు కెడమై
పో నేరదు సైంధవుండు ఒక్కుట మినహా

వ. ఐనను–

క. కురు గురు సేనల గడచుచు
నరు కైనను బోవ నగునె నారాయణుకున్
తరమా సైంధవు తెగ గొన
వరదుండా నీలకంఠు బాసట యుండన్

క. బావకు అందది గూర్చుచు
కావంగను అడ్డి మనల కాపాడు దనిన్
యేవో పల్కులు పల్కిన
చావది రాకుండ బోదు సముచిత రీతిన్

క. అడ్డము వచ్చెడి వీరుల
అడ్డము దొలగింప వలయు ఆ దిన మీపై
ఒడ్డిన మాయ లవెన్నో
దొడ్డల మాటాడ నీని దుర్నయు లరయన్

క. మూలం బీతడు తొలి తొలి
ఆలమునకు గూడ తండ్రి అనుమతి లేకన్

జాలము పన్నిన నీచుడు
కీలకుడీ దుష్టు దునుమ కీడది తొలగున్

క. పరువము కొరకై వగచుచు
ఉరు జూదము పన్నినాడు ఉసురున యేద్వన్
చెరగొన నా ద్రౌపది సభ
యెరుగడు నీ లావు దెలియ యుధృతి గొనుమా

వ. అన, మనమున క్రోధము పెల్లుబక నా విప్వత్సుండు చురచుర జూచుచు కృష్ణునితో –

క. నడుపుము అరదము దీటుగ
ఒడయడు దుర్యోధ్ను కడకు ఓపను వానిన్
పడయం జేతును అనినన
కడదేర్తువ భీము మాట కాదని వీనిన్

వ. అనునంతన–

క. తమకంబున బహుసేనతొ
తమ కెదురుగ యెత్తి వచ్చి తగులము గొనగా
సమయం బిదియే అనుచును
సమరుండై మీది కురికి సాయక తతులన్

## దుర్యోధనుడు అర్జునుని అధిక్షేపించుట

క. చెండగ నుంకించుచు నా
ఖండలు సూతి కెదుర నిల్చి కౌరవు డనియెన్
పాండుని తనయుడ వౌచో
ఖాండవ వన దహన నీవు గడగుము నాతో

వ. అని అనేక విధముల దుర్భాష లాడుచు–

క. నిను నీ బావను గూడను
అని నీ నాడిదియ గూల్తు ననచును వేగన్
వనజాక్షుని పక్షమునను
యెన జూచుచు శరము లేను యేసెను నరుపై

క. మరియును అరదము అశ్వము
సరి జూచుచు పదియు నారు శరములు నాటిన్

విరిచెను టెక్కెము మూడిట
విరజిమ్మెను సేన లెగయ వివిధాయుధముల్

వ. కృష్ణార్జునులు తమలో యీ నాడిటు గాంధారోద్భవుండు నిర్భయతం–

క. ఎదురై నింతగ నుధృతి
కదియం దుర్యోధనుండు కార్ముక మంటిన్
గుది గుప్పం శరజాలము
మది కింతయు ఊహ జనక మరిమరి దలచిన్

క. దుస్తర అస్త్రాలు బరపి
నిస్తరమై దూలి పడగ నీరసు డగుచున్
వాస్తవ మెరుగను గుదిగొని
దుస్తర అస్త్రాలు గురియ దూకుచు నొంటిన్

క. నేలను రాలగ పూచుగ
జాలముగా కాన బడుచు జరుగుచు నుండన్
వేలుగ దలచుచు మదిలో
చాలగ చింతించి చూచి చాలా దవులన్

క. చిత్రముగా నున్నది యని
నేత్రద్వయ మధ్య గతిన నిశ్చయ చిత్తుల్
ధాత్రీగత కార్యంబుల
ఆత్రంబున వెదుకనైరి అత్యాశ్చర్యుల్

వ. క్రీడి తా కన్నది గోవిందునితో యిట్లను. ఇది యొక కవచ ధారణము. దీనిన మున్ను ఆ ద్రోణ గురుండొక్క రెరుంగు. నాకును అనుగ్రహించెను. సుయోధనునకుం యెరింగించియుండు. నీవ యెరుంగనిది యీ ధాత్రీ తలంబునం ఉండదు.

క. వినుమా కవచము అడ్డుగ
తనువున తగిలించు కొనియు తలకొను మాటా
తనయునిగా కురు పాండుని
జనితోద్ధతి జూపి ద్రుంతు చయ్యన దానిన్

వ. మును అంగిరసుండను అమరాస్త్ర గురుడు ఆ అమరపతికి ఒక దివ్యాస్త్రము నొసంగె. దానిని అతండు నా కొసంగె. అది సమస్త కవచ భేదనంబై యుండు. దానిచేయీ దుర్యోధను

మెయి మెరపు కవచమును ద్రుళ్ళంజేతు.

క. అనుచుం ఆ దివ్యాస్త్రము
తన వింటిన నారి నంటి తడయక నంతన్
ధనురాచార్యుని తనయుడు
తనుగా సర్వాస్త్ర ఘాతి తడయక వదలెన్

వ. ఇట్లా అస్త్రములు వమ్మగుటయును పునఃప్రయోగార్హములు కాకుండుటయును, ఇపుడు చూపెద నా బలిమది అనుచున్న సమయంబున–

క. హరి నరు పై దుర్యోధన
విరజిమ్మెను పదియు నైదు విశదపు అలుగుల్
నరుడును ద్రుంచెను వానిని
తన అలుగుల నొవ్వ జేసె తాకుచు నతనిన్

క. తురగము నేసియు సారధి
అరదము టెక్కెము దునియుచు అరువది నొకటన్
విరథుం జేయుచు నమ్ముల
కరుణేమియు లేక నరుడు కౌరవు నణచన్

క. కలతయు నొంది సుయోధను
డల మరియొక మై మరువును అవధారించిన్
తలపడి నరు బలగముతో
చలమెంతన తనదు లావు చాలగ జూపిన్

వ. అధిక తేజోవంతుండై కృష్ణార్జునుల లెక్కింపక–

క. గజ తురగావళి గూల్చుచు
నిజ సైన్యము లెన్నొ గూర్చు క నిశ్చయ జయతిన్
అజనాభుని గురి జూచుచు
విజయునిపై విస్తరించె విస్తృత శరముల్

వ. అయ్యవసర సంక్షోభ సంకుల సంరంభమ్మున సింధురాజ రక్షకంబైన సందోహములు ఉత్సాహమునం దగిలి శంఖ భేరీ ప్రణవాది మేధుర సింహనాదము లొలయింప అజ్జిడిముడి నవలోకించి–

క. మందస్మిత వదనారము
సుందరమై చెలువు మిగుల సోయగ మెగయన్
డెందమ్ములు సందడిలగ
అందమ్మై సేన లెగసె ఆహవ కేళిన్

**వృషసేనాదు లెనమండ్రు రధికులు అర్జునునిపై కవియుట**

వ. వృషసేనుడు శకుని సైంధవ కృప కర్ణ శల్య భూరిశ్రవాశ్వద్ధామలు యెనమండ్రును ఒక్క పెట్టున కృష్ణార్జున రథ సైన్యములపై బడి ఉరవడించి సింహనాదంబులు పిక్కటిల్ల శంఖులు పూరింప, క్రీడియు తనదైన దేవదత్తంబూది భూ నభోంతరాళమ్ములు దద్దరిల్ల కౌరవ సేనలదర –

క. ఆకర్ణించియు కర్ణుడు
ఘీంకృత విజృంభణుడయి గెంతుచు నరుపై
ఢీకొని వివిధాస్త్ర చయము
యేకోధృతి విస్తరించె యెంతయు కినుకన్

వ. అర్జునుండు సైంధవు మొగంబై తన రథమును పోనిమ్మనిన విననయంత–

సీ. శల్య సైంధవపతుల్ చండ ప్రచండులై
ధ్వజ ఛత్ర టెక్కెమ్ము ధ్వంస పరుప
శకుని భూరిశ్రవుల్ శక్తి తోరణ పంక్తి
అరదమ్ము చక్రాలు నక్కళింప
కృప అశ్వద్ధాముడుం కౄరాస్త్ర విశిఖులై
సారధి నశ్వాల చక్క నదుమ
వృషసేన కర్ణులు వివిధంపు అస్త్రాల
పార్ధుని ధనువది పారదూల్ప

తే. వైరి వీరత తేజమ్ము వెఱ్ఱులెత్త
దురిత దుర్నయ బుద్ధిన దుష్టపరత
అస్త్ర శస్త్రాది ఆయుధ హస్తు లగుచు
పార్ధుని దునుమాడ చెలరేగి పరవశాన

సీ. వారల నందర వరుసనై దునుమాడ
చండ ప్రచండుడాఖండ సూతి
యేబది ముప్పది యిరువది నలుబది

వాడియౌ తూపులు వరుస జిమ్మ
మద్రేశ కర్ణులు మహనీయ శరములు
క్రీడిపై గురిపించి క్రిందుసేయ
కోపించి పార్థుండు కోపాగ్ని రెట్టించి
అగ్ని బాణమ్ముల నట్టె బరుప

తే. ద్రోణ సూనుండు వరుణాస్త్ర ద్రోణి బరపి
అగ్ని జల్లార్చె తనదైన అస్త్ర విద్య
యిట్టు లిరుగడ తగులమ్ము యినుమడింప
శత్రు సంహారుడై పార్థ చాపమంటి

తే. దివ్య శరములు సంధించి దీప్త మౌగ
శకుని సైంధవ వృషసేన చాపధరుల
నక్కళించియు తనదైన నుక్కు మిగిలి
తుక్కు తుక్కుగ దునుమాడె తొలగి పార

వ. ఇట్లు జరుగు సంకుల సంగ్రామమ్మున యెట్టులైనను ఆ సింధుని దునుమాడ నుత్సహించుచుండ, ఆతండు మాటిమాటికి నా కర్ణాశ్వద్ధామ కృపుల పిరుందల దప్పించు కొనుచుండుటయును మరియు భూరిశ్రవుండు అడ్డదగులు చుండుటయును–

క. కురు నృప కోటులు వేవురు
సరిసాటిగ భీముతోడ సమరము గడుపన్
గురుడా ద్రోణుడు ధర్మజు
తరి జూచుచు బట్టనెంచి తరుముచు రావన్

## ద్రోణ ధర్మజుల యుద్ధము

క. అరి సేనల కెదురై అట
నరుడొక్కడు సారధుండు నా కురు రాజేం
దరు బహు సేనా ముఖమై
తరుగని విరి సేన తోడ తలపడి పోరన్

వ. ఇట కుంభ సంభవుని బహుముఖ సేనావాహినుల కెదురౌచు ధర్మ నందనుని వెంట వచ్చిన భీమసేను డలంబసుని తోడను ద్రౌపదేయులు శల్యుని తోడను సాత్యకి వ్యాఘ్రదత్తుని తోడను

నకులుడు వికర్ణుని తోడను సహదేవుడు దుర్ముఖుని తోడను దుష్టకేతు వీరధన్వు తోడను క్షేమదర్శి బృహత్ క్షతుని తోడను మార్కొని రప్పుడు–

ఉ. అత్తరి యుద్ధతిం మిగుల నాయుధ మంటుచు ధర్మనందనుం
డెత్తిన కుంభసంభవుడు డెబ్బది అమ్ముల నా యుధిష్ఠిరుం
దుత్తరపాటు జెంద నతడొక్కడు గూల్పను చెండుచుం రధా
యత్తపు సైనికోత్తముల నశ్వ దళాయుధ సర్వ సేనలన్

క. ఉపపాండవు లేవురు నల
విపులాయుధ బలుని శల్యు వివిధాస్త్ర యుతున్
ఉపమించి పెచ్చు రేగియు
తపియింపను అస్త్ర తతుల తలపడి రొకటన్

వ. భీమసేనుడు తన గదాయుద్ధమున అలంబసునిపై వీర విహారము సల్పియు అనేకముగా ఉరవడించుచు కౌరవ సేనానాయకుల నెల్లర నలయించుటయును –

క. అసహాయుడు సహదేవుడు
పస జూపుచు దుర్ముఖాఖ్యు భాసురు డగుచున్
యిసుమంతయు లెక్క గొనక
మసి మాడ్చుచు క్రిందు చేసె మారణకరుడై

వ. అరి సింహుడా కురు వీర ధన్వుండు తన నిశిత బాణ పరంపరాయుధమ్ములు బరపుచు అనేకముగా పాండ్వ సేనల నెదుర్కొని చీకాకు పరచుచు దృష్టకేతును మడియించుటయును–

క. నకుల వికర్ణు లిర్వురు
అకలంకాయుధము లంటి అరిభీకరులై
స్వకుల బంధుల సేనల
వికలము సృష్టించి రెంతొ వివిధాస్త్రములన్

వ. దానిం గని ఆచార్యుండును యుధిష్ఠిరుండును వచ్చి తమ తమ సేనలం బరపుచు–

క. ద్రోణ యుధిష్ఠిరు లిర్వురు
బాణాయుధ అస్త్రు లంటి భయ విహ్వలతన్
త్రాణము లూడిన తనువు
ప్రాణంబులు లెక్క గొనక బలగము లొడ్డిన్

క. కాల్చి చంపెడు చూడ్కుల
చీల్చుచు చెండాడి నెదిరి చెలగిరి అనిలో
దాల్చియు రౌద్రాకారము
రాల్చిరి వివిధాస్త్ర పటుత రణ తటి ద్రెళ్ళన్

క. కురు పాండవ సేనానులు
అరిదౌ తన బాణ అస్త్ర అంకుశపాణుల్
తరుముచు తరుముచు వెంబడి
సరియోద్ధతి చెలగి రెంతొ సాహసు లగుచున్

వ. అట్టి రణమున విరిగిన రథములు తరిగిన ఆయుధసేనలు నేల కొరిగిన గజాశ్వ తతులు అర్థాంగ ప్రాణములతోడ తుత్తునియలై కొట్టు మిట్టాడి గాలికెగయు ఆక్రందన విహ్వాలధ్వనులతో–

క. భారత రణవిధి యెల్లను
మారణ వ్రాతంబు మిగుల మహి నుజ్వలమై
భారత ధర్మాచరణపు
తీరది ముల్లోకమందు దివ్యత గాంచన్

వ. ద్రోణుండు కోపించి ధర్మరాజు సైన్యముల దవులుచు–

క. లెక్కింపక వాయు సుతుని
ప్రక్కల గాచేటి నకుల పాండవ సేనన్
మిక్కుటమౌ అస్త్రమ్ముల
నెక్కిడి తన వింద జిమ్మి నేలకు గూల్చెన్

తే. వ్యాఘ్రదత్తుండు సాత్యకిం వాయు సుతుని
అస్త్ర వృష్టులు గురియించి నధిగమింప
కోప మడరింప నేరక గొనము నంటి
వరుస బాణాల మడియించ్రి వాని సుతుని

వ. కిమ్మీరానుజుండైన అలంబసుండు తన మాయాజాల బలోద్ధతిం దండెత్తి పాండవ సైన్యముల నుక్కడింప, హిడింబీ సుతుండు ఘటోత్కచుండు ఆతనిం దలపడి మాయాకృత మార్గణ వివిధాయుధ సాధనముల ఘోర యుయుద్ధము బరపుచు నయ్యిరువురును భూ నభమ్ములు గదులాడ కొండలు ఢీకొన్న పగిది సుడిగాడ్పుల తిరుగుళ్ళు పడుమొగిళ్ళుపడు చందమ్మున పిడుగ్రుద్దుల శబ్దమ్ము లురుములై భాసిల్ల శరవర్షముల్ గురియుచుం కొంతవడియు యెరకునై బెనంగు దేగల

చందమ్మున ఆకాశమ్మున నొంత వడియు చిత్రగతులం పోరి పోరి భూతలంబున కురికి ఉబ్బునం దలపడు హరి బెబ్బులి తగరు మదమత్త గజంబుల భాతి కండలు గదులాడ వూరు దండలు జరుచుచు కంఠ లక్ష్యమ్ముగా బాహు దండమ్ములు జుట్టుచు ముష్ఠి ఘాతమ్ముల మస్తకముల మోదుకొనుచు నెత్తురులు జొమ్మిత్తులం జేసికొనుచు ముట్టుచుపట్టుచు నొడుచుచు బొడుచుచు ఊర్పుల దొడరుచు బుసలంగొట్టుచు పెనుబాముల వలె అనేక ప్రకారంబుల వీరదర్పంబులు మెరయ సేనలువెరగంది చూచుచుండఘటోత్కచుండుతనతండ్రి బకాసురునిం బరిమార్చి నట్టులా అలంబసుని నొప్పించి కండలూడ నెముకలువిదల్చి నేలంగూల్చి మడియింప పాండవ బలగమ్ములు జయజయ నాదమ్ము లొలయింప సంతుష్టాంతరంగుడై ధర్మనందనుడా ఘటోత్కచుని ఆలింగనము చేసికొని మూర్ధాఘ్రాణమ్ము చేసి యెగ్గించె నన విని ఆంబికేయుండు సంజయునితో–

క. మును అని జొచ్చిన మన వా
రెనమండ్రును అర్జునంటి యేమైనారో
వినిపించవె అనుచు బలుక
వినిపించెను సంజయుండు వినుమా యనుచున్

క. తనదౌ ప్రతిభను జూపుచు
అని మొన ఆ అర్జునుండు అయ్యెనమండ్రన్
మునుకొని తలపడి ఒక్కడు
ఘనచాపుడు ఆరడించి కౌరవ పతితోన్

క. తలపడి సైంధవు డ్రుంచెద
అలనాడ్నా అన్నదమ్ము ్మ కడ్డు పడియు నా
తలదన్నెడు అభిమన్యుని
యిల గూల్చగ నైన వాని యీయెడ ననుచున్

క. చెలగుచు కురుసేన తరుగ
అల నా అభిమానధనుడు ఆ సైంధవుకై
కలయం జూచుచు దిక్కుల
తలమానుల కెదురు నిల్చి తలపడి పోరన్

క. ఇట విను యీ ద్రోణ సుతులు
చెటులోద్ధతి పామద్వ సేన్ల చావగ జేసిన్

గుటగుట తావుచు నుండిరి
దిటలొచును పెచ్చురేగి దిక్పతు లడరన్

వ. కేకయ పాంచాలు రనేకుల నిల్వరించుచు ద్రోణుండు పరవసంబు చేసినపాండవ యోధులు సొలసి యున్న అవసరంబున పాంచజన్య ధ్వని విని యుధిష్ఠిరుండు అక్కడ గాండీవ గుణ ఘోషణము వినరామి మనంబున దిగులు దోప సాత్యకితో యిట్లను.

## ధర్మరాజు సాత్యకిని అర్జునునకు తోడ్పడ నట కేగ మనుట

క. ఒక్కడు పోరుచు నున్నా
డక్కడ కురు పతుల తోడ నర్జునుడనుచున్
మిక్కుటమై దేవదత్తము
నెక్కించుచు యూదె వినగ నీవును కూడన్

క. కురు బలములు మెండాయెనొ
అరుదెంచను ద్రుంప వింటి కనువది కాదో
దురితము జూపుచు రేగుచు
మరిమరిగా మీది కెగయ మార్గము లేకో

క. ఊదెను శంఖము నాతడు
కాదే త్వరితంబు బోవ కార్ముక మంటిన్
ఆ దేవకి సుతు సాటిగ
సాదరతం దోడు పడగ సంగరమందున్

వ. అని భయాందోళితా మనస్కుడై పలుకుచు –

క. గురు సుత మద్రేశ కృపులు
మరియును దుర్యోధనాది మానుజాధీశుల్
అరి భీకర కర్ణ శకుల
సరి సాటివి యుద్ధ వీర సాహస వంతా

క. తను దెల్పెను నీ తోడుగ
అని కౌరవు నెల్ల గెల్తు ననుచును నాతో
మును అ ద్వైత వనంబున
ముని వాడల దిరుగునాడు ముదమది గూర్పన్

క. అతడొక్కడైన నేనిక్కడ
గతిలేకను పోవ నౌదు కలిమియు బలిమిన్
అతడే అమ్మకు మాకును
వెత దీర్పుమ సాత్వకుండ బెగ్గిలకుండన్

క. అనఘుడు సాత్వకు డుండగ
అని పాండవు గెలువ దరమె అని కౌరవ్యుల్
వినుకొను మాటను సత్యము
వినుతింపగ జేయుమయ్య విభుధ స్తుత్యా!

వ. అని ధర్మనందనుండు అనేకవిధముల ప్రార్ధనా పూర్వకముగా పల్క విని హరి అనుజసాత్య కపుడు ధర్మనందనునితో యిట్లను. పార్థుండు యుద్ధ సన్నద్ధుడై యేగు నపుడు–

క. సైంధవు వధయును కౌరవు
బాంధవ్య గురువరు మాట బాధాకరమౌ
విందగు వారలు మెచ్చగ
యెందుం వెనుకాడ బోవ నేమన వచ్చున్

వ. నా ప్రతిజ్ఞయు ధర్మనందను రక్షణమును మనకు సరి సమ తుల్యమ్ములు. కావుననీవు మనుజాధిపు ధర్మనందను రక్షణ కరుగుము. నీవున్న నాతడు నేనున్నయట్లు తబుప్పు డగును.నేనా సైంధవు పని పట్ట నేగెదను.పరాక్రమ ధుర్యుండైన ప్రతిజ్ఞనెరుంగవే. కావున నిన్నచటికినేనుగా పంపుచుంటినని పల్క, మిమ్మిక్కడ ఒంటివిడచి యేగిన పార్థ కృష్ణులేమందురో అని ఆలోచించు చుంటినన, ధర్మ నందనుం డతనితో –

శా. నీవుం కృష్ణుడు అర్జునుండు మువురుం నా వారలంచు మదిం
భావింతు న్మహనీయ సంస్థవ మనోభావమ్ము పెంపొందగా
కావం ఆయుధ మంటి సోదరుడవై కౌరవ్యు చెండాడుచుం
చేవం జూపుచు అస్త్రవిద్య ఘనువై సేమం బొడం గూర్పుమా!

శా. నాకుం యిక్కడ యిందరుండ ననిలో నాయంచు పాంచాలురుల్
రాకేందు ప్రభా భాసిలుండు నకులుండుం ద్రౌపదేయులునుం
ఢీకొంచుం వివిధాస్త్ర ఆయుధ ధరుల్ డింఢీర నిగ్గొగ్గలై
ఆక్రందింపగ జేయ కౌరవ తతిం అవ్యాజువై యేగుమా

వ. అని సమాధాన పరుప సాత్యకి అర్జునున కండగా నుండ –

మ. ఇదె చూడం డిదె నాదు శౌర్య మనుచుం ఇందీవరాక్షుం నరున్
మదిలో దల్చుకు సాహసంబు గదురం మార్తాండ తీక్ష్ణుండవై
యదు వంశోద్భవ సాత్వకుం డరుగనై అన్యోన్య మేపారగా
కదలెం ఆయుధ పాణుడై రధికుడై కౌరవ్య చెండాడగాన్

వ. అని పల్క భీమసేనుండును తనతో రా నుద్యమింప సాత్యకినా వాయునందను నివారించుచు–

క. ఇట నీ వుండగ వలయును
పటుతరుడా ద్రోణ గురుని భండన వీరున్
కుటిలత నెంచుచు సేనల
మటుమాయము చేయనౌగ మసలుచు పటుతన్

వ. నీ వుండ అన్నగారికి మనోధైర్యమును బలమును పెంపొందుచుండు. ఇతరు లెందరున్నను నీ సాటి రాదు.అనవుం డట్ల కాకయని నీవప్రమత్తుండవై నరునకు నారాయణు నట్లనీవును సవ్య సాచికి తోడై సైంధవుం దెగటార్ప కురు నృప సేనా వాహినుల చెండాడి విజయునకు విజయంబ చేకూర్పు మనుటయును దెల్ప వినిధృతరాష్ట్రుండు సంజయునితో –

క. మీ రట యైన విధం బది
ఆ రణ భూమిం గలయది ఆలన పరచన్
చారణ విదుడవు దెల్పుమ
కారణ కార్యంబు లుర్వి కాగల వనఘా!

అనునిది.

**శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయు విరచిత –: శ్రీమదాంధ్ర మహాభారత ద్రోణ పర్వ తృతీయాశ్వాసము :–**

# శ్రీమదాంధ్ర మహాభారతము
## ద్రోణ పర్వము – చతుర్థాశ్వాసము

**శ్రీ** రమణీ కుచ కోమల
సారస్వత పాయసాన్న సాంగత్య నృతీ
కారుణ్యాళుడ వైభవ
హారామణి  కోమలాంగ హరి హర నాథా!

### సాత్యకి మొగ్గరము జొనుట

వ.  దేవా! వైశంపాయనుడు జనమేజయున కనినట్లా ధృతరాష్ట్ర మహా రాజునతో సంజయుం డిట్లను. ధర్మరాజు పనుపున అర్జున సారధుల కండగా నుండ సాత్యకి పోవ బోవుచు నుండగా–

ఉ.  సాత్యకి నడ్డుచుం కురులు సాయుధ కుంభజ సంగరోద్ధతుల్
అత్యనుకంపనా రహిత ఆహవ వీరుల నాదరంబునన్
ప్రత్యయ ఆయుధావళుల భండన భీముని వాయునందనున్
మత్స్యుని ద్రౌపదేయులను మార్కొని చెండుచు వెంట నంటెడున్

వ.  అత్తరి యుధిష్ఠిరుండును దృష్టద్యుమ్నుండును సాత్వకు వెంట నంటెడు ఆచార్యుని  తోడి కురు బలంబులపై పాండవ బలగంబులం బురిగొల్ప వారును వీరును–

ఉ.  సంకుల సంగరోద్ధతులు సాహసవంతులు ధీర శూరతన్
కొంకక ముందు వెన్కలగు కోపపు తాపము దీరు నట్లుగా
రంకిడి రండు రండనుచు రాక్షస వృత్తులు చాప హస్తులున్
అంకుశ ఖడ్గ తోమరులు ఆయువు లొడ్డియు కోరి దెచ్చుటన్

వ.  అత్తరి ముందునకు పోవం బోవునా యాదవ వీరుడు సాత్యకి వెన్క కురికి కురు సైన్యంబులపై–

క.  శర వర్షము గురిపించుచు
కరవాలమ్ములు విరుపుచు కార్ముక మంటిన్
ధరనీల్గగ జేసి హయము
కురు సేనల వేనవేలు కూలగ జేసెన్

వ.  కురు సేనానీకంబులును అరివీర భయయంకరులై పోరాడుచు శర పరంపరానీకమ్ముల

బరపుచు సమస్త ఆయుధ సామగ్నులై యెదురొడ్డి పోరాడ నిలిచి–

క. వందలు వేలుగ సేనల
సందేహింపగ దునుముచు సమరోత్సాహుల్
అందిన కాటికి పాండవ
సందడి తరుగంగ జేసి సాహసు లెంతన్

వ. అది గని యోర్వంజాలక యదువంశ వీరుండు ఉత్సాహము రెట్టించుకొని ఆచార్యా నీకమ్ముల కెదురై –

క. తలలును వక్షస్థలముల
దులదులగా చేసి శరము దూట్లగ బొడిచెన్
విలవిల లాడగ గురుడును
చలమెంతన సాత్వకుండు సాహసు డెంతన్

వ. మరియును ద్రోణునిపై కెగసి యిన్నూరు బాణము లొలసి ఆతని విల్లును టెక్కెమ్మునరథా శ్వములనొంచి నలయించి ఆతండును పటుతర అస్త్రములేయుచు సాత్యకిం బొదువుచు సైంధవు దునుమం అర్జునుని కండగా–

క. అట కేగెద యిటు నాతో
పటుతరతం జూపలేక పాండవ వీరుల్
గుటకలు మింగుచు నుండన్
చటులోద్ధతి చెలగు వాడ సాయక తతితోన్

వ. ఆ సమయంబున బాహ్లిక బలగంబులును అంగ సేనావాహినులును సాత్యకి జీరంజేర ద్రోణునకుం సాయపడి రాగా ఆ యాదవ సింహుడు సింహ విక్రమ పరాక్రమంబున తీవ్ర నిశీతాస్త్రమ్ములు గురియుచు వారల నెల్ల అంగాంగ విచ్ఛేదనము గావించుచుండ కృతవర్మ దక్షిణాద్యనేక సేనా సమూహములతో వచ్చి సాత్యకి కడ్డు దవిలి–

క. ఆరమ్ములు వక్షమ్మున
సారథి మూడింట నేసి సరిసరి రెంటన్
ధీరత విరుచుచు తురగుల
చేరం జన ధర్మ తనయు చిందర జేయన్

క. వారించుచు కృతవర్మను
ధీరుండా సాత్య కపుడు దీప్తి చెలంగన్

ఆరింటను కృతవర్మను
సారధినిం మూట నేసి సత్వర గతుడై

క. శర ధారల గురిపించుచు
గురుసేనల పీచ మడచి కృతవర్మ నటన్
అరువది ఆరింట నిలిపి
సరి యేగెను నరు దెస కల సహచర సేన్తోన్

వ. అని పలికిన, అప్పుడా సంజయునితో ధృతరాష్ట్రుం డిట్లను.

క. గురు కృత వర్మ లలంతులె
తిరముగ నిల్చియును వారి ధీరత కెదురై
వెరువక సాత్యకి దిటవై
సరిసాటిగ పోరె నొక్కొ సమరోద్ధతుడై

క. పార్థుడు సాత్యకి కృష్ణులు
స్పర్థం జని నాజి నిల్వ సామజ బలులై
వ్యర్థంబౌ కురు రాజు
స్పర్ధ నిరర్థక మనునది సత్యం బవదే

వ. అని వాపోవ సూత తనయుండా మానవ పతితో–

క. నీకతనె కూడె నింతయు
ఆకొంటివ పెద్ల మాట అలనా సభలో
యే కూతయు కూయకనే
ఆ కలిమది నాదె నంచు అను నీ సుతుతోన్

వ. ఇపుడింతగ వగవనగునె. కాకుండునది కాక మానదని స్థిరచిత్తుండవై సమరప్రకారము వినుమని–

సీ. కుంభయ కాంభోజ కురుపతి సైన్యాలు
సాత్యకి నెదిరించ సమర భూమి
గజసేన గుదియించి కృతవర్మ చెలరేగి
ధర్మజు వెన్నంటి దరుమ నేగ
శస్త్రాస్త్ర ధరుడైన శల్యుని దరుమనై
భీషణ ఘోషుడై భీము డొడ్డ

ద్రుపద సూనుల గూడి ద్రౌపదేయులు నేగి
కురురాజ సేనల కూలనేయ

తే. లెక్క సేయక శాత్రవు నుక్కు మిగిలి
గెలుపు మాదంటె మాదంచు గెంతు లిడుచు
భీషణాయుధ తగులమ్ము ఘోషలెగయ
తగుల మాయెను సైన్యాలు తరుగ నెంతొ

తే. హరులు కరులును రథములు అవని ద్రెళ్ళ
వచ్చి బోరెను శాంత నవాంతకుండు
హెచ్చు మీరుచు కృతవర్మ పెచ్చురేగి
మత్స్య విభు సేన నాజిలో మట్టి గఱపె

వ. అక్కలకలం బాలించి సాత్వకుం డరుగు దెంచి వరుస తూపుల నెగజిమ్మి వహ్వా యనగ నిర్ధూమధాముడై నెగడి మిగుల కృతవర్మ సేనల క్రమ్మరించి రయంబునం జని త్రిగర్త సేనాస మూహములతో దలపడి నొంటి పోరాడు పాండవ మధ్యముం జేరి మొగ్గరంబు జీల్చుకొని ఉత్తుంగ మాతంగ ఆశ్విక సేనా సమూహంబులతో వచ్చిన జలసంధుం మార్కొని –

## జలసంధుండను రాజు సాత్యకితో బోరి జచ్చుట

క. ఘనతర శస్త్రము లొలయుచు
దునుముచు నాశ్విక నికరము తత్తునియలుగాన్
అని నా జలసంధు నురము
మునుకోలలు నాటునంత మూర్ఛితు డాయెన్

క. అంతన గురుడును రాజును
పంతమ్మున సాత్వు నొడ్డి పారగ దోలన్
యెంతో పటుతర సేనల
సొంతము పరిమార్ప నెంచి సాహస ఫణితిన్

వ. నిలిచి పోరునంత కుంభసంభవుంజూచి ఆతని ప్రాపున దుర్మర్షణ దుస్సహ వికర్ణ దుశ్శాసన దుర్ముఖ దుర్దమ దుర్నయ చిత్రసేనా ప్రముఖులగు కురు కుమారు లొక్క పెట్టున మిక్కుటం బగు తూర్యారవ సేనలతో శస్త్రాస్త్ర చాపధరులై సాత్యకిబొదువ అయ్యచ్యుతానుజుండు ఆ కురువీర కు మారరథికుల కెల్లరకును విద్యుత్సు భాతి అందరి కన్ని రూపులంగోచరింప వరవిడి వలె మెరయు చు ఘనచాప తూపుల విరజిమ్ముచు వారలశరాఘాతమ్ముల కడ్డదవులుచు నొంచుచు విరచుచు

నొప్పించు చుండుటయును కౌరవేశ్వరుండు కినిసి కదిసి వాడి శరమ్ముల నాతని నురవడింప–

తే. సమర భూమది కదులాడ సాత్య కపుడు
దుశ్శాసను దుర్యోధ్ను దునుమ నెంచి
కురుకుమారుల బహుసేన కుమిలిపార
బాణ అగ్నులు గురిపించె పరువు లిడగ

వ. దానికిం జలింపక జలసంధుండు–

క. తన సేనకు చేయూచుచు
అనిలాత్మజు జుట్టి ముట్ట అస్త్రము లంటిన్
యెనిమిది అమ్ముల వరుసన
దునుమాడను భీమునంటి దుర్దము దగుటన్

క. లావది యెంచుచు నాతని
పావని తన గదను గొంచు భంజన పరుడై
తావలమౌ గజ సేనల
మావటిపై యెగసి యెగసి మాతంగములన్

క. చిందర వందర జేయుచు
సందడి గొన సర్వసేన సమరాంగణమున్
కొందల మందగ కౌరవ
అందలముల నున్నవారు అవనిని గూలన్

క. హయసేనల నురుమాడుచు
దయ జూపక శస్త్ర ధరుల దయనీయముగా
నియతుండై జలసంధుకు
లయకారణు భాతి తనదు లావది జూపెన్

క. సాత్యకియుం తన సేనతొ
ప్రత్యర్థులు కురుల నంటి పార్థుకు తోడై
అత్యుత్సాహము మెరయన్
ప్రత్యామ్నాయమ్ము లేని బాణము లొలయన్

క. అతులిత ఆయుధ తతులతొ
కృతవర్మయు చిత్రసేన్డు కౌరవ గురుడున్

ధృతిదూలుచు అంద రొకట
జత గూడియు సాత్వ పార్థు చలమది ఉడుపన్

క. అటుపై సాత్యకి పార్థులు
చటులోద్ధతి చిత్రసేను సారథి నణచిన్
కుటిలుండా కృతవర్మను
దిటవులునై విరథు జేసి తెంపర ముడుపన్

క. ఈ లోనన తెప్పిరిగొని
కాలోచిత సేద కార్య కమనీయుండై
సాలోచన జలసంధుడు
సాలంకృత చాపధరుడు సమరము జొచ్చిన్

క. ఆచార్యుని దుర్యోధన
సహచరులం గూర్చికొనుచు సాత్యకి తోడన్
వాచాలుడు మాట లెగసి
రాచరికపు ఠీవి మరచి రాక్షసు డగుటన్

క. కలగిం మానస మందున
చలమెంతన బాహు చాప చాలన విదుడై
యిల గూలగ జలసంధుని
తలద్రుంచెను సాత్యకపుడు తద్దయు కినుకన్

వ. ఇటు జలసంధుడు నేలం గూలుట జూచిన ఆచార్యుండు చాపము నంటి–

క. ఇరువది కోలల సాత్యకి
నరదమ్మును మూట విల్లు నలుబది మూటన్
నరు రథ టెక్కెమ్ము లెగయ
పరవశుడై పోరె చాల పార్థుని తోడన్

## సుదర్శనుండను రాజు సాత్యకి నొడ్డి నేలం గూలుట

వ. అప్పుడాచార్యుని కడ్డముపడి సాత్యకి తన నిశిత బాణపరంపరా ఘాతమ్ముల కురుసేనల నురుమాడుటయును, సుదర్శనుండను ధరణిపతి–

క. దుర్యధను అభిమానులు
పర్యాలోచనుడు సాత్వ బల్లిదు కెదురై

కార్యాకార్య ధురీణుడు
తూర్యారావంబు లెగయ దొర్దర్పమునన్

క. చతురంగాయుధ సేనల
మతిమంతా సాత్వు దాకి మారణ కరుడై
సతమత పరచెం పాండవ
ధృతిమంతుల వీర సేన దూలగ జేసిన్

వ. సాత్యకి యాదవ సైన్యముల కెదురొడ్డి ఆ సుదర్శన ధరణిపతి –

క. రథ గజ తురగాధిపతుల
అథమాథమ మొక్క లక్ష అవనిని గూల్చన్
రథ సారధి అశ్వమ్ముల
వధియించెను సాత్య లపుడు వాయిడి రథికున్

వ. ఇట్లా కేశవానుజుండు వాయిడి సుదర్శన ధరణిపతిని సేనాసహితముగా వధియించి తన సారథిం జూచుచు–

క. గురుడను సాగర మీదితి
చిరు గాల్వలు డలప నాకు జనకగ నితరౌ
నరపతుల జోలి పోవక
అరదమ్మది దోలి నడుపు అర్జును చేరన్

వ. అదె ఆదెస వివ్వత్సు గాండీవ గుణ ధ్వని వీనులవిందొనర్చు చున్నయదినేడు. పాండవ మధ్యముం డిచ్చిన ధనుర్విద్యా చాలనంబు మెరయ పాండు సూనుల కేను జేయు భక్తి స్నేహ బాంధవ్యమ్ములు విరియ, గురుండు యిర్వురు భీభత్సులని తన మదిం కలంగునట్లు చేసెద నను అవసరంబున, కాంభోజ యవన సాళ్వ సైన్యంబు లడ్డు దగులుటయును.

క. వారల ఢీకొని సాత్యకి
ధీరత కాంభోజ యవన ధీరోద్ధతులన్
వారణ జేచు వింటికి
హారతి యొనరించి దివికి అర్పణ జేసెన్

వ. ఇవ్విధంబున వెండియు సమద్ధాంత తరంగముల భాతి తనపై కెగయుచు విరుచుకుపడుచు వచ్చిన కిరాతక శర్బర బర్బర మ్లేచ్ఛుల రూపడంచి లేళ్ళ కదుపులపై కురుకు బెబ్బులి చందమ్మున పోవంబోవ దుర్యోధన దుశ్సాసన చిత్రసేన బాహ్లిక వివింశతి శకుని దుర్ధర్షణ క్రథ ప్రభృతి

నికరంబులు వాని పిరుందన రభసంబునం వెంటంబడి దరుమనగు అక్కలకలంబాలించి తన సూతు నాలోకించి –

క. మందగతి దోలు అరదము
సందడి గొని వెనుక వచ్చు సాహస రిపులర్
అందంద దూలిపడగా
చిందర వందరులు గాగ చెలగెద ననుచున్

క. వెనుకకు జూడకె శరముల
జనకంగా పిరుద వచ్చు జెట్టుల సేనన్
మునుకొని రాలగ జేయుచు
తనుగా అనిపించు కొనుచు తరలెను ముందుక్న్

క. రాలెను వేనకు వేలుగ
రాలంగా మిగుల సేన రాయిడి దొలగన్
చావం గురియుచు ములుకుల
పాలంబడి జావ జేసె పార్థుడు పొగడన్

వ. ఇట్లు సాత్యకి తన అరదమ్మును అర్జున సాన్నిధ్యమున కేగ నడపుటయును–

క. చుట్టుం ముట్టెడు కౌరవ
జెట్టుల దూలంగ నేసి జీరుచు నరుడున్
దిట్టత జూపుచు పెనగొని
మట్టిం గరపుచును కురుల మాన్పడ జేయన్

క. దివిజులు మెచ్చను వారలు
రవితేజము మించి చెలగి రణవిధి నెరుపన్
అవహితమై భువి వెల్గులు
కవి కులముల రాతలందు గాఢత నొందన్

మ. కురు రాజన్యులు కౄర నారసములం కోకొల్లలై బారగా
విరుగం జేయుచు సాత్యకీ నరు లహో వీరోచితాస్త్రాలతో
తిరుగం నేయుచు కౌరవోద్ధతు లలా దేదీప్య మానోద్ధతిన్
వెరవుం దోపను పాండురాజ సుతకుం వేయేల సర్వాత్మకున్

వ. ఇత్తెరంగున బీరువోక భీతిం గొల్పుచు పార్థ సారథుల కెదురు నిల్చి పోరుచు దుశ్శాసన

దుర్యోధనులు వివిధాయుధ శస్త్రాస్త్ర ధరులై–

క. తమ్ములు దొరలును తామును
సమ్మానిత నృపుల తోడ సాహసవృత్తిన్
రమ్మని పాండవు కెదురుగ
అమ్మో ధృతరాష్ట్ర తనయు లంచును దలపన్

**దుశ్శాసనుడు పార్థ సాత్యకులతో పోరి యోడి పరుగిడుట**

క. రోష కషాయిత లోచన
భీషణుడా దుశ్శసేన్డు భీముని కెదురై
పాషాణాస్త్రము లంటుచు
ఘోషింపను దిశలు నాల్గు ఘూర్ణిలు రవళిన్

క. శర వర్షము గురిపించుచు
సరిదాకుచు భీమునొడ్డి సమరోద్ధతుడై
తురగాధిప రథ సూతుల
తరిగొని యా పాండ్వ సేన తరుగగ జేయన్

క. గదగొని యా భీము డపుడు
అదయుండై దుశ్శసేను అదుమగ పెలుచన్
పదపద యని యిర్వు రపుడు
కదియుచు పోరాడి కండ కదుములు గట్టన్

క. వారల యుద్ధతి గనుచును
బారులు దీరియును సేన భండన మాపిన్
ధీరత జూచుచు నుండిరి
వీరుం డెవ్వండొ దెలియ వీరల లోనన్

క. అని యాదట జూచు జనుల
విని వచ్చియు సాత్య కపుడు వివశుం డగుచున్
అని నేమరి తనువు లొలయ
పని లేదా మీకు నంచు పరిపంథింపన్

వ. వారలు ముష్టియుద్ధము జాలించి తమ వారల గూడ నేగుటయును. అపుడాచార్యుం డా దుశ్శాసను డాయంజని సేమం బరసి వానితో యిట్లను.

క. కనుమదె విరిగిన మనయా
రణ వీరుల సేన వేలు రణమున ద్రెళ్ళన్
అనువౌ సమయము కాదిది
వనజాక్షుని అనుజు గూడి వచ్చిన చోటన్

క. మరచితె మున్నా సభలో
నిరసించుచు పాండ్వ నింతి నెమకిన చోటన్
నరునా భీముని పల్కుల
తరమెంచక భీముతోడ తలపడ నీకున్

ఆ. బ్రతుకు తెరువు మీద బడయంగ ఆశున్న
ధర్మ తనయు బిల్చి ధరణి బంచి
యిమ్ము అనుచు బల్క యింతన సరిపోవు
ననుము అన్నతోడ ననగ నవదె

క. అన వినియు వినని యట్టుల
మనమున విముఖత ఒడమగ మానవ పతియున్
కినుకది చూపక మోమున
తన దారిన యేగ నపుడు తడబడి గురుడున్

క. తనుగా సేనల గూర్చుకు
ధనురాచార్యుండు తనదు ధనువును అంటిన్
అని మొన కేగెను ధర్మజు
వనజోదరు పద్మనాభు వాసవు సుతుతోన్

వ. అవార్య దోర్వీర్యంబు మెరయ మెరగు శరవాలంబుల వాడి జూపుచు-

క. చతురంగాధిప సేనల
ధృతి దూలగ నేసి పరచి దవ్వుల దూల్పన్
మతిమంతులు ద్రుప వంశజు
లతి వీరుడు ధీరకేతు అనుజుల తోడన్

వ. ఆ ద్రోణ సేనానీకముల కడ్డు దవులుచు-

క. మారణ హోమమ్ము నెరపి
శూరాగ్రేశరు లనిన సోదరు లొకటన్

వీరాగ్రేశరు ద్రోణుని
సారధి తురగముల ద్రుంప సత్వర గతుడై

క. ఘోరాస్త్రమ్ముల బరపుచు
క్రూరుండై మీది కెగసి కరుణది లేకన్
వారల సేనా సహితము
సోదర తండమ్ము నెల్ల స్రుక్కగ జేసెన్

వ. ఇట్లు ద్రుపద వంశజులైన వీర ధీర కేతులును వారి అనుజులు చిత్రకేతు సూనుండ దృష్టద్యుమ్నుండు మండి పడుచు ద్రోణునిపై–

సీ. కన్నుల కెంజాయ గర్వోన్నతుం డౌచు
దంతి తురగ సేన దండు వెడలి
కుంభ సంభవు తోడ ఘోరాస్త్ర శస్త్రుడై
శరజాల తగులమ్ము జాల బరుప
రణరంగ శూరుడా రాధేయు గూడుక
ద్రుపద సూనునిపైన దూకి చాల
చతురంగ సేనలం జావంగ జేయుచు
పార్ధ సారధు లెంతొ భ్రాంతు లవగ

తే. కురుల పాండవ సైన్యాలు క్రుద్ధులౌచు
ఖడ్గ ధారులు తమదైన గాఢ బలిమి
కొట్టు మిట్టాడ రణ భూమి ఘోర కలన
ద్రుపద సూనుని బలగాలు దోహలింప

వ. ఆచార్య ద్రోణుడు తనదైన అస్త్ర లాఘవమ్మున దృష్టద్యుమ్ను దూలనేసి రథముధనువు విరిచి రథ గజ తురగ ఛత్ర చామర టెక్కెమ్ముల దునియలుగా నొనర్చ దుశ్సాసనుండు మరలసాత్యకి తో డం గదియ దుర్యోధనుండు ముప్పది నూర్ల రధాయుధ త్రిగర్తుల తన తమ్మునికిందోడ్పడం బంప వారల నెల్లర కెదురొడ్డి ఆ యదు వృష్ణికుల సంజాతుండు పంచ శత ముఖ్యరధ రధిక సారధి సై న్యముల విశిఖాస్త్ర శరపరంపరానేక వివిధోజ్వలుండునైపంచత్వము నొందించిన త్రిగర్తులు దయనీ యతనొంది ద్రోణుదెసకుం పరదెంచం యువరాజు దుశ్సాసనుండుసాత్యకి నిశిత శరమ్ములం తన వాడి తుములమ్ముల దూలనేయ–

క. కినియుచు సాత్యకి తన
ధనువున దుశ్శాసు్ను చేతి ధనువును నొంచిన్
తను కవచము దెగ గొనుచుం
మునుకోలల నురము నంటి మొనసియు పెలుచన్

వ. భీమసేను ప్రతిజ్ఞం మది దలంచి మొనసియు దునుమక విడుచు టెరింగిన భీమసహదేవులు దుశ్శాసనుం వెంటబడి –

క. నానాయుధ పాణులునై
సేనా నివహమ్ము నొడ్డి చెచ్చెర గతులై
శయనేయుం బురి గొల్పుకి
రానౌ సైన్యాల నొడ్డి రాధేయు డటన్

క. మన వారలు కురు సేనలు
వెనుకం జన భీము నొడ్డి వివిధాయుధుడై
అనినా ధర్మజు సాత్యకి
పెనగొని వెంటాడి చెండె పెక్కగు సేనన్

వ. అప్పటి రాధేయుని శరధాటికి తత్తరపడి వెరగందుచు ధర్మజ భీములుతమకము జూపుచు తమతమ సైన్యముల బురిగొల్ప–

క. అంగాధిప రాధేయుడు
భంగించుచు పాండ్వ సేన్ల పరుగిడ జేయన్
సంగతుడా ద్రుపద సుతుడు
లంఘించియు దునిమె కర్ణు లాఘవ శరమున్

వ. అల నట కవ్వడియును యుగాంతక కాల రుద్రుని భాతి రౌద్ర మూర్తియై మారణ శర పరంపరా వృష్టుల గురియుచు సంశప్తకానీకంబుల భయభ్రాంతులం జేయుచుండ గురుడు కురు బలంబులం గూర్చికొని కౌంతేయ బలంబుల బొరిగొనుచుండె. ఇవ్విధమునఅనేకానేక అక్షౌణీ సైన్యంబు లమ్మువ్వురి చేతను హతంబగుచు నుండంజూచి భారద్వాజుండు పాండవ సైన్యంబుల సంరంభమ్ము జూచి తలకొని ఒక్కరుండును–

సీ. వనజ వనము జొచ్చు వారణంబును బోలి
పాండవ జృంభణం బణచ నంత
వెఱపింతయును లేక వివిధాస్త్ర శరధాటి

ధర్మజు డెంతయుం ధాటి జూప
ద్రుపదాది విరటుల ద్రౌపదేయుల భీమ
దుర్వార శరముల ద్రుంచి గురుడు
నకులాది సహదేవ నాజి కేకయ సింహు
నురుమాడ దరియుచు నుత్సహించి

తే. పదులు వందలు వేలుగ బాణ తతుల
అశ్వ వారణ పదగుల అస్త్ర ధాటి
కలచె పాండవ సైన్యాల గణుతి కెక్క
దురిత వారణ చాపుడా ద్రోణ గురుడు

వ. దానిం గని కుపితుం డగుచు పాండవ సేనాని–

తే. ద్రోణు చాపమ్ము దునుమాడె ద్రుపద సుతుడు
అతని వింటిని విరిచె నా అస్త్ర గురుడు
ఇట్టి తెరగుల భంగిచ్చు యిరువు రపుడు
యినుమడించుకు యోద్ధతం యీర్ష్య తోడ
సమయ జేసిరి యిరు సేన్ల చాల చాల

వ. అత్తరి కేకయ మహీనాధుండు బృహత్రక్షకుడు ద్రోణాచార్యుం దాకుచు –

క. శరధారల గురిపించుచు
శరగురు నా ద్రోణు నొడ్డి సాయక తతులన్
విరచుచు నేలకు గూల్చెను
వెరగొందగ నెల్లవారు వింతగ జూడన్

వ. ఆచార్యుండును నాతని లెక్కింపక–

క. వివిదాయుధ శస్త్రాస్త్రుల
అవిరళగతి వెంటనంటి ఆ కేకయుపై
పవనోద్ధతి మించి చెలగి
భువి కొరుగగ జేసె పటుత భూధవు లడరన్

వ. మరియు నా కేకయ బృహత్రక్షునకు తోడుగా వచ్చిన శిశుపాల తనయు దుష్టకేతును జరాసంధుని కొడుకును క్షత్రవర్మయు కుంభసంభవుతో అనేకానేక యుద్ధ గతుల వివిధాస్త్ర

గదాయుధ ప్రహరణులై పోరి మడియుటయును చేకితానుండు తలపడి శతాసుగ ప్రయోగ పాత మ్ముల ఆ అస్త్ర గురుని తాకి నిలువలేక పరుగిడుటయును.

క. పెక్కంద్ర నుక్కడంచుచు
యెక్కుండై ద్రోణ గురుడు యెంతయు ఘనతన్
స్రుక్కం జేయగ తమ దెస
ఒక్కనినిం లెక్క గొనక యేకోధృతుడై

వ. వానిం గని ఆ సమయంబున పాంచాల పతి ద్రుపదుండు తన మనంబున యీ బాపడు వృషభమ్ములం బోలు భూపాలవరుల నెల్లరను స్రుగాలమ్ముల కాహారముగా నొనర్చువాని వారింప వలయునని తన మొనల బురిగొల్పుకొని అక్కజంబగు కయ్యంబు గొన పాండవాగ్రజుం డాత్మ గతంబున–

## అర్జునునకు తోడుగా భీముని బంపుట

క. ఒక్కండా నరు డక్కడ
పెక్కగు కురు మూక తోడ భీతిల కెంతన్
ఉక్కులు సంశప్తకులతో
యెక్కుండై పోరు టదియ యేర్పడ దెలియన్

వ. అనేక తెరంగుల చింతించుచు ధర్మజుండు భీముం జేర బిలిచి–

చ. అనువది కాని వేళల వనాంతర సీమల నుండునాడు తా
వినిచెను యిట్టి నిస్వనము వీనుల విందువు నీవునుం కటా
కనుమదె దేవదత్త మదె గాండివ ధన్వుని ఆర్తనాదమున్
అనుజుని కావగా జనుము ఆప్తత నెంతయు వాయు నందనా

వ. అనవిని యాతండన్నగారిని ననునయించి–

చ. భయపడ నేల అన్న విను పార్థుకు తోడుగ కృష్ణుడుండగా
దయగల నీదు మానస ముదాత్తము ధైర్యము తోడ నుండిదే
రయమున యేగువాడనని రాక్షస తేజుల కౌరవాదులన్
దయ అను మాట లేక మది దౌష్టత ద్రుంచెద దుర్మదాంధులన్

వ. అని ద్రుపదాత్మజు నవలోకించి కుంభసంభవు ప్రతిజ్ఞయు బలిమియు నెఱుంగుదు. అప్రమత్తుండవై అన్నగారి అవలోకనము మరువకుండుమని పల్కి–

క. ఏగెద నర్జును కండగ
వీగక మా యన్న మాట వీసంబైనన్
సాగగ నీయను కౌరవ
ఆగడములు అనిన యింక అమితోద్ధతిమై

వ. అని భీమసేనుండు అనితర దుర్భేద్య నిర్మితంబగు రథమ్ము నధిరోహించి సింహనాదమ్ములు చెలంగ మదమత్త గజాశ్వ సైనిక సందోహుండై యేగు నవసరంబున పాండవాగ్రజుని దలంచుచు యేగు భీముని ముఖారవింద సంశయముల గమనించి ద్రుపదనందను డాతనితో యీ–

క. పాంచాల పతి సుతు నని
వంచింపగ తరమె యేర్కి వాసవ సుతులా
సంచలితు ధర్మజుని దెస
అంచితుడా గురుని కైన అగునే జూడన్

వ. నిస్సంకోచనా లోచనుండై యేగుమన్న, అనిల సుతుడు గొనయము సారించి రణతూర్యం బులు మెరయ తూణీరంబులు సవరించి విశోకుని సారధ్య సామర్థ్య మింపు గొల్ప లేళ్ళ గమిం గనుచు చెలగు కొదమసింగమ్ము చందమ్మున కురుసేనా నివహమ్ములపై కెగయ వానిం దలపడి నీ సుతులు దుశ్శాసనాదుశ్శల చిత్రసేన వివింశత దుర్ముఖ దుస్సహ వికర్ణవిందానువింద సుముఖ దీర్ఘ బాహు సుదర్శన బృందారకులును సుహస్త సుశేణ దీర్ఘలోచన అభయరౌద్రకర్మ సువర్మ దుర్వి మోచనులును అనేకానేక వైవిధ్య గదాయుధ ఖడ్గ తోమర ముసల ముద్గల బాణాస్త్ర శస్త్ర దండ ధరు లగుచు–

క. పెనగొని చెలగిరి దురితన
అనిగూల్చు పోరి రెంతొ అనిలాత్మజుతో
మునుకొని కౌరవ్యు లనుచు
వినిపింపను సంజయుండు విశదము నృపుతోన్

## భీముడు మొగ్గరము జొచ్చుకొని అర్జునుని చేరుట

వ. మరియు నిట్లు భీమనాయకుండు మనవారల నెవ్వరిం లెక్కింపక క్రిందుచేయుచు సంద్ర తరంగముల మధ్య నవలీల జొచ్చుకొను మహామత్స్యంబు కైవడి కురు సేనాసముద్ర తరంగము ల జీల్చుకొని మొగ్గరము జొరబడ–

తే. ఎందరెందరు యొడ్డినం యెదురు లేక
చీల్చి చెండుచు యోద్ధతి చెనకి బోవ

చూచుచుండెను గురుడును చోద్యమంది
అడప కుందునె వీనినిం అనుచు మదిని

వ. అటుల భీముడు మహా సంరంభుడై గురుడు చూచుచుండ–

క. శర వృష్ఠుల గురిసి దిశల
పరవశుడై చూచుచుండ పాండవు డెంతన్
వర జనితుడు వాయు సుతుడు
తరమెంచక కురుల సేన తరుముచు రావన్

క. ఎదురౌ వారల నెల్లర
కదియుచు భుజ వీర్య శక్తి కౌరవు లదరన్
మదమత్తత చెలరేగియు
అదయుండై జీల్చి చెండె అద్భుత రీతిన్

వ. అటుల దుర్యోధన హితులై వచ్చి అని జొచ్చిన భోజ కాంభోజ యవన మ్లేచ్ఛ బలదులనెల్లర బెబ్బులి విజృంభణమున వారు ఆటవిక జంతుజాలమ్ములరీతి పారంద్రోలి, సాత్యకి సమరోల్లాసంబు కనుంగొని తనదివ్య రథంబుమెరయ కౌరవ యోధ మధ్యమున శరవృష్ఠుల బెనంగు సవ్యసాచింజూచి సింహనాదము చేసినఅన్నం గనుంగొనిప్రియంబున అర్జునుండున హరియును గర్జారవ ఘోషణమ్ము లొలయ గగనంబు ప్రతిధ్వనింపఅమ్మహా రవము లాలించియుధిష్ఠిరుండు భీము సంజ్ఞాపనంబునకు సంతుష్ఠుండై మెచ్చి కృష్ణార్జున శంఖ నాదములు విని బొంగుచు పార్థుండు తన ప్రతిజ్ఞం నెరపి వచ్చుటయది నిశ్చయమని మది నెంచి కౌరవపతి సైన్యంబులు బలువిడి బొలయుటయుందెలిసి యికనైనం ఒక దీరునకు వచ్చి యున్నవారిని కాచుకోనగు నొకోయని యూహించుచు కయ్యంబు చేయుచుండె ననివిని ధృతరాష్ట్రుండు సంజయునితో యిట్లను. ఆ వృకోదరుండు–

ఆ. నాదు సుతుల గాల్ప నడయాడు కార్చిచ్చు
అనిల సుతుడు దెలియ అగ్ని కాదె
వాని నొడ్డి గెల్చు వాడొక్క డుండెనా
తలపలేను మదియు తల్లడింప

వ. అనుచు వాపోవ సంజయుం డప్పు డాతనితో–

ఆ. కర్ణు డడ్డె వాని కడు ధీరుడై నిలిచి
చండ తీక్ష్ణ శరము చాల గురిపి

అనిల సుతుడు వాని నలయించె రెట్టించి
అంగరాజు గురిసె నంపవాన

ఆ. ఇట్టి పోరి మధ్య యిర్వురి ధన్వులు
విరిగి పడియె క్రింద వింతగాను
వేరు ధన్వు లెత్తి విఖ్యాతి రణధులు
పోరి రెంతొ చాల భూరి యశులు

వ. అట్లు కాదని భీమసేనుం డప్పుడు తన గదా దండమున సూత నందనుని రథాశ్వముల విరుప, విరథుండైన కర్ణుండు–

ఆ. వేరు రథము నెక్క వెడలంగ వెన్కకు
కలగ బాఱె సేన కడు భయాన
అట్టి సమయమందు ఆచార్య ద్రోణుండు
వచ్చి చూచె వాని భయము బాప

## దుర్యోధనుడు ద్రోణుని దూలనాడుట

వ. అదే సమయమున సేనలతో అటు వచ్చి గనుచు గురు ముఖుండై–

క. సద్దుగ జూచి సుయోధను
డద్దిర యీ తరుణ మందు అవనీసురయో
ఖుద్దుగ జూడంగ నగునె
ఒద్దిక ఆ భీమ అనుజ యుద్ధతు లగుటన్

క. భీమోద్ధతి మీర లిటుల
ఆమోదిత హృదయు లగుట ఆంతర్యమునన్
ఆమోదిత కార్య మగునె
దామోదర సన్నిభుండ ధరణీసురువై

క. గురు డోడెడు అనుమాటది
సరి గాదను లోక నింద సంభవపరుతో
ఉరు వారధు లింకు టనరె
పరువము కాపాడుకోను బ్రహ్మోపత్యా!

క. ఈ భంగి నీ వడంగుట
నా భాగ్య మెట్టు లగును నాయను రీతిన్

లో భావ్యు వగుట దెలియను
లాభోధృతి లక్ష్య సిద్ధి లక్ష్యం బగునే

చ. అనియెడు వానితో గురుడు ఆపుము మాటలు చాలు నింక నీ
అని విధ మేమొకో దెలియు అర్జును మాటలు ఆప్త గాచుటన్
మనలను నమ్మినాడతడు మానుగ గాచుట తప్పదంచనిన్
కనుగొని యేగు నీ వటుల కవ్వడి నడ్డుచు గావ సైంధవున్

చ. మిగిలిన వార లందరిని మీదికి రావక నుండ జూచెదన్
తగులము మిక్కిలై చెలగు ధర్మజు బట్టగ జూచువాడనే
పగులగ జేతు సైన్యముల పార్ధని జేరక నిల్వరించెదన్
వగపది మాను నీ మనము బాధిలకుండగ జేతు నేననెన్

వ. సయోధనుండు తన బలంబుల బురిగొల్పుకొని యేగుటయు, కృతవర్మచే నివారితులైయేగిన ఉత్తమౌజ యుధామన్యు లిర్వురును అర్జున గుణధ్వని విని మరల కౌరవ బలంబుల దాక వారిం డాయుచు దుర్యోధనుండు పోరి కురుక.

క. బెట్టగు సంగర మొడమెను
అట్టిట్టని వార లొకట ఆ కురు నృపుతో
బెట్టిదమౌ శరధారల
గట్టిగ పోరాడి ద్రుంచ్రి కౌరవు ధనువున్

వ. అంత కౌరవపతి సుయోధనుండు–

క. వేరొక వింటిని గొనుచును
ఆరమ్ముల సంధించి వారి అరదాశ్వములన్
ధీరుండై శరధారల
సారధి నా ఉత్తమౌజు సాధించె ననిన్

వ. ఇటుల ఉత్తమౌజు పరాభూతుం డగుటయు కినిసి యుధామన్యుండు తన చతురంగ సేనా బలగమ్ముల మోహరించ్కు కౌరవానీకమ్ములపై కురుక, వారి మధ్య–

క. అరి వీర భయంకర రణ
మిరు వాగులు వెల్లువెత్తి యింతయు నెంతై
కర చరణమ్ములు డొల్లగ
శరధారల మడియ నైరి శత సైన్యమ్ముల్

వ. మరియు ననేకముగా వారణాశ్వమ్ములు గూలియు చాపంబులు విరిగియు ఆయుధ ములు దునియలగుచు రక్త ధార లొలయించుకు–

క. కర్మాను బద్ధు లగుచును
నిర్మల దేహాభి జాడ్య నిశ్చల చిత్తుల్
దుర్మద సేవాను పరత
మర్మం బెరుగని హృదయులు మహితోద్ధతిమై

క. ఆశుగములు రెట్టించుకు
నాశన మార్గంబు బట్టి నృప జయ కాంక్షుల్
ఆశా పాశము ద్రుంచుకు
ఆశింపక ప్రాణ మాన అభిమానమ్ముల్

వ. ఇటుల సాగిన మహారణ సంగ్రామమ్మున భీమోద్ధతి శరాయుధ గదాఘాతమ్ముల కెరయుచు దుస్సహ దుర్జయ అజయ విజయ దుర్ముఖ రణాదులు తమ లావు కొలంది మహాస్త్ర శస్త్ర పాణు లై పోరుచు వీర సర్గద్యుతు లైరని దానిం సహింపని రాధాతనయుండు భీము గదను తన శర లాఘవమ్మున దూల నేయుటయును. మరియును ఆతని తనుత్రాణమ్మును దునుమలు చేయుట యును వేరొండు గదం గొని ధర్మజానుజుండు పాదచారియై పెనంగుటయును, సుయోధనుండు సత్వరుండై పనుపం చిత్రవిచిత్ర చిత్రాక్ష చారుచిత్రులును చిత్రధ్వజచిత్రాయుధ చిత్రకర్మ లాతని పై దలపడుటయును, వాయునందనుడు రూక్ష కషాయితాక్షుం డగుచు మహావాతధూత సంరం భుడై అక్కుమార సప్తకమును రథతురగ సారథి సహితముగానేల దూలనేయుటయు, సూతనంద ను స్యందనమును తునియలు గావించుటయును వేరొక్క స్యందనారూఢుండై ఆతండు ఆ పాండు నందనునిపై నురవడింప–

క. మరువంశా సంజాతులు
శర లాఘవ విస్ఫురాణ సమరోత్సాహుల్
యిరువురు తమ శక్తు లెగయ
తరమెచ్చుగ పోరి రెంతొ తమకులు తమలోన్

క. గజిబిజి యగు రణమందున
మజ జూపుచు శక్తి మిగిలి మరువంశజులై
విజయుండై కర్ణు డెగసె
భుజ గర్వము డించి భీము పొగరడగించెన్

వ. భీమసేనుండు కొంత వెరగు పడియు వెన్నీయక నిజశక్తిం జూపుచు మున్నర్జునునిచేనిహత మైన గజాశ్వ అంగశేషముల నాయుధములుగా గొనుచు తరుముకొని వచ్చు కర్ణ స్యందనమునకు దుర్గమనంబగునట్లు అర్జునాశ్వ ప్రదితమ్ములైన చతురంగ స్యందనముల మాటునకుంజొచ్చినయా–

తే. డస్సి పడియున్న భీమ్చూచి యిస్సి యనుచు
బెండు వోయిన అనఘు నుద్దండు జూచి
కుంతి కిచ్చిన వాక్యమ్ము కొంత దలచి
అలతి నవ్వున దిలకించి అనియె నిట్లు

## కర్ణుడు భీము నవమానించుచు పల్కుట

తే. భండ నమ్మది నీకేల తిండిబోత
ఇంటి కడనుండ్క వంటలం వండి దినుచు
కాయ కసవుల కుడుచుచుం కానలందు
ముక్కు మూసుకు పడియుండ్క మునుల సేవ

క. నా యట్టి వాని తోడన
నీ యట్టి అలతి కగునె నిజమూహింపన్
కో యను ఘన గిరుల జెణక
ఢీ యని పొట్టేలు కగునె ఢీకొట్టంగన్

క. కొమ్ములు విడి యూడి పడును
గమ్మగ కూర్చుండు మింట కాదని వస్తో
దిమ్మెరపో ఆడింతును
అమ్ముల ఘన వృష్ఠి యందు అనియెం మిగులన్

క. అత్తరి ఆ కర్ణు డడలి
తత్తర పడ కృష్ణు బావ దర్శను లగుటన్
గుత్తగ గురిపించి శరము
సత్తువ చూపించె నరుడు చాపము నంటిన్

క. ఆ తరి నాతని శరముల
లేతిగ దూల్చెను గురు సుత లేవడి గాకన్
పోతరులై కురు యూథము
జాతరులై పార్థు నంత్రి చాతురు లగుచున్

చ. గురుసుతు గాంచి యన్నరుడు క్రుద్ధత గాండివ మెక్కు పెట్టుచున్
ధర సుర తేజసంబు విన దార్శ్నిక శాస్త్రము లందు జూపకన్
కురుకుల కయ్యె మందు ఘన కోవిద చాపుడ విప్రమోత్తమా
తిరముగ నిల్చి పోరుటది తీరదు నీకిటు రాజసంబునన్

క. అనుచుం బ్రొక్కియు ముందుగ
వినయమ్ముగ చాప మంటి విడువగ నమ్ముల్
కనుమిదె నా క్షాత్ర మిదియ
అనునంతన సాత్య కపుడు అడ్డుచు వానిన్

క. నేనుండగ నీ కేటికి
కానున్నది కాకపోదు కౌరవు తోడన్
మాన్యుండీ గురు పుత్రుడు
రానై సంశప్తకు లల రా రమ్మనుచున్

క. నీకై జూచుచు నున్నా
రేకంబుగ వేనవేలు యేకోధృతులై
వీకం జేయుము వారల
నేనీ బ్రాహ్మణుని నడ్డి నిలదీతనుచున్

క. పల్కెను వానిం జూచుచు
ఉల్కియు తా దలచి గురుని ఊసది మదిలో
నిల్కడ లేకుండ నవుచు
వాల్కన్నుల జూచి వాని వహ్వా యనుచున్

వ. సాత్యకీ భీముల నుద్దేశించి–

క. ఎంతటి వారలు మీరలు
సుంతయు దలపకనె గురుని సోదరు అన్నన్
వింతగదా యిటు వచ్చుట
యెంతటి రణమో గురునితొ యేర్పడ దెలియన్

వ. అనునంతట ఆ గురుసుతుండు సాత్యకితో తలపడి –

క. అరువది ఆరమ్ము లిడుచు
విరిచెను ఆ యదువు రథము వీగక నతడున్

తిరముగ నిల్చియు విరచెను
సరిగా సరి అమ్ము లేసి సారథి రథమున్

క. మరియును తరుగని ధీరత
పరిపరి శస్త్రాస్త్రు లంటి పాయని కినుకన్
తరిగొని పోరిరి తమలో
దురితులునై శాత్రవు ఘన దుఃఖితు చేయన్

క. భీకరమౌ పోరి నడుమ
తా కూర్చుకు భూర్శ్రవుండు తానుగ సేన్తో
యేకంబై యెదుని కెదుర
ఢీకొట్టుచు నిల్వ నంత ఢీ యని యదువున్

## సాత్యకితో బోరి భూరిశ్రవుడు చచ్చుట

ఉ. అక్కర మాలి వస్తినని ఆ తరి ఉండక ధర్మజుం కడం
ఇక్కడ గూడ నుండనయి యెక్కొని ద్రుంచగ శత్రు సేనలం
ఉక్కడగించుచుం కురుల ఉద్ధతి మాన్పగ సంగరోద్ధతిం
స్రుక్కగ జేసి నాదు పస జూపగ వస్తిని కాసుకొమ్మిదే

వ. అని వెండియు సోమదత్త సూనుతో యిట్లను.

చ. విరుతును నీదు లావన విందువు వింతలు యెందు లేదనన్
పరిపరి పొక్క జేతు నిలు భండన భూమిని సేన తోడుతన్
కురు విభు పక్ష పాతివయి గ్రుమ్మర వస్తివి విశ్వసింపగా
తిరమిది పంపుదుం దివికి ధీర నృపోత్తమ కాచుకొమ్మనిన్

క. ఘనమౌ వింటిని యెత్తుచు
వనజాక్షుని దలచి మదిని పార్థుని కెడమై
యెనిమిది అమ్ముల వరుసన
మునుమున భూరిశ్రవునితొ ముందుకు దూకిన్

క. అంటుచు సేనల నన్నిటి
వింటికి యెడ మీయ కుండ విడుచుచు అలుగుల్
మంటికి మింటికి ఒకటిగ
కంటికి కనబడకుండ దూసి గర్వోన్నతుడై

వ. భూరిశ్రవుండును ఘనచాపధరుండై చతురంగ సేనావాహినులతో ఆ సాత్యకిని జుట్టు ముట్టి ఆ యదు పుంగవ వీరవరుని తన వింటిని యెక్కిడి–

క. అరదము టెక్కెము వరుసిడి
విరుచుచు చక్రాల్ గొడుగులు వేనకు వేల్గా
తరిమెను సేనల నన్నిటి
దురితుండై పాండ్వ సేన్ల్న దుస్సహు డగుచున్

వ. దానిం గని విష్ణుండు జిష్ణునితో యిట్లను.

క. నీకై వచ్చెను సాత్యకి
తాకుచు కురుల సేన తత్తర పడగా
తేకువ సూనున కెదురై
యేకోదరు భాతి కావ యెంతో దయతోన్

వ. అని పలుకుచుండు నంతలో సోమదత్తనూజ భూరిశ్రవుండు మరల దానవాంతకానుజ ఆ సాత్యకిందాకి యోపిణంత జేయుటంజూపి సహింపని క్రీడి తన గాండీవాస్త్రముసంధించి–

క. ఆతని కెదురై తృటిలో
పాతిక శరములను డించి పడగొట్టగనిన్
యేతరులై చూడ నగుచు
భీతిలి ఆ సేన బారె పెర దోవలకున్

వ. అటుల పరాభూతుండై పడియున్న ఆ సౌమదత్తిం మడియింపక కిరీటి వెనుకాడుటయును, తేరుకొని ఆతండు ఆ చెంతన అలసి సొలసి పడియుండిన సాత్యకి కడ కేగి వాని కాల దన్నుచు నురుమాడ నెంచ పార్థుం డాతనితన కరవాలమ్మున గుచ్చి వారించుటయును.అట్లు తనను వారించినందుల కాతడు పార్థుని యెడ కినిసి గర్హించి మాటాడుటయు, అది సహింపని సాత్యకి తేరుకొని లేచివచ్చి వలదనుచున్నను తనవాడి ఖడ్గమున ఆతనికుత్తుకనురుమాడుటయును, అది తగదని గర్హించు వారల కయ్యభిమన్యువధ ప్రకారం బుపన్యసింపఅందరును ముక్కునవ్రేలిడుకొను వారగుటయునువిన్న ధృతరాష్ట్రుండు సంజయునితో యిట్లను.

## ధృతాష్ట్రుడు సాత్యకి పరాభవ కార్య కారణ మేమని అడుగుట

క. గురు కృప కర్ణాధి రధిక
ఉరు ముఖ్యుల కలవి గాని ఉద్దండుండా

నరు శిష్యుడు సాత్య కటుల
కురు విభుచే తన్న బడెడు కార్యం బేమా

క. అనవుడు యాతం డప్పుడు
వినుమని ఆ కథ వివరము లన్నిన్
తను దెల్పిన విధమంతయు
వినిపించెను విధి కృతమని విఖ్యాత్గాధన్

వ. తొల్లి చంద్ర వంశ సంజాతుం డయ్యయాతి. ఆతని కొడుకు యదువు. యదుని వంశము యాదవవంశము. ఆ వంశజుడు వేవమీఢుండు. ఆతని తనయుడు శూరుడు. శూరునికుమారుడు వసుదేవుడు. దేవకప్రభుని కూతురుదేవకి. యాదవాన్వయ సంజాతుండు శిని(సాత్యకి) అనువాడు. శిని పుంగవుడు సాత్వకుడు బాహ్లికుని తనయుడు సోమదత్తుడు. ఈతని కొడుకు భూరిశ్రవుడు. దేవకి వివాహ విషయంబున యాదవాన్వయ శిని తన్నెదిరించిన సోమదత్తుని ఓడించి చంపక కనికరించి కాలదన్ని విడిచిపుచ్చె. ఆ అవమానమును భరించలేక ఆతడు పరమేశ్వరానుగ్రహమున శిని(సాత్యకి)ని కాలదన్న గలట్టి పుత్రు నీయమని ప్రార్థించెను. ఆ వర ప్రభావమున సోమదత్తను యుడు భూరిశ్రవునిచే యీ నాడీ భారత రణమందుమహా పరాక్రమ వంతుడయ్యును సాత్యకి కాలిదాపులు తిన్న వాడగుట విధికృతమని విని మీది యుద్ధక్రమం బేమని అడుగ–

ఆ. పోరు సాగె వినగ పూతమై వెలుగొంద
భారతమ్ము యిదియ భవ్య గాధ
ధార్త రాష్ట్ర పాండు ధరణీంద్రు సుతులందు
అంత యింత గాదు ననగ వినగ

ఆ. నడుప మనియె రథము నరుడంత కృష్ణుని
సింధు రాజు యున్న సీమ కపుడు
ఇచట జరిగె పోర ఇంతింత గాదనం
కర్ణ సాత్వ నడిమి ఘనతరంబ

వ. సౌమదత్తిచే జరిగిన తన అనుజ సాత్యకికిం జరిగిన పరిభవమ్ము మది దలంచి పూర్వాపర త్రికాలవేదియగు వసుదేవకీ నందనుండు మున్నుగా ఆయత్తపరచి వచ్చునట్లు సంకేత పాంచజన్య శంఖములు పూరింప ఆసంకేతము గ్రహించిన దారకుడు దైవాంశ సంభూత నిర్మితమైన సైభ్య సుగ్రీవ మేఘపుష్ప కలాహకంబులం బూన్చిన రథమ్ము తెచ్చిన, దానిం గరుడ కేతన విరాజ శోభితం బైన దానిం మెచ్చుచు నా సైనేయుని కిచ్చిన కౌంతేయుం డచ్చెరు వడి చూచుచుండె. అట్లు

సాత్యకి సన్నద్ధుం డగుటయును.

తే. జూచి కర్ణుండు దాకినం జూచి పార్థ
సాయపడ నేగ ముందుకు సాత్వకుండు
ఆగుము ఆగుము వలదిపుడు అనియె కృష్ణు
డరుగ నగు గాదె మనకటు ననగ నరుడు
పోవనిమ్మని అరదమ్ము పోవ నడిపె
సింధురాజును జణకంగ రంధియందు

**కర్ణుడు సాత్యకితో పెనంగి ఓడుట**

వ. అప్పుడు అటునున్న అయ్యాదవ సైనేయ అంగరాజుల మధ్యజరిగిన సంగ్రామమున కెల్ల వారలు వెరగంది రా సురాసుర గంధరువ్ల యందును వినం జూచి యెరుంగ మన–

క. అ న్నారాయణ అనుజుడు
పన్నిరు బాణాలు జొరిపి భాసురు డగుచున్
వెన్నుని రథ రథ్యమ్ముల
మిన్నగ నా కర్ణు నంటి మీరిన శక్తిన్

క. సూతుని అరదము టెక్కెము
తూ తునియలు గాగ జేసి దూలగ జేయన్
యేతరుడై కర్ణు డతని
ఆతప ఛత్రము ధనువుల నాదట విరిచిన్

క. సునిశిత అస్త్రము లంటుచు
చనకం ఆ సాత్వు శరము జేజే పడగాన్
కనివిని యెన్నడు యెరుగని
పనిగా ఆ కర్ణు డనిన భయ మొదవంగాన్

క. భయపడ కింతయు సాత్యకి
నియతుండై వాని నంటి నిశితాస్త్రములన్
నయవిధి నెరపుచు రణమున
దయ జూపక కర్ణు దునుమ తరుమగ పెలుచన్

వ. అంత నాధార్తరాష్ట్ర సుతు సైన్యంబుల సత్యకిం జుట్టుముట్టి కర్ణుని వేరొండు రథం బధి

రోహింప జేసిరని విన్న ఆంబికేయుండు సంజయునితో, మున్ను కర్ణునిచే అవమానితుండైన భీము
ని సంగతి నెరింగింపుమన–

క. అటు లేగిన పవనానుజ
చటుకున అతి శీఘ్ర గతిని తమకోద్ధతుడై
పటుతర శక్తుల కర్ణుని
నిటలాక్షుని రూపరించి నిలదీసిట్లన్

క. నీవంటి వాని కగునే
లేవడి వడి యున్న వేళ లెంతయు దిట్టన్
పావన వంశజు వౌదే
యేవేళల దిట్టినామ యింతయు నిన్నున్

క. గెలుపోటమి నృప వరులకు
అలవడుగా కటునిటు అంతయు గాదే
ఇల నేలరు కలకాలము
తలపింపగ నీతి పథము ధర్మం బిలలోన్

వ. సాత్యకి కెదురై పోరి యోడినప్పుడు గాని నిన్నేమైనా దిట్టినామె? మా పరోక్షమునఅధర్మవర్తనం మాఅభిమన్యు మీరందరు కలగల్పుకొని వధియించిరి కాదే. నీ సమక్షమున ధర్మ యుద్ధమ్మున వృషసేనాదుల చూడుమనుచు మరియు అధర్మవర్తను లైనవారి నెల్లరవధియింతుము చూడుమని తరుముటయును, అటుల నా యదు పుంగవ సాత్యకి తోడనుయిటల నీ కుంతీ మధ్యమునితోను మన సైన్యములు తలపడి తరిమిన తత్సమర విహారము దారుణం బగుటయు మిహిరుండును మందరస్మి యగుచుండుటయును గని సుయోధనుండు కర్ణునితో యిట్లను.

సీ. అందరు గూడియు నా సింధు దెస కేగి
చుట్టుముట్టగ జూచుచున్నవారు
దరుముదు వారల దరిరాక నుండంగ
అడ్డు దవులుట చాలు అదియు మనకు
సూర్యాస్తమౌ దాక చూచుచుండిన చాలు
ప్రతిన మాటకు వారు భంగ పడగ
అన్న దమ్ములు జూడ ఆ ధర్మజుండును
అన్న మాటకు సత్య మర్జునుండు

తే. పీడ విరగడైన పాండవ భీతిలేక
ధరణి నేలగ నౌనుగా తరము లెక్క
అనుచు పల్కిన రాజుతో అనియె కర్ణు
డౌను దైవ మేగతి జేయ అగును అదియె

వ. అనిన అమ్మానవ పతి ప్రీతి దనరి యుండునంత వెండియు కర్ణుండు–

ఉ. అంతగ పల్కనేల మన మాదట గూడుకు వాని కడ్డమై
సుంతగ నిల్వనైన అల సూర్యుడు వాలెడు పశ్చిమాద్రికిన్
అంతట వారి ఆటలవి అన్నియు కట్టవె వృద్ధరాజుడున్
ఎంతయు సంతసించు మది అందరు మెచ్చగా నన్ను నిన్నునున్

వ. అయ్యవసరంబున అచ్యుతుం డర్జుననితో–

ఉ. ఆలము కాదు ముఖ్య మిపు డంబుధి వాలక ముందు ముందుగన్
జాలము చేయకుండ తగ జూచియు మీరుచు సైంధ్వురాత్మునిన్
వీలగు దోవలం వెదకి వింతగ జూడ్చుడు ధార్తరాష్ట్రులన్
లీలగ దోచగా వలయు లేశము శంకది జూడ కింతయున్

వ. అని పలుకుచుండ భీమసాత్యకు లిర్వురుం తమతమ బలంబు లిడుకొని అర్జునిం జేర వచ్చిన, నా సవ్యసాచి వాసుదేవు ననుమతంబున గాడ్పుతోడ గూడుకున్న అగ్ని వలె తేజరిల్లుచు కౌరవానీకంబులపై చెలరేగ వారును వీరును అనన్య సామాన్య శస్త్రాస్త్ర ఆయుధపాణులై యెుండొరులపై కెగసి సేనావాహినుల నొడ్డుచుచతురంగబలంబుల రథరథ్య చామరసంకేతములను కకావికలంబు గావించుకొనుచు భల్లాది బాణంబులువిరియ కోదండ గదాదండంబులు తుత్తునియలుగా అవయవ తుండంబులు రుధిరంబులు గార దుర్యోధన లర్ణ కృప శల్య వృషసేనాశ్వద్ధామ ప్రభృతులు గడంగి జయద్రథుం పిరిందికి ద్రోచుకొనుచు ప్రొద్దు లావునం అక్కిరీటిం దాకుచుండ పాండవ వ్రాతమ్ములదెస ద్రోణుండు పోరుచుండ వారితో శరాయుధంబులనెల్ల ఒక్కొక్కటిగా గాలిమధ్యంబున తుత్తునియలు జేయుచు తన వాడి శరమ్ములనొక్కొక్కరిం నొక్కొక్కరుగా చీల్చి స్రుక్కించి–

క. అంధపతి సూను నా
సింధుర మదమత్త మడచు సింహము రీతిన్
సైంధవు తల ద్రుంచ నల వ
సుంధర గ్రక్కదల పాండు సూనుం డెంతన్

క. అందరు తన వార లొకట
తొందర జేయంగ నంత దూకుచు కృష్ణా
ముందర కేగుము కర్ణుని
దుందుడు కాపంగ వలయు దూషితు డనుచున్

## కర్ణార్జునుల యుద్ధము

తే. కర్ణ గురిపెట్టి అంటుచుం కార్ముకమ్ము
వాడి తూపులు గురియించి వరుస వరుస
అరద సారథి గుఱ్ఱాల అలమటించి
చేతి ధన్వుని దురిమె తా చేష్టలుడుగ

వ. అంగ భూపతియు తనదైన శక్తి జూపుచు పార్థునిపై–

తే. ఇరువదమ్ములు నాటియుం యిరకటించి
పార్థ సారథు లిర్వురుం పరవశింప
దివ్య అస్త్రాలు సంధించి దూకి పైకి
అరద చక్రాలు దునుమనై నంత నరుడు

తే. కర్ణ కవచమ్ము జీల్చనై కాయమంట
ఇంద్ర దత్తమౌ సాయకంబేయ దాని
మార్గ మధ్యాన దూలించె మహిత శక్తి
వ్యర్థమై పోయెనా రెండు. పార్థు డపుడు

తే. అగ్ని బాణము రగిలించి నట్టె విడువ
అడవి కార్చిచ్చు దహియించు నట్టి విధము
కారు మంటలు చెలరేగ కర్ణు డంత
వారుణాస్త్రము సంధించి వాన గురిపె

క. ఇటులా యిరువురి తగులము
ఝటిలంబై అంప వాన చాలగ గురియన్
కటుతర గజాశ్వ చయములు
కటకట బడి చావనయ్యె కర్ణుండంతన్

క. నాగాస్త్రము సంధించుచు
సాగించెను బంధనమ్ము చాతురి మెరయన్

లోగొనె గరుడాస్త్ర మిడుచు
జేగీయుడు అర్జునుండు జే జే పరుపన్

వ. అంతట కర్ణుడు కోపోద్దీపిత మానసుండై–

క. మాయాజాలపు జీకటి
జేయం రాధా సుతుండు చెలగుచు యెంతోన్
నా యని తేజోద్దీపిత
సాయకమున తమము బాపె సాత్యకి గురుడున్

వ. ఇవ్విధమున కర్ణార్జును లొండొరులు తమతమ లావు శక్తి యుక్తులు మెరయ బోరుచుండ, శల్య గాంధారేయ అశ్వద్ధామాది వృషసేనులు పెంపుజేసి సాత్యకి భీమసేనులతో దలపడి దారుణా స్త్ర సంపాతమ్ముల సమర భూమి దద్దరిల్లం జేయుచు బోరు నవసరంబున వాయునందనుడు తన గదను గిరగిరం ద్రిప్పి వృషసేనుపై విసుర, ఆ గదా ఘాతమున వృషసేనుండు అసువులు బాయు టయును, ఉధృక్తులై కౌరవోద్ధతులు గర్వం బినుమడింప–

మ. అభిమంత్రించిన అస్త్రముల్ బరపుచుం ఆ ద్రోణ పుత్రుం గురున్
రభసం బెంతన పాండవోద్ధతునిపై రారాజు శల్యుండునున్
విభవోజ్వాలన ఆయుధమ్ము లిడుచుం విఖ్యాత కౌరవ్యులన్
అభినందింప బాదరాయణ గురుల్ అత్యద్భుతం బెంతనన్

వ. అంతయు గమనించు చుండిన పార్థసారథి ఆకాశము వంక బరికించి చూచుచు పశ్చి మాద్రిన దినకరుం డస్తంగతుడగుట కర్ధ ఝాము వ్యవధి యుండుట గమనించి పాండవ మధ్య ముం హెచ్చరించ, నతండు–

మ. ఘన గాండీవము మీటుచుం కౌరవ్య పుంభావులన్
కనుచుం ముందట కాలయాప్న గతులై కార్పణ్య కోపాగ్నులన్
తునియ ల్జేయుచు దారుణాగ్ని శిఖలం దుర్వారుడై యెంతయున్
కినుకం వారెడు పశ్చిమాద్రి యినునిం క్రీగంట వీక్షించుచున్

మ. చతురంగాయుధ అస్త్ర శస్త్ర ధరులం సంగ్రామ ధుర్యుండునై
పతులా కౌరవు వెంట నంటి నృపులం పాపాత్మ సందోహులన్
సుతులం వీరవతావతంశ రిపులం స్వోత్కర్ష మేపారగా
అతి కార్పణ్యత ద్రుంచె నా నరుడు తా ఆదిత్యు వీక్షించుచున్

వ. ప్రచండ మూర్తియై పార్థుండు జయద్రథునికై సమర రంగమ్మున నల్దిక్కుల వీక్షించుచు–

క. ప్రతినా భావజు డగుచును
అతిగా దలచుచును మదిని అహ మది క్రుంగన్
మతిమంతుడు కృష్ణు డపుడు
ధృతిమంతా వినుము నన్ను దూరక అనుచున్

వ. ఉపాయమ్మున అపాయము నుండి కాపాడ బడుచుండుట లోక వృత్తంబని నీకు తెలియనిది కాదు. ప్రొద్దు వాలం దరియగుచున్నయది. నిన్ను గాపాడుకొని ధర్మోద్ధరణుండనగుటయే నాదు కర్తవ్యము. కావున నా విని అనుసరింపుము.

చ. మరువడ జేతు నాదు మహిమంబున సూర్యుని కొంత ముందుగా
కురువరు లెంతయుం మదిని కోరిక దీరిన దంచు నూహ చే
తిరముగ నార్చుచుం నెగడి తీరెను ఆపద అంచు కేర నా
దురితుడు సైంధవుం డపుడు దూకుచు రా గని సంహరింపుమా

వ. అనుచు పల్కి పార్థసారధి తన మహిమాతిశయమున మానసోల్లాసిత సంజనితుండై దట్టమగు మాయవలన తిమిరమున తిమిరవైరిం మరుగు పరుప, ప్రమదమ్మున కౌరవ రాజేంద్రుడు అర్జునుని ప్రతిజ్ఞాభంగునిగా పల్కుచుకయ్యంబు కడంగ, దక్కి ఆనందోద్వేగాతిశయమ్ముల విచ్చల విడి సంచరించుచు నొండొరులం మెచ్చుకొనుచు భుజంబులు రాయిడించుకు కేరింతలు అంత లంతలుగా ప్రతిధ్వనింప–

క. అయ్యది రవి క్రుంగుటగా
తియ్యందన మాట లెగయు తీరది వినుచున్
అయ్యా జయద్రధుం డల
సయ్యాటల తూగులాడ సమబర పడుచున్

క. పై కొచ్చియు సేన నడుమ
యే కొంచెము భీతి లేక యెక్కియు తేఋన్
ఢీ కొనుచుం సరి వారల
రాకా మిహిరాంశు జూడ రావం పైకిన్

వ. కాచుకొని చూచుచున్న కృష్ణుండు–

క. చూపుచు సైంధవు పార్థుకు
దీపింపగ నేయు శిరము తిరముగ పైపై

కేపున ద్రుంచెను సైంధవు
కాపుగ నున్నట్టి సేన కటకట పడగాన్

తే. చూచు చుండంగ నంతలో చోద్యమౌగ
పగలబారుచు తిమిరమ్ము పగటి వెలుగు
ఎఱ్ఱనౌ సంధ్య కాంతులు యెగయ మింట
చూపరంబౌచు కన్గవం చూచి కురులు

క. ఇది యొక మాయా జాలము
మది నూహల చేయలేము మాదౌ ఖర్మం
బది యేమో జెప్ప నవదు
తుదముట్టుచు యేమి కానొ దుస్సహ మగుడున్

వ. అని యా కౌరవు లందరును ఆలోచనా నిమగ్ను లవుచు ఆయుధములు సవరించు కొనుచునుండ, పార్థుంజూచి కృష్ణుండు, యీ సైంధవు శిరంబును–

క. నేలం బడనీయ కనుచు
దూలగ జేయుచును నాడ దొడగుము మింటన్
వీలుగ నే దెల్పు దనుక
లీలగ కందుకము నట్టు లెగురం జేయ్యున్

వ. అనవిని ఆతండట్టు లా శిరమును కందుకమురీతి గాలిలో దేలించుచు క్రింద పడకుండ నాడుచుండ, కౌరవు లందరుం వాని నిదియే అదనని చుట్టుముట్టి–

క. పొదువుచు శస్త్రాస్త్ర గతుల
పదనౌ ఆయుధముల నంటి పరిపంథింపన్
పదిమందికి యడమీయక
వదలక నా శిరము నంట్టు వాసవ సుతుడున్

వ. ఎంతయు పటుతర యుక్తుండై సవ్యసాచి తను యిరుకేలా బాణమ్ముల సంధించుచుపరిణిత బాహు వీర్య విశారదుండై సింధురాజు తలను యెటు చేయంయగునోయని దలంచుచు–

క. ఏమీ సంకట శిరమిది
దామోదర యంచు నడుగ దానవ వైరిన్
ఏమో దెల్పెద విను, ముని
కామోద్ధత వృద్ధ సింధు కామిత మొప్పన్

వ. ఎందరెందరో రాణులతోడ రతిరమ్యా రాసక్రీడా వినోదుండయ్యును సంతానవంతుండు కాలేని కతంబునఅడవులకేగి పెక్కు తపం బాచరించి యీ జయద్రథుం బడసె.ఈతడు పసివాడు గా నున్న యప్పు డొకనాడొక ఆకాశవాణి వీడు తలదుంపబడి మడియు ననిపల్క, ఆప్పుడా వృద్ధ తపస్సింధు అక్కడందరు విన, వీని మస్తకంబునెవ్వడు నేలం బడనేయునో వాని మస్తిష్కము వేయి వ్రక్క లగునని పల్కి పట్టంబు గట్టి తపోవనంబుల కేగి నియతుండయ్యె కావున–

క. ఆతనిచే యీ తల ఇల
పాతం బగునట్లు చేయబడుటది లెస్సొ
ఆతం డిప్పుడు హిమతల
భూతలమున నున్నవాడు పోతరు డగుటన్

క. నీ వా పని చేయం దగు
దేవా! తుద కాకసాన దీప్తి చెలంగన్
ఆ వన తాపసి యూరున
పావన మీ శిరసు నుంచు భరమది దీరున్

వ. అననప్పు డా ఇంద్ర సుతుడు భక్తి యుక్తముగా పాశుపతమును అర్చించి తత్ప్రయోజన మీడేర్ప వేడిన, తద్దివ్యాస్త్రము ఆ శిరంబు నంటి యెత్తుకొని ఆ తపోవన వృద్ధ సింధు తాపసి కుడి తొడయం దుంచిన, హటాత్ స్పర్శనుండు తన చేతం దానిని దిగ్గన నేలం ద్రోసి లేచీ లేవక మునుపాతని–

క. మస్తిష్కము వ్రక్క లగుచు
అస్తిక లన్నియును ద్రుళ్ళి అవనికి ద్రెళ్ళన్
దుస్తరులా కురు సేనల
అస్త్రాదుల బంధమూడె అంతటి మీదన్

వ. తెలయరాపాశుపతాస్త్రుని శక్తిప్రాభవముల పొగడిరి దివిజులుగూడన్. మరియునుసైంధవుని తల నేలంగూలుదనుక ఆతని దేహము నేలవ్రాలకతేఱునం నిటారుగానిల్చియుండుటయును, అత్యాశ్చర్య కరముగా పార్థుని శపథము నెఱవేరుటయును, నీ తనూభవుల లోగిళ్ళ కన్నీరు లొలు కుటయను, అచ్యుతుండును నరుడుంఆనంద కందళితాత్ములై రత్తరి భీముండు సింహనాదమ్ము జేయ యుధిష్ఠిరుండదివిని విజయుని శఫదము నెరవేరినదని గ్రహించినవాడగుటయును, సైంధ్వ ప్రకారము యెల్లను సంజయుండు ధృతరాష్ట్రుని కరింగించుటయును.

అనునిది.

**శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ విరచిత –: శ్రీమదాంధ్ర మహాభారత ద్రోణ పర్వ చతుర్థాశ్వాసము :–**

# శ్రీమదాంధ్ర మహాభారతము

## ద్రోణ పర్వ – పంచమాశ్వాసము

**శ్రీ** హరి మానస విలసన
సాహస కృత సర్వ సృష్ఠి సంభవ కరణా
దోహద కర భూతాత్మడ
ఆహా నీ మహిమ లెన్నొ హరిహర నాధా!

క. జనమేజయ వైశంపా
యను డల పల్కిన విధంబు నా కురు నృపుతో
అనె సంజయు డీ విధముగ
తను గని నా తెరగ దెల్ల తదుపరి వినగన్

### కృష్ణార్జునులు సల్లాపంబు లాడుకొనుచు ధర్మరాజు నొద్ద కేగుట

తే. ప్రతిన దీరిన యంతన పార్ధు డంత
బావ కృష్ణుని దిలకించి పరవశాన
నీవు లేకున్న నేమౌదొ నేననంగ
భీత మేలను నేనుండ వీతు వౌదె

వ. అనుచు పార్ధుని భుజంబుదట్టుచు అసురాసురుల కైనను అలవికాని కురు సేనావాహినీ వార్ధిం దెగటార్ప వేరొక్కరి కగునే. నీ భుజ వీర్య బాహు బల గర్వంబునం గాదె గెలువ నైతి. ని న్నేమని పొగడ దగునన, పార్ధుండు ఆర్ద్రాశ్రు నయనుండై–

తే. ఆది నుండియు నీవె కా ఆదు కొంట్వి
లక్క యింటను జావనై స్రుక్కకుండ
అమ్మ యొడి వీడి అడవులం ద్రిమ్మరిల్ల
అండ దండల ప్రాపువై అభయ వరద

వ. అనిన యంతన పార్ధుతో కృష్ణుండు–

తే. కురుల గురు ముఖ సైన్యాల గూల్చు టదియ
వృద్ధ క్షాత్ర తపస్సింధు ఓర్వ నగుట
కాదు కర్ణుని రధమందు క్రిందు చేయ
మెచ్చవచ్చును కాదొకో సచ్చరిత్ర

వ. అని హెచ్చరింప-

తే. అన్ని కన్నిటి కీవయే అబ్జనాభ
పార్థు సారథివై యుండి ప్రాపు జేయ
యెల్ల వారల గెలుతునే నెల్ల ధాటి
విజయ నామమ్ము వెలయింతు విక్రమాన

వ. అనుచు సంతసాత్ముండై క్రీడి పలుక ఉదిత మందస్మితాననుం డగుచు జనార్ధనుండు ప్రొద్దుపోయెను జూడుమా పార్ధ యనుచు.

తే. ఏగనౌ గాదె ధర్మజుం వేగ జూడ
ననుట సాత్యకి భీమాదు లరుగు దేర
ఉచిత సల్లాప సంభాష్ణ లెగయ నడచి
సమర భూమిని పరికించి సంచలింప

వ. సవ్యసాచిం పరికించి-

తే. ఇదియ జూడుమ మణిమయ మిద్ధరిత్రి
హరులు కరులును సైన్యాల అవయవాలు
తెగియు విరిగియు పడియుండె తెప్ప లగుచు
చిత్ర చిత్రిత వర్ణాల చేల మనగ

తే. కృపుడు గురుడు నశ్వద్ధామ కృద్ధు లవగ
సింధు రాజేంద్రు తల ద్రుంచి రంధి యందు
ఆడి దప్పని వాడవై అధిప వౌచు
ప్రబల వీరుడ వీవయో పార్ధ నీవు

తే. అనెడు మాధవు మాటకు హాస్య గతుల
సరస సల్లాప మెసగంగ సమయ ఫక్కి
సందె చీకటి దరియౌగ సద్దు మణగి
అందరందరు గూడుకం అంత నొకట

వ. యుధిష్ఠిరాదుల వాస సామీప్య పరిసరములకు చేరు వగుట. తమ రాకందెలుపుడు యగునట్లు హృషీకేశుండు పాంచజన్యము పూరించిన విని యెదురేగి పాండవాగ్రజుండు.

## సైంధవ వధానంతరము కృష్ణార్జునులు ధర్మరాజునకు నమస్కరించుట

వ. తనను గారవించి నమస్కరించుచున్న యా-

తే. రథము డిగ్గిన వారల రయము గూర్ప
హర్ష అతిశయ రాగమ్ము లతిశయిల్ల
తోయజాక్షునిం అర్జునిం దోహలించి
కౌగలించుకు యెంతయుం గారవించి

క. తమ్ముని సాత్యకి ననుజుల
సమ్ముదమున పొగడి యెంతొ సంభావించిన్
యిమ్మహి నా భాగ్య మనుచు
నెమ్మదిగా పల్కె వినగ నయ కోవిదుడై

క. అందర నయ్యె తెరగుల
వందితులుగ జేసి యెంతొ వసుధాపతులన్
సుందర తర భాషణముల
నందించెను ధర్మజుండు నత్తరి వేడ్కన్

వ. వార లెల్లరుం కృష్ణార్జునుల ననేకప్రకారంబుల ప్రస్తుతించి సాత్యకీ భీముల పరాక్రమ మున కృప ద్రోణ కర్ణ శల్యాదులు మరియు కౌరవానీకంబులు వీగుటయు నని ప్రమోదాత్ములైకయ్యంబు నకు కాల్గద్రువ్వుచుండె. నా సమయంబున శోకవిద్విగ్న మగ్నుం డగుచు దుర్యోధనుడుతన అంతరం గమున–

ఉ. ఎవ్వరు గాని వాస్వ సుతు కేవిధి బోల్పగ వచ్చునే యనిన్
నివ్వెరబో మదిం దలచె నిక్కము ద్రోణ కృపాదు లందరున్
కవ్వడి గాండివోద్ధతికి రాదగు లెక్కకు వచ్చు వారలే
రవ్వది చేసినం కదిసి రాయిడి బెట్టుచు కిందు మీదుగన్

వ. అని ఉత్సాహ రహితమ్మగు చిత్తమ్ము ఉత్తలపాటు చెంద కుంభసంభవు పాలికిం జని శత్రు జయంబును మిత్ర సంహరణంబును ఉగ్గడించి–

ఉ. ఆదిని ద్రుంచె భీష్మ నల ఆయుధ శక్తుల మించి భార్గవున్
మాదగు వారలం విరిచె మాన్యుడు కౌరవు నెల్ల వారలన్
వాదది యేర్చి సైంధవుని పాయగ జేసెను వల్లకాటకిన్
మేదిని సంగరోద్ధతుడు మీరుచు నందర మిమ్ము మమ్ములన్

వ. మరియును యిప్పటికి మూడుపాళ్ళ మన సేన మడియ నగుటయు,సుదర్శనుడును జల సంధుడును మరియు శత్రుంజయాది కురు కుమారులును భూరిశ్రవుండును వీరసర్గ గతు

లగుటయు ఆ అర్జునుండు మీకు–

క. కడు గూర్చెడు శిష్యు డగుట
విడువంగా తగదు పేర్మి విప్వత్సునిపై
దుడుకది చూపక కుటిలత
మడిగట్టుకు జాగు సేయ మర్యాదగునే

వ. ఆ సైంధవునికై సూతపుత్రుండు ఒక్కండుమాత్రము యెంత పోరగలడు. ఐనను శక్తికి మించి ఆ భీమ సాత్యకుల నిరోధించి అనేకానేక పాండవ సేనలం నిహతుల గావించె నని చులకన జేసి పల్కిన సుయోధనునితో ద్రోణ గురుడు–

క. నను నిటు లాడుట దగునే
అని నా ఫల్గుణుని గెల్వ నగునే యేర్కిన్
మునుగా దెల్పితి యెన్నో
వినువాడవు కావు మమ్ము విముఖత నెంతోన్

క. శంతన నందను డాజిని
వింతగ తా పడిన నాడె విప్వత్సునిచే
అంతట దెలిసితి కౌరవు
లెంతటికిని నిలువనేర రెంతయు పోరిన్

క. తిన కట్టం గూడు యిడిన
జన నాయక వృద్ధి కొరకు జయమది గూర్పన్
విను మభిమానుడ నగుటన్
అని బోరుచు నుందు కడకు ఆజిని మీకై

వ. పితామహుండు భీష్ములవారును మీతండ్రియు కృపాది పెద్దలునువిదురుండును యెంతచెప్పి నం వినక మదమత్త గర్వంబున మొదటి నుండియు పాండవుల యెడ యీర్ష్యాళుడవై రాజ్యార్థ లోభ జాడ్యుండవై మామ ఆ శకుని మాయాపాచిక స్ఫురణ మాటలు నమ్మినయమ్మున అన్న దమ్ముల బిడ్డ లర్ధ భాగస్థులని అధర్మ వర్తనా గుణుండవై దుశ్శాసనాదితమ్ముల నడ్డంబు పెట్టుకొని ఆ నాడు నిండు సభలో ద్రుపదరాజ సుత నట్లు అవమానించితివి. మరియును పాండవులను–

క. దాయాదులె మీర లనుచు
ఆ యమ పవనాది ఇంద్ర ఆశ్విని జనితుల్

ఈయం దగునే పాలని
నాయని యీా తగవు గూర్చు క నన్నాడుదువే

క. నీ చే మాటలు పడుటది
నా చేటుగ దలతు మదిని నమ్ముము నన్నున్
తోచను సేనల తోడుత
నా చేతన యైన యంత ననిలో పోర్దున్

క. అటు వారలు యిటు నీవును
పటు తరులై తెంపు మీరి బాధితు జేయన్
ఝటిలత పోరుచు నుండగ
కటువుగ నీ విట్లు పలుక కార్యం బగునే

తే. విరట పాంచాల వీరులు విఱ్ఱవీగి
కాలు ద్రువ్వు చున్నారు కర్కశాన
వారి దెగటర్ప కుందునే వరుస బెట్టి
బ్రాహ్మణుండను అగుదు నే భండనాన

## ద్రోణుడు పాంచాలుర జంపక కవచంబు వీడనని ప్రతిన జేయుట

వ. నీవును మన సైన్యంబుల చేవ జెడకుండ నుత్సాహపూరితుండవై నిజభుజ వీర్యవంతుం డవై విజృంభణము చూప నగుదన్న వైభవ స్ఫురణన్.

క. స్థిరమౌ బ్రాహ్మణ భక్తియు
తరుగని ఆపేక్ష తోడ తథ్యము ధర్మో
ద్ధరణను కాపాడు మనఘు
తరి గొని నా సుతుకు దెల్పు ధన్యత గూర్పన్

వ. నా చేత దెగని పాంచాలురు గలిగెనేని వారిం బోనీక పొదివి దెగటార్చునదిగా తెల్పం దగునన సుయోధనుండు–

క. సంతోషాంబుధి దేలుచు
యెంతో సేనలను గూర్చి యేకోద్ధతిమై
పంతగుడా సాత్యకిపై
దంతి రథాశ్వ కురు సేన్ల తరలిం చెంతోన్

క. మనమున భిన్నత ఒడమగ
చనియా కర్ణుని కడ కల సతమత పడుచున్
వినవా ఫల్గుణి దెగగొన
మన వారల కగునె నీవు మసలక నటకున్

క. ఒక్కడు చొచ్చియు సైంధవు
ద్రుక్కించెను తిమిర మేర్చి శోధన పరతన్
నిక్కంబా ద్రోణ గురుడు
దక్కించునె జయము మనకు దలపుమ మదిలోన్

క. అనవిని ఆ కర్ణు డపుడు
అననేలా గురుని మనము అందరు ఉండన్
కనికట్టుగ సింధు దునిమె
కనలేదా వాని లావు గాఢపు కినుకన్

వ. కావున దైవమే ఆ సింధు భూరమణుని దెగటార్చె ననదగు ఒక్కరి ననగాదు.

క. అనునంతన సేన లెగసి
తనిగా శస్త్రాస్త్ర ధరులు తరతమ మేర్చిన్
వెను దిరుగక వీరవరులు
పెనగిరి ప్రాణాల నొడ్డి పెద్దలు పిన్నల్

క. కరి రథ తురగపు సేనల
కురు పాండవ యుద్ధ మటుల ఘోరం బగుటన్
తరిగెను సేనలు చాలా
భరమై తమలోని పగలు భండన భూమిన్

వ. అట్టి యెడ నీ సుతుండు దుర్యోధనుండు బావ సైంధవు వధం, మది దలంచి దుఃఖితుం డగుట యెరింగి ద్రోణ కృప కర్ణులు ముగ్వురుం వానిని వారించి నిశిత పరంపరానేక వివిధ శస్త్రాస్త్ర ఆయుధ పాణులై మదమాతంగమ్ములు కమలాకరంబు జొచ్చు పగిది పాండవ సేనా సముదయమ్ములపై కెగసి వారి నివహమ్ములచిందర వందర గావించిన, అక్కౌరవానీకంబులపై తెరలి పాండ్వ యోధులు విజృంభించుటయును, అప్పుడుగాంధారేయుడు భీముని ముప్పదింటను నకుల సహదేవ విరాట్ ద్రుపద కేకయుల ప పది బాణ పరంపరలనుద్రౌపదేయు ఆరారు సాయ కంబులతోడను శిఖండిని యేబదింటను దృష్టద్యుమ్నుని అరువదమ్ములను ధర్మసాత్యకుల ముప్పది

కోలలను ఘటోత్కచుని నూరు విశిఖసాయకమ్ముల తోడనునొప్పించి సింహనాదంబు చేసిన–

క. కోపోద్దీపిత విభుడా
భూపతి తమవర్తి సుతుడు పోతరు డగుచున్
తూపుల గరియగ కురుపతి
ఓపం జాలక పడియెను యోద్ధతి తక్కిన్

క. గురుడట కేగియు నత్తరి
సరిదాకుచు యుధిష్ఠిరాఖ్యు సత్వర గతుడై
కురిపించెను శర ధారలు
అరి యూధము పొందు లడరి అర్జున యనుచున్

వ. అర్జున సారధుల వెన్కకు బాఱ దొడంగుటయును. అట్లుభయ సైన్యంబులును క్రిందుమీదు గా ముందు వెన్కల కొదుగుచు ఉద్దండ రయంబు మెరయ మహారణము ప్రజ్వరిల్లటయును, పాండవ సాత్యకీ ద్రుపద విరాట్ ప్రభృతు లెల్లరు ఒక్క తెరంగై నిలువ, భారద్వాజుండును కృపా శ్వద్ధామ కర్ణ శల్య శకును లందరు నొక్క తెరంగై నీ సుతుని వెంట నిల్చి అధికతర విజృంభణ మానితు లగుచు బోరిరి. అయ్యవసరమున, రేగిన ధరణీ రజమ్ముజాడ్కుల కంతరాయము గొల్ప అంగ విహీనమై తెగి పడిన సైనిక దంతి ఘోటక వ్రజ అవయవమ్ముల గ్రాలువారి పారు రుధిరపి సితమ్ములకై గ్రమ్ముకొను గ్రుద్ధ కాకమ్ముల లెక్క గొనక సమర కేళిం దేలియాడ అక్కుంభ సంభవుం డు కేకయ విరాట్ ద్రుపద పాంచాలాదుల పెక్కంద్ర నుక్కడించి మడియించియు నురవడించియ ప్రతాపశీలుం డగుటయు నంత సాత్యకి నాతని కెదురై–

తే. నురవడించుచు పైకొని నుధృతుండు
అంపవానలు గురియింప నంత గురుడు
యేబదైదేసి బాణాల నేకతంబ
యాదవాన్వయు బాధించె నట్టె దవిలి

తే. భానుమంతుని జంపిన పగయు గొనుచు
భీమసేనునిపై దూకె బిడ్డ యతని
అరద టెక్కెమ్ములం ద్రుంచె నక్కజముగ
బకుని ద్రుంచిన బలిదుండు పార్థ అనుజ

## భీమసేనుడు దుర్మద దుష్కర్ణులం జంపుట

వ. అయ్యెడ నాభీమ సేనాటోపమ్ము ప్రజ్వరిల్లి విస్తరిల్లం జూచి ఆనంద మగ్నులైన పాంచాల

పాండవ సైన్యంబులు సింహనాదమ్ములు చేయుచుంజెలగ, దానిసహింపని సూతనందనుండుమన కౌరవానీకంబుల గూర్చికొని కుంతీ మధ్యమునిపై దూకిన, ఆతండలిగి ధృవునిపై లంఘించి తన పిడికిట పోటం జావంబొడిచి జయరాతుని ఆతని సూతుని తనకాల సేతులంమర్దించి గతాశులం జేసిన, కర్ణుం డాతని నొడిచి విశిఖాస్త్ర ద్వయంబున దూలనేయ మగిడి భీము దుద్ధతిం పైకెగసి కురు కుమారులపై కురుక వాని నడ్డుచు గాంధార మహీవల్లభుండు తనభల్లమ్మున వానినడ్డగింప అక్కురు కుమారులు పవన సుతుం జుట్టుముట్టి అనేక విశిఖమ్ముల నేసి నురవడింప, నాతండు దుర్మదుని తేఱి నురవడించి సారధిని రధ్యంబుల మడియించి అడ్డు వచ్చిన దుష్కర్ణుని స్యందన పరివార సేనా సహితముగా నేలం గూల్చుటయును.

క. కని యయ్యెది దుర్యోధన
అనునాయక కర్ణ శక్యు లవనీ పతులున్
మునుకొని ముట్టుచు భీముని
ఘనచాపన అస్త్రు లేసి గర్వం బడపన్

క. వివిధాస్త్ర ఆయుధమ్ముల
గవిసియు వారంద రొకట కౌరవ యోధుల్
రవి సుత గాంధారేయులు
భవదీయులు భీము నంటి పారగ దరుమన్

వ. అయ్యవసరంబున సాత్యకీ సోమదత్తులు సన్నిహితు లగుచు మాటకు మాటగా పెచ్చు రేగి సమరము సాగించుటయును. అప్పుడు నీ కొడుకు సోమదత్తుడు కౌరవ్యునకు సర్వ సైన్యసమేత ముగా తోడ్పడి సాత్యకి నెదిరించి పోరుటయును, దాని గని దృష్టద్యుమ్నుడు సాత్యకికి తోడురా పోరు ఘోరంబై విస్తరిల్లుటయు, సోమదత్తు సాత్వకుని శరాఘాతమున మూర్ఛితుడ కా, రధము తొలగించుకొని తత్సూతుండు వెడలుటయును.

క. అంతట సాత్యకి నడ్డుచు
సంతానుడు కుంభజాత్మ సమరోద్దండుం
డెంతయు మీరుచు యెగసిన
వింతగను ఘటోత్కచుండు విసురున వచ్చిన్

క. కురు గురు నాత్మజు దాకుచు
కౄరాస్త్ర చయమ్ము లెన్నొ కుప్పించుచు తా

కురుకుల కౌరవ సేనల
తరిమెను బహు రాక్షసాన తద్దయు కినుకన్

క. అశ్వద్ధామయు నంతట
విశ్వోద్ధారణ తప దప వీరోధృతన్
శశ్వత్కీర్తిలు నాతడు
అశ్వాయుధ సేన గూర్చ్క అలమట బెట్టన్

క. దుష్కర చక్రము లిడుచును
పుష్కర సంఖ్యానకంబు భూసురు పైనన్
నిష్కపటోద్ధతి విడనా
ముష్కరు చక్రముల నట్టె మూలకు నెట్టన్

వ. అప్పుడా దనుజుని తనయుం డంజనపర్వుం డశ్వద్ధామం దలపడి–

క. పెనగును అసురావేశత
సునిశిత భల్లాస్త్రు లంటి స్రుక్కం జేయన్
వినుమా ద్రౌణీయు దలపడి
అని దూకుచు అంజ్న పర్వు నసురాభృవునిన్

## అంజనపర్వుం డశ్వద్ధామతో తలపడి సమరమున మడియుట

వ. వాడి శరంబుల నాతని ఉరమ్మున నాటి ఉరవడింప, నసురుండును తన రాక్షస మాయా జాలమ్మున ఆకశంబున కెగసి పాషాణ వర్షము లాతనిపై గురియనా కృపి సంతాను డశ్వద్ధామ తన మంత్రాస్త్ర వాయువ్వ ప్రభావమ్మున పెనువాయువు సృష్ఠించి అంతరిక్షమునకు దూలనేసిన, ఆతండుద్దండ గదా దండమ్మును గొని అశ్వద్ధాముని పై కెగసిన అద్దానిందూలనేయ మహావాతా స్త్రము ప్రయోగించి నేల గూలం జేసి నిశిత బాణ పరంపరల ఆతని తలం ద్రుంచుటయును. హిడింబీ నందనుండు కినిసి –

క. పటుతర బాణా హతి చే
చటులోద్ధతి కురుల నంటి సేనల విరిచిన్
కటకట లాడించ నవుత
దిటవులు ఆ ద్రోణ కర్ణ దీప్తులు చెలగిన్

వ. ఘటోత్కచుని పరిరంభణ మణంచ వివిధమ్ములగు పరిగాయుధములు ప్రయోగించిన వాని నెల్లం తన కరంబున బట్టి తొలంగం గొట్టి ఘటోత్కచుడు మహోగ్ర చాపంబున నిశి

తాస్త్రములు ప్రయోగించి అశద్ధామాది నృప రాజన్యుల నెల్లర చిందర వందర గావించి కౌరవ చతురంగాది సేనా వాహినుల నెల్ల గలంప, అశ్వద్ధామ నవ్వుచు మంత్రాన్విత భాసమాన మార్గణ మ్ములు నిగుడించుచు ఘటోత్కచుని నిల్వరించి పాండవుల –

క. భట ఘోటక నికరమ్ముల
చటుల స్యందన గజ చయ చామర ఛత్రుల్
దిటతం ఘన భుజ శక్తితొ
మటు మాయము జేసె నెంతొ మహతోద్ధతుడై

వ. అంత నా అశ్వద్ధామం దాకుచు భీమసేనుండు సాయుధభట స్యందన గజఘోటక వ్రజం బుతో చటులోద్దండ సంగ్రామ సింహుండు నా కురుసేనా సముదయ సముద్రముంగలంచి సోమ దత్తుం మర్దించి అడ్డువచ్చిన బాహ్లికుని తన గదాదండమున దండధరు వీటికి జేర్చంగని కోపిం ద్రోణసుతుడు జము చందంబున ఘీంకరించి కాల దండంబునం బోలు నిశిత కోలం ఘటోత్కచు నిపై వైవ, అతండు తేరిపై ద్రెళ్ళి మూర్ఛిల్ల, దృష్టద్యుమ్నుండా తేరిం ప్రక్కకు గొంపోవ కనుంగొని పాండవాగ్రజుండు–

క. తమ్ముని భీముని సాత్యకి
రమ్మని ఆ గురుని తనయు రమ్మన రా క
య్యమ్మది ఘనమై చెలగన్
యెమ్మెయి నా సోమదత్తు నెక్కొని దునుమన్

వ. అయ్యెడ నా కుంభజ తనయునితో కర్ణ సోమదత్త వృకరధ సౌబలసోదరానేకులు పంద్రెండు మంది శూరసేన మాళవ త్రిగర్త సేనానులు కూడుకొని పాండవాగ్రజ కుంతిభోజ తనూజులు పది ముగ్గురు పాంచాలరాజవంశీయులు యెనమంద్ర తోడను బహు సేనా సమదయంబులుగదాయు ధ అస్త్ర శస్త్ర భల్ల బాణ ముద్గర తోమర శక్తి వంతమ్ము లగుమహాయుధములు ధరించి రాగద్వేష కాయకాభిమానమ్ములు వీడిన వారై శత్రుంజయ ప్రభుభక్తి యుక్తి ప్రపత్తులు వెలయించ, సమఉజ్జీ లుగా మొక్కవోక యుక్కునం ప్రాణములకు తెగించి చతురంగాయత సైన్యంబులవారును ఒకరికొక రు యెడ మీయక ధీరోదార పరాక్రమవిక్రమాన్వయులు పోరుచుండ ప్రతి ఘడియకు యిన్నూరు వేల సేన నేల కొరుగుటయును మంత్రాస్త్ర శక్తిధరులు తమతమ శక్తి స్ఫురణముల యిరు వాగుల వారును వాయుహ్యామ్య వారుణాగ్ని త్వాష్ట సావిత్ర్యాస్త్రములు ప్రయోగించు కొనుచు యెడతెగని పోరు సల్పుటయును భీముని ముష్ఠి గదాఘాతమ్ముల ధాటికి తల చిట్లి సోమదత్తు నేలం గూలు టయును. కుంతి భోజ తనూజులును సౌబల సోదరులును విగత జీవు లయి యమపురంబున

కేగుటయు. కర్ణానుజుండు వృకరథుండు దివంగతు డగుటయును. ఆచార్యుం డింద్రాస్త్రమ్మిడ సాత్యకి సకల భూత భయంకర బ్రహ్మా స్త్రమున ప్రతిఘటింప.

చ. అదనని సేనపై గురిసి అత్తరి కర్ణుడు భీము నడ్డియున్
కదుపులు గట్టి పాండవులు కావర మెంతన భీకరోద్ధతిన్
పదులును వందలును మరియు బారులు గట్టియు జుట్టు ముట్టుటన్
మదమతి జచ్చి రెందరల మాన్యులు శూరులు మిక్కుటంబుగన్

వ. దానిం గని మిక్కుటంబగు మనోవేదనం కౌరవేంద్రుండు కర్ణునితో యిట్లను.

క. మగసిరి జూప సమయ మిదె
రగిలించుచు అగ్ని శిఖలు రణతటి పాండుల్
వగవం భీతిలి మదిలో
రగిలెడు నా పగయు దీర రా రమ్మనుచున్

క. అనవుడు అట్లే యనుచును
అని ద్రుంతును వాని నొకడ అవనిని యేల్కోన్
జనితోద్ధతి సర్వ జనులు
మునుపటిలా మనల గొల్వ మోదంబలరన్

## కృపుడు కర్ణుని ఉపాలంబించుట

వ. అనవిని కృపాచార్యుండా కర్ణుని దెస పరికించి యిట్లను.

క. అంతకు తగుదో కర్ణా
వింతగ మాటాడ నవదె వీనులవిందౌ
ఇంతకు విను ఘోష సమయ
యెంతవు గోగ్రహణ వేళ నేమయ్యె నహా

క. క్రీడిని గెలుచుట ననునది
పీడ గదా మది దలంప పేలవ గుణమౌ
క్రీడగ దలచుచు జొరుదో
ఓడుట తథ్యమ్ము సుమ్మ యోద్ధతి తక్కిన్

చ. సులభము కాదుగా తెలియ సుంతయు తల్పవె ముందు వెన్కలన్
తలకొని ముందు దూకనవ ధన్యత కెక్కునె అంతవానితో
కలగను మాటలా అనిన కయ్యము చేయుట వాసవాత్ముతోన్

శలభము అగ్నిపై కురుకు చందము కాదొకొ యెందు చూచినన్

వ. అనవిని కినుకం కృపునిం జూచుచు కర్ణుడు–

మ. తగునా బాపడ యెంత కెంత కిటు తాత్మ్యం బెంచక మాటాడుదో
నగుబాటెంతయు కాదొకో దలప నన్నాడంగ నీబోటికిన్
అగుగాకెంతయు ముందు వెన్క లల నా ఆత్మాభిజాడ్యుండ నీ
వగపుల్ మాన్పెద నాల్గ గోతు వెస నా వాడ్వంచు నూహించితిన్

వ. అని వాదోపవాదములు పైకొన అశ్వద్ధామయు కర్ణుని తోడం గీలింప ధృతరాష్ట్ర నందను డప్పుడు అందరం కనుగొంచు గారవమ్మున–

క. తగదిపు డీ విధి మీరలు
తగవు మెయిం వాదులాడ ధర యేలింపన్
తగుదురు కర్ణుడు గురుడును
తగు నశ్వద్ధామ నీకు దయనా కృపుకున్

క. క్షమియింప మనుడు నందరు
అమితంబగు మైత్రి జూపి అందరు ఒకటన్
గుమిగూడియు పాండవులతొ
అమితోద్ధతి పోరి నడచి రాహవ భూమ్కిన్

వ. అటుల నా కురువీర పాండ్వ సేనలు –

క. పురిగొని చెలగిన వారలు
అరివీరుల కెదుర నిల్చి ఆయుధు లగుచున్
నరుకుకు మొండెము లెగయగ
పరలోకము జేర నౌగ పరిపరి బోరిన్

క. కురుపాండవ రాజన్యులు
సరి గూర్చుకు సేన లెన్నొ సమయజ్ఞులరై
తరుగని ఆయుధ ధరులై
అరి యూధము మీది కురుకి అక్కస తోడన్

క. తరిగొని పోరుచు నుండగ
విరజిమ్ముచు కర్ణ అస్త్ర వివిధోజ్వలుడై

హరి యనుజుడు సాత్య కపుడు
తిరముగ నంటుచును వాని తెంపర ముడుగన్

క. వివిధోజ్వల శక్తి జనిత
వివిధాస్త్ర చయము లొలసి వివశుని జేయన్
రవి సుతు సారధి తేరును
అవనిక మరుగౌగ జేసి అంతట మీదన్

క. భూనాయక కురు విభు డటు
సేనానుల నుత్సహించ్కు సింహధృతిమై
దీనత పారం నీయక
తా నాయకుడౌచు పార్థు తరుముకు రావన్

వ. అంతట ఆచార్య కృపుడును అశ్వద్ధామయు దుర్యోధన సేనలం గూడి–

క. అర్జున సేనల దాకుచు
ఆర్జవ శస్త్రాస్త్ర యుక్తి ఆహవ శక్తుల్
నిర్జర మూకలు భళియన
నిర్జించుచు చెలగ నెంతొ నేర్పరి తనతన్

క. ఎందరు యెవ్విధి దాకిన
నందర నయ్యె తెరగుల నవయుచు నరుడున్
కొందల మందం జేయుట
ఎందుకు కొరగాక నుంట యేర్పట మదిలోన్

వ. దుర్యోధనుండు ద్రోణాశ్వద్ధామలతో నిట్లను.

క. ఇందరు నాకై బోరుచు
ఎందును కొరగాక యుండ యేమన వచ్చున్
సందేహాస్పద మెంతన
నిందింపగ నేల మిమ్ము నిజమూహింపన్

క. ఎందును విజయము నాదే
అందరు నా పక్షమంచు అభిమత సిద్ధిన్
ఎందరు యెయ్యె పల్కిన
సందడికే పాలు బడితి సాహస ఫణితిన్

క. పార్థుని దెస రా వలవదు
అర్థించుచు నున్న వాడ ఆ ద్రుప నృపులన్
స్పర్థం దవులుడు జయవిధి
పార్థం నే జూచుకొందు పవనాత్మజునిన్

వ. అనునంతట ఆ బ్రాహ్మణ భృగు వశ్వద్థామ కురురాజుతో–

క. భార్గవ రాముని గెల్చిన
నిర్గుణుడా భీష్మ నణచె నియతోద్ధతి స
న్మార్గత నా నరుని జణకు
మార్గము మాకెందు లేదు మామక పలుకన్

క. అనవిని ఆ గురు నందను
డని ద్రుంపగ లేద పాండు లడరగ సేనన్
అని దూకియు నీ తోడన
విను మెంతయు జేయనైత్మి విజయుని గెలువన్

క. అదెయౌ నీవనినట్లుగ
తుది దాకను రణము జేతు దుర్దమ శక్తిన్
కదిసియు నీ జయసిద్ధికి
పది మందియు ఔననంగ భరణుడ గెలువన్

వ. అని సైన్య సమోపేతోద్దండులై కర్ణ శల్య గురు కృపాశ్వద్థామలు ద్రుపద పాంచాల విరాట్ మాత్స్య సేనలతో దలపడ నేగుటయును, దృష్టద్యుమ్నుడు వారలం దాకుచు–

క. ఇదె నాతో కలయింపుడు
పది మందియు మీర లచట పార్థుతొ విభుడున్
కదిసియు గెల్వంగ ననిన
గదియించుచు పల్క నంత కృప గురు లంతన్

క. బహు ఆయుధ శస్త్రాస్త్రుల
సహచరులా కర్ణ శల్య సాహసు లెంతన్
మహనీయత పోరు సలిపి
రహ మెంతన పొంగి చెలగి రాయుధ పటిమన్

వ. మరియు ననేక వైవిధ్య మారణ కర వాగాయుధ కార్య కలన తను మనములు ప్రక్క

లవగ మార్కొని పోరం-

క. రథ గజ తురగాయుధ సే
స్లథమాథమ మొక్క కోటి అటు నిటు గూడన్
రథికులు సూతులు వివిధా
యుధ శస్త్రాస్త్రములు చాల యుర్విం రాలన్

క. తరిగిన సేనల గనుచును
పరిపరిగా దలచి మదిని బాధిలు రగుచున్
కురుపాండవ యూథమ్ములు
సరిసరి యీ సమర మింక చాలని దలపన్

క. రగులగ మంటలు మదిలో
మిగిలిన యా పదియు పాళ్ళు మీరుచు కినుకన్
దిగితిమి చావో రేవో
వగపేటికి యింక మనకు వావిరి పొక్కన్

క. పనిగొని శాత్రవు ద్రుంచుటె
అని మనముల నిశ్చయించ్కు అటు నిటు వారల్
వినిపించుకు ఒకరి కొకరు
జనితోద్ధతి చెలగి మిగుల జయవిదు లగుచున్

క. ఒక్కొక్కరు ఉక్కు మిగిలి
తక్కుం దొరలతొ తలపడి తరుముచు నెంతోన్
స్రుక్కడ జేచు శాత్రవు
నొక్కుమ్మడి బోరు నౌత నోయని పెలుచన్

## పాండవ కౌరవ వీరుల ద్వంద్వ యుద్ధము

వ. అటుల నా కౌంతేయాగ్రజుండు తన దమ్ములకు తోడై పోరుచుండ భీమ దృష్టద్యుమ్న సాత్యకులు కృప కర్ణ కుంభసంభవు లకీడుగా కృపాణాయుధముల అస్త్రముల సంరంభించి చెలంగినప్పట పై కెగసిన పెంధూళి వియత్తనంబున చీకట్లు క్రమ్మ ఆచార్యుండు దుర్యోధనుం గూర్చుకొని యుద్దామ సామర్థ్యమ్మున పాండుల చతురంగ సేనానివహమ్ముల చీకాకొనరించుటయును, భీమ దృష్టద్యుమ్నులు కుంభ సంభవు వెన్నంటి దరుమ సమకట్టిన దుర్యోధనుండు తమ్ములతో నిట్లను.

క. వారల బోనీకుండటు
జేరం కుంభ సంభవుని కెదుర జీల్చుడు సేనన్
ఆ రమణుడు కాచు మనల
యే రాయిడి లేక ననుచు యెంతయు పలుకన్

వ. కుంభజ గురునిం బరిమార్ప నెంచినవాడా ద్రుపద నందనుండని పల్కి హెచ్చరించుట యును, మరియు–

క. తలపడి కర్ణుం డర్జును
కలనం కృతవర్మతో శిఖండియు మరియున్
బలదులు నకులుడు సౌబలు
లల నా సాత్యకితొ శల్యు డనిలో బోరన్

క. అనిపించుకు ఒకరి కొకరు
ఘన అస్త్రము లంటి పటుత ఘను లుద్దండుల్
మునుకొని ముందుకు దూకిరి
మనుజాధిప పాండ్వ కురులు మార్కొన యెంతన్

వ. మిగిలిన ముఖుండులైన రధిక మహనీయులు ద్రోణుడు ధర్మరాజునితోను భీముడు దుర్యోధ నుని తోడను దుశ్శాసనుండు విరాట్ మాత్సుని తోడను అశ్వద్ధామ ద్రుపదునితోడనుచిత్రసేనుడు శతానీకుని తోడను అలంబాసురుడు ఘటోత్కచుని తోడను తమతమ ధైర్య స్థైర్య వీర విక్రమ అస్త్రాయుధ శక్తి యుక్తి కుయుక్తుల చిత్రవిచిత్రగతుల అరివీర భయంకరులగుచు సంకుల సమర మ్ము గడుప అరదాది రధమ్ములు విరిగియు హరిహయములు గంటు వడియు రధసారధు లొరిగి నేల కరచరణాదులు తెగి సగ జచ్చిన సేనానులు విధి వ్రాతగ విహరించుచు–

క. తనువులు ధనువుల విరుచుకు
అని గూల్చుకు శాత్రవులను ఆయుధ మంటిన్
మనసిజులై చెలరేగుచు
అని జచ్చిన వీరసర్గ మంచును దలచిన్

వ. అటుల నా కురు పాండవ వీర విహార సంకుల సంగ్రామమ్మున ఒక భూరి సంఖ్యానక సైన్యములు నేల గూలుటయును.

క. హాహాకారము లెగయన్
విహరించుచు యెగసి పడుచు వీరులు తమలో

బాహోద్ధతి జూప నవుట
సాహస ఫణితిం యెగయుచు సాత్యకి రావన్

## కర్ణుడు సహదేవుని వింటి కొనతో బొడిచి అవమానించుట

క. సాత్యకి ధాటికి కర్ణుడు
అత్యుత్సాహుం డగుచును అంకుశ మంటిన్
ప్రత్యయ సాధన పరతన్
కాత్యాయని అస్త్ర మంటి ఘనుడై యెగయన్

క. సహదేవుడు వడి దాకుచు
విహరించుచు శక్తి అస్త్ర విఖ్యాతుండై
మహిమోన్నతు డౌచు చెలగ
రహి నాతని కోల దునమి రణతటి గూల్చిన్

వ. తన వింటి కోల నాతని ఉరమున గ్రుచ్చి–

క. విహరింతువ చెలరేగుచు
అహమెంతన అడ్డు దవిలి నాతని కెదురై
మహిమోన్నత అస్త్ర మిడుచు
సహదేవా నాదు అస్త్ర శక్తిం గనుదో

వ. అని కుంతి మాట దలంచి సంహరింప నేరక యెక్కుడై దనరు పగతు నుక్కడంచి జెణక నంత ఆతని చూచి సూటిపోటి పాటలకు మనం బెరయ, నంత–

క. తలపడి కర్ణుని సాత్యకి
అలమట బెట్టం ఉరవడి ఆతం డెగసిన్
పలు ఆయుధ తతి గూర్చుకు
వల నొప్పం సాత్యకి నని వరుసాస్త్రములన్

క. అరదము చక్రము టెక్కెము
విరువం దుర్యోధనుండు వేసట పడుచున్
తురగాధిప బహు సేనల
తరిమెను ఘన చాప మంటి ధరణికి ద్రెళ్ళన్

వ. అటులనే హలాయుధుండను కురుసేనాధిపుండు భీమసేనుం దాక, గదాయుధులై గజాశ్వ సైన్యములపై నురవడించి రధంబులు విరిచియు టెక్కెంబులు రాల్చియు మరియును–

క. అగ్గలమగు కోపాస్త్రుల
మగ్గించుకు ఒకరి కొకరు మత్స్యా శల్యుల్
బుగ్గై నేలది కలయగ
నిగ్గులు పది వేలమంది నిముసము లోనన్

వ. శతానీక చిత్రరధులు తలపడి పోరిరి. అరిసేనలు నేల కొరుగ ఆర్గురు తమలోన్. అంత ట అలంబసుని దాకి ఘటోత్కచుండు శరవానలు గురిపించి సేనల గూల్చుటయునుతనమాయా పటలముచే నిప్పులు గురియుట యును ప్రతిగా శల్యుడు వరుణాస్త్ర మేసి మంటల నార్పుటయు ను కాదనివారలు ముష్టియుద్ధమునకు గడంగ ఘటోత్కచుని ఘనముష్టికి తాళం జాలక అలంబ సుడు నేల గూలుటయును, అది గని హలాయుధుండు పై కొన, వానింగూడ ఘటోత్కచుండు తన ముష్టి ఘాతంబుల బరిమార్చుటయును. కురు సేనానులు హాహకారులై భయభ్రాంతులై స్థాణువు లగుటయును.

క. హైడింబుని ఘన మాయల
మాడియు కురు సేన లన్ని మసి యగుచుండన్
చూడం జాలని కురు రా
జ్యేడే మన పాలి యముడు వీడే ననుచున్

క. వీనిం ద్రుంచక యుండిన
యీ నిముసమె ముగియు నంత యింగిత మెరిగిన్
వీనిం ద్రుంచుము ఇంద్రుం
డా నాడ్నీకిచ్చి నట్టి అమితపు శక్తిన్

వ. అని వేగరించుటయును, పరిస్థితిని గమనించిన కర్ణుండును వానిని కాదనలేక తన యిష్టా యిష్టములపై మన సు వీడి కురురాజు త్వరిత పెట్టుచుండ–

క. ఎది యేమైనం గానీ
ఇది యిప్పటి కార్య మంచు ఇంతకు గాకన్
మది నూహల జేయనైన
మొదలికె మోసంబు గూరు బుగ్గై చావన్

వ. అని దానిం ఘటోత్కచునిపై ప్రయోగించ,తద్దివ్య ఇంద్రాస్త్ర ప్రాభవమున హిడింబీ తనయుండు ఘటోత్కచుడు మడియుటయును.

క. ద్రుపదుడు వృషసేనుండును
అపురూపాస్త్రముల నంటి అమితోద్ధతులై
ఉపమించుకు ఒకరి కొకరు
తపనీయత పోరి చచ్చి తమలోతామై

వ. అటులనే ద్రోణతనయుందాకి విరటుండును దుశ్శాసన తనయుందాకి ప్రతివిధ్యుండును నిహతు లగుటయు నకుల శకునులు విక్రమించి పోరునెడ నకులుడు మూర్ఛ దొరగిన సౌబలుం డు నేలకొరుగుటయును. శిఖండితో కృపాచార్యుండు దలపడుటయు–

క. ఇవ్విధి యీ సంగరమున
సవ్వడి మిక్కుటము గాగ సమరము లోనన్
యౌవ్వన సైనికు లెందరొ
అవ్వరొ ఆ దివికి నేగి రాయువు మూడిన్

క. ద్రోణుం దర్జును డొక్కట
కాణాచులు యుద్ధ భూమి కార్పణ్యులునై
శోణిత ధారలు ఒలుకం
క్షోణిం శస్త్రాస్త్ర గతుల సోత్కర్షైగయన్

క. నువ్వా నేనా యనుచును
నివ్వెర బో పృధివి యెల్ల నిశ్చలు రగుచున్
అవ్వరొ ఆ గురుని కెదుర
కవ్వడి నిల్చుండి బోర గాండివ మంటిన్

క. నిక్షిప్తులు గురు శిష్యులు
లక్షించుకు బాణ హస్తు లలనా యిర్వుర్
రక్షణులా బహు సేనల
అక్షయ తూణీరు లంటి అని సేయంగన్

క. పస దనరిన గురు శిష్యులు
అసమానులు అస్త్ర విద్య అందున ఆద్యుల్
కసి గొంచును పోర కగతి
మసి మాడ్చుట మానవత్వ మర్యాదగునే

క. తానేర్చిన ఘోరాస్త్రము
లీ నాడిటు గురుని తోడ యేర్పడు ననిలో
భూ నభములు మంట గలుప
నేనాడును తలప లేదు యేవిధి యగునో

వ. అని పాండవ మధ్యముండు కురు గురు బాంధవ్యాతీత (కలి జనిత) కాల ధర్మ సంరక్ష ణార్థము నిలచిన నిశ్చల చిత్తుండై–

క. అల నంటను గాండీవము
వలదనుచును ధర్మజుండు పలుకం అటుగా
కల జూడను తన వారల
అల నప్పుడు ద్రుపద సుతుడు అనియెం యిటులన్

క. భవదీయ గురుని తోడను
అవధానత జూప గలవె అస్త్రము లంటిన్
ధృవ మెంతన శిష్యు వగుట
అవమానము కాదొ తెలియ ఆంతర్యమునన్

క. వర జనితుడ నేనుండగ
తిరమున యీ ద్రోణూ తోడ ధీరత బోరన్
చిర కీర్తి పరుడ నీ కీ
వెర పేటికి విజయ సింహ వెడలుము నీకై

క. కురు వీరులు కర్ణ కృపులు
ధరణీ పతు లనికి జూడ ధర్మోద్ధరణా
పరిపంథోద్ధతి జయవిధి
అరి గాపుల నెల్ల ద్రుంచ నౌగా వేగన్

వ. అనియా దృష్టద్యుమ్నుండు కుంభసంభవుతో ఢీకొని మహాస్త్రశస్త్ర సంపాత సంరంభోత్సా హుండై దుర్వార అస్త్ర వృష్టి గురిపింప నా అస్త్ర గురుడు వాటి నన్నింటిని తన నిశితోజ్వల వాయువ్యాస్త్రమున వ్యోమాంచులకు దూలనేయుటయును, తిరిగి తానాగ్నేయాస్త్రమున మంటలు రగిలింప వారుణాస్త్రముచే కుంభవృష్టి గురిపించి జగత్కంటకము నాపుటయును.

క. ఏ యే తెరగుల యెగసిన
ఆ యా తెరగులనె నంటి అన్నిటి నడ్డిన్

మాయాజాలత శత విధ
మాయోద్ధతి మించి చెలగె మహితాస్త్రు డలన్

వ. ఎవ్విధి నైనను మనమా ద్రోణుని మది భంగపరచిన గాని ఆతని జయించుట మన వల్లకాదని మది నెంచిన వార లగుచు–

క. ద్రుపదు ధర్మజు ననుజులు
తపనీయుం భంగ పరుప తరమా గురునిన్
అపవాదైనం గానీ
ఉపమింపక తప్ప దనుచు ఉచ్చారించిన్

వ. ఆ ధర్మజునిచే యెట్లైనను ఒప్పించి –

క. చచ్చెం అశ్వద్ధామని
ఉచ్ఛస్వరమునను పల్క ఉపలాలించిన్
నిచ్ఛల మదుడై ధర్మజు
డిచ్ఛంగొని పలుక నేర్ప మిచ్ఛా రహితన్

వ. ధర్మజుండు డగ్గుత్తిక నెలుగెత్తి–

క. చచ్చెం అశ్వద్ధామని
ఉచ్ఛస్వర యుక్తి పలికి ఉపమిత గళుడై
నిచ్ఛల మానసు డగుచును
చచ్చెం నా కుంజర మని సణిగెను మదిలోన్

వ. ఇట్లు సత్య సంధుండైన ధర్మ నందనుని ముఖత –

క. చచ్చెం అశ్వద్ధామని
కచ్చితముగ విన్న యంత గడగడ లాడిన్
ముచ్చెమటలు పోసి గురుడు
చచ్చితి నని అరద మందు చతికిల బడగాన్

క. కురువర సేనానాయకు
డరదమ్మున కూల బడగ హాహారవముల్
పరచుచు కౌరవ సేనలు
పరిపరి పొక్కం దొడగిరి భండన ముడిగిన్

క. అదియే తడవుగ వేగం
మది నెంచుచు ద్రుపద సుతుడు మత్సరు డగుచున్
వధియించెను ద్రోణు శిరము
పది మందియు జూచుచుండ పడగా నేలన్

క. అందరు నటుగా పరుగిడి
యెందును లేదిట్టి తెరగు యెయ్యెడ నిట నీ
నిందితు వలనం అనగా
అందుకె జన్మించినాడు ఆతం డనుచున్

క. నిందింప వలవ దాతని
విందగు నా ద్రోణ గురుడు విఖ్యాత్వరుడౌ
అందరు జూడుం డటుగా
సుందరమౌ జ్యోతి మయుడు సురలోక్గతుడై

క. పుష్పక మధిరోహించిం
స్పష్టత నేగంగ జూడ్కి సర్గం అటుగాన్
పుష్పించిన పూల పగిది
తుష్టిం మది పొంగి రంత దూషణ మానిన్

క. దైవాయత్తం బగుటిది
ధీ వంశోద్భవుని చేత దెగియం గాకన్
యే వారల కగునె గురుని
చావంగా దునుము టదియ సంభవ మగునే

వ. అని అనేకానేక విధములుగా శత వృద్ధు ఆ ద్రోణ గురుని విలువిద్యా పాటవ గుణంబుల ప్రభు భక్తియువాత్సల్యత యు సంస్తుతించియు యిది యొక నిమిత్త మాత్ర అసాధారణకారణ సంభవముగా నెంచి శిష్య సంఘము లెల్లయు పెక్కు విలపించుటయు విదురాది పెద్దలును పెద్ద పెట్టున భావించ యింత చేటయ్యె నింకెట్లని దురపిల్లు కౌరవానీకంబుల వంక జూచుచు తక్కిన వారెల్లరును పైపంచ ధాటించుకొను తలంపైనను లేక కాలు నిలువ యేమియుం పాలుపోక అటునిటు యొండొరులం నిలునిలు మని జీరు కొనుచు చిడిముడి పాటు పడుచున్న వారలం జూచుచు మరియొకవంక కయ్యమ్ము జేయుచు న్నా అశ్వద్ధామ అంద రు యిట్లుండుటకు కారణం బేమయ్యుండునోయని మనంబెరయ నా కురుపతి కడ కేగి యిట్లను.

ఉ. పాటవ సంగరోద్ధతులు భాసిలు చుండుట కాదొకో యనన్
దీటగు కౌరవేంద్రు లిటు దీనత నుండుట జూచు చుండనా
చేటగు దేదియో దలప సేమమె యింతకు నాదు తండ్రికిన్
సూటిగ పల్క రెవ్వరుం సుంతయు వేదన దోచు నెంతయున్

వ. అని రోదించు నాతని వంక జూచు కురుపతి ఆచార్యుండుదెగుట చెప్పంబోయి డగ్గుత్తిక వడి నోట మాట రాక ఊరుకున్న యంత శారద్వతుండు వెలవెల బారు మొగంబున అశ్వద్ధామ ను అదిమి ఆలింగనుడై గద్గధిక దుఃఖితుం డగుచు–

తే. అస్త్ర మంటుచు ద్రోణుండు అనిని చెలగ
పార్ధ సారధి సాత్యకీ పాండు లదర
భీకరోద్ధతి బలిగొన భీష్మ పగిది
సర్వ సేనట హెూరెత్తి చావ నైరి

తే. అనియె భీముండు అన్నతో హా యనంచు
చచ్చెనట అశ్వద్ధామ ఆ సమర భూమి
అదియ సుతుడని ద్రోణుండు ఆత్మ యందు
నిజము జెప్పుమా ధర్మజ నిక్క మనుడు

తే. అవును నిజమంచు ధర్మజుండాడి పెద్ద
అదియ నా కుంజరమ్మని అనుడు మెల్ల
పెద్ద గా నవడు మాటనే పెద్ద వినియు
విన్న యంతనె ద్రోణాత్మ వీడె తనువు
ద్రుపద సూనుడు ఖండించె ద్రోణు శిరము
ననుచు వివరించె కృపుడు తా నతని తోడ

వ. మరియు ఆ ధర్మనందన ధనుంజయులు వారించుచున్న యంతలోనె అట్లు జేసెనతడు.

తే. ఎంత వానికి యీ గతి వింత గాదె
దైవ కృతమని మదిలోన దలప వలయు
ననుచు పలుకుచు శాంతింప నవుగ పలుక
క్రోధ తమ మూర్తి యా ద్రౌణి కుపితు డగుచు

తే. అంద రచ్చుట వినుచుండ నాత డనియె
నిజము నా తండ్రి నణచిన నీచు తలను

నేల ద్రోయక విడుతునా యెల్ల గతుల
ముందు ముందుల సంగర మందు ననుచు

తే. దీని కంతకు మూలమ్ము తెలియ నగుచు
పాండవాన్వయ వ్రాతమ్ము పగల బాఱ
ఆజి ద్రుంచెద హరిహరుల్ అడ్డమైన
బ్రహ్మ కులమున బుట్టిన బ్రాహ్మణుండ

## అశ్వద్ధామని పూన్కిన కౌరవులు మరల యుద్ధమునకు పూనుకొనుట

వ. పద్మనాభ పద్మ భవుల నారాధించి మాతండ్రి గడించి నాకిచ్చిన అస్త్రాయుధ శక్తులతో అరివర్గమును పారంద్రోలి జయమదిగూర్తు నవలీలగానన, కురుపతి సేనానాయకశతములు–

తే. ఐన దేదియొ సొంతమ్ము ఐనదింక
చేయనగు తెరగు నెరింగింపు డనగ
పాండవానీక సైన్యాల పారదోల
వేగ సమకట్టనౌగాదె వేసరిలక

తే. అస్త్ర శస్త్ర గురుండైన ఆర్య కులుని
నట్టి విధముగ దెగటార్ప నైన యెట్లు
చూచుచుండియు నొక్కండు్న శోద చేయ్క
ఊరుకుండుట పాడియే ఘోర మనక

తే. వినగ జెప్పెను కృపుడెంత విశద పడగ
అస్త్ర వీర్యము బ్రాహ్మణ హత్య మిగుల
పాతకంబుల ద్రోయు పరము లేక
విడవ దెంతయు పగబట్టి విరుచు ననుచు

వ. మరియు యీ బ్రాహ్మణ భృగువు తన జనన వేళ ఉచ్ఛైశ్రవము రీతి హేళించి పృధివి కంపింపం జేయ నా ద్రోణ గురుడు యీతనికి అశ్వద్ధామ నామకరణము చేసె ననియు. తన తండ్రిని వధియించిన వారల తప్పక వధియించి తీరు ననియు పల్క బ్రహ్మ తేజము క్షాత్ర తేజము కంటె మిన్న ననియు మది దలంచియు–

తే. విన్కి పార్థుండు కృష్ణుండు వేసరిలుచు
వలదు వలదంచు పల్కినం పల్కు వినక

ద్రుంచె ద్రుపద తనయుండు దోస మనక
ముందు వెన్కల యోచింప్క మందుడగుచు

తే. లోక నిందకు తావాయె లోప మెంచ
ననుచు పలుకంగ ద్రుపసూను డాగ్రహాన
నాదు తండ్రిని దునుమాడె యోద్ధ డౌచు
పగయు దీరగ వచియిస్తి వగవ నేల

తే. అనిన వానికి తోడౌచు అనిల సుతుడు
దురిత దుర్యోధనాదుల దుర్నయాన
శత్రు పక్షాన బహు విధ శస్త్ర అస్త్ర
ఘోర ఆయుధ శక్తుల గురుడు ద్రుంప

తే. ధర్మ సమ్మత మెట్లౌను దలప మదిని
క్షాత్ర తేజమ్ము చూపించి శత్రు పగిది
పాండ్వ తేజంబు బలిగొన పాప మౌనె
శత్రు వధించి గెలుచుటే క్షాత్రవమ్ము

## సాత్యకి దృష్టద్యుమ్నుని ఆక్షేపించుట

తే. అనుదు భీమయో నీ పల్కు లౌను, కాని
గురుని మించిన తనయుడీ కుపితు నొడ్డ
మాకును నీకును బెడగౌను నిక్క మరయ
అవని సురులను దునుమాడ అగునె జయము

క. భూపాలకులకు విప్రుల
కోపింపక చేయ దగదు కోపించిన త
త్కోపానలంబు మొదలికి
భూపాటవుల గాల్చు పొగులుచు యెగసిన్

వ. అని సాత్యకి దృష్టద్యుమ్నుని అధిక్షేపించ–

క. సైరింతునె క్షతుడనై
వైరమ్మది పూని నిలచి పైకొని అనిలో
బోరం నిలిచిన వాని
ధీరోద్ధతి జంపకుంట ధీరత తక్కిన్

వ. అని ప్రత్యాక్షేపణముం జేయుచు తగవు లాడం జొచ్చిన వారల వారింప కేశవుడు భీమసేనుం బంప సహదేవుండును సాత్యకి నడ్డుకొని సామ వచనంబుల శాంత చిత్తులం గావింప కృష్ణ యుధీష్ఠిరులు వారిం జని మంచి మాటల సమరోమ్ముఖులుగా నుద్యమింప జేసిన తదనంతరంబ–

క. ఆహవ వీరాటోపత
సాహసులై కురులు పాండ్వ సమరోత్సాహుల్
బహోబాహీ దలపడి
పోహళీం చ్కాయుధముల పోరికి యురుకన్

క. గురు ద్రోణిని దెగ నాడిన
గరువమ్మున ద్రుపద పుత్ర కావర మెంతన్
సరిగా అశ్వద్ధామయు
కురు సేనల గూర్చు్ క చెలగ కుర కురు లగుచున్

క. తరిగొని దాకుచు వారల
గురు సుతుడా ద్రౌణి యనియె కురు నృపు తోడన్
యెరుగం వత్తు రిదె అనృత
పరిభాషల పాప మనుచు పాండులు పొక్కన్

వ. అని నియతుండై అశ్వద్ధామ నారాయణాస్త్రము ప్రయోగించిన–

క. భువనమ్ము లన్నియు వణకెన్
పవమాన విజృంభణముతొ పాదప చయముల్
అవనీతల జంతు తతులు
జవసత్వము లుడిగి ద్రెళ్ళ జగతీ జనముల్

క. పిడుగులు గురిసెం అవనిని
వడి చెలగుచు అగ్ని శిఖలు వారధు లెగయన్
కడు భీతి రెల్ల జనులు
సుడి దిరుగుచు దిశలు నాల్గు స్రుక్కుడు వడియెన్

వ. ఇటుల నా దివ్యాస్త్ర ప్రభావమ్మున కౌంతేయ సైన్య సంతాన మెల్లను భయ సంభ్రమాశ్చర్య విహ్వాలు రగుచునుండ విభ్రాంత మనస్కులగు నా నరనారాయణు లిర్వురం జూచిధర్మ రాజు సాత్యకీ దృష్టద్యుమ్నుల విలోకించుచు ఆత్మావలోకనుండై శ్రీకృష్ణ పరమాత్ము వీక్షించుచూ–

సీ. సకలాస్త్ర విదు కుంభ సంభవు సరిసాటి
యీ అశ్వద్ధాముని అస్త్ర శిఖలు
సర్వ జగత్తులం సమయింపనగు అగ్ని
యెదిరించి నిల్వరే రెవ్వరైన
తొలగి పొండెటకొ సుదూర తీరములకు
మాకునై యీ అగ్ని మడియకుండ
సర్వాంత లయకర సర్వ సృష్ఠి మయుడు
సర్వ రక్షకుడు యీ సర్వ సాక్షి
తే. ఆది నుండియు మమ్ము గావ నైన వాడు
ధర్మ రక్షణ జేయంగ ధరణి బుట్టె
నరుడు నారాయణుం డిల ననుచు వినమె
యేమి చేయంగ నెంచునో యేమొ నంచు
వ. అనవిని జనార్ధనుండు సత్వరుండై యెలుగెత్తి యెల్ల వారలు వినం-
క. ఆయుధముల్ విడి అవనిని
ధీయుతులు నమస్కరింపుడు తీరును కష్టాల్
సాయుధులనె దాకు నిది ని
రాయుధులం అంట బోదు రాక్షసు నైనన్

## నారాయణాస్త్రము నుండి భీముని రక్షించుట

వ. అన విని యెల్ల వారలట్లు నారాయణ నామ స్మరణమ్ము గావించుచు ఆయుధముల్ డించి నేల నిలిచి ప్రార్ధించుటయును భీముండు కాదని అస్త్ర ధరుండై నిలువ అయ్యస్త్ర మాతని మొగం బై దాక నేగుటయు గనిపార్ధుండు అయ్యస్త్ర తీవ్రత నుండి అన్నను గాపాడ వారుణాస్త్రముప్రయో గించి పాదచారియై సారథి సహితుండై వడి నేగి అన్నగారి గదాస్త్రమును ఊడ దిగిచి నేలకు లాగి నుంచుడయును. ఆ నారాయణాస్త్రమున ఆతడు కాలకుండ జేసెననియు సంజయుడు ధృత రాష్ట్రునితో పల్కుటయును. పైనుండి తిలకించు అమరులెల్లరుతమలో నిట్లను.

క. ఈ విధమా నారాయణు
డే విధమగు బాధ లేక యేర్పడ జేయన్
పావని మిగిలెను అనగా
భూ వరుడా ద్రౌణి కనియె భూసుర మరలన్

వ. ఆ దివ్యాస్త్రము ప్రయోగించునది అనగా ఇయ్యది పునఃప్రయోగమునకు అనుకూలము గాదు. అట్లు జేసిన అది ప్రయోగించిన వారినే మడియించు నని–

క. తెలిపియు నాచార్య సుతుడు
వెల వెల బారెదు కురు నృప వేడ్కతొ మురియన్
తొలగం జేతుం పాండుల
యిలపై ఘోష పెట్ట యింతయు నెంతన్

క. అని దూకెం ద్రౌణి యపుడు
అనలాస్త్రము లంటి విసరె అరి భీకరుడా
వనజాక్షునిపై గూడను
నిల సుతుం ద్రుపద సూను అర్జును సేనన్

క. మసి మాడ్చను కోప జనిత
కసి తీరం ద్రుంప నెంచె కర్కశు డౌచున్
ఉసి గొల్పను కురుభూపతి
రుసరుస లాడుచును యెంతొ రోషోద్ధతుడై

వ. ఆచార్య సుతుండు ద్రుపదాత్మజపై అసంఖ్యానకములైన అస్త్రములు ప్రయోగించి వాని తేరును గజాశ్వ సేనా వితతిపై యెగయ దృష్టద్యుమ్నుండును–

క. పరిపంథుల కెదురు తిరిగి
అరువది ఆరమ్ము లేసి అన్నిటి తృటిలో
విరిచెం తునియలు కాగా
కురుయూధము విరిగి బార గురుసుతు డడలన్

వ. భీమసేనుండును శిశుపాల పౌత్రుండును మాళవాధీశుడా సుదర్శనుండును కూడి రా అంద రునొక్కుమ్మడి పదేసి తూపు లేయ కుంభసంభవ సుతుండు పంచ వింశతి విశిఖమ్ములవానినన్నిటి ఖండించి అమితోద్ధతుడై పాషాణాస్త్రములు పదియు నైదునింటిని ప్రయోగించి మాళవీయ సుద ర్శనులను యమ సదనంబున కాపుగా బంపుటయును. చేది భూపాల నందనుని పంచత్వము నొంద మర్దించియు సింహ నాదము గావింప పాండవుసేనలు చిత్తముల కలంగి పారుటయును, భీమార్జునులు తమ మొనల మరల్చి సంగర రంగ విజృంభణులై–

ఉ. సైచితి మింత దక్క నిను సైంధవు భాతిగ బంధు భావనన్
వైచిన అగ్ని బాణముల వైవక కాచుకు వారుణాస్త్రులన్

సైచుట గాదు నింక మనసెంతయు రోసెను కాచుకొమ్మనెన్
రాచరికమ్ము జూపనగు రాక్షస కృత్యము సంగరంబునన్

చ. గురు సుతు అస్త్రము ల్విరిచి ఘూర్ణిలు చెంతయు దారుణాస్త్రులన్
కురు నృప సేనపై బరపి కోపము దీరగ శస్త్ర ధాటిమై
విరుపుచు కౌరవేంద్రు ఘన వీరుల బీరము స్రుక్కజేయుచున్
తిరముగ నిల్చిన అనినా అనిన దెప్పర జూపుచు భీతి గొల్పగాన్

వ. అర్జునుండు బ్రహ్మ నిర్మించి యిచ్చిన అస్త్రమును ప్రయోగింప అశ్వద్ధామ వైచిన దివ్య శరాస్త్రము లన్నియు బీరువోవ కైటభాంతకుడును క్రీడియు పాంచజన్య దేవదత్తంబులు పూరింప పాండవానీకమ్ముల సింహనాద శంఖా నినదమ్ము వాద్యంబులు వెల్లువెత్త కౌరవ పతి సేనలు చీక మొగంబు పెట్ట, అప్పు డశ్వద్ధామ–

ఆ. దైవదత్తమైన దివ్యాస్రు లెల్లను
వీగి దొలగు టెల్ల వింతగాను
తెల్ల మొగము వైచి తేర్పార జూచుచు
దేవ దేవు మహిమ తెలియ నగుచు

వ. ఆయుధముల్విడిచి అరదమ్ము డిగ్గి పోవం బోవ –

క. నారాయణ నిభ సన్నిభ
చారణుడా వ్యాస మౌని చటుకున రాగా
ఆ రమణుని కెదురేగియు
ధీరమణుడు నమస్కరింప తీరది గనుచున్

క. దీనత నొందుట తగదని
ఆ నరనారాయణు లిరు అర్జున కృష్ణుల్
ధీనుత భూసుర వందిత
ఆ నరు గెల్వ నౌదె అన్నియు దెలిసిన్

ఆ. దేవ దేవుడైన ఆ విష్ణువే కృష్ణు
డవతరించె భువిని అభవు గొలిచి
ధర్మ రక్షణార్ధ తపము జేయంగను
అభవు డిచ్చె మెచ్చి అధిక ప్రీతి

వ. ధర్మక్షయ మగుతరి ధర్మ సంరక్షణార్థము నీకెద్దియు అడ్డు రాకుండెడు నని వరము

లిచ్చె. అట్టి యెడ నన్నైనను జయింతు వని పలికె. కావున ఆ నర నారాయణాంశ సన్నిభులైన కృష్ణార్జునుల యందు నీ బ్రహ్మా స్త్రము వీగెనని పల్కుటయును. సంతుష్టుండై ఆ భవునకును ఆది నారాయణునకును ప్రణమిల్లి కృష్ణ ద్వైపాయనునకు ప్రీతిపూర్వకముగా అభివందనము చేసిన ఆ మహా ముని అంతర్ధానుం డగుటయు.

క. అని జాలించియు నాటికి
వినిపించుచు వ్యాసు తెరగు విముఖుం డగుచున్
అని బోరుట నిష్ఫల మని
వనజాక్షుని సఖుని తోడ భరమని దలచిన్

వ. నిజ రధారూఢుండయి అరుణ గభస్తి సమీప గతుండగుటయు, కురుపతి దుర్యోధుని చెంత కరిగి కాలోచిత మెరింగించి బలంబుల దివియ నియమించె. అట్లు దీనానను గుచు కౌరవ బలం బులు విడుదులకుం జనిన పాండవ సైన్యంబులు పొంగారు తూర్య నినదమ్ముల చెలంగ కృష్ణోప లాలితులగుచు తమతమ విడుదులకుం జనుదేర వచ్చిన వార లగుటయును–

క. అరుణారుణ కాంతి మయుడు
భరతాన్వయ సాత్యవతేయ భాసుర యశుడున్
ధర బుట్టిన వేద విదుడు
పరమేశ్వర సన్నిభుండు పరమత కామ్యున్

క. జప తప నిష్ఠా పరునిన్
విపినామత లోక వాస విభవోజ్వలునిన్
అపవర్గ సిద్ధ పురుషున్
అపురూపపు బ్రహ్మచారి అవనికి దిగిరా

క. భువికిం దిగినా తేజుని
స వినయతం అంజలించి సత్కృతు జేసిన్
రవితేజా పరమ పురుష
భవదీయుల రాక మాకు భాసుర మనుచున్

వ. మహాత్మా! యుద్ధమున శత్రు మూకల చెండుచుండ నా యెదుట ఆకాశ మధ్యమ్మున నొక భాసురమూర్తి గోచరించె. ఆ మహనీయు డెవ్వరో యని మది నూగ జనకున్న యది. దాని దెలుప మీర సర్వజ్ఞు లగుట అడుగుచుండి నన బాదరాయణుం డిట్లను.

క. ఆతం డాదిమ పురుషు డు
ద్ధాత సృజన కారణుండు కాలము తానే
భూత తతులకుం మూలము
ధాతయు నేతయు సకలము తానే దెలియన్

వ. నిన్ను గెలిపించు వాడాతండే నీ గురు డాది గురుండని పరమేశ్వర స్వరూప మహిమ మెరింగించి పార్థు నభినందించి దీవించి వ్యాసుడు విజయము చేసెనని సంజయుడు ధృత రాష్ట్రుని కెరింగించిన విధమును జనమేజయునకు వైశంపాయను డెరింగించుటయును, సంతసిం చి మీది తెరం గెరింగింపు మని ధృతరాష్ట్రుం డడుగుటయును. అనునిది.

**శ్రీశ్రీ వాణీ వరప్రసాదలబ్ధ సుకవిజనప్రియ సాధుజన విధేయ శ్రీశ్రీ కవిత్రయ స్ఫూర్తి ఆర్వేల నియోగి బ్రాహ్మణ మండపాక వంశోద్భవ వీర్రాజు పౌత్ర సూర్యప్రకాశం సత్యనారాయణాంబా తనయ విరచిత**
**-: శ్రీమదాంధ్ర మహాభారత ద్రోణ పర్వ పంచమాశ్వాసము :-**



**రచయిత : మండపాక చినజోగిరాజు**

పుట్టిన స్థలము : వడ్డాది, విశాఖ జిల్లా, ఆంధ్రప్రదేశ్

పుట్టిన తేది : 01 – 10 – 1930

ఉద్యోగము : టీచర్

అభిరుచులు : గ్రంథ రచన, సత్సాంగత్యము, చిత్రలేఖనము, చదరంగము, సమస్యాపూరణ, ఆశువు

బిరుదులు : కవిరాజు, శ్రీ, మహాకవి

## ఇతర రచనలు

సూర్యస్థుతి (నక్షత్రమాల)

వేంకటరమణా శతకము (శ్రీనివాస కళ్యాణము)

కళ్యాణ వెంకటేశ (గీత శతకము)

భువనవిజయము (పద్య నాటకము)

రామాయణము (కంద పద్య కావ్యము)

శ్రీ కృష్ణ లీలా తరంగిణి (మహాభాగవత పూర్వార్ధము–పద్య గ్రంథము)

ఉత్తర హరివంశము (మహాభాగవత ఉత్తరార్ధము–పద్య గ్రంథము)

భగవద్గీత (పద్య గ్రంథము)

కుమార సంభవము (పద్య కావ్యము)

రాఘవ పాండవీయము నకు (రామాయణార్ధము మరియు భారతార్ధము)

జీవబ్రహ్మైక సిద్ధి (తత్వ విచారణ)

రంగ రంగ (శ్రీ పాండు రంగ) శతకము

కాళీస్తవము (పద్యములు)

ఉపనిషద్సారము

కరోనా ప్రహసనము

ఆత్మ ప్రబోధము

దుర్గా స్థుతి

భద్రకాళీ వీరభద్ర పరిణయము

Still Alive (An Immortal)